
# గంగా తపస్సు

## జయకాంతన్



అనువాదం:

ఏండి సుందరేశన్

# గంగా తపస్సు

తమిళ మూలం: జయకాంతన్

మూల నవల: గంగై ఎంగే పోగిరాళ్?

తెలుగు నేత: ఏండి సుందరేశన్

Published by:

KURINJI PUBLICATIONS
10944 San Pablo Avenue, # 610
El Cerrito, CA 94530-2377
United States of America

Email: rangan.sundaresan@gmail.com
ananda_sundaresan@sbcglobal.net

# GANGAA TAPASSU
(Translation of Jayakanthan's Tamil novel,
*Gangai Enge Pogiral, in Telugu)*

*Publisher:*
Kurinji Publications
10944 San Pablo Avenue # 610
El Cerrito, CA 94530-2377
Website: www.kurinjipubs.com

*Copyright:*
© D. Jayakanthan 2010
© Andy Sundaresan 2010

The right of Sri D. Jayakanthan to be identified as the Author of this work, and of A. Sundaresan to be identified as the Translator.

ISBN No: 978-1-61584-139-4

*Front /Back Covers:*

The front cover depicts the principal characters from the novel; the illustrations are by Artist Gopulu.
*Source*: ANANDA VIKATAN, Issue dated June 18,1967.
Used with permission.
*Design & layout*
Jacob Lung

*Jayakanthan's photo in back cover*:
Source: *The Hindu*, dated March 27, 2005. Used with permission:

The biographical details of Malati Chandur were excerpted from Wikipedia.

Printed at:
The Copy World
2001 3rd Street
San Francisco, CA 94107
Phone: 800.930.COPY

# OTHER BOOKS FROM KURINJI PUBLICATIONS

Trial by Fire (2000)*

Till Death Do Us Part (2005)*

Made in Heaven (2006)*

Cupid's Alarms (2007)**

Krishna & Gandhari (2008)***

* Stories of Tamil writer Jayakanthan translated into English

** Vindhiya's Tamil stories translated into English

*** Plays, poems, and literary essays by Prof. K.N.Sundaresan

# కృతజ్ఞతలు


ఈ ప్రచురణకి అవతారిక అర్పించిన మాలతీ చందూర్ గారికి;

నన్ను మాలతీ చందూర్ గారికి పరిచయం చేసి అన్నివిధాల సలహాలూ ఇచ్చిన మిత్రుడు, మార్గ దర్శకుడు, చిత్రపు రాజుకి;

నా మొదటి నకలుని చదివి, దిద్ది, పాఠ్య వివరణని నిమ్మళించడంతోపాటు నాకు మంచి సలహాలు ఇచ్చిన శ్రీమతి జయశ్రీ మోహన్ రాజ్ గారికి;

ఈ నవలను తెలుగులో అనువాదం చేయడానికి నేను ఉపయోగించినది Telugu Lipi Software. అందుకు అనుమతి ఇచ్చిన సిరిగిన శ్రీనివాస్, అనురాధ దంపతులకి;

సుమారు పదిహేను సంవత్సరాల ముందు ఆరంభించి నేను క్రమంగా తమిళ కథలని, నవలలని ఆంగ్ల, తెలుగు భాషలలో అనువాదం చెయ్యడానికి ప్రోత్సాహించడమే కాక వాటి ప్రచురణకి మంచి సలహాలు ఇంచ్చిన అనుపమాకి;

నాకు చాలా సంవత్సరాలుగా తెలిసిన తెలుగువారికి - మిత్రులూ, స్నేహితులూ అందరికీ - నా పేరు రంగన్ (official గా Ananda Rangan Sundaresan) అనే తెలుసు. కాని అమెరికాలో నా పేరు Andy Sundaresan. గంగా తపస్సు లాగే తక్కిన అనువాదాలు కూడా ఆ పేరులోనే ప్రచురణ మయ్యాయి.

ఏండి సుందరేశన్

జూలై 3, 2000లో టంపా, ఫ్లోరిడాలో జరిగిన తమిళ సమావేశంలో జయకాంతన్ సుందరేశన్ అనువదించిన మొదటి సంపుటం Trial by Fire ని ఆవిష్కరించారు.



ఎడమనుంచి: సుందరేశన్ పెద్ద అమ్మాయి అనుపమా, కౌసల్యా, జయకాంతన్, సుందరేశన్, Trial by Fireని ప్రచురించిన chindanai Vattam ప్రచురణకర్త ఎన్. మురుగానందం, శారదా దంపతులు

Photo Credits:

Archives of the Federation of Tamil Associations (FeTNA) Conference held in Tampa, Florida on July 3, 2000. Used with permission.

ఇది

అక్కయ్య సెల్వి విశ్వనాథన్ కి

అంకితం

# విషయసూచిక


| | పేజీ |
|---|---|
| అవతారిక - మాలతీ చందూర్ | i |
| అనువాదకుని ముందు మాట | iii |
| జయకాంతన్ ముందు మాట | vi |
| గంగా తపస్సు - నవల | 1-207 |

# అవతారిక

జయకాంతన్ తమిళంలో రాసిన 'గంగై ఎంగే పోగిరాళ్?' అనే నవలని ఏండీ సుందరేశన్ 'గంగా తపస్సు' అనే పేరులో తెలుగులో తర్జుమా చేసి దీనికి నన్ను ముందుమాట రాయమన్నారు. ఇది కాకతాళీయం అయినా దీని వెనుక తమిళ సాహిత్యంతో నా పరిచయం జయకాంతన్ గారి 'సిల నేరంగళిల్ సిల మనిదర్గళ్' అనే నవల ద్వారా జరిగింది. ఆ పరిచయం నన్ను కొంత ఉద్వేగానికి లోను చేసింది. జయకాంతన్ నవలని National Book Trust వారి కోసం నేను తెలుగులో తర్జుమా చేశాను. ఆ నవలే కొన్ని ఏళ్ళ క్రితం 'పంచవటి' అనే పేరుతో ఆంధ్రజ్యోతి పత్రికలో వారం వారం సీరియల్ గా వచ్చి పాఠకులని విశేషంగా ఆకర్షించింది.

ఇంగ్లీషు భాషలో ఒక వ్యక్తి జీవితాన్ని sequel గా - అనగా అతని జీవితంలోని మార్పులు, ఘట్టాలు, మూడు, నాలుగు భాగాలలో రాసిన నవలలు ఉన్నాయి: John Galsworthy రాసిన Forsyte Saga, కథానాయకుడు Soames జీవితం. అలాగే Upton Sinclair మొదటి ప్రపంచ యుద్ధం నుంచి రెండవ ప్రపంచ యుద్ధం దాకా Lannie Budd అనే వ్యక్తి పలువిధ ఘట్టాలని అనుభవించి World's End అనే పేరుతో పది పుస్తకాలుగా రాసాడు. ఇద్దరిలో Galsworthy కి Nobel బహుమతి, Upton Sinclair కి Pulitzer Prize వచ్చాయి.

జయకాంతన్ ఒక కథలో గంగ భంగపాటుతో ప్రారంభించి దాని తరువాత ఆ కథలో గంగ జీవితంలోని మానసిక ఘర్షణ, వేదన, ఆఖరికి తాగుడు, 'Don't Care! అని బుజాన హాండ్ బాగ్ వేసుకొని ఒంటరిగా ఉంటున్నది" అని నవలను ముగిస్తారు. ఈ ముగింపు చాలా మందికి మింగుడు పడలేదు.

మొదట కథ రాసిన ఆరేళ్ళకి దాని sequel గా ఒక నవల, ఆ తరువాత అయిదేళ్ళకి రెండవ sequel రాసిన జయకాంతన్ని ఒక పన్నెండేళ్ళపాటు గంగ పాత్ర వెంటాడి వేధించి ఉంటుంది. అందుకనే అవమాన భారంతో ప్రారంభమైన గంగ జీవితం అనేక ఘర్షణలకి పాలైనా, తను నష్టపోయినా, ఇతరుల జీవితాలని బాగుచెయ్యాలి అన్న తపన. బాల్యంలో తనను భంగపరిచిన వ్యక్తి తన మనిషి, తనవాడు,

అతని తప్ప వేరెవ్వరినీ మనసులోకూడా రానివ్వని గంగపాత్ర గంగా నది అంత ఉత్కృష్టమైనది.

ఎదుటివారి దృష్టిలో గంగ తాగుబోతు, తెగించిన ఆడది కావచ్చు. కాని రచయిత దృష్టిలో గంగ పరమ పవిత్రమైన గంగా నది వంటిది. అందుకనే ఆమె పవిత్ర గంగా ప్రవాహంలో ఒక్క సారి మునిగిపోయి ప్రక్షాళనమైంది.

జయకాంతన్ సమాజం మీద, పిలువలపైన, మొదటినుంచీ తిరగబడుతూనే ఉన్నారు. ఐతే ఆయనలో అంతర్వాహిని హైందవ సంస్కృతిపైపు, పవిత్రతపైపు ప్రవహిస్తూ ఉంది. అందుకే గంగ పాత్ర గంగామాతలో కలిసిపోయింది. ఇటువంటి విప్లవాత్మకమైన ప్రయోగం చెయ్యడానికి చాలా మంది రచయితలు సాహసించరు. జయకాంతన్ తమిళ సాహిత్యానికి ఒక గుర్తింపు, ప్రతిష్ట తీసుకు వచ్చిన వ్యక్తి.

ఆయన రచనను సరళమైన తెలుగులో అనువాదించారు ఏండీ సుందరేశన్. దీన్ని తెలుగువారందరూ చదవాలని నా ఆకాంక్ష.

మాలతి చందూర్
Chennai, December 29, 2009

(1950 ల నుండి దరిదాపు ఐదు దశాబ్దాల పాటు మాలతీ చందూర్ అక్షరాన్యులైన తెలుగువారికి సుపరిచితం. వీరు రచయిత్రి, columnist, సాహిత్య అకాడమీ బహుమతి గ్రహీత. తెలుగులో పాతిక దాకా మహిళా ప్రధాన నవలలు రాయటమేకాక 300 కు పైగా ఆంగ్ల రచనలను తెలుగులోకి అనువదించారు. వీరి అనువాదాలు Jane Austin నుంచి సమకాలీన Arundhati Roy ల రచనలవరకూ ఉన్నాయి. ఇవి పాత కెరటాలు శీర్షికన స్వాతి మాసపత్రికలో ప్రచురించారు. నవలా రచయిత్రిగా, మహిళా వృత్తాలపై columnist గా అనేక పురస్కారాలు అందుకొన్నారు. 70 వ దశకంలో Central Censor Board సభ్యురాలుగా పని చేసిన ఈమె తాను చూసే తమిళ సినిమాలను అర్థం చేసుకోవాలని తమిళ భాష నేర్చుకున్నారు. నేర్చుకున్న రెండేళ్ళకే అనువాదాలు ప్రారంభించి అనేక తమిళ రచనలను కూడా తెనిగించారు.

మాలతీ చందూర్ ఏలూరులో పుట్టి చెన్నైలో స్థిరపడ్డారు.)

# అనువాదకుని ముందు మాట

ఇదంతా సుమారు నలభై సంవత్సరాల ముందు జరిగిన సంగతి. 1966 లో జయకాంతన్ ***అగ్ని ప్రవేశం*** అనే కథ తమిళ పత్రిక **ఆనంద వికటన్** లో రాసారు. అది ఒక సాధారణమైన ఇతివృత్తంతో, చిక్కులు ఏవీ లేని కథ; అందులో మూడే పాత్రలు: ఒక తల్లి, ఒక కూతురూ, ఆమె పెద్దన్నయ్య - ఎవరికీ పేరులు లేవు. కథలో వర్ణించబడే సంఘటన ఎటువంటి నగరంలోనూ, పేటలోనూ సాధ్యం అని నమ్మవచ్చు. అందువలనే ***అగ్ని ప్రవేశం*** ఒక సర్వసామాన్య కథగా పరిణమించింది.

జయకాంతన్ ఇదివరకు రాసిన కథల్లో *అగ్ని ప్రవేశం* అధికంగా వివాదాస్పదమైనది. ఒక పదమూడేళ్ళ బాలిక ఒక మగవాడి బలాత్కారానికి బలి అయిన తరువాత ఆమె తల్లి ఎలాగ ఈ దుర్ఘటనలో కూతురు జీవితం సరిదిద్దిందని చెప్పే కథ. మామూలుగా ఏ స్త్రీ ఐనా తన కుటుంబానికి అపకీర్తి కల్గించిన కూతురిని ఏం చేస్తుందో అలాగే ఈ తల్లి కూడా ఈ పిల్లని చంపేసి తనూ సముద్రంలో దూకుదామని ఆలోచించింది. కాని ఒక నిమిషం ఆగి, నిదానంగా జరిగిన సంఘటన, తన కూతురు స్థితి పరిశీలించి, తనకున్న అపార ప్రేమవలన కూతురుకి కొత్త మార్గం చూపించింది. కూతురు చెప్పినదంతా విని, ఆమెను ఓదార్చి, ఆమెమీద నీళ్ళు పోసి, దేహాన్ని గట్టిగా రుద్ది, కడిగి, ఆ తల్లి చెప్పింది: "అమ్మాయీ, విను. ఇప్పుడు నేను నీ మీద పోసినది నీరు కాదు, అది అగ్ని! ఈ ప్రమాదం జరగడానికి ముందు నీ మనసు లో ఎటువంటి కళంకమూ లేదు. ఇప్పుడు నీ దేహం పావనమైంది. తనంతర దానికి ఏర్పడిన పాపం పోయింది. నువ్వు ఈ సంభవాన్ని ఒక చెడ్డ కలగా భావించి ఇక అన్యుల దగ్గర జాగ్రత్తగా నడుచుకోవాలి."

ఈ తల్లి బోధన అర్థం చేసుకోడానికి మనం రామాయణంలో సీతాదేవి చేసిన అగ్ని ప్రవేశం జ్ఞాపకపరచుకోవాలి. ఈ తల్లి బోధన ప్రకారం ఆమె కూతురు ఏ పాపమూ చేయలేదు; తనలో ఎటువంటి దోషమూ, అవమానమూ, లేదని ఆమె మనసార నమ్మాలి; ఆ సీతాదేవి లాగే తన దేహంకూడా పరిశుద్ధమైందని ఆమె గ్రహించాలి; ఐతే ఈ సంఘటన గురించి ఆమె - ఏమైనా సరే - మరెవరికీ చెప్పకూడదు: కారణం, తన తల్లిలాగ మరెవరూ ఆమె మనసును అర్థం చేసుకోలేరు. ఆఖరికి ముక్తసరిగా, కచ్చితంగా ఆ తల్లి చెప్పిన సందేశం ఇది: తన కూతురు ఇక తన భవిష్యత్తులో ఎటువంటి తాపత్రయం లేకుండా జీవితం గడపాలి; పెళ్ళైయిన తరువాత తన భర్తకి తన్ను ఎటువంటి సంశయమూ, అవమానమూ, లేకుండా ఒప్పగించుకోవాలి. ఇవి ఒక తల్లి పుత్ర వాత్సల్యంతో, తన పదమూడేళ్ళ కూతురికి చెప్పిన ఉపదేశం. ఈ వాక్యాలు చదివిన తరువాత జయకాంతన్ ఎంత ధీర్ఘంగా ఆ తల్లి హృదయాని అర్థం చేసుకున్నారని మనకి బోధపడుతుంది. కాని విమర్శకులు ఈ కథ ముగింపుని ఖండిచారు; అది దుర్నీతులని బోధిస్తుందని అరిచి గీపెట్టారు. ఈ వివాదాలు, మారుమాటలు, జరుగుతుండగా జయకాంతన్ అవన్నీ సావధానంగా విన్నారు. కాని కొందరు రచయితలు అగ్ని ప్రవేశం కథని సరిదిద్దాలనే వంకలో దాని ముగింపు మార్చి కొత్త కథలు రాయడంతో - అలాంటి ఒక కథలో ఆ అమ్మాయి తన అన్నయ్య తల్లిని ఖండించడంతో ఆత్మ హత్య చేసుకుంది - వరులు తన సాహిత్యంలో జొరపడడం సహించలేక జయకాంతన్ తనే అగ్ని ప్రవేశం కథని విస్తరించి ఒక నవల రాసారు. ఆ నవల పేరు *సిల నేరంగళిల్ సిల మనిథర్గళ్.*

1972లో ఆ నవలకి సాహిత్య అకాడెమీ పురస్కారం లభించింది; ఆ తరువాత ఒక చలన చిత్రంగా మంచి పేరు పొందింది. సాహిత్య అకాడెమీ వారు ఈ నవలని ఇతర బాషలలో ప్రచురించారు. దీన్ని మాలతి చందూర్

తెలుగులో అనువాదం చేసారు. దాని పేరు *కొన్ని సమయాల్లో కొందరు మనుషులు.*

ఈ నవలని ఐదు సంవత్సరాల తరువాత మళ్ళీ విస్తరించి జయకాంతన్ ఇంకొక నవల రాసారు. అది *కుముదం* వార పత్రికలో సీరియల్గా వచ్చింది. దాని అనువాదమే ఈ *గంగా తపస్సు.*

తమిళ రచయితల చరిత్రలో ఒక రచయిత రాసిన రెండు నవలలు - ఒకే కథానాయకితో - ఐదు సంవత్సరాల ఎడబాటులో - రెండు ప్రజారంజక వార పత్రికలలో ప్రచురించబడడం ఇంతవరకు జరగలేదు అని చెప్పవచ్చు. ఆ ఏకైక గౌరవం జయకాంతన్ కే లభించింది.

ఈ ప్రచురణకి అవతారిక అర్పించిన మాలతీ చందూర్గారికి నా కృతజ్ఞతలు.

తన నవలను తెలుగులో అనువదించడానికి అనుమతి ఇచ్చి నన్ను ప్రోత్సాహించిన మూల రచయిత జయకాంతన్ గారికి నా కృతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు.

ఏండి సుందరేశన్
December 15, 2009
El Cerrito, CA 94530,
USA

# గంగా తపస్సు

## ముందు మాట

నా పాఠకులలో అధికపక్షంవారికి పరిచయమైనది నా నవల 'కొన్ని సమయాల్లో కొందరి మనుషులు.' ఆ కథలోని గంగ నా కల్పనలో పుట్టి, కథానాయికిగా రూపొంది, తన పాత్రను అతిశయమించి, అద్భుతంగా నిజ జీవితంలో పునర్జన్మ చేసిందా అనిపిస్తుంది.

ఆమె ఒక అనామకురాలుగా 'అగ్ని ప్రవేశం' కథలో ప్రవేశించి చివరకు గంగా నదిలో ఆత్మవిమోచనం పొందింది. గంగ ఈ ఆధునిక యుగంలో పుట్టి పెరిగిన స్త్రీల ప్రతినిధి. 'కొన్ని సమాయల్లో కొందరు మనుషులు' నవల ముగింపులో గంగ ఒక మెంటల్ పేషంటులాగ, గతకాల ఉపద్రవాలు తలపోసుకుంటూ కృంగిపోవడం నాకూ నా పాఠకులకు కూడ ఏ మాత్రం నచ్చలేదు.

ఇంకా చెప్పాలంటే అటువంటి తీర్పు - ప్రజలు నిరాశ, ఆశాభంగం వలన జీవితంలో కుమిలిపోవడం ఎవ్వరూ సమ్మతించరు. అది నాకూ అసహ్యమే. అందువలనే గంగ నా నవలలోనూ, నాకునూ ఒక సమస్య అయింది.

'కొన్ని సమయాల్లో కొందరు మనుషులు' నవల రాసినప్పుడు - అది దినమణి కదిర్ లో సీరియల్ గా వచ్చినప్పుడు - నేను ఆ నవలను ఇట్లా ముగించేను: "ఇది జీవితమనే సముద్రకెరటాలలో చిక్కి, మునిగి, పోరాడుతున్న ఒక అబల ఆత్మ కథ." కాని అటువంటి ముగింపు తరువాత గంగ జీవితంలో ఇంకా చాలా

సంగతులు చెప్పాలని నాకు అనిపించింది. వాటిగురించి నేను బాగా ఆలోచించేను.

నాకు కథలు మాత్రమేకాదు, నా కథలకు ఆధారమైన పాత్రలు, వారి సామాజిక ప్రశ్నల గురించి యోచించడమనేది ఒక ఉపయోగకరమైన పని. అవి ఈ సమాజంలో, సమకాలీన జీవితానికి సంబంధించిన ప్రశ్నలు కాబట్టి, వాటిగురించి పదే పదే రాయడానికి నాకు విసుగు పుట్టదు.

'కొన్ని సమయాల్లో కొందరు మనుషులు' ఒక సంపూర్ణమైన నవల అని అందరూ అంగీకరించి దానికి సాహిత్య అకాడమీవారి పురస్కారం లభించిన తరువాతకూడ (అకాడమీవారు అసంపూర్ణ నవలకు బహుమానం ఇవ్వరు) నేను ఆ నవలను విస్తరించి, దానికి అనుబంధంగా ఇంకొక నవల రాయతలచానంటే, దానికి ఏమిటి కారణం? ఒక కథ అన్నది సమకాలీన ప్రజల మరణంతో ముగిసిపోదు అనే ఊహ మాత్రమే కాదు; ఆ పాత్రలు జీవితంలో విరక్తి చెంది, కుంగిపోయి, అగాధంలో వేలాడకూడదనే వాంఛ కూడా. ఐతే ఇందులో ఏ మాత్రం కనికరమో, జాలియో లేదు. ఇది నాలో పుట్టిన అభిలాష; ఇది ఆదర్శవాదుల, రచయితుల మనోధర్మం. వారి దృష్టిలో విరక్తి, నిరాశ, ఆశాభంగం - ఇవన్నీ ప్రజల జీవితాల్లో ఏర్పడే తాత్కాలిక అవస్థలు మాత్రమే, నిత్య ఘట్టములు కావు. అవి నిత్యము కాదని నమ్మేవారు సాహిత్య నైపుణ్యం, నవ్యత, మార్పు, అనే వంకలో, రాజీ పడి, తమ కథలద్వారా అబద్ధాలు చాటి ప్రజలకు నిరుత్సాహం కల్పించరు.

అటువంటి ముగింపు ఒక సంపూర్ణ నవలలో మొదటి భాగం చివరలోనూ, రెండవ బాగం ప్రారంభంలోనూ పరిణమించింది. ఈ విధంగా 'గంగా తపస్సు' 'కొన్ని సమయాల్లో కొందరు మనుషులు' నవల రెండవ భాగముంది. ఐతే ముందు నవలను

రాసినప్పుడు, రెండవది గురించి నాకు ఏమాత్రం తలపు ఉండలేదని చెప్పి తీరాలి.

ఇంతకు ముందు ఎప్పుడైనా తమిళ వారపత్రికల చరిత్రలో ఏ రచయిత నవలైనా ఒక పత్రికలో సీరియల్ గా వచ్చి - ఐదు సంవత్సరాల తరువాత - ఇంకొక ప్రఖ్యాత పత్రికలో దాని అనుబంధంగా ప్రచురణమవడం గురించి నేనరుగను. ఇది ఒక రికార్డు అని చెప్పాలంటే ఆ గౌరవం 'కుముదం' పత్రికవారికే చెందాలి.

******

## గంగా: ముందు కథ

గంగా!

ఆమె ఒక ఎం.ఏ. పట్టభద్రురాలు. ఒక సీనియర్ గవర్నమెంటు ఆఫీసరుగా పని చేస్తోంది. తన తల్లి పితంతువు కనకంతో జీపితం జరుపుతోంది. సొంత ఇల్లు, గౌరవమైన ఆదాయం, అన్ని సంపత్తులూ ఉన్నాకూడా ఆమె జీపితం గందరగోళంగా, ఒక గురి, లక్ష్యం లేకుండా ఉంది.

ఆమె తనకు ఏనాటికీ పెళ్ళి అవదని, తను పెళ్ళి చేసుకోనని, తీర్మానం చేసుకుంది. ఎప్పుడూ చింతలో మునిగి, తక్కినవారితో ఏ పిధమైన సంబంధం, సావాసం లేకుండా ఆమె జీపితం గడుపుతోంది.

ఆమె అన్నయ్య గణేశన్ - ఆమె సంరక్షకుడు - ఒక గుమస్తా. అతనికి పెద్ద కుటుంబం, చాలాచాలని ఆదాయం. అతను ట్రిప్లికేన్

లో, నెలకి ముప్పై రూపయిల అద్దె కొంపలో, తన గయ్యాళి భార్యతో కాపురం చేస్తున్నాడు.

గంగా తన అభిమాన రచయిత ఆర్.కే.పి. రాసిన కథ 'అగ్నిప్రవేశం' చదివింది. ఆ కథ ఆమెను చాలా కలవరపరిచింది. అది ఒక కాలేజిలో చదువుతున్న అమ్మాయి కథ. ఆమె ఒక రోజు వర్షంలో ఒక యువకుని కారులో ప్రయాణం చేసింది; ఇల్లు చేరిన తరువాత ఏడుస్తూ తాను ఏదో 'పోగొట్టుకున్నట్లు' తల్లితో చెప్పింది.

కథలో ఆ తల్లికి పట్టరాని కోపం వచ్చింది. తన కూతురు కుటుంబానికి ఇటువంటి అపకీర్తి తేవడంతో ఆమెను సముద్రంలో తోసి, తానూ దూకాలని ఆమె నిశ్చయించింది. కుంపటిలో మండుతున్న కొరవిని తీసి, అలాగే తన కూతురు తలకి అంటించి దాన్ని అక్కడే కాల్చి వేదామా అని కూడ ఆ తల్లికి తోచింది. కాని కొంచెం నిదానించి, వివేకంతో, తన సమస్యను అన్ని కోణాలలో పరిశీలించిన తరువాత, ఆ తల్లి తన కూతురుని క్షమించి, ఆమెకు ఇక జీవితంలో ఎలా నడచుకోవాలో బోధించింది.

ఈ కథ గంగాలో ఎంతో వ్యథల పాటు చేసింది.

దానికి కారణం గంగా ఆ కథలోని కథానాయికి తనే అని అనుమానించడమే. కథలోని తల్లి ఆ అమ్మాయి అమాయకత్వాన్ని అర్థం చేసుకొని, రాబోయే తిట్లు, అవమానాలనుంచి తన కూతుర్ని కాపాడి, ఇక బయటప్రపంచంలో ఎలా నడచుకోవాలని మార్గం చూపింది.

కాని గంగా జీవితంలో అదే సమస్య పన్నెండు సంవత్సరాల ముందు ఎదురైనప్పుడు, కనకం తన కూతురు చేసిన తప్పుని అందరి ముందు బహిరంగంగా చాటించినందువల్ల

తల్లీ, కూతురూ చాలా ఉపద్రవాలకు గురి అయ్యారు. గణేశన్ తల్లిని, గంగాని ఇంట్లోనుండి వెళ్ళగొట్టాడు.

వెంకు మామయ్య - కనకం అన్నయ్య, ఆమెకంటే వయసులో పెద్దవాడు; చాలా పేరు పొందిన క్రిమినల్ లాయరు; అతనికి పిల్లలు లేరు - కనకం కుటుంబానికి సంరక్షణ ఇచ్చి, గంగా చదువుకి - కాలేజిలోను, విశ్వవిద్యాలయంలోను - ఆర్థిక సహాయం చేసాడు; ప్రస్తుతం గంగా చేసే ఉద్యోగానికి కూడ అతనే కారణం.

గంగా తన తల్లితో జీవిస్తోంది. కనకానికి అన్ని సౌఖ్యాలు ఉన్నాకూడ, గంగా జీవితం తక్కిన యువతుల మాదిరి లేదని బాధ. ఇంతేకాక ఇన్ని సంవత్సరాలుగా గంగా తన్ను అమ్మ అని పిలవడం కూడ మానేసిందని కనకం అందరికీ చెప్తోంది.

ఆర్.కే.వి కథ చదివిన తరువాత కనకంకి తన కూతురు జీవితం నాశనమవడానికి తనే కారణమా అనే అనుమానం కూడ కలిగింది.

గణేశన్ గంగాగురించి ఏమైనా కటువుగా మాట్లాడితే కనకం అతనికి ఘాటుగా జవాబు చెప్తుంది. గంగా జీవితం గురించి ఆమె ఎంత తాపత్రయం పడినా గంగాపట్ల ఆ తల్లికి చాలా అభిమానం; కూతురు సాధించిన విజయాల గురించి గర్వం కూడాను.

వెంకు మామయ్య మనస్సులో గంగాకి ఇంతకన్న మంచి భవిష్యత్తు లేదు, దొరకదు అనే అభిప్రాయం ఉంది. అతను ప్రముఖుడు, పండితుడు; బహురంగాల్లో వేత్త. కాని అతనికి విపరీత బుద్ధి. నిత్యమూ అతను తన అంతర్గతమైన భూతాలతో పోరాడుతున్నాడు. ఎప్పుడైనా, సమయం వస్తే, తను గంగాని ఉంచుకోవాలని అతని ఆశ. అందువలనే అతను ఉద్యోగం

నెపంతో తన ఊరు తంజావూరునించి మద్రాసుకి వచ్చినప్పుడెల్లా కనకం ఇంట్లో దిగి రెండు మూడు రోజులు గడుపుతాడు.

ఐతే, గంగా మనసుకి, మూతికాలిన పిల్లిలాగ, వెంకు మామయ్య గురించి బాగా తెలుసు. ఆమె ఒక సర్కసు ట్రెయినరులాగ మమాయ్య పంజాకు చిక్కకుండా తన్ను రక్షించుకోడానికి నేర్చుకుంది.

గంగాకి మామయ్యపట్ల కృతజ్ఞత ఉంది. ప్రస్తుతం తన అంతస్తుకి, తెలివితేటలకి, మానసిక పక్వానికి మామయ్యే కారణమని ఆమెకు తెలుసు. అందువలనే అతని బలహీనతను ఆమె భరించింది. మామయ్య అప్పుడప్పుడు ఆమె ఆత్మగౌరాన్ని ద్వంసం చెయ్యడానికి గుర్తుగా విసిరిన చలోక్తులను, ఆమె లక్ష్యం చేసేది కాదు. ఒక సారి మామయ్య ఆమెతో అన్నాడు: "నీవు ఏ మగవాడికీ భార్య కాలేవు; కావాలంటే ఉంపుడుగత్తెగా ఉండవచ్చు." అది విని "మామయ్య చెప్పేది నిజమే కాబోలు," అని గంగా తనలో తానే చెప్పుకుంది.

ఆర్.కే.వి కథ చదివి కనకం బాధ పడిందని తెలిసి వెంకు మామయ్య ఆమెను ఘాటుగా ఖండించాడు. కథలో వచ్చే తల్లి పాపాత్మురాలని, కనకం తన కూతురుపట్ల చూపిన వైఖరి సరియైనదని, ఉచితమని, అతను వాదించాడు. పుత్ర వాత్సల్యంతో కరిగిపోతున్న కనకం లాయరు అన్నయ్య నొక్కి వక్కాణించే మాటలకూ, వాదాలకూ, ఎదురు చెప్పలేక పోయింది. ఇంతలో, ఒకనాడు, అకస్మాత్తుగా, గంగా మామయ్య మాటలు విన్నాది: "దానికి (గంగాకి) సమర్థత ఉంటే వాడిని వెతికి పట్టుకొని వాడితో జీవితం చేయవచ్చుగదా?" గంగా, వెంటనే, ఆ మనిషిని, వెతకడానికి తయారైంది.

అంటే, పన్నెండు సంవత్సరాల తరువాత గంగా, గత కాలంలో, అకస్మాత్తుగా ఆమె జీవితంలో జొరపడిన ఆ వ్యక్తిని - అతని ఊరూ పేరూ కూడా తనకు తెలియదు - కనిపెట్టాలి. ఆ వ్యక్తి ఎవరు? ఎక్కడున్నాడు? ఒకవేళ ఆర్.కే.పి ఆ వ్యక్తి కావచ్చా? ఎందుకంటే ఆర్.కే.పి, రాసిన కథలో ఆ కారులో జరిగిన సంఘటనలు వర్ణించిన తీరు చూస్తే, (గంగా తప్పితే ఎవరికీ అవి తెలియవు) ఒకవేళ అతనే ఆ వ్యక్తి అయి ఉండొచ్చు అని ఆమె అనుమానించింది; కాని ఆర్.కే.పి గంగా అభిమాన రచయిత; అందువల్ల అతను ఆ వ్యక్తి అయి ఉండగలడా అని ఊహించడానికి కూడ ఆమెకు మనసు కాలేదు.

ఏమైనా సరే, ఆర్.కే.పి ని నేరుగా చూసి తెలుసుకోవాలని గంగా తీర్మానించింది. అతను గంగా ముందు చదివిన అదే కాలేజిలో లైబ్రరియన్ గా పని చేస్తున్నాడు.

గంగా ఆర్.కే.పి ని అతని ఇంట్లో అతని కథ 'అగ్ని ప్రవేశం' గురించి మాట్లాడాలనే నెపంతో కలుసుకుంది. ఆ సంభాషణలో 'అగ్నిప్రవేశం' కథలో వచ్చే హీరో, గంగా జీవితంలో జోరపడిన ఆ పాతకుని గురించి మరికొన్ని సంగతులు ఆమెకు దొరికాయి: ఇప్పుడు అతనికి పెళ్ళయింది; ముగ్గురు పిల్లలున్నారు; పెద్ద అమ్మాయి మంజు గంగా చదివిన కాలేజిలోనే చదువుతోంది.

గంగా ప్రభుని కలుసుకుంది. ఆర్.కే.పి అతన్ని ఒక gentleman అని వర్ణించినది ఎంత నిజమో ఆమెకు ఋజువయింది. గంగాకి ప్రభుగురించి అన్ని సంగతులూ, అతని మూలంగానే, బయలు పడ్డాయి.

గంగాకి ప్రభు మీద జాలి, కనికరం కల్గాయి. అతని పట్ల ఎవరికీ, అతని భార్యకుగాని, పిల్లలకుగాని, ఏమాత్రం ప్రేమ లేదు. తల్లి తోడు ఉన్నాకూడ గంగా తను ఒక పరాయి మనిషిలాగ,

ఒంటరిగా కాలం గడుపుతోంది. అందువలనే కాబోలు ఆమెకు ప్రభుతో ఒకవిధమైన బంధం ఏర్పడింది. ప్రభుకి ఇంట్లో భార్య, పిల్లలు ఉన్నాకూడా ప్రేమ అనేది ముచ్చుకికూడ దొరకదు; అతని తండ్రి, తను ఉన్నంతకాలం, తన సుపుత్రుడు ఎందుకూ పనికి రాడని నిశ్చయం చేసుకున్నాడు.

ప్రభు వైఖరిని అతని మొండితనం, చింతలేని ప్రవర్తన బాగా అర్థం చేసుకున్న గంగా, నిదానంగా, ఓర్పుతో, చాలా జాగ్రత్తగా ప్రభుకి కొత్త మార్గం చూపించిందీ. ఏది ఏమైనా సరే, ఇందులో తనకేమీ నష్టం లేదనే అభిప్రాయంతో గంగా ఉదార స్వభావంతో ప్రభుకి- సహృదయుల స్నేహం, సానుభూతి ఎరుగని అతనికి - తన ప్రేమను ధారపోసింది.

తన దుర్ప్రవర్తన వలనే గంగావంటి అమాయకురాల జీవితం పాడయి శూన్యంలో పడిందని, దానికి తనే పాపపరిహారం చెయ్యాలని ప్రభు పరితపించాడు. ఆమె జీవితాన్ని మార్చి గంగాకి మంచి భవిష్యత్తు చూపాలని ప్రభుకి తీరని ఆశ. 'గంగా ఒక దేవత; పెళ్ళిచేసుకొని సంతోషంగా కాపురం చేయడానికి ఆమెకు అర్హత ఉంది. ఒక తండ్రి స్థానంలో నేను ఆమెకు సంబంధం కుదురుస్తాను' అని అతను నిశ్చయించాడు.

"నీవు మా అమ్మాయి మంజులాగ!" అనే ప్రభు మాటలు విని గంగా మనసు కరిగింది. సొంత తండ్రిని చూసి ఎరుగని గంగా ప్రభు మమకారం చూసి లోలోపలే మురిసిపోయింది. క్రమంగా అతని సహజమైన ప్రవర్తన చూసి అతని ప్రేమలో పడింది.

ఏమైనాసరే ప్రభుతో తన సంబంధం కోల్పోడానికి వీలులేదని గంగా నిర్ణయించుకుంది. తన తల్లిని, ఇంతకాలం ఎవరి పోషణలో ఆమె పెరిగిందో ఆమెనుకూడ వదలిపెట్టడానికి గంగా సిద్ధమయింది. ప్రభుపై ఆమెకున్న అభిమానంచేత వెంకు

మామయ్యతోకూడా విరోధం పెట్టుకుంది; అతని వెధవ చేష్టలకు మంగళం చెప్పింది. అటువంటి వైఖరి, స్వతంత్రంగా నడచుకోవడానికి ఆమెకు ఇప్పుడు వీలయింది. అటువంటి అవకాశానికి మామయ్యే కారణమయ్యాడు. అవమానంతో తలవంచుకొని అతను గంగా ఇంటినుండి వెళ్ళిపోయాడు.

ఆ తరువాత వెంకు మామయ్యగురించి ఏమీ తెలియలేదు. ఇంతకాలం గంగాకి ప్రభుపై తనకున్న యావ గురించి బాగా అర్థం కాలేదు. ఐతే ఇప్పుడు ప్రభుతో ఎటువంటి పొత్తు లేకపోవచ్చు అని స్పష్టమవగానే ఆమెకు ఈ సంపర్కం ఎంత ముఖ్యమో బోధపడింది

ఆర్.కే.పి గంగాతో ఆమె పెళ్ళి సంబంధం గురించి మాట్లాడానికి వచ్చినప్పుడు గంగా, కాస్త అల్లరి చేసి చూద్దామని, అతన్ని ప్రోత్సాహించింది. కాని అమెకు విరుద్ధంగా ఆమె తల్లి, అన్నయ్య అందరూ గంగా ఆ పెళ్ళికి సమ్మతించాలని కోరారు. ప్రభు మనసంతా ఆ సంబంధం సఫలం అవడం మీదనే ఉంది. అతనికి మరేమీ లక్ష్యం లేదనిపించింది.

మరికొన్ని రోజుల్లో గంగా వ్యవహారం, దురదృష్టవశాత్తు చిక్కులో పడింది. చిట్టచివరకు గంగా మనసులో ఏముందో ప్రభుకికూడా అర్థమవలేదు. గంగా బాహాటంగా ప్రభు తన్ను భార్యగానో లేక సహవాసిగానో అంగీకరించాలని వాదించింది. ఆమెను సొంత కూతురుగా భావించే ప్రభుకి ఆమె ప్రవర్తన చిరాకు కలిగించింది.

ప్రభు మెల్లిగా ఆమె జీవితం నుంచి జారుకున్నాడు. అతనిలో ఇంతవరకు గంగాపై ఉన్న ఉన్నత అభిప్రాయాలు మాయమయ్యాయి. అతను ఎవరి మనోబలం, పట్టుదల శ్లాఘించాడో వాళ్ళు ఇలా

అయిపోవడం చూసి అతనికి మానవ జీవితంలో నమ్మకం పోయింది. అతను మళ్ళీతాగడం మొదలు పెట్టాడు . . . ..

గంగా ఒంటరిగా నిలిచిపోయింది; ప్రభుతో అన్ని బంధాలు పోయాయి. కాని ఆమె ఎప్పుడూ అతనిగురించే ఆలోచిస్తూ ప్రతిదినం అతనితోనే తను కాలం గడుపుతున్నట్లు కల్పించుకుంటూ జీవిస్తోంది. ఆమె జీవితంకూడ,ప్రభు జీవితంలాగే, వ్యాకులంతో, సాగుతోంది.

గంగా తల్లి, అన్నయ్య, వదిన, అందరూ గంగా ప్రవర్తన గురించి చాలా బాధ పడుతున్నారు. అందరికీ ఆమె అంటే భయం.

******

# గంగా తపస్సు

# 1

మింగు . . . దిగమింగు . . బేబీ, ఒక గుక్కలో మింగు!.

నా గొంతంతా మలమల మాడిపోతోంది. . . నోరంతా ఒకటే కటువు . . కడుపులో తిప్పుతోంది.

ఇదిగో . . నా జీవితమంతా నా కళ్ళముందే భగ్నమవడం నేను చూస్తున్నాను. ఈ గుప్పెడు విస్కీలాగే రాత్రి పగలు, క్రమ క్రమంగా, జారిపోతున్నాయి . .

ఇంకో గుక్క!

నాగురించి, పదే పదే, తలచుకుంటే నాకు అసహ్యంగా ఉంది. నాకు ఈ జీవితంలో ఎటువంటి ఆశక్తి లేదు. నా జీవితానికి ఏమైనా అర్థం పర్థం ఉందా? అంతా శూన్యం అనిపిస్తోంది . .

ఇంకో గుక్క! నీకు మీ అమ్మ చెప్పిన మాటలు గుర్తున్నాయా? ఆమె గొంతు బిగపెట్టి, కసురుతూ ఏమంది?: "పో! ఎక్కడైనా పోయి చచ్చిపో!"

అసలు నేనెందుకు చావాలి? నేను చచ్చిపోతే అంతా సరైపోతుందా? ఈ ప్రపంచంలో ఆడవారి బ్రతుకు ఇలాగ ఉన్నంతవరకూ ఇదీ నా బ్రతుకే! . . గంగా చావడం జరుగదు!

గంగా చావదు . . ఆమె ఒక పదిహేను సంవత్సరాల అమాయకురాలుగా ఒక మగవాడి చేతిలో చిక్కుకొని

మోసపోతుంది . . అదే సమయం ఎవడైనా మగవాడు ఆమెను మోసం చేయగలనని వాదిస్తే వాడికి మంచి పాఠం నేర్పుతుంది. ఒక మతోన్మాదిలాగ ఘోరమైన ఆచారలతో దేవుళ్ళ సంతుష్టికోసం తన తలనుకూడ ఖండించడానికి సిద్ధమైనట్లు, అతని కోసం తాపత్రయపడుతూ ఉంటుంది . .

కాని ఆమె తన్ను, ఒక తల్లిలాగ, ఆ ఆర్.కే.పి కథలో వచ్చే తల్లిలాగ, కాపాడుకుంటుంది. ఆ తల్లిలాగ తెలిపితో ఇలా చేయాలి, అలా చెయ్యవద్దు అని బుద్ధి చెప్తుంది. గంగాకి ఆకలివేస్తే ఆమెకు భోజనం పెట్టి, ఆమె చీకటిలో భయపడితే ఆమెను తన కౌగిటలో తీసుకొని, ఇలాగ నిత్యయమూ గంగా సంరక్షణకోసం పాడుపడుతుంది.

ఒక తల్లిలాగ నేను నన్ను కాపాడుకుంటాను . . . .

నేనెవరికీ తల్లి కాలేను; నేనెవరీ బిడ్డనూ కాను; మరి, నేను నాకోసమే జీవించాలి . . . .

** ** **

ఎప్పటిలాగే, ప్రతిరోజూ, ఉదయం, సాయంకాలం, గంగా వాకింగ్ వెళ్తోంది. ఆమె నడుస్తూవుంటే ఏవో తీయని ఊహాలలో పరవశమై గాలిలో తేలుతున్నట్లు అనిపిస్తుంది.

ఆమె గురించి ఎన్ని వదంతులు! ఎన్ని గుసగుసలు! అవును, ఎందుకు మాట్లాడరు?

ప్రతిదినం కారులో ఆమె ఇంటినుండి ఆఫీసుకి, తిరిగి ఆఫీసు నుండి ఇంటికి ప్రయాణం చేస్తుంది. కొన్ని రోజుల్లో తనే కారు డ్రైవు చేస్తుంది. ఆమెతో తక్కిన ఆఫీసరులుకూడా ప్రయాణం

చేస్తారు. వారికి ఆమె తన ఇంట్లో పార్టీలు ఇస్తుంది. గంగా స్వేచ్ఛగా తిరిగే పిట్టలాగ రెపరెపలాడుతోంది.

ఎదురింట్లోనించి చూస్తే గంగా ఇంటి డాబా మీద జరుగుతున్న పార్టీలలో పాల్గొనేవారు కనిపిస్తారు, మాయమౌతారు. వాళ్ళెవరని బాగా గుర్తు తెలియక పోయినా అప్పుడప్పుడు వాళ్ళు తమ చేతిలోని వైను గ్లాసులు పైకెత్తినప్పుడూ లేక తమలో తామే సందేశాలు అందించుకున్నప్పుడూ కొందరి దృష్టిలో పడతారు.

** ** **

చూడనీ, నాకేం పోయింది? నన్నెవరు చూస్తున్నారని నేను పదే పదే గమనించగలనా ఏమిటి? నన్ను అందరూ చూస్తున్నారని, కబుర్లు చెప్పుకుంటున్నారని తెలిసి నాకేం కావాలి? ఆ గమనింపు అంతా వదలిపెట్టి చాలా రోజులయింది . . కాని నన్ను నేను బాగానే గమనిస్తున్నాను. అంటే objectiveగా, ఒక మూడవ మనిషిలాగ, మొహం చిట్లకుండా గమనిస్తున్నాను అన్న మాట . . .

నేను తాగుతున్నాను . . అది నిజమే! అవును, మరి ఎందుకు తాగుతున్నాను? నేను వైను తాగుతూనే, గాంధిగారు స్త్రీలకోసం రాసిన పుస్తకాలు చదువుతున్నాను. నేను కొంచం రిలాక్స్ అవడానికి తాగితే తప్పా? తప్పో ఒప్పో, తప్పే అనుకుందాం, ఇది నాకు సంబంధించిన ప్రశ్న! . . అసలు మగవారూ, ఆడవారూ ఎందుకు తాగుతారు? గంగా ఎందుకు తాగుతోంది? అందుకే నేనన్నాను: గంగాని నేను అర్థం చేసుకొని, objectiveగా చూస్తున్నానని . . గంగా అంటే ఎవరు? ఆమె ఒక మనిషి మాత్రం కాదు . . ఒక్కొక్క సమయంలో, ఒక్కొక్క మూడ్లో ఒక్కొక్క గంగా ఉంది. కాలేజిలో చదువుకున్న గంగా వేరు; కాలేజీనుండి తిరిగి వచ్చిన గంగా వేరు . . . ఆ రోజు, ఆ రోజు మాత్రం;

దానితరువాత అటువంటి రోజు మళ్ళీ రాలేదు. ఆనాడు కారులో ఎక్కిన గంగా . . తరువాత కారునించి దిగిన గంగా . . ఒక్కొక్క ఘట్టంలో ఒక్కొక్క మాదిరిగా ఉన్నాకూడా, గంగా అనేది, మార్పు చెందని ఒక్కర్తే! మూలం ఒక లోహం, అది మారదు! ఐతే మరి, గంగా ఎందుకు తాగుతోంది?

నేను తాగుతున్నానని కబుర్లు చెప్పుతున్నారే . . వదిలెయ్యండి . . ఇక నా తాగుడుగురించి బాధ పడుతున్నారే . . అంటే మా అమ్మ, అన్నయ్య, వదిన . . నేనెందుకు తాగుతున్నానని వాళ్ళు ఎప్పుడైనా ఆలోచించారా?

అమ్మ నన్ను చూడడానికి వస్తూ పోతూ ఉంటుంది - బంతిలాగ. అంటే బంతి రోజంతా దెబ్బలు తింటుంది. వదిన ఏమైనా చెప్పితే అమ్మ నా దగ్గరకి వస్తుంది; నేను ఏమైనా అంటే వదిన దగ్గర వెళ్తుంది. లేకపోతే నన్ను పిడచి వెళ్ళిపోతానని దడిపిస్తుంది. నేను కోపంతో Get out! అని అరుస్తాను. వెంటనే అమ్మ తన రెండు చేతులూ నా మొహందగ్గర పెట్టి `నీవేం మనిషివే!' అని తిడుతుంది. ఇది రోజూ జరిగే ఒక నాటకం. . .

ఇవాళ ఉదయం అమ్మ మెట్లెక్కి మేడమీద నా గదికి వచ్చేసింది. నేను ఎన్నిసార్లు దానికి చెప్పేనో! `కావాలంటే నన్ను ఒకసారి పిలు; నేను నిన్ను వచ్చి చూస్తాను' అని. కాని ఆవిడకి నా గదికి వచ్చి, నా గది తీరు, నేనేం చేస్తున్నానో చూడాలి . . .

"చూడు . . నీవు చెడిపోవాలనే నిర్ణయించుకున్నావా? ఇదేం గ్రహచారం? నువ్వు తాగుతున్నావని అందరూ అంటున్నారే? ఇవన్నీ చూడాలనే ఆ భగవంతుడు నన్ను పుట్టించాడా?" ఏమేమో చెప్పుకుంటూ ఏడుస్తున్నాది. ఏడ్పు ముగించనీ అని నేను ఊరుకున్నాను.

"ఇదిగో చూడు! నేను ఇప్పుడు తాగటం లేదు .. నేను ఇప్పుడు ఆఫీసుకు వెళ్ళాలి..." అని ఆమెను తరిమాను. నేను ఏం చేసినా ఆమె తను చెప్పతలచుకున్నదంతా చెప్పినతరువాతనే కిందకు వెళ్ళింది.

వీళ్ళందరూ గొప్పగా నేను తాగుతున్నానని అంటున్నారే, నేను రోజంతా తాగుతూ ఉన్నానా? కొంత మంది పగలు తాగలేకపోతే రాత్రంతా తాగుతారట! నేను అలాగేమైనా చేస్తున్నానా? నాకు tension ఎక్కువైతే - అంటే నా బాధల నుంచి తప్పించుకోడానికి కొంచెం తాగుతాను. అదేం తప్పా? తప్పని వీళ్ళంటున్నారు.

వాడుకగా తాగాలంటే నేను ఒంటరిగా ఇంటి డాబా మీద తాగుతాను. నా జీవితం లాగే, దాని కటువును అనుభవిస్తున్నట్లు, గుక్కలు మింగుతాను. ఆ సమయంలో పక్కన ఎవరో ఉన్నట్లు ఊహించుకుంటాను. అంటే నన్ను నేనే మోసం చేసుకుంటాను అన్న మాట. అందులో తప్పేం ఉంది? నేను మరెవరినీ మోసం చెయ్యలేదు కదా?

డాబాలో గడియారం పన్నెండు గంటలు కొట్టింది. నా దేహమంతా ఒణుకుతోంది. నేను చేతిలో ఒక గ్లాసులో విస్కీ పోసుకొని నిల్చున్నాను; నా అరచేతులు గ్లాసుని గట్టిగా ఒత్తుకొని ఉన్నాయి. ఎవరో నా కోటుని తీసి నన్ను కప్పుతున్నారు. నేను కళ్ళు మూసుకుంటూ, ఒక బిడ్డలాగ, కొంచెం కొంచెంగా తాగుతున్నాను ..

గంగా!

నన్ను ఎవరో నన్ను పిలుస్తున్నారు ..

తన రెక్కలలో రక్షణ కోరే పిట్ట లాగ నేను ఆ అని జవాబు చెప్తున్నానట. ఇలాంటి కల ఒకటి; ఒక గ్లాసు ఖాళీ ఐపోయింది . . .

ఆ కోటు నా భుజం మీద వేలాడుతుంటే నేను డాబా మీద ఈ చివరనుండి ఆ చివరకు నడుస్తున్నాను . . నా దేహమూ, మనసూ అలిసిపోయినంతవరకు నడచి తరువాత మంచం మీద దూకి నిద్రపోవాలి! కాదు, చావాలి! అది ఒక తాత్కాలిక చావు! పొద్దున మళ్ళీ లేచేవరకు అంతే; ఆ తరువాత పునర్జన్మ!

ఇదంతా నా కల్పన మాత్రమే. నా జీవితంలో నిజంగా జరిగేది చాలా తక్కువ; కల్పన ఎక్కువగా ఉంది. అది మహా సముద్రంలాగ లోతులోను, కొలతలోను, బాగా పెరుగుతోంది. తక్కినవాళ్ళకి ఇందులో ఏం నష్టం?

నేను పదే పదే సారాయి పోసుకుంటూ, గ్లాసులో కలుపుకుంటూ, కొంచెం కొంచెంగా రుచి చూస్తున్నాను. నా కడుపు మాడిపోతున్నా ఎలాగో జీవితం గడుపుతున్నాను. ఇందులో నాకేమైన ఆనందమా? లేదు. నేను జీవించేది ఒక నిర్బంధం వలన; నా తాగుడు కూడ అలాగే. ఎవరికి తెలుసు? రాబోయే రోజుల్లో ఇదే ఆవేశంతో నేను ఈ తాగుడికి good bye చెప్పగలను . . . .

తాగడం దురలవాటని, తాగితే బుర్ర గిర్రున తిరిగుతుందని, మైకం కమ్ముతుందని, అందరూ అంటున్నారు. కాని నాకు అటువంటి ప్రశ్నలేవీ లేవు. నేను తాగుబోతు కాను. నేను తాగకుండా ఉండగలను . . కాని ఎందుకలా ఉండాలి?

ప్రభు నాతో ఎప్పుడూ ఉండాలని నేను అంటున్నాను. ఎందుకు? ఇదే మీ తప్పనిసరి కాదు, ఇది నా పట్టుదల!

ఆ రోజు ప్రభు నాకు good bye చెప్పినప్పుడు ఆ సారాయి సీసాను విడచిపెట్టకుంటే నేను తాగేదాన్నా? అది కావాలని వెదికేదాన్నా? "మీరు వేసుకున్న కోటునైనా ఇచ్చి వెళ్ళండి . ." అని అతన్ని పట్టుకొని బ్రతిమాలేదాన్ని . .

ఎవరైనా మనల్ని విడచిపోయారంటే వారు వదలిపెట్టిన సామాన్యమైన వస్తువులు కూడ చాలా ముఖ్యమైనవిగా కనిపిస్తాయి కదూ? అలాగే అతను విడచిపెట్టిన సిగరెట్టు పేకెట్టు, గ్రే కలరు కోటు నాకు పవిత్రంగా ఉన్నాయి. ఆ సారాయి సీసా ఇప్పుడు ఖాళీ అయిపోయింది, దాని తరువాత ఎన్నో సీసాలు . . కాని ఆ సీసా తన చివస్ రీగల్ లేబిలు చెదరకుండా - ఆ బీరువాను అలంకరిస్తోంది.

మళ్ళీ ప్రభు వస్తే? . . అతనెందుకు వస్తారు? . . ఏమో, ఎవరికి తెలుసు? తాగుబోతు మనసు ఎలా పని చేస్తుందో, ఎవరు చెప్పగలరు? అతను వచ్చాడే అనుకుందాం . . నేను తాగడం చూస్తే అతనికి ఏమనుపిస్తుంది? తన కూతురు మంజు తాగుతుందని ఊహించుకోడం వలన నా మీద పెద్ద కోపం వస్తుందా? పాపం . . అతను నన్ను చూసి ఏడ్చినా నేను ఆశ్చర్యపోను . . .

## 2

ఇవాళ ఉదయం అమ్మ మళ్ళీ ఏడ్చింది . . నాకోసం ఆమె ఏడుస్తుంటే నాకు చాలా బాధగా ఉంది. వీళ్ళందరూ ఏడవడానికి ఇప్పుడు నాకు ఏం ఐపోయింది? వీళ్ళకు నా మీద జాలి కాబట్టి ఏడుస్తున్నారా? కాదు, వీళ్ళకు నా మీద అసూయ. నా మీద అసూయ పడని మనిషి ఒక్కడే ఒకడు - ప్రభు! అతనికి ఎటువంటి బలహీనతలున్నా ఒకటి మాత్రం నిశ్చయం: అతనికి నా భవిష్యత్తు బాగుండాలని తీరని ఆశ. అందువలనే నేను తాగడం చూసి

అతను ఏమవుతాడో అని నేను భయపడుతున్నాను. కాని నేను తాగుతున్నానని అతనికి తెలియాలి అని నా కోరిక . . అతనితో కలిసి నేనూ తాగాలి . .

నేనేమీ మత్తెక్కి నాశనమైపోను. చాలా గొప్పవారి బిడ్డగా పుట్టినవారే, పిత్రార్జిత ధనాన్ని వృధా చేసి, తాగి చెడిపోతారు. నిత్యమూ తాగడం నాకు వీలుకాదు. .

ఉదయం లేవగానే, రాత్రి వరకు, అంటే ఈ డాబా మీద విస్కీ గ్లాసుతో కూర్చున్నవరకు నేను ఎన్ని పనులు చేస్తున్నాను! ఆఫీసులో ఎన్ని బాధ్యతలు నాకు! ఎన్ని సమావేశాలూ, మీటింగులూ attend చేస్తున్నాను!

అందులోను ప్రస్తుతం నాకు దొరికిన డిపార్టుమెంటు ఒక శోకమయమైన ప్రపంచం అని చెప్పాలి. అకస్మాత్తుగా మరణించిన వ్యక్తుల భార్యలకూ వారి పిల్లలకూ ఆర్థిక సహాయం చేయడమే మా డిపార్ట్ మెంటు పని. ఈ దౌర్భాగ్య స్త్రీల విన్నపాలని పరిశీలించి వాళ్ళకి చేరవలసిన డబ్బుని వినియోగించాలి.

ఐతే ఇందులో చాలా చిక్కులున్నాయి. ఆ వితంతువుల గత జీవితాల్లో కొన్ని ప్రశ్నలుంటాయి. 'నేను అతని భార్యను' అని చెప్పుకుంటూ ఒకామె మనవి చేసుకుంటుంది. రెండురోజుల తరువాత ఇంకొక స్త్రీ అతని మూలంగా తనకి ఇద్దరు ముగ్గురు పిల్లలు ఉన్నారు అని చెప్పుకుంటూ ముందుకు వస్తుంది; తన వాదాన్ని బలపరచాడానికి ఒక చేతి బిడ్డతో హాజరవుతుంది. ఇటువంటి కష్టాలు చూస్తే నాకు రాత్రి నిద్ర పట్టదు. ఆడదిగా పుట్టినందువల్ల ఇవన్నీ నన్ను బాధిస్తున్నాయి. నా ఉద్యోగ ధర్మంలో, బయటకు నా బాధను చూపకపోయినా, మనసులో నేను చాలా కష్టపడుతున్నాను. ఇలాంటి ప్రశ్నలు ఇంతకు ముందు ఏ డిపార్టుమెంటులోనూ నాకు రాలేదు. ఉద్యోగం చెయ్యాలని

వచ్చినతరువాత మన మనోభావానికి తగినట్టు పని చేయాలంటే అది వీలవుతుందా? ఏదోవిధంగా, మనసార, మానవ సమాజానికి హాని చెయ్యకుండా ఉంటే అదే చాలేమో అనిపిస్తుంది.

మా డిపార్టుమెంటు లో పని చేసే ఒక ఆఫీసరు - అతను ఎంత కఠిన హృదయుడైనాకూడా - ఇంకొక ఆఫీసరు లేక అతని కుటుంబం పడే ఇబ్బందులను తెలుసుకుంటే అతనికి దాక్షిణ్యం కలుగుతుంది. నాకూ కొత్తలో అలాగే ఉండేది. కాని, ఇప్పుడు, ఇన్ని సంవత్సరాల తరువాత, నాకు కూడ పరుల కష్టాల మీద ఉపేక్ష కలుగుతోంది.

ప్రజలు తమ పిల్లలకోసం పెనగులాడడం చూస్తే నాకు ఒకటే చిరాకు. దాన్ని చిరాకు అనొచ్చా? వాళ్ళను చూసి 'ఇది మీకు కావల్సిందే!' అని గట్టిగా గద్దించాలనిపిస్తుంది. కాని తరువాత నాకెందుకు ఇంత కఠిన హృదయం అని నా మీదే నేను అసహ్యపడతాను. చివరకు ఈ చిరాకు, దీనికి ముందు చూపిన దయ . .వీటికేమి అర్థం లేదు, అంతా శూన్యమయం అనిపిస్తుంది. ఇలాంటి పరిస్థితిని tension అంటున్నాను; ఈ శూన్యాన్ని మరచిపోవడానికి నేను తాగుతున్నాను.

లేకపోతే ఇలాంటి కఠిన హృదయంతో ఆఫీసులో మనం చేయవలసిన ధర్మాన్ని చేసి మంచి పేరు పొందడం ఎలాగ?

నేను ఎటువంటి ఆఫీసరో అందరికీ మా ఆఫీసులో తెలుసు. ఇదిగో, ముఖ్యంగా ఈమెకు తెలుసు!

** ** **

"May I fix you a drink?" అని ఒక సీసా మూతను తీస్తూ పక్కన నిలబడేది ఎవరు?

ఇంటి డాబా మీద ఏదో ఆలోచనలో మునిగిపోయి, ఖాళీ గ్లాసుతో చెయిపడి గోడ మీద ఆనుకొని ఉన్న గంగా తల పైకెత్తి చూసింది. మెల్లమెల్లగా ఆమె దృష్టిలో ముసిముసినవ్వులతో చీకటి వెలుగుల మధ్య మిసస్ మాన్యూల్ కనిపించింది.

"Thanks!" గంగా నవ్వుతూ ఇక చాలని సైగ చేసింది.

ప్రతిదినం ఆఫీసుపని ముగించిన తరువాత మిసస్ మాన్యూల్ గంగాతో ఆమె కారులో ప్రయాణం చేస్తుంది. ఆమె గంగా స్నేహితురాలు, శ్రేయోభిలాషి అని కూడా చెప్పవచ్చు. కాని ఇంతవరకు గంగా అలాగ, అంటే తన అంతరంగ సంగతులను పంచుకొనే మనిషిగా, ఆమెను భావించలేదు. ఐతేనేం, మిసస్ మాన్యూల్ కి గంగా గురించి అన్ని సంగతులూ తెలుసు.

ప్రభు గంగా జీవితంలోనుంచి గభీమని జారిపోయాడు; అతను ప్రతీ దినం గంగాని తన కారులో ఆఫీసులో దిగబెట్టి, తిరిగి సాయంకాలం ఆమెను కలుసుకోవడం, గంగా ప్రభుని 'My man!' అని సంతోషంగా పిలవడం , ఇవన్నీ మిసస్ మాన్యూల్ కి బాగా తెలుసు. ఐతే గంగా తన అంతరంగ విషయాలను మిసస్ మాన్యూల్ తో మాట్లాడానికి గంగా పదవి, హోదా అడ్డంగా ఉన్నాయని ఆమెకు బాగా అర్థమయింది.

ప్రారంభంలోనే మిసస్ మాన్యూల్ కి గంగాపై సానుభూతి కలిగింది. గంగా ఆఫీసులో, ఫుసుక్కున, ఉన్నపాటుగా, సహోద్యోగలను తిట్టడం, కేకలేయడం, ఇవన్నీ దగ్గరనుండి చూసిన తరువాత ఆమెకు ఒకటే బెంగ: బహూశా ఇటువంటి మనుషులు తికమకపడి, చివరకు మెంటల్ పేషంటుగా అవుతారేమో? అతిత్వరలో గంగా పరిస్థితి ఆమెను కదిలించింది: అటువంటి సంఘటనల తరువాత గంగా మళ్ళీ స్నేహభావంతో

అందరితో మాట్లాడింది. అన్యోన్యమైన మిత్రులులాగ క్షమాపణ కోరింది.

"మిసస్ మాన్యూ్యల్?"

"ఎస్ మేడం."

" . . నేను ఇప్పుడు బాగా మారిపోయాను కదూ? . . " అని అడుగుతున్న గంగా చేయి పట్టుకొని మిసస్ మాన్యూ్యల్ ఆమెకు సానుభూతి తెలిపింది.

"మేడం, నాకు తెలుసు . . మీరు relax చేయాలి. నేను ఒక woman కాపట్టి మిమ్మల్ని బాగా అర్థం చేసుకోగలను."

సాయంకాలం ఆఫీసు మూసిన తరువాతకూడా వారిద్దరు చాలా ఓవర్ టైం పనిచేసి గంగా ఇంటిలో రిలాక్స్ అవుతారు. మిసస్ మాన్యూ్యల్ గంగాన్ని ఆమె సొంత ఇంట్లో ఒక అతిథిలాగ భోజనం, డ్రింక్సు ఇచ్చి గౌరపిస్తుంది.

రాత్రి తొమ్మిది గంటలకి గంగా ఇంటి పక్క రోడ్డులో ఒక మోటారుబైకు వచ్చి ఆమె ఇంటి ముందు ఆగుతుంది.

మిస్తర్ మాన్యూ్యల్ వచ్చేసాడన్న మాట. ఇక మిసస్ మాన్యూ్యల్ గంగాకి గుడ్‌బై చెప్పి భర్తతో తన ఇంటికి వెళ్ళిపోతుంది.

కీచు గొంతుకతో, కంపించే పెదిమలతో గంగా మిసస్ మాన్యూ్యల్‌కి వీడ్కోలు చెప్తుంది. ఆమెను సాగనంపిన తరువాత తనకు రాబోయే ఒంటరితనం గురించి ఆమె ఆలోచిస్తుంది. ఆ మోటారుబైకు వెళ్ళిన తరువాత చాలా సేపు ఖాళీగా ఉన్న ఆ వీధిని చూస్తూ ఏమో మత్తెక్కినట్లు నిలబడుతుంది . . .

గంగా మళ్ళీ గ్లాసులో విస్కీ పోసుకొని తన కోటుని భుజం మీద కప్పుకొని తిరిగి డాబా మీద అటూ ఇటూ నడుస్తోంది. ఒక గుక్కను మింగిన తరువాత 'మిసస్ మాన్యూల్' అని తనలో తనే చెప్పుకుంటుంది.

'ఓ.. మరచిపోయాను! ఆమె వెళ్ళిపోయింది కదూ?'

ఆ మాటకు వస్తే మిసస్ మాన్యూల్ జీవితం మాత్రం సంతోషంగా ఉందా ఏమిటి? ఆమె భర్త ఒక తాగుబోతు; ఏ పనీ చేయడం అతనికి చేతకాదు. ఒకానొకప్పుడు అతను పేరు పొందిన బాక్సరు. కాని ఆ గొప్ప పేరుకి చిహ్నంగా అతని ఎడం భుజం చిత్తయిపోయి, ఎడం చెయ్యి బొత్తిగా పనికి రాకుండా పోయింది. కాని మిస్టర్ మాన్యూల్ మంచి బలశాలి. తన కుడి చేతితో ఎడం చేతిని పట్టుకొని, దాన్ని పైకెత్తి, బైకు హేండిల్బార్ మీద పెడతాడు; అప్పుడు అతను తానొక విమానం నడుపుతున్నట్లు ఊహించుకుంటాడు. ఆ తరువాత అసలు విమానం నడిపే పైలట్లాగ మారుతాడు. మిసస్ మాన్యూల్ అతన్ని, ఒక పిల్లిలాగ బిగపట్టుకొని, వెనక కూర్చుంటుంది. ఆమెకు ఎప్పుడు కావాలంటే ఆ క్షణం మిస్టర్ మాన్యూల్ మోటర్ బైకుతో హాజరవుతాడు. వాళ్ళ దాంపత్యంలో నౌకరీ ఉంది. ఎప్పుడైనా వారి మధ్య ఏమైనా ప్రశ్న వస్తే - అంటే ఆ నౌకరు ఎవరు - భార్యా లేక భర్తా? - అప్పుడు ఆ దాంపత్యానికి భంగం రావొచ్చు.

మాన్యూల్ దంపతులలో అలాంటి ప్రశ్నలేవీ లేవు. మిస్టరే నౌకరు. అతనే నాకు సారాయి సప్లై చేస్తాడు. మిస్టర్ మాన్యూల్ మొహం చూస్తే నిత్యమూ తాగుతున్నట్లు కనిపిస్తాడు. మిసస్ మాన్యూల్ అతన్ని ఒక మృగంలాగ తర్ఫీదు చేసి విధేయుడుగా మార్చింది. ఇంట్లో ఎన్నో నిబంధనలు, విధులు; మిసస్ ఇంట్లో ఉంటే మిస్టర్ గేటు దాటి బయటకు రాడు. కాని అతను మా ఇంటికి

వస్తే నేను మేడ మెట్లవరకు రమ్మంటాను. నా డ్రైవర్ లాగ, నా ఆఫీసు ప్యూన్ లాగ మిస్టర్ మాన్యూల్ సారాయి కేసుతో హాలులో నిలబడతాడు. అతని కుడి చెయిలో ఒక బాక్సర్ పచ్చబొట్టు ఉంది; అతను ఒకసారి తల గోకుకున్నప్పుడు నేను చూసాను. నా దగ్గర డబ్బేమి అడగకూడదని మిసస్ మాన్యూల్ అతనికి చెప్పింది; నాతోకూడా చెప్పింది. కాని అతను తల గోకుతూ నన్ను అడుకుతాడు. నేనూ ఇస్తాను. పాపం!

మగవారిని చూస్తే పాపం అనిపిస్తుంది. ఆడవారికీ అంతే! భార్య భర్తలనే సంబంధం వస్తే ఒకరి మీద ఒకరు జాలి పడవలసిందే! కాని అటువంటి సంబంధమే చాలా అర్ధమైనదని అందరూ అంటున్నారు. అవును, అందులో చిక్కుకున్నవాళ్ళు అలాగే నమ్మి తీరాలి . .

** ** **

నేను పెళ్ళి చేసుకుంటేనేం, చస్తేనేం? ఎందుకు ఈ ప్రభు నా ఇంటికి రావడం మానేసారు? నన్ను అతను ఇలాగ ఎందుకు తృణీకరిస్తున్నారు? ఆ నాడు బస్ స్టాపు లో తన కారుని ఆపి నన్ను బలవంతంగా కార్లో తీసుకువెళ్ళినప్పుడు అతనికి రవంతైనా బాధ ఉండలేదు! నేను రాను అని చెప్పి ఉంటే! నేనెందుకు అలా చెప్తాను? నిజంగా జరిగింది ఏమంటే ప్రకృతిలో ఆడ మగవారి మధ్య ఉన్న ఆకర్షణ. నేను అతన్ని నమ్మాను, అందువలనే పారిపోలేదు . . ఇప్పుడూ అంతే . . నాకు అతని మీద విశ్వాసం ఉంది. .అతను My man!! మిసస్ మాన్యూల్ తన భర్తను 'Come here, at once!' అని అధికారం చేయటం లేదూ? అది ఆయన ఆమెకు ఇచ్చిన హక్కు! నాకూ అటువంటి హక్కు ఉంది! నేను ఎందుకు ప్రభుని ఇప్పుడు పిలవకూడదు? సరే, నా హక్కును నేను ఇప్పుడు ప్రయోగిస్తాను. మరి నేను పిలిస్తే, రావడం, రాకపోవడం అతని ఇష్టం . . ఇప్పుడు నా వంతు . . నేను పిలుస్తాను . .

**    **    **

టెలిఫోను‌లో ఎవరో పిలుస్తున్నారు.

"టైము పది అయింది; ఇప్పుడెవరు పిలుస్తారు?" అని విసుగ్గుంటూ పద్మ మంజుని అడిగింది. తల్లి ముఖం చిట్లించుకోవడం చూసి ఆమె చిరాకుని మంజు అర్థం చేసుకుంది. రిసీవరుని తీసుకుంది.

"Yes, Prabhu residence!" అని జవాబు చెప్పినవెంటనే ఆమె పెదవులు కరుచుకొని తల్లి ముఖం చూసింది. పద్మ పళ్ళను కరకరలాడిస్తూ, కోపంతో మంజుని అడిగింది: "నేను నీకు ఎన్నిసార్లు చెప్పాలి? ఎవరైనా పిలుస్తే టెలిఫోను నంబరు మాత్రం ఇవ్వాలని?"

"సారీ మదర్ .. కోప్పడకు . ." అని మంజు తల్లిని బతిమాలింది.

"ఇది నేను . . .గంగా . . " మంజు ముఖం వెంటనే కాంతితో ప్రకాశించింది. చాలా రోజుల తరువాత ఆమె గంగా కంఠ ధ్వని వింటోంది.

"ఓ . . ఎలా ఉన్నారు? మీకు తెలుసా? మా నాన్నగారు ఇప్పుడు మాతో లేరు?"

"ఏమంటున్నావు . . . ?"

"అవును . . నాన్నగారు ఈ ఇంటినుండి వేరే ఇంటికి వెళ్ళిపోయారు. ఇక్కడకి బొత్తిగా రావడం మానేసారు. మీకు మా అడయార్ హౌస్ గుర్తుందా? ఇప్పుడు అక్కడ ఉన్నారు అతను.

మా ఇంటినుంచి ఒక వంటవాడిని తీసుకొని వెళ్ళారు. ఆ ఇంట్లో ఒక తోటమాలి, తక్కిన నౌకరులు ఉన్నారు. నేనుకూడా నాన్నగారిని చూసి రాజ రోజులయింది . . మీరెలా ఉన్నారు? మిమ్మల్ని చూసికూడా చాల రోజులయింది." మంజు ఉత్సాహంతో మాట్లాడుతూ తల్లి సంగతికూడ మరిచిపోయింది. పద్మ ముఖం నుంచి తన తల తిప్పుకొని పక్కన ఉన్న ఒక కుర్చీని దగ్గరకు లాగుకొని, తిరిగి టెలిఫోనులో మాట్లాడ సాగింది.

పద్మ ఇప్పుడు గంగాని తలుచుకుంది. చాలా రోజులుగా ఆమె తలపులో గంగా లేదు. అందుకు ముఖ్య కారణమేమీ లేదు. గంగా ప్రభుతో ఇంటికి వచ్చినప్పుడల్లా పద్మ చిరాకు పడేది.

కాని గంగా వాళ్ళింటికి రావడం మానేసిన తరువాత గంగా ప్రభునికూడా కలుకోవడంలేదని ఆమెకు తెలిసింది. కొన్ని సమయాల్లో ఆమె గంగాన్ని మిసస్ మాన్యూల్ తో చూసినప్పుడు గంగాలో చాలా మార్పులు కనిపించాయి. పద్మకు గంగామీద మమకారం కలిగింది.

అంతకు మించి ఆమెకు గంగా గురించి ఏమీ తెలియదు. ఇంకా చెప్పాలంటే మంజుకి తెలిసినంత కూడా ఆమెకు తెలియదు.

మంజు టెలిఫోనులో మాట్లాడిన తరువాత తల్లివైపు చూసింది.

"ఏమైంది ఇప్పుడు? ఎందుకు గంగా ఇన్ని రోజులతరువాత పిలుస్తోంది?" అని పద్మ అడిగింది, తన ట్రాంసిస్టర్ రేడియో డయల్ తిప్పుతూ.

"ఏమో నాకు తెలియదు. నేను ఆమెను అడగలేదు. నాన్నగారిని గురించి అడిగింది, చెప్పాను. నేను గంగాన్ని చూసి చాలా కాలమైంది. ఆమె నాకు మంచి ఫ్రెండు . .అమ్మా, విను, నేను

ముందే చెప్తున్నాను . . రేపు నేను ఒక ఫ్రెండుని చూడడానికి వెళ్తున్నాను. ఆఖరి సమయలో నీవేం గొడవ చెయ్యకు . . అలాగే అడయార్కి వెళ్ళి నాన్నగారిని చూడాలనుకుంటున్నాను." మంజు మేడలోని తన గదికి వెళ్ళడానికి తయ్యారైంది.

"సరే . . మీ నాన్నగారికి బుద్ధి చెప్పు. అతనికి తిరిగి ఈ గుఱ్ఱం పందాల పిచ్చి ఎక్కినట్టుంది. ఇప్పుడు చేతిలో ఉన్న కాస్తా డబ్బు పోతే అతను ఇక బికారిగా రోడ్డులో తిరగవలసిందే!" అని పద్మ కేకలు పెట్టింది.

ఆ మాటలు పినీ మంజుకి తన తండ్రి మీద జాలి, మమకారం కలిగాయి.. తన గదిలో గోడ మీద వేలాడుతున్న ప్రభు ఛాయాచిత్రం చూడగానే ఆమెకు కళ్ళంట నీళ్ళు గిర్రున తిరిగాయి.

"మీ నాన్నగారు గురించి, అతను ఒక చెడ్డ మనిషి, ఒక చెడ్డ భర్త, అని నీవనుకున్నా అతను ఎప్పుడూ నీకు మంచి తండ్రిగానే ఉన్నారు అన్న సంగతి మరిచిపోకు." గంగా తనకు చెప్పిన మాటలు మంజుకి జ్ఞాపకం వచ్చాయి..

## 3

వెంకు మామయ్య కాశీలో ఉన్నారట. అతను తంజావూరులోనే ఉన్నారని నేను అనుకున్నాను. కాని అతను యాత్రకు వెళ్ళి చాలా మాసాలయ్యాయి. ఈ అత్తయ్య ఒక జడ్డి . . ఆమె నాకొక చీటి రాసి మామయ్య ఎక్కడ అని అడిగి ఉంటే నేను కనిపెట్టి ఉండేదాన్ని. అత్తయ్య మామయ్య మాతో మద్రాసులోనే ఉన్నారనుకుంది. ఇప్పుడు మామయ్యే తను కాశిలో ఉన్నానని నాకు రాసారు. అతను నాతో నేరుగా, పక్కన నిలబడి మాట్లాడుతున్నట్లు ఈ ఉత్తరం రాసారు. దీన్ని ఉత్తరం అనికూడ అనలేం. ఒక వ్యాసంలాగ, చాలా పేజీలు రాసారు. కొన్ని పేరాలు అలాగే మన శాస్త్రాలనుండి దించినట్లు

కనిపిస్తున్నాయి. మామయ్య గంగా నది, కాశీ నగరం గురించి వివరంగా రాసారు. ఇదంతా ఒకసారి చదివితే గ్రహించలేనని నాకు అనిపించింది. మొదటి రెండు మూడు పేజీలు చదివి అతను ఎక్కడనించి రాసారా అని ఆఖరి పేజి చూస్తే వారాణశిలో ఒక మఠం పేరు, అడ్రసు ఉన్నాయి. నేను అన్ని పేజీలనూ నా హేండ్ బేగ్లో దోపుకుని తరువాత, సావధానంగా చదువుదామని నిర్ణయించుకున్నాను.

నేను మామయ్యగురించి రోజంతా ఆలోచిస్తున్నాను. అతన్ని నేను ఎలా మరవగలను? అతను ఎంత పెద్దవారు! నేను అతని లోపాలను చెప్పగలను కాని ఎవరైనా నమ్ముతారా? అమ్మకూడ నమ్మదు! నేను అతని ఏ లోపం గురించైనా చెప్తే . . నేను ఎందుకు చెప్తాను? ఒకసారి నిజం చెప్పడం వల్ల నా జీవితం ఇలా గందరగోళం అయింది; నేను దాని ఫలితాన్ని ఇంకా అనుభవిస్తున్నాను . . మరి నేను చెప్తే అమ్మ నమ్ముతుందా? నన్ను తప్పు పట్టుతుంది . . తిట్టుతుంది . . .అమ్మ మామయ్యని ముని, పండితుడు, ఉపకారి, అని అంటుంది . . అతనిగురించి ఆమె చెప్పేదంతా నిజమే . . .

ఎటువంటి ఉత్తరం రాసారు మామయ్య! ఒక మహామునిదగ్గర వినే బోధనలూ, ఉపదేశాలూ, అందులో ఉన్నాయి. మళ్ళీ మళ్ళీ చదువుతుంటే అతని జ్ఞానం ఇంకా బాగా అర్ధమవుతుంది. కొన్ని చోట్ల అతను ఉపగించే భాష మనల్ని బెదిరించుతోంది.

"ఇది నా పాప కీర్తనం కాదు," అని ఒక పేరాలో మామయ్య రాసారు. "మానవజీవితమనేది ప్రజలు గతకాల పాపాల్ని పోగొట్టుకోవాలని చేసే ప్రయత్నమే. మనం ఇంతకుముందు చేసిన పాపాలకు పరిహారం చేయాలని తాపత్రయం పడడం మన మనశ్శాంతి కోసమే. నేను నా మిగిలిన రోజులు ఈ పవిత్రమైన గంగానది తీరంలో జీవించాలని నిర్ణయించుకున్నాను.

భగవంతుని అనుగ్రహమే దీన్ని ఒక పవిత్రమైన నదిగా చేసింది. కొన్ని రోజులుగా నా అంతరాత్మ నన్ను పీడిస్తున్నాది; అందువలనే నేను నా పాపపరిహారంకోసం కాశీకి వచ్చేను. కాని ఇక్కడ ఈ ఇరుకులోని జనసమూహాన్ని, మా మఠంలో ఉన్న పండితులూ, పురోహితులూ, ఇక మౌనవ్రతంతోనే దేవుని ఆకాంక్షించే బైరాగులు - ఇలాంటి ఆదర్శవాదులను చూసినతరువాత ఇక్కడే ఉండిపోదామని నిశ్చయం చేసుకున్నాను..

జీవితంలో నాకేమీ విరక్తి రాలేదు. ఇంకా చెప్పాలంటే ఈ ముసలితనంలో నాకు మంచి బుద్ధి వచ్చింది. నేను వండుకుంటున్నాను: ఒక పిడికెడు అన్నం లేకపోతే ఒక రొట్టి ముక్క, గంగా జలం - ఈ దేవామృత నీరు! ఇదే నా ఆహారం. ఇక ఏ వ్యాధి నా దగ్గరకు రాదు! ఐతే రాత్రిపూట చలి వేస్తుంది, అందువలన ఒక కంబళీ కావాలి. ఐనాకూడా నేను ప్రతిదినం రెండు సార్లు గంగా నదిలో స్నానం చేసే తీరుతాను. నేను తిరిగి ఊరుకి వచ్చే ప్రమేయం లేదు. అలా అనడం వలన నాకు మీరందరి మీదగాని, లేక తమిళ్‌నాడు, తంజావూరు, శివగంగా గార్డెంస్ - వాటిపై కోపం, ఆగ్రహం అని అనుకోవద్దు. నేను ఎప్పుడూ నా సొంత ఊరునీ, మాతృభాషనీ, పూర్వీకులనీ మనసార ప్రేమతో పూజిస్తున్నాను. ఇలా ఇంత దూరంలో, ఇన్ని సంవత్సరాల తరువాత జీవించడం వలనే గతకాల జీవితంలోని అందమూ, అర్థమూ నాకు ఇంకా బాగా తెలిసాయి. " మామయ్య ఉత్తరం, ఇలాగే, ఇంకా సాగుతూ ఉంది.

నేను లంచు టైములో కొన్ని పేరాలు చదివాను. కారులో ఇంటికి తిరిగి వస్తున్నప్పుడు పూర్తిగా చదివేసాను. కొన్ని సమయాల్లో కళ్ళు తుడుచుకున్నాను. డ్రైవర్ రామలింగం, కారు వెనకటి అద్దంలో నన్ను చూసాడేమో! నేనేమి ఏడవలేదు. ఒక మహనీయుని జ్ఞానం పక్వమైనప్పుడు అతని హృదయం ఎలాగ మెత్తపడుతుందని అర్థం చేసుకోవడం వలన నా గుండె

కరిగిపోయింది. రామలింగం నేను ఏడుస్తున్నానని అనుకున్నాడేమో?

పాపం మామయ్య! ఇప్పుడు అతని గతకాల వైఖరిని, అతని దృష్టిలో పరిశీలించి చూస్తే, అతను చేసినది మహా పాతకం అని నేను అనను. నేను అతని ఉంపుడుగత్తెగా ఉండడానికి సమ్మతించి ఉంటే? నేను మరేం చెప్పగలను? నా పరిస్థితిలో తక్కినవారు సమ్మతించి ఉంటారా? మామయ్య మనసులో తన కోరిక న్యాయమని, నేను ఒప్పుకుంటే, నాకు ఇల్లూ, తక్కిన ఆర్థిక సహాయం చేయాలని అనుకుంటే, దాన్ని మహాపాతకమని చెప్పవచ్చునా? నేను సమ్మతించి ఉంటే - అప్పుడుకూడా - మామయ్య ఇప్పుడులాగే కాశికి వెళ్ళి, అక్కడే ఉండిపోదామని తీర్మానించి ఉండేవారు . . .

మామయ్య నాకు రాసిన ఉత్తరంలో తన కార్యదర్శి నాణు అయ్యర్ గురించికుడా రాసారు. నాకు పాత రోజుల్లో, తంజావూరులో, నాణూ అయ్యర్ గురించి బాగా జ్ఞాపకం ఉంది. అతను తన జీవితమంతా మామయ్య సేవలోనే గడిపారు. మామయ్య తన ఆస్తిని గురించి నాణు అయ్యర్కి రాసిన పత్రం నకలు ఒకటి నాకూ పంపించేరు. అతని ఆస్తికంతా గంగా వారసురాలు అని మామయ్య పత్రం రాసేసారు. అది చదవగానే నాకు ఆనందంతో తడబాటు కూడా కలిగింది. మనకెందుకీ ఆస్తి, సంపదలు? వెంటనే 'ఇది మామయ్య తీసుకున్న తీర్మానం, నేనేం చేయగలను?' అనుకున్నాను. పత్రంలో మామయ్య తన ఆస్తి గురించి అన్ని వివరాలూ, ఆస్తి బదలీ చేయడానికి ఏం చెయ్యాలి - ఇవన్నీ వివరంగా రాసారు.

అత్తయ్య గురించికూడా మామయ్య ఉత్తరంలో రాసారు. "అత్తయ్యతో మాట్లాడి దాని మనసులో ఏముందో బాగా అర్థం చేసుకో! వీలైనంతవరకు దానికేమి ఇష్టమో అది చేస్తే

బాగుంటుంది. దానికి తన ఇంట్లోనే ఉండాలని అనిపిస్తే అలాగే కానీ. లేదా మీ ఇంట్లో కొన్ని రోజులు ఉంటానంటే అదీ మంచిదే. నీకు నేను ఎన్నో బాధ్యతులు ఇస్తున్నాను. దేవుడు నీకు దారి చూపుతాడు. వీలయితే ఒకసారి కాశీకి రా. నీవు వచ్చావంటే నాకు చాలా సంతోషంగా ఉంటుంది.

ఇక్కడ మా మఠంలో చాలా మంది అతిథులు, అందులో మన తమిళులు కూడా ఉన్నారు. అందులో కొంతమంది, నాలాంటి వయసులో ఉన్నవారు, వాళ్ళ ఊరికి తిరిగి వెళ్ళరు. ఇక్కడ వచ్చినతరువాత అందరికీ అలాగే అనిపిస్తుంది. వీళ్ళు ప్రొద్దునే లేచి, గంగా నదిలో స్నానం చేసి, రోజంతా భజనలు, పూజలు, నగర సంకీర్తనం, చేస్తారు. వాళ్ళు గంగమ్మ తల్లిని ప్రార్ధిస్తూ - అనేక భాషలలో - పాడుతుంటే ఎవరి మనసైనా కదలుతుంది. ఈ గంగా నది తీరూ అంతే!. ఎంత సొగసుగా ఆమె ప్రవహిస్తోంది! ఆమె చలనంలో ఎన్ని భావాలు, రంగులూ కనిపిస్తున్నాయి! ఈ నది ప్రవాహం చూస్తుంటే పొద్దు పోవడమనేది మన జ్ఞానంలో ఉండదు. ఆ అనుభవాన్ని ఒక తపస్సు అనే వర్ణించాలి.

నీకు తెలుసా? నీకు గంగా అని పేరు పెట్టినది నేనే! మన తమిళ భాషలో గంగా అంటే ఒక స్త్రీ పేరు, నది పేరు కూడా! అంటే మన కావేరిలాగ అన్నమాట. ఇది తమిళ బాషలోని విశేషం. మన తమిళులకి గంగా నదిపై ఉండే అనురాగం ఈ గంగానది తీరంలో ఉండే జనానికి అంత తీవ్రంగా ఉంటుందా అని నాకు సందేహమే!

సందేహం ఎందుకు? నేను చెప్పేది నిజమే! దానికి మన తమిళ సాహిత్యమే నిదర్శనం! మన గంగైకొండ చోళ రాజులాగ ఏ రాజైనా మౌర్య వంశంలో ఉన్నాడా? మన తమిళనాడులో ఉన్న ఇమయ వరంబన్ లేక దక్షిన కాశి వంటి పేరులు వేరెక్కడ ఉన్నాయి? నేను ఒక సారి మధుర అనే పేరు విని, అది మన

మదురైలాగ ఉంటుందేమో అని ఆశతో ఉత్తర మధురాకి వెళ్ళేను . . అది శ్రీ కృష్ణునీ జన్మభూమి కదా? కాని అక్కడ ఉన్నవేమో గేదెలు, మట్టి, పొదలు మాత్రమే! పాపం, ప్రజలు అక్కడ చాలా కష్టపడుతున్నారు. ఆ కృష్ణ పరమాత్ముడు ఇంకొక అవతారం ఎత్తి వస్తేనే వాళ్ళకు విమోచనం . . . .

ఈ గంగా జలాన్ని తాగుతూ మన జీవితం గడపడం మన భాగ్యం. మా మఠం వెనుక గంగా ప్రవాహం చేస్తోంది. ఐతే నువ్వు గంగా ఎక్కడ ఉంది అని చూసే ఛాయాచిత్రాల్లో అది కనిపించదు. నువ్వు కాశీ స్నానఘట్టాలు, నదీ తీరం చూడాలంటే మా ఇంటినుండి ఒక అర్ధమైలు నడవాలి. మా ఇల్లు వెనకన మన గ్రామంలో మన ఇళ్ళ వెనుక కావేరి ప్రవహిస్తున్నట్లు గంగానది కనిపిస్తుంది. కొందరి ఇళ్ళు పడవలలాగ తీరం మీదే ఉన్నాయి. వృద్ధులు చాల మంది తీరంలోనే కూర్చొని గంగా నదిని చూస్తూ రోజులకొద్ది తపస్సు చేస్తారు. కొందమంతికి గంగాజలం తాగుతున్నప్పుడు ప్రాణం పోతుంది. గంగమ్మ తల్లి వాళ్ళని అలాగే తన కెరటాలలో మోసుకొని వెళ్ళిపోతుంది. దానికే జలసమాధి అని పేరు! ఈ పవిత్ర తీరంలో మరణంలో శోకం లేదు; ఇక్కడ అంతా మంగళకరమే!

ఇక్కడకు వచ్చినవారిలో కాశీలోనే ఉండిపోవాలని నిశ్చయించుకొన్నది నేను మాత్రమే కాదు; చాలా మంది నాలాగే అనుకుంటున్నారు. కాశీలో మరణించడమనేది ఒక శుభసూచకం. కాశీలో మరణించినవారికి తప్పక ముక్తి కలుగుతుంది. చావులూ, అంతిమ క్రియలూ నిత్యమూ ఈ గంగానది తీరంలో జరుగుతున్నాయి.

నేను నా జీవితాన్ని రోజుల్లో గడుపుతున్నాను. గంగమ్మ తల్లితో కలిసిపోవాలని నా హృదయం తపతపలాడుతోంది. నేను జీవించినది చాలు; రాబోయే రోజులు శూన్యంగా కనిపిస్తున్నాయి.

నేను ఈ చీటి రాయడానికి కారణం నేను విడచిపెట్టిన బాధ్యతలను నీకు ఒప్పగించలానే అభిలాష వలనే! నేను నాణు అయ్యర్కి కూడా వివరంగా ఒక చీటీ రాసేను. నేను నిన్ను కోరేదంతా నా మనవిని నీవు స్వీకరించాలనే. ఇప్పుడు నాకే మీ స్వార్ధమైన ఆశలు లేవు. దేవుడు నిన్ను కాపాడుతాడు. నీవు మంచి బుద్ధిశాలి; నీకు లోకజ్ఞానం ఉంది. నేను నీకు బుద్ధి చెప్తాను అని నీ తలలో ఇన్ని సంవత్సారాలు నాటుకున్న విషమంతా నీవు కాలక్రమంలో పీకి పారేయాలి . . .

నాకు తెలుసు నీకు మహాత్మా గాంధిగారూ అతని పుస్తకాలంటే చాలా ప్రియమని. అందువలనే నీవు నన్ను తప్పకుండా క్షమించ గలవు. నా కోరికని ఏదో అపచారమని - నీవేమో నాకంటే చిన్నదానివని, నన్ను క్షమింప లేవని నిర్లక్ష్యం చేయవద్దు! నేను ఇప్పుడు నన్ను పూర్తిగా ఆ భగవంతునికే అర్పణం చేసుకున్నాను. నా మనసు ఏమీ వద్దని తిరస్కరిస్తున్నాది; ఈ దేహానికి జీవితంలో ఇక ఎటువంటి ఇష్టమూ లేదు. నేను ఈ గంగా జలంతోనే రోజులు గడుపుతున్నాను. ఇలాగే ఈ గంగా తీరంలోనే నా జీవితం అంతం అవాలని నా ఆశ. ఆ గంగమ్మ తల్లి తన చేతుల్లో నన్ను తనలో తీసుకోవాలని నేను ప్రార్ధిస్తున్నాను, లేదు, నిజం చెప్పాలంటే రోజులు లెక్కపెడుతున్నాను . . ."

నా కళ్ళంట నీళ్ళు గిర్రున తిరిగాయి. నా మనసంతా మామయ్య గురించే. పెదవులు "మామయ్యా . . . మామయ్యా " అని స్మరిస్తున్నాయి. ఎలాంటి మనిషి! ఎటువంటి శీలం! నా మీద అతనికి ఎంత నమ్మకం! మామయ్యా, నేను మిమ్మల్ని వెంటనే చూడాలి!

మరునాడే అత్తయ్య, నాణు అయ్యర్ ఇంటికి వచ్చేసారు. అత్తయ్య ఏడ్చింది; మామయ్యని పొగడింది. చేతులు జోడించి అతన్ని దేవుడని నమస్కరించింది. నాకు ఒకటే ఆశ్చర్యం! ఆ రోజుల్లో మామయ్య తన బెల్టుతో కొట్టి ఆమె దేహంలో నేను చూసిన మచ్చలు

గుర్తుకు వచ్చాయి. అవన్నీ వీళ్ళ దాంపత్య జీవితంలో సహజమైపోయాయా? ఏ అనుభవమైనా సరే అది జీవించడంవలన సహజమైపోతుంది; ఒక తప్పు అన్నది దానివలన కష్టపడేవారే క్షమించాలి; ఇక తప్పు చేసినవారి గతి వాళ్ళ కర్మనుబట్టి ఉంటుంది కాబోలు . . .

వీళ్ళ కాశీ ప్రయాణంకి నేనూ రావాలట. కాశీ, గంగా ఏలా ఉన్నా, నేను మామయ్యను తప్పక చూడవద్దూ? నేను ఇప్పుడు వెంకట్రామ అయ్యర్గారి ఆస్తికి వారసురాలిని!

## 4

"బ్రహ్మచర్యం, గృహస్థాశ్రమం, వానప్రస్థం, సన్యాసం, అని మానవ జీవితంలో నాలుగు ఘట్టాలు ఉన్నాయి. ఈ నాలుగు ఘట్టాల్లో ఒకే మాదిరిగా ప్రవర్తించే వాళ్ళే మహనీయులు. వాళ్ళు బ్రహ్మచర్యంలోనే సన్యాసిగా జీవిస్తారు. వాళ్ళని మనం గురువుగా భావించాలి. తక్కినవాళ్ళందరూ ఒక ఘట్టంలో నీచమై ప్రవర్తించి ఇంకొక ఘట్టంలో చేరి అక్కడే స్థిరంగా ఉండిపోతారు. ఇప్పుడు నేను ఈ నాలుగవ ఘట్టానికి వచ్చి స్థిరపడిపోయాను ." మామయ్య ఉత్తరంలో వేదంతిలాగ ఎన్నో సంగతులు రాసారు.

"నువ్వు నాకు కొంచెం చదివి వినిపించు, నేను వింటాను. నేను అతనికి సేవ చేసానుగాని ఏనాడూ ఆయన గొంతు కూడ విని ఎరుగను . . ఆ భాగ్యం నాకు దొరకలేదు. . నా తప్ప అతను అందరితోను మాట్లాడేవారు. అతను మాట్లాడితే పెద్ద పెద్ద విద్వాంసులందరూ నోరు మూసుకొని వింటారు! నీతో అతను ఎలాగ మాట్లాడేవారు! నీకు తెలుసుగదా . . సరే, నువ్వు ఆ చీటిలో ఏముందో చదువు! " అని అంబుజం అత్తయ్య కళ్ళు తుడుచుకుంటూ నా పక్కన నిలబడింది. నాకు చదవడానికి విసుగ్గా ఉంది. కాని అత్తయ్య మనసు విచిత్రంగా ఉంది. సరి,

ఇదేమిటో చూద్దామని ఆ చీటిలో ఒక పేజీ చదివాను. ఇంటిలో ఏ పని ఉన్నా దాన్ని అలాగే వదలిపెట్టి, అత్తయ్య మామయ్య జ్ఞాపకంలో అలాగే ఒళ్ళు మరచిపోయి పింటోంది. జలజలమని కన్నీరు కార్చుతోంది. మామయ్యమీద అత్తయ్యకు ఇంత ప్రేమ అని తెలిసి నాకు ఈ ప్రపంచమే పిచిత్రంగా అనిపిస్తోంది. అందువలన అత్తయ్య భావాలు అబద్ధమని అనగలనా? చీ చీ . . పాపం . . నేను తంజావూరులో అత్తయ్య ఇంట్లో ఉన్నప్పుడు - ఆ రోజుల్లో - ఒక నాడు . .

మామయ్య బయటకు వెళ్ళారు. నేను ముందు వరండాలో, ఉయ్యాలలో కూర్చొని ఏదో చదువుతున్నాను. అత్తయ్య నా దగ్గరకు వచ్చి, "నా బిడ్డ . . . " అని పిలిచింది; ఆమె కళ్ళు పెద్దగా, భయపడుతున్నటు ఉన్నాయి. "నాకు ఇక్కడ నిలబడడానికి భయంగా ఉంది; నువ్వు కాస్త వంట గదికి వస్తావా?" అని అంటూ వెంటనే లోపలికి పారిపోయింది . . .

నేను వంటగదిని చేరుకోగానే ఆమె తలుపు మూసేసి, నాతో మామయ్య గురించి అన్ని సంగతులు - వెక్కి వెక్కి ఏడుస్తూ - చెప్పింది. మామయ్య తన్ను ఎలాగ బెల్టుతో గాయపరచేవాడని చెప్పి ఆ గాయాల మచ్చలను చూపించింది; నల్లగా అవి ఆమె దేహమంతా, వెనుక, ఛాతీ, తొడలు, పిరుదలూ అన్ని చోట్లా కనిపించాయి.

" . . . . అతనికి కోపం వచ్చిందంటే అందరికీ హడలు; ఆ బెల్టుని అతను అందరిమీదా చెలాయించేవారు, కొన్ని సమయాల్లో మన నాణు అయ్యారు కూడా అతని కోపానికి గురి అయ్యారు." అని అత్తయ్య చెప్పింది. అమెకు నాణు అయ్యారు ఒక మంచి సాక్షిగా దొరికారు.

"ఒకసారి కాదు, చాలా సార్లు . . అతను నన్ను శిక్షించని రోజు లేదనే చెప్పాలి." అని అన్నారతను. అంటే మామయ్య వాయించితే అది ఒక పెద్ద గౌరవం అన్నమాట!

ఐతే - మనుషుల కోపతాపాలు, వాళ్ళ మనోభావాలు, మనోవ్యాకూలం - వీటికేం అర్థం లేదా మరి? తక్కినవారిలాగ మామయ్యను పొగడడం నాకు చేతకాదు. అత్తయ్య నా గురించి ఏమనుకుంటుందో? నామీద మామయ్య ఎలాగ ప్రేమ కురిపించేడో అత్తయ్య నాకు పదే పదే చెప్తోంది.

"నిన్ను అతను ఒక ఆడ పిల్లగా ఎప్పుడైనా భావించారా? లేదు. నిన్ను ఒక కొడుకులాగ చూసేవారు. మీరిద్దరూ, అతను నీ భుజం మీద చెయ్యి వేసుకొని, ఉదయం వాకింగు వెళ్ళడం నాకు బాగా జ్ఞాపకం ఉంది. అతను నిన్ను తన సొంత కొడుకులాగే భావించారు. ఇక నా సంగతి? నాకెవరూ లేరు! నువ్వెందుకు మా ఆస్తిని నిర్వహించకూడదు? అసలు, నువ్వెందుకు ఉద్యోగం చెయ్యాలి?" అత్తయ్యకి పెద్ద నోరు, కాని నేను ఆమెను ఆపలేను. నేను నా ఉద్యోగాన్ని విడచిపెట్టి తంజావూరులో వాళ్ళ భూములు చూసుకోవాలని ఆమె కోరిక. అత్తయ్య నాతో ఇంకొక, పేరు పొందిన లేడీ డాక్టరు గురించి చెప్పింది. ఆమెకు పెళ్ళి అయిందట; ఆమె తన ఉద్యోగం వదిలేసి, గ్రామంలో ఒక కొత్త జీవితం ప్రారంభించిందట. అత్తయ్య అభిప్రాయంలో నా పెళ్ళికి ఆటంకం నా ఉద్యోగమూ, నా చదువూ! ఆమె మాట విని నేను గ్రామానికి పోతే నాకు మంచి వరుని చూసి వచ్చే జనవరి లోపున నా పెళ్ళి నిశ్చయం చేస్తుందట!

"అత్తయ్యా! నా మాట వినండి. ఇప్పుడు మనకి కావలసినది కాశీ వెళ్ళి మామయ్యను చూడాలి! నా ఉద్యోగంవలనే మా బ్రాంచి ఆఫీసు కాశీలో ఉంది; అందువలనే నేను మామయ్యతో మాట్లాడడం వీలయింది. మామయ్యకు ఆరోగ్యం బొత్తిగా బాగులేదు.

మనం రేపే కాశీకి వెళ్ళాలి. మీకు ప్లేనులో ప్రయాణం చేయడానికి అభ్యంతరం లేదుగదా?" నేను ఆఫీసుకి బయలుదేరుతున్నాను. డ్రైవరు రంగసామి ఫైళ్ళు తీసుకొని కారుకి వెళ్తున్నాడు.

"మనం ప్లేనులో వెళ్ళాలా? మంచిది; మనకి చాలా టైము లేదుగదా? ఈ ప్లేను తిన్నగా బెనారస్కే వెళ్తుందా?" అని నాణు అయ్యర్ ఉత్సాహంతో అడిగారు.

అత్తయ్య వచ్చిన తరువాత కొంత సేపట్లో అమ్మకూడా వచ్చేసింది. ఇంట్లో మనుషులు ఉంటే మంచిదే, నాకు కొంచం భారం తగ్గుతుంది. నేను కావాలన్నప్పుడు ఆఫీసుకి వెళ్ళగలను; లేకపోతే పొద్దున్న పనిమనిషి వెళ్ళినతరువాత నేనే అన్నీ చూసుకోవాలి; నా గది తాళం వేసుకోవాలి; తోటలో గేటు మూయాలి. తరువాత కింద అన్ని గదులూ, ఇంటి గేటు తాళం వెయ్యాలి. అవును, ఎందుకు అత్తయ్య మాతో, ఈ ఇంటిలోనే శాశ్వతంగా ఉండిపోకూడదు? నాణు అయ్యర్ తన పనుల్ని తనే ఒంటరిగా నిర్వహించకూడదా? పోనీ, నాకెందుకు, ఇతరులకి ఎది కావాలో అది వాళ్ళు చేసుకుంటే నాకేం బాధ? మామయ్య ఆస్తిని ఎవరు అనుభవించాలో వాళ్ళు అనుభవించనీ. నా బాధ్యత అంతా మామయ్య ఆస్తిలో ఏదైనా సరే ఎవరూ అమ్మకూడదు; ఎటువంటి ఆర్థిక వ్యవహారంలోను, అతని ఆస్తికి భంగం రాకూడదు. ఎప్పుడైనా ఒక సారి నాణూ అయ్యర్ని రమ్మని, జమాఖర్చులు చూపించమని అడుగుతాను; ఇప్పుడు నాకున్న బాధ్యత చూస్తే, అదేమి పెద్ద పని కాదు. నేను అది చేయగలను; మామయ్య ఆస్తికి నేను ట్రస్టీగా ఉంటాను.

నేను టెలిఫోనులో మామయ్య ఆరోగ్యం గురించి కనుక్కున్న తరువాత నాకు అతన్ని కాశీలో ప్రాణంతో చూడగలనా అనిపించింది. ఆ సంగతి చెప్తే అత్తయ్య తాళలేక ఏడుస్తుందేమో! ఐతే నాకు మామయ్య మరణం ఒక తాళలేని సంఘటన కాదు.

ఇప్పుడు నాకు లభించిన లోచూపువలన నేను అర్థం పర్థం లేకుండా శోకంలో మునిగిపోను. ఐతే మామయ్యని ప్రాణంతో చూడాలని నేను కూడా తాపత్రయపడుతున్నాను.

** ** **

మేం కాశీ చేరుకున్నాం. మామయ్య, ఇప్పుడు, గడ్డం, మీసాలతో ఒక ఋషీలాగ ఉన్నారు. మేం వెళ్ళినప్పుడు అతను ఒక మంచం మీద, చీకట్లో, ప్రశాంతంగా ఉన్నారు; పక్కన వంటగదినుండి ఒకటే ఆవాలు, తైలం వాసన. ఇల్లు కాశీ నగరంలో, పెద్ద పెద్ద ఇళ్ళు ఉన్న ప్రాంతంలో, చిన్న చిన్న దుఖాణాలు నిండిన వీధిలో ఉంది. ఇల్లుకూడా ఒక ఇరుకైన బజారు వీధిలాగ ఉంది. చాలా పాత ఇల్లు, గోడలన్నీ తడిగా ఉన్నాయి. మేం వచ్చిన రాత్రి పెరట్లో నిలబడితే చీకట్లో ఒక గుహ తెరుచుకున్నట్లు అనిపించింది: అక్కడే మేం గంగా నది ప్రవహించడం చూసాం. దూరంలో, నది మధ్య దీపాలు వెలుగుతున్నాయి, అవి నదిలో తేలుతున్న శవాలని తెలిసింది! ఆ శవాల మీద కర్పూరం వెలిగించి నదిలో తోసేశారు! ఆ దృశ్యం - అవి శవాలని ఒక నిమిషం మరచిపోతే - దేవుని పూజలో ఆరతి ఇచ్చినప్పుడు కనిపించినట్లు అందంగా ఉంది. రాత్రి కాబట్టి ఆ వేడుక ఇంకా బ్రహ్మాండంగా కనిపించింది.

మేం రావడంతో మామయ్య అంతిమ కాలం దగ్గరకి వస్తున్నట్లు కనిపించింది. తమిళనాడునుంచి కొందరు మామయ్యను చూసుకుంటున్నారు. 'ఇక చేయడానికి ఏముంది?' అన్నట్లు ఉంది వాళ్ళ వైఖరి.

మామయ్యను చూస్తే ఒక బిడ్డలాగ, ప్రేమతో అందరిదగ్గర ముద్దుగా నవ్వుతున్నట్లు ఉంది అతని ముఖం. దుఖం, కన్నీరు, సావాసం, అన్నీ వదలిపెట్టినట్లు ఉంది అతని వాటం. 'మామయ్యా!' అని నన్ను మరచి నేను అతన్ని పిలచి ఒక చేయి పట్టుకున్నాను.

మామయ్య నా చేతిని తన తల మీద పెట్టుకున్నారు. నన్ను అతను ఉడికించడాంకి "ఎలా ఉన్నావు?" అని అడుకుతారనుకున్నాను. అతను నవ్వుతూ నా కన్నీరు గమనించారు. "పిచ్చిదానా! నువ్వు బిడ్డ కాదు! మీ అత్తయ్యే బిడ్డ. నువ్వు ఆమెను ఇక చూసుకోవాలి!"

మామయ్య మంచం పక్కన ఒక అలమారులో మామయ్య పుస్తకాలూ, దేవుళ్ళ పటాలూ, జపమాలలూ, ఒక కాషాయ వస్త్రమూ ఉన్నాయి. పక్కనే ఒక కమండలం కనిపించింది. అందులో గంగా జలం ఉందేమో? మరేం ఉంటుంది కాశీలో?

రెండురోజుల తరువాత, నాణూ అయ్యర్ నా దగ్గరకు వచ్చి ఆ కమండలం తీసుకురమ్మని చెప్పారు. నేను వెంటనే దాన్ని పట్టుకొని త్వరగా వెళ్ళేను. అత్తయ్య ధైర్యంగానే ఉంది, కాని గట్టిగా ఏడుస్తోంది. మామయ్య కాలం అయిపోయింది . . . . .

నేను వరండాలో ఒక స్తంభం మీద ఆనుకొని దూరంలో పెద్ద పెద్ద మేడల మధ్య కనబడుతున్న ఆకాశాన్ని చూస్తున్నాను. చాలా మంది, పెరట్లో అటూ ఇటూ పరుగెడుతున్నారు. మామయ్య జీపితం ఏడుపులు, మంత్రాలు, ధ్యానాలతో అంతమైయింది. కావేరిలో ప్రారంభించిన జీపితం ఆఖరికి గంగా నది తీరంలో పూర్తి అయిపోయింది.

మామయ్య పోయిన తరువాత అత్తయ్య మన బ్రాహ్మణ సంప్రదాయం ప్రకారం తన జుత్తు 'త్యాగం' చేస్తానంది. నేను వెంటనే అది పీలుకాదని చెప్పాను. నది తీరంలో ఆమె అడిగిన ప్రశ్న నా అంతరాత్మను కొంచం బాధించింది: "ఐతే మీ అమ్మకూ, నాకూ వేరే వేరే ధర్మం అన్నమాట!" అమ్మ అత్తయ్యకు నా గురించి చెప్పి ఉండాలి.

"అత్తయ్యా, నేను అమ్మకి వేరే సలహా ఇచ్చేనని మీరు ఎలా అంటున్నారు?" అని ఆమెను బెదరించినట్లు అడిగేను. "అమ్మే నాతో దెబ్బలాడి తను ఏం చేయాలో నిశ్చయించుకుంది. ఇక నాకు చెప్పండి: మీకు నాతో పోట్లాడాలని ఉందా?" అత్తయ్య వెంటనే, మామయ్యతో మాట్లాడుతున్నట్లు, సరి అని ఒప్పుకుంది. మేమందరం గంగా నదిలో స్నానం చేసి, ఆ పుణ్య క్షేత్రంలో మా పాపాలని కడుక్కొని, ఇంటికి తిరిగి వచ్చాం.

** ** **

అమ్మ ఎవరితోనో చెప్తోంది:"కాశీకి వెళ్ళి వచ్చినవారు వాళ్ళకి ఇష్టమైనది ఒకటి వదలిపెట్టి రావాలి." ఇది అమ్మ నాకు ఇస్తున్న సలహావా ఏమిటి?

"నేను వక్కపొడి వదిలేసాను," అని నాణూ అయ్యరు అన్నారు. నాకు ఆశ్చర్యంగా ఉంది. ఏమంటే వక్కపొడి అంటే అతనికి చాలా ఇష్టం. జీవితమంతా అతను వక్కపొడి వాడుతారు. నాకు అటువంటి అపేక్ష ఏమీ లేదు.

అత్తయ్య సొంత ఊరు తంజావూరికి తిరిగి వెళ్ళిపోయింది. నేను ఆమెతో ఊరుకి వెళ్ళలేదని ఆమెకి కలత. నాణూ అయ్యర్ సెలవు తీసుకొన్నప్పుడు ఇక నెలకి ఒకసారి నన్ను వచ్చి చూస్తాను అని చెప్పారు.

"ఎందుకండీ మీకా బాధ? మీరు నాకు నెలకోసారి చీటీ రాస్తే చాలు. అవశ్యమైతే నేనూ రాస్తాను, మీరు అప్పుడు నాతో కలుసుకోవచ్చు," అని అన్నాను. ఎందుకు అతను డబ్బు ఖర్చుపెట్టుకొని ఆ గ్రామంలోనుంచి ఇక్కడకి రావాలి? గణేశన్ అన్నయ్యకి ఈ బాధ్యత అప్పగించి గ్రామంలో నెలాలు చూడమంటే? అన్నయ్య చెప్తే వింటాడా? అమ్మతో మాట్లాడి వాడినీ అడగమంటే?

** ** **

"నేను ట్రిప్లికేన్ వరకు వెళ్ళి రావాలి; కొంచం పని ఉంది; నేను వాడిని చూసి చాలా కాలమైంది" అని గంగాతో చెప్పి కనకం తన కొడుకు ఇంటికి బయలుదేరింది.

## 5

"హలో . . హలో . . యస్ . . గంగా మాట్లాడుతున్నాను .. ఎవరు మాట్లాడుతున్నది? . . వదినగారా? చెప్పండి .. ఏమిటి సంగతి? . . అన్నయ్యకా? ఏమైంది? ఓ దైవమా! ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు? ఇంట్లోనేనా? ఆసుపత్రిలో అడ్మిట్ చెయ్యలేదా? సరే . . నేను వస్తున్నాను . . అమ్మ ఇంట్లో ఉందా? వదినగారూ . . . ఏడవకండి . . మీరు భయపడుతున్నట్లు ఏమీ అయి ఉండదు . . నేను వెంటనే వస్తున్నాను .. మీరు ఎక్కడనుంచి ఫోను చేస్తున్నారు? పబ్లిక్ బూత్లోనించా? సరే . . మీరు ఇంటికి వెళ్ళి అన్నయ్యను చూసుకోండి . . నేను వస్తాను . . " టెలిఫోను రిసీవరు కింద పెట్టగానే నా చేయి ఒణుకుతోంది. . ఎవరో తలుపు తెరచుకొని లోపలకి వస్తున్నారు. నుదుట మీదకి నా చెయ్యి వెళ్ళింది. "Come in, Mrs. Manuel . . "

"What is wrong? మీరు డల్ గా ఉన్నారు . . "

"Yes, something is wrong with my brother . . ఆఫీసులో మూర్ఛ వచ్చి పడిపోయాడట. ఏదో ట్రీట్మెంట్ చేసి ఇంట్లోకి తీసుకొచ్చారట. ఏమైనా నర్సింగ్ హోములో అడ్మిట్ చేసి ఉంటే బాగున్ను . . అసలు ఏమైందో తెలియదు . . మా వదినగారు ఏడుస్తున్నారు కాని ఏమీ చెప్పడం లేదు .. అందులోను పబ్లిక్

బూత్లో మాట్లాడడంవలన ఒకటే గోల . . సరే . . నేను ఇక బయలుదేరుతాను . .రామలింగం . . " అని నేను తిరగ్గానే రామలింగం పక్కనే కనిపించాడు. నేను నా డ్రాయరు తెరచి, కావలసినవి తీసుకొని, తాళం వేసి . .

"How old is your brother? " మిసెస్ మాన్యూల్ ప్రశ్న నా చెవిలో పడింది కాని మనసులోకి ప్రవేశించలేదు. కొంచం సేపు ఆగి, " **forty-five** ఉండవచ్చు . ." అని ఆమెతో చెప్పుతూ పరుగెత్తేను; అందరూ నన్ను చూస్తున్నారు . .

ఆఫీసు మూసెయ్యడానికి ఇంకా అర్ధ గంట ఉంది. ఆ తరువాత నేను మిసెస్ మాన్యూల్ ఒక గంట ఉంటాం. ఇప్పుడు తొందరగా నేను ఎక్కడికో వెళ్తున్నానని అందరూ వింతగా చూడడం నాకు తెలియదు . .

పాపం వదిన! ఎలా ఏడుస్తోంది! ఆమె గొంతు విని పదిహేను సంవత్సారాలు అయింది . . కంఠధ్వని విని నేను గుర్తు పట్టలేదు. 'నేను, మీ వదిన మాట్లాడుతున్నాను' అని అంటున్నప్పుడు ఆమె కంఠం ఒణికింది . . పాపం . . ఇది అమ్మకూ వదినకూ కష్ట కాలం. నాకు నాన్నగారు జ్ఞాపకానికి వచ్చారు. అతను నలభైయ్యో ఏట పోయారట. అతనికి ఏం వచ్చిందో? దేవుడా! గణేశన్‌కి ఏమీ సీరియస్ కాకూడదు . . అందరూ కలిసి ఉన్నా ఆరోగ్యంతో ఉంటేనే మంచిది ... ఈ పిల్లలతో వదిన జీవితం భరించకలదా?

** ** **

రామలింగం కారు ఆపిన తరువాతకూడా నేను అలాగే కూర్చుండిపోయాను. ఇంటి వరండాలో ఆడుతున్న పిల్లలు కారును చూడగానే పరుగెత్తుకొని వచ్చారు. . ."అత్తయ్యా . ." అని గణేశన్ రెండవ కూతురు వసంతా పిలిచింది . . పిల్లలు

ఎప్పుడూ సంతోషంగానే ఉంటారు కాబోలు! ఇంట్లోనున్న తక్కినవారు నాకు దారి వదిలారు . . కొన్ని ముఖాలు తెలిసినవారిపిలా కనిపిస్తున్నాయి . . మరికొందరు వయసులో పెరిగి వాళ్ళ ముఖాలు కుంచించుకుపోయి, పండిన కాయలాగ, 'నేను ఎవరని గుర్తుందా?' అని అడుగుతున్నారు . . నేను అందరికీ ఒక నవ్వు పారేసి ఇంట్లోకి నడిచాను.

ఆనాడు 'ఇంట్లోనుంచి పెళ్ళు' అని అన్నయ్య నా గొంతు పట్టుకొని తరిమిన తరువాత ఇప్పుడే నేను ఈ ఇంటికి వస్తున్నాను. వదిన ఎక్కడనుంచో వచ్చి నా చేయి పట్టుకొని ఏడుస్తున్నాది. నేను ఆమె భుజం తట్టి ఓదార్చాను. నాకు మాటలు రావడం లేదు. అమ్మ అలాగే బొమ్మలాగ నిలిచిపోయింది. అమ్మ ధైర్యంగానే ఉంది. ఊపిరి ఆడక చిరచిరలాడే కంఠధ్వనితో నాకు చెప్తోంది.

"రా . . గణేశన్ ఇప్పుడే నీగురించి అడిగాడు. నువ్వు వస్తావని చెప్పేను. డాక్టరు వచ్చి ఇంజెక్షన్ ఇచ్చాడు. ఏమేమో మందులు రాసి పెళ్ళాడు . . . వాడికి ఒక వారంగా ఒళ్ళు బాగా లేదు. ఏదో జ్వరం అని అందరూ అనుకున్నారు. 'నీవేం తలకి నీళ్ళు పోసుకోవద్దు, ఇంట్లోనే ఉండు' అనీ నేను చెప్పాను, మరి నా మాట వింటేనా? ఆఫీసులో మూర్ఛ పోయాడు. ఇప్పుడు ఏపనీ చేతకాదు అని వాపోతున్నాడు. నేనేం చేస్తాను చెప్పు? దేవుడు మనల్ని పరీక్ష చేస్తున్నాడు. అలాంటప్పుడు మనం ఏం చేయాలి? రామ రామ మంత్రం చెప్పు . . ." అని అమ్మ వదినకి సమాధానం చెప్తోంది.

శాంతా ఒక కుర్చీ తెచ్చి గణేశన్ మంచం పక్కన వేసింది. అప్పుడే నేను దాని మొహం చూసాను. బాగా పెరిగిపోయింది! మొహం వాడి ఉంది. ఏడుస్తున్నాది కాబోలు . . కళ్ళు బాగా ఎర్రబడి ఉన్నాయి . . నన్ను చూడగానే నవ్వుతోంది. ఈ సంవత్సరం S.S.L.C. పరీక్ష రాసిందట. తప్పకుండా పాస్

అవుతానని అంటోంది. తరువాత? అమ్మ నాతో చెప్పినట్లు, దేవుడే దారి చూపాలి అని తనలో గొణుక్కుంది.

గణేశన్ నిద్రపోతున్నాడు. లేవనీ అని నేను పక్కనే కూర్చొని ఈ కుటుంబం గురించి చింతుస్తున్నాను. వాడి నోరు కొంచం ఎడం పక్కన వంకర తిరిగి ఉంది. పాపం, వాడికి వయసు పద్దెనిమిది అయినప్పుడు హైస్కూల్ చదువు ముగించుకొని సెలవులోనే ముప్పై రూపాయిల జీతంతో ఈ క్లార్కు ఉద్యోగానికి వెళ్ళాడు. దాని తరువాత ఒక సంవత్సరంలో నాన్నగారు పోయారు. నేను అప్పుడు చిన్న పిల్లను. అమ్మ డైరీలో రాసినట్టు తారీకులవారిగా నాకు అన్ని సంగతులూ రోజూ చెప్ప లేదూ?

పాపం అన్నయ్య! ఎంత కొంచం జీతంతో ఎన్ని కష్టాలు పడి ఈ కుటుంబాన్ని నడిపించి నన్ను కాలేజిలో చదివించాడు! ఆ రోజుల్లో మా ఇంటికి అద్దె ముప్పై రూపాయలట. ఇప్పుడేమో నూట ఇరవై. ఆ రోజుల్లో ఇంటికి ఎలెక్ట్రిసిటీ లేదు; ఇప్పుడు దానికోసం పదో పదిహేనో ఇస్తున్నారట. అన్నయ్యకి జీతమెంత? ఆఖరికి చేతులోకి వచ్చేది నాలుగు వందల యాభై రూపాయలు. నేను అమ్మకి ప్రతి మాసం ఇస్తున్న డబ్బుతో వాళ్ళు అద్దె ఇస్తున్నారు. ఇక పాలవాడూ, మందుల షాపూ, అంగడీ - వీళ్ళకి రెండు వేలు రూపాయలవరకూ అప్పు ఉందట. అమ్మ వాపోతుంది.. నేను అలా చెప్పడం న్యాయమేనా? ఆమె వాపోవడంవలనే నాకు ఇవన్నీ తెలిసాయి.. నాలుగు వందల రూపాయలతో ఇలాగ ఒక కుటుంబం జీపించడం నేను ఎప్పుడైనా తలచి ఉంటానా? అమ్మ అక్కడ వచ్చి నా జీవితం చూస్తోంది, ఇక్కడ జరిగే జీవితం కూడా చూస్తోంది. ఆ ఖర్చులు, ఈ దరిద్రం చూసి వాపోకుండా మరేం చేస్తుంది?

మామయ్య నాకు విడచిపెట్టిన ఆస్తి జ్ఞాపకం వచ్చింది. ఈ గణేశన్‌కి మామయ్యంటే ఎప్పుడూ పడదు. మామయ్య అన్యాయంగా డబ్బు సంపాదించారు అని వీడు అంటాడు. మా నాన్నగారు పోయినప్పుడు మామయ్య మా కుటుంబాన్ని ఆదుకుంటాను అని అంటే అప్పుడు అన్నయ్య "అమ్మనీ చెల్లెల్నీ నేను చూసుకోగలను" అని చెప్పి మామయ్యతో విరోధం పెట్టుకున్నాడు. సముద్రంలో వర్షం పోసినట్లు నాకెందుకు ఈ ఆస్తి?

"సరే . . లెక్కలన్నీ పూర్తిచేసుకొని రేపే ఈ ఇల్లు ఖాళీ చేసుకొని అందరూ ఆ ఇంటికి వచ్చేయండి . . డాక్టరుకి రేపు నేను డబ్బు పంపిస్తాను. ఎవరా డాక్తరు? ఎవరో ఒకరు! ఇంటికి వచ్చి ఒక ఇంజెక్షను ఇవ్వడానికి మూడు రూపాయలట! విసిటింగ్ ఫీ చాలా తక్కువ. అతని దగ్గర వెళ్ళి ఇంజెక్షన్ వేసుకుంటే ఫ్రీ అంట! అవశ్యమైతే గణేశన్ని నర్సింగ్ హోములో చేర్చవచ్చు . . వదినగారూ, నా మాట వినండి. డబ్బు గురించి ఏమీ బాధ పడకండి. నా దగ్గర డబ్బు ఉంది. మీరందరినీ తంజావూరికి పంపాలని అనుకుంటే ఇలాగ జరిగింది. మీరు ఒంటరిగా ఉండి కష్టపడవద్దు. ఇప్పుడు నాతో వచ్చేయండి. నాకూ అనుకూలంగా ఉంటుంది . . " నేను చెప్పుతుంటే వదిన వెక్కి వెక్కి ఏడుస్తున్నాది.

"ఓ వదినగారూ, ఏమిటిది? అలాగే మీ అనకండి. మీరూ, అన్నయ్య ఏం పెద్ద తప్పు చేసేరు నాకు? ఆనాడు నేను చేసిన తప్పుకి అన్నయ్య అనే స్థానంలో అతను ఎంతో బాధపడ్డాడు . . అదంతా తలుచుకొని ఇప్పుడు బాధపడితే ఏం లాభం? వద్దని విడచిపెట్టినా కూడ ఇటువంటి పరిస్థితిలో చుట్టరికాలు ఎంత ముఖ్యమో అని బోధపడుతోంది." నేను కొంచం ఎక్కువగానే మాట్లాడేసాను.

వదినగారికి మరెవరూ లేరు. అన్నయ్య లాగ ఆమె తండ్రికూడా ఒక గుమాస్తావే! వదినగారికు ఉండే ఒక ఆస్తి అన్నయ్య మాత్రమే. అందువలనే ఆమె కొంచం స్వార్థపరురాలిలా కనిపిస్తుంది. అదేం తప్పు? పెండ్లాం అంటే కొంచం స్వార్థం తప్పక ఉంటుంది; లేకపోతే భర్తలో స్వార్థం ఉంటుంది.

ఎవరో వృద్ధులూ, పిల్లలూ నా దగ్గరకు వచ్చి చూసి వెళ్ళిపోతున్నారు. నేను వీళ్ళందరినీ మరచిపోయానే! కొందరి మొహం గుర్తుంది; ఐతే తెలిసినాకూడ పేరు తెలియకుండా నేను ఎలా మాట్లాడతాను?

"గంగా, మా అందరిని నువ్వు మరచిపోయావే!" అని కీచుకంఠంతో ఎవరో ఒకామె వచ్చి నన్ను గట్టిగా పట్టుకుంది. నాకు ఒకటే రోత! ఇంకొకరి దేహం నన్ను తాకుతే నాకు బిడియంగా ఉంది. నా సిగ్గను చూపించక మెల్లిగా ఎవరని ఆమెను గమనించాను . .

"నువ్వు అమ్మలు కదూ?"

"అమ్మలు కదూ అని అడుగుతావా? నేను అసలు అమ్మల్నే! హైదరాబాద్లోనే ఉండిపోయాను. ఈ పక్కకి రానే లేదు. ఇక్కడకి వస్తే నిన్ను చూడకుండా వెళ్తానా? నిన్ను వెతుక్కొని వచ్చి చూసేదాన్ని." బాగా తెలిసినట్టు ఆమె మాట్లాడుతుంది.

అమ్మలు మా ఇంటి వెనకన ఉన్న ఒక లాయరు గుమాస్తా కూతురు. నాకు అంతే తెలుసు. నా వయసు. ఎలిమెంటరీ స్కూల్లో నాతో చదివింది అనుకుంటా. ఆమెకు చిన్నప్పుడే పెళ్ళైపోయింది. తొమ్మిది పిల్లలు. ఇప్పుడు ఇంకొక బిడ్డ ప్రసవానికి వచ్చినట్లుంది.

"తొమ్మిది పిల్లలు కన్నాను .. కాని మూడే దక్కాయి . . " అని ఏడుస్తుంది. ఏదో మాటకి ఏడవాలని ఏడ్చినా నవ్వుతూ అన్ని కబుర్లు చెప్తోంది.

"నీలాగ ఉంటేనే మంచిది. ఎవరికి కావాలి ఈ పెళ్ళి, మొగుడూ, పిల్లలూ, దరిద్రం, అంతా?" అని మొర పెట్ట సాగింది. ఇంతలో ఎవరో ఆమెను పిలవగానే లేచి వెళ్ళిపోయింది.

** ** **

గణేశన్ కళ్ళు తెరిచి చూసాడు. 'గంగా!' అంటూ నన్ను చూసాడు.

"ఇక్కడే ఉన్నాను నేను," అని వొంగి వాడి చెవిలో చెప్పాను.

"ఇప్పుడు . . చూడు . . గంగా . ." అని మాట్లాడలేకుండా వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. మాటలు రావటం లేదు. వాడి కుడి చేయి మంచం పక్కన వేలాడుతోంది. దాన్ని చూపుతూ ఏదో అంటున్నాడు. ఆ చేతికి స్పర్శజ్ఞానం లేదట. ఆ చేతితోనే నన్ను కొట్టి ఇంటినుంచి వెళ్ళగొట్టాడట, అందువలనే వాడికి ఇలాగ అయిందట . . ఐయ్యో, వాడెందుకు ఇలా నన్ను చంపుతున్నాడు?

"అన్నయ్యా, అదేం కాదు . . నువ్వు నన్ను కొట్టినందువల్ల ఇలాగే మీ అవలేదు . . అలా అనుకొని ఏడవకు.నీకు బాగవుతుంది నేను శ్రద్ధతో అన్నీ చేస్తే నీ దేహం సిలకడ అవుతుంది నువ్వు చూస్తావుగా," అని ఒక బిడ్డని ఓదార్చినట్లు చెప్పాను. వాది దుఃఖం చూస్తే నాకూ ఏడవాలనిపిస్తుంది . . దేవుడా! ఎందుకీ పరీక్ష?

"Please pray for me!" అని అన్నయ్య నన్ను బతిమాలుతున్నాడు. దేవుడా!

రంగసామికి అమ్మ మందుల లిస్టు ఇచ్చింది. అమ్మతో వాళ్ళందరినీ తిన్నగా ఇంటికి తీసుకొని వెళ్ళమని ఇంకొకసారి చెప్పి నేనూ బయలుదేరాను.

## 6

ఈ ఇల్లు ఇప్పుడు పెద్ద కుటుంబంగా అయిపోయింది. గణేశన్, వదిన, శాంతా, ఆనందీ, వసంతా, అమ్మ, ఆరు మంది కొత్తగా వచ్చేసారు. శాంతాకి పదహారేళ్ళు ఇప్పుడు! దాన్ని కాలేజిలో అడ్మిట్ చెయ్యాలట. అమ్మాయి చాలా సంతోషంగా కలలు కంటున్నాది. కలలు కంటే మంచిదే! దేవుడి దయవల్ల కలలు నిజమవుతాయి; అందుకు మనుషులు ప్రయత్నం చెయ్యాలి. ఐతే మనుషుల ప్రయత్నాల్లో చాలా ఉపద్రవాలు ఉన్నాయి. నేనే మీ వీళ్ళందరి భారం మోస్తున్నానని అనను. ఇంక చెప్పాలంటే వీళ్ళు నాతో ఇక్కడ ఉండడం నాకూ మంచిదే. కాని అమ్మ, వదిన అస్తమానం నోరు తెరిచినప్పుడెల్లా నన్నే పొగడుతున్నారు. గణేషన నన్ను కష్టపెట్టాడని వాపోతున్నాడు. వీళ్ళందరు నన్ను తిట్టినప్పుడూ, చెడ్డ కబుర్లు చెప్పినప్పుడు నాకేమీ అనిపించేది కాదు . . .

కాని ఇప్పుడో? వాళ్ళు వాళ్ళనే తిట్టుకుంటున్నారు. నేను వాళ్ళని కాపాడిన దేవత అంటున్నారు. కొన్ని సమయాల్లో నాకు వాళ్ళని చూస్తే జాలి వేస్తుంది. వదినను చూస్తే నాకు కష్టంగా ఉంది. ఎప్పుడూ ఆమె తన పిల్లల్ని తిట్టుతూ ఉంటుంది. వాళ్ళు ఏం చేస్తారు? ఆ రెండో అమ్మాయి వసంతా, అదేం చేస్తుంది? దానికి ఈ వయసులో అన్నీ తెలుసునా? అది ఎప్పుడూ సంతోషంగా ఉందట; పాడుతూ ఉందట! గెంతుతూ ఉందట! అందులోను ఈ అత్త ఇంటికి వచ్చినతరువాత దానికి సంతోషం పట్టలేనంతగా ఉందట! గర్వం ఎక్కువైందట! వసంతా నడిచి నేను ఎప్పుడూ చూడనేలేదు; ఒక

స్కిప్పింగ్ రోపు పట్టుకొని కిందకీ మీదకీ తిరుగుతోంది. ఒక స్ప్రింగు బొమ్మలాగ ఎక్కడకి వెళ్ళినా గెంతుకుంటూ వెళ్తుంది. నాకు ఆమెను చూస్తే ఒక పిచ్చిక జ్ఞాపకం వస్తుంది. ఆమె అంటే నాకు చాలా ఇష్టం. వదిన మాత్రం ఎప్పుడూ దాన్ని తిట్టుతుంది. అమ్మకూడా వదినకి పొగ పెడుతుంది . . . . . . . .

ఈ పిల్లలతో వదిన అస్తమానం చికాకుపడుతోంది. వదినకి పెళ్ళై మా ఇంటికి వచ్చినప్పుడు నాకు వసంతా వయసు. నాయనా, ఇప్పుడుకూడా ఆ తలపే భయంగా ఉంది.

ఎలాగ నన్ను తిట్టేది, కొట్టేది, ఈ వదిన! రక్తం వచ్చినట్టు నా తొడలు గిల్లేది, పట పటమనీ నెత్తిమీద బాదేది. ఇప్పుడు వసంతా అదంతా అనుభవిస్తోంది. శాంతా అన్నీ పడి వేరే ఇంటికి వెళ్ళిపోయింది.

"అత్తయ్యా . . అత్తయ్యా . . . . " అని తన్ను ఎవరో చంపుతున్నట్లు వసంతా కిందనుంచి కేకలుపెడుతోంది. వదిన దాన్ని వాయించడంకూడా పిసిపిస్తోంది. అమ్మకూడా దానితోపాటు తిడుతోంది. నేను కిందకి వెళ్ళాలా? నాకెందుకు ఆరాటం? ఇది వాళ్ళ ప్రపంచం, దాన్ని మార్చడమో, దిద్దడమో నేను చెయ్యాలా? వొద్దు, వీళ్ళ పాలిటిక్సు లో నేను చిక్కకూడదు. నేను ఇంట్లో ఉన్నప్పుడు అందరూ quite గా ఉంటున్నట్లు నటించుతారు; నేను బయటకి వెళ్ళగానే అమ్మకీ వదినకీ కుమ్ములాట. అమ్మ వదినని బాగా అల్లటపెడుతుందట. అన్నయ్య బాగా ఉన్న రోజుల్లో అమ్మ వదినని ఏమైనా అంటే వదినకూడా తిప్పి కొట్టేది. కాని ఇప్పుడో? వదిన అలాగే నోరు మూసుకొని కన్నీరు కార్చుతోంది . .

ఏం జరిగిందో నాకు తెలియదు; నేను ఆఫీసునుంచి ఇంట్లో దూరుతున్నాను. వెంటనే గోడమీద ఆనుకున్న వదినకి నన్ను చూడగానే ఎడతెగని ఏడుపు.. నేను అన్నయ్యకి ఏమైంది అని గాబరా

పడ్డాను. మంచి వేళ, వాడు easy chair లో కూర్చుని ఉన్నాడు. 'అంతా పాత కథే ' అని నాకు చెప్పి నెత్తిమీద కొట్టుకున్నాడు. వదిన పరుగెత్తుకొని వచ్చి నా బుగ్గలు, గడ్డం పట్టుకుంది.

"అవును, నేను అనాథ . . నాకు ఎవరూ లేరు . . ఇతను కూడా ఇలా ఐపోయారు . . ఇదంతా నా పాప ఫలం . . నేను నా కష్టాలని భరించి, ' దేవుడా, నాకు ఈ కష్టకాలంలో ఒక దారి చూపించావులే ' అని నోచుకుంటుంటే మీ అమ్మ ఆడే మాటలు ఇక భరించలేను."

అమ్మ ఎక్కడ? అది ఇంట్లో ఉంటే వదిన ఈ మాటలు నాతో చెప్తుందా?

"జవాబుకి నేను నాలుగు మాటలు చెప్తే నా మనసు సరిపడుతుంది, అవునా? కాని నేను అలా చెప్పవచ్చా? దేవుడు నన్ను క్షమిస్తాడా? నేను గతకాలంలో ఎవరెవరిని ఎలాంటి మాటలు చెప్పి బాధపెట్టేనో? ఇదంతా ఇప్పుడు నాకు ఒక మంచి పరీక్ష! నేను నిన్ని ఎలా తిట్టేదాన్ని? కాని ఇప్పుడు నీ దయలో ఉంటున్నాను. ఆ రోజుల్లో నేను పిసిరిన మాటలు నా వంటిని తూట్లు చేస్తున్నాయి. ఏనాడు వినని మాటలు ఇప్పుడు మీ అమ్మ నోట వింటున్నాను . . . అదిగో, మీ అన్నయ్య కూడా వింటూనే ఉన్నారు; అతన్ని అడుగు, నేను నోరు తెరిచి ఏమైన చెప్పానా అని . . " వదినకి కోపం, ఏడ్పు కలిసి వస్తున్నాయి.

ఆమెకి తెలుసు మాటల్లోని చురుకుతనం. ఆ ఆయుధం ప్రయోగించడంలో అమ్మ వదినని గెలవగలదా? ఇప్పుడు వదిన నిరాయుధపాణి ఐపోయింది, అమ్మ తనతో యుద్ధం చెయ్యకూడదని వదిన వాదిస్తోంది. వీళ్ళ పాలిటిక్స్ లో న్యాయం చెప్పాలనే నెపంతో నేను చిక్కకూడదు, నేను న్యాయం చెప్తే ఎవరూ వినరు కూడా . .

కాని వదిన పాపం నన్ను నమ్ముకొని ఒక బిడ్డలాగ ఏడుస్తోంది

"వదినగారూ, మీకెందుకీ బాధ? పిల్లల్ని మాత్రం కొట్టకండి. నేను మరేం చెప్పను," అని ఆమె తప్పుని చెప్పి తరువాత "మీకు అమ్మగురించి తెలుసుకదా? మీరే అనేవారుగా . . ' ఏవరా అని తెలియక పది మాటలు అంటుంది, ఏం సంబంధం లేకుండా మీద పడుతుంది, ' అని?" ఆమెని ఓదార్చి ఇంటికి వెళ్ళాను.

ఇవన్నీ మామూలుగా జరిగే సంగతులే. ఈ అవస్థలు నాకు పరిచయమే. అదుగో, అక్కడ పిడతలతో ఆడుకుంటూ ఇదంతా తన ప్రపంచం అని నమ్మే ఆనందిగా నేనూ ఉండేదాన్ని; నానమ్మ దగ్గర తిట్లు తింతూ, అమ్మ దగ్గర బాగా వాయించుకుంటున్న వసంతా లాగ నేనూ ఉండేదాన్ని; అస్తమానం తీయ కలలలో మునిగి తేలుతున్న శాంతా లాగ కూడా ఉండేదాన్ని. అదృష్టవశాత్తు, వదిన లాగ, అమ్మ లాగ ఉండకుండా తప్పించుకున్నాను. ఇప్పుడు నేనూ ఆనందీ ఒకే రకం: అది మేడమెట్ల కింద కూర్చొని ఆడుతోంది. ఈ తగవులు, ఫిర్యాదులతో దానికేమైనా సంబంధం ఉందా? అలాగే నాకూ ఏమీ లేదు . .

ఇంటి వ్యవహారాలు వీళ్ళదగ్గర అప్పగించి నేను నన్ను నా పంజరంలో బంధించుకున్నాను. కొన్ని సమయాల్లో ఇల్లంతా ఒకటే గందరగోళం. అమ్మ కొంచెం ఎక్కువగానే కేకలు పెడుతోంది. తనూ, తన కూతురే ఈ ప్రపంచాన్ని మోస్తునట్లు ఉంది ఆమె వైఖరి. అమ్మ అందరికీ బుద్ధి చెప్తోంది. డ్రైవరు రామలింగంకి ఉపదేశం చేస్తోంది. నాకు మర్యాద చూపే వాళ్ళముందు ' మీకు తెలుసా, నేనే దాన్ని కన్నాను, ' అని తల ఎత్తి ఆనవాలు చెప్తోంది. ఇవన్ని చూసి నాకు ఒకటే మంట; మరి వదినకి ఎలా ఉంటుంది?

పాపం వదిన. ఇంటి చాకిరి అంతా ఆమె మీదనే; పనిమనిషిని కూడా ఆపేసింది.

"ఎలాగో దేవుని దయవల్ల నలుగురు ఇళ్ళకి వెళ్ళి పని చేసి జీవితం గడిపే గతి నాకు రాలేదు, అదే చాలు. నాకెందుకు పని మనిషి? " అని అంటూ వదిన అన్ని పనులూ తనే చేస్తోంది. ఒక మూటనిండా బట్టలు ఉతుకుతోంది. ఇల్లంతా ఒకటే చప్పుడు! వసంతా పాఠం చదువే నెపంతో ' బాబరు కొడుకు హుమయూను,' 'బాబరు కొడుకు హుమయూను,' అని గీకు పడిన రికార్డులాగ కేకపెడుతోంది; శాంతా దాని అదలించుతుంది. అన్నయ్య మాత్రం అలాగే ఏమీ అనకుండా కూర్చుంటాడు. వాడిని ఉద్యోగం నుంచి premature retirement చేసేసారట. పెన్షన్ వస్తోంది. బతికినంతవరకూ ఇలాగే ఉంటాడా? ఇలాగే ఉండనీ. నేను అప్పుడప్పుడు వాడితో మాటాడతాను; ఓదార్పు చెప్తాను. ఇలాంటి కుంటి జీవితానికి వాడు అలవాటు పడిపోయాడు.

** ** **

గంగా, మిసస్ మాన్యూల్ తాగుతున్నారు. మిసస్ మాన్యూల్ ఆఫీసు సంగతులు మట్లాడుతోంది.

" Stop it!. . . మరేమైనా మాట్లాడదాం . . లేకపోతే ఏమైనా పాట పాడు . . " అని అంటూ చేతిలో గ్లాసుతో గంగా ఇంటి డాబా మీద నిలబడి దూరంలో వెన్నెలను చూస్తోంది. కాంపౌండు గేటు పక్కన రామలింగం నిలబడ్డాడు.

"డ్రైవర్ . . నువ్వింకా వెళ్ళలేదా?"

"మిసస్ మాన్యూల్ అమ్మగారు ఉండమన్నారు . . ఇవాళ వాళ్ళ మోటర్ బైకు రిపేరట . . "

"Is it?" అని అంటూ గంగా తిరిగి చూడగా మిసస్ మాన్యూల్ ఆమెను సంతోషపెట్టాలని ఏదో పాటడం ఆరంభించి మధ్య ఆపేసింది. ఏమైనా తప్పు చేసానేమో అని భయపడుతూ "ఎస్ మేడం . . " అని ఆరంభించింది.

"It's all right, రామలింగం వెళ్తున్నప్పుడు నేనూ వస్తాను . . మూన్ లైట్ బాగుంది . . " అని గ్లాసులోని సారయిలో వెన్నెలను చూస్తూ గంగా అంది.

"Gulp, మింగు . . దిగ మింగు . . .."

కారు బీచ్ రోడ్డులో వెళ్తోంది. రామలింగంని ఉండమని చెప్పినది మంచిదైంది . .

వెన్నెల బాగుందని బయటికి వెళ్తే తిరిగి వచ్చేసరికి గభీమని వానజల్లులు పటపటమని కురిసాయి. ప్రభుని నేను తలచుకున్నాను. అతను ఎందుకు నన్ను చూడడానికి రాకూడదు? "మిస్టర్ ప్రభు? నేను మీ దగ్గరనుంచి ఏమిటి కావాలంటున్నాను? Why do you avoid me? పన్నెండు సంవత్సరాల తరువాత మామయ్య 'వాడిని వెతికి పట్టుకురావే' అని అన్న నెపంతో మిమ్మల్ని ఎంత సులభంగా నేను కనుక్కున్నాను!

ఇప్పుడు రెండు సంవత్సరాలు ఐపోయాయి. నేను ఎన్నిసార్లో టెలిఫోను చేసాను మీకు . మీరు ఊర్లో లేరా? బెంగలూర్లోనే సెట్టిల్ ఐపొయ్యారా? "

గాంధి విగ్రహం నుంచి ఐ.జి. వంపులో తిరిగి ఆఫీసుకి వచ్చేటప్పుడు . . ఎవరో ఒకతను ఫియట్ కారుని తనే ఒంటరిగా

తోసుకుంటూ బయట నిలబడి steering wheel తిప్పి బస్ స్టాండు పక్క ఆపారు . .

"రామలింగం . . కారును ఆపు . . పాపం . . ఎవరో వర్షంలో ఒంటరిగా కష్టపడుతున్నారు. ఏమయిందో కనుక్కో . ."

రామలింగం దిగి అతనితో మాట్లాడాడు. అతను ఏమో అంటున్నారు. కారులో ఉన్న నన్ను ఎవరని కిటికీలోనుంచి చూస్తున్నారు . . అయ్యో! ఎవరో కాదు, అతనే ! "Oh, Mister Prabhu! Please get in!. . "

తలుపు తెరుచుకుంది.

## 7

పెట్రోల్ లేదనో, స్పార్క్ ప్లగ్గు క్లీను చెయ్యాలనో ఏదో అంటున్న మనిషి నన్ను చూడగానే ఒక క్షణం అలాగే నోరు మూసుకున్నారు. నా దేహమంతా పటపట్టమని ఒణుకుతోంది. చాలా సంతోషమే!

"గంగా . ." అని అతను నన్ను పిలిచారు.

నేను జాగ్రత్తగా, స్వయబుద్ధితో, road-senseతో, కారు నడుపుతున్నాను . . . ఎంత సంతోషంగా ఉంది! ఏమేమో మాట్లాడి ఈ సంతోషాన్ని చెడపకూడదు . . త్వరగా ఇంటికి వెళ్ళిపోవాలి . . రామలింగం కారు రెడి చేసి దాన్ని తెచ్చేవరకు ఇతను నాతో తప్పక ఉంటారుకదా? పదిహేను సంవత్సరాల ముందు బస్ స్టాండులో నన్ను నిర్బంధంగా ఖైదులో పెట్టినట్టు కారులో తిరిగారే . . ఇప్పుడు నేను చేస్తున్నది అలాగే ఉంది . . నేను ఎప్పటికంటే కొంచం వేగంగానే డ్రైవు చేస్తున్నాను, కాని

ఇతను నన్ను చూడటంలేదు! ఇలా ఉన్నపాటున చూడ్డంవలన అతనికి సంతోషం లేదా? "ఎలా ఉన్నావు? బాగున్నావా?" అని కూడా అడక్కుండా చిగరెట్టు కాల్చుతున్నారు.

తల తుడుచుకొని టవల్ని నాపక్కన చూపారు. నవ్వుతూ దాన్ని మడిచి, డాష్ బోర్డులో పెట్టారు. ఇప్పుడు అతనితో మాట్లాడవచ్చని నాకు ధైర్యం వచ్చింది.

"మీకు నేను ఎన్నిసార్లు ఫోను చేసాను తెలుసా? మీరు తలుచుకున్నప్పుడు ప్రయాణం చేస్తున్నారు కాబోలు . . కొంచం చిక్కిపోయారు . . నేను ఎలా ఉన్నాను? నా గురించి ఎప్పుడైనా తలుచుకుంటారా? " అని అడుగుతున్నప్పుడు నాకు ఉక్కిరి బిక్కిరిగా ఉంది.

ఇప్పుడే అతను నన్ను చూసారు అనుకుంటా. అస్తమానం ఇతన్నే తలుచుకుంటూ 'Mister Prabhu, why don't you come? " అని ఇంటి డాబా మీద మంచులో ఒక భూతంలాగ నేను తిరగడం ఇతనికి తెలుసా?

"ఏమిటిది? నాకు కళ్ళు కనిపించడం లేదు . . కారు వైపర్లు పని చేస్తున్నాయి. నేను మోచేయితో కళ్ళు తుడుచుకుంటున్నాను . .

"గంగా . . What is this? " అని అతను స్టీరింగ్ మీద నా చేయిని తాకారు. నాకు ఎంత సంతోషంగా ఉంది! అతను నన్ను నిజంగానే పిలుస్తున్నారు: "గంగా!" . . .

స్పర్ టాంక్ రోడ్డులో ఇనుప వలయం వేసిన పేవ్‌మెంటు మీద కారు ఆపాను. ఆ రోజుల్లో అమ్మకు భయపడి ఇంటికి వెళ్ళకుండా ఇక్కడ ఎన్నిసార్లు మాట్లాడి ఉన్నాం! నేను ఇప్పుడు ఇతనితో ఇంటికివెళ్తే అమ్మ ఏమీ అనదు. అన్నయ్యకి ఇతని గురించి తెలుసు. 'రండి,రండి' అని చేతులు చాటి ఆహ్వానిస్తాడు. వాడూ అమ్మా ఎప్పుడూ ఇతన్ని పొగడుతూ ఉన్నారుగా! 'ప్రభు అంటే ప్రభువే! ఎంత మంచి మనిషి! మన ఇంటి అమ్మాయికి బుద్ధి పోతే ఊరిలో ఉన్నవాళ్ళని తప్పు పెట్టగలమా?' అని వాళ్ళు చెప్పడం నాకు గుర్తు వచ్చింది. ఇప్పుడు ఇతన్ని ఇంటికి తీసుకువెళ్ళడానికి నాకేం భయం లేదు. ఆ పాత జ్ఞాపకాల్ని అనుభవిస్తున్నట్లు మేం కారునించి దిగి బయట నిల్చున్నాం.

వాన ఆగిపోయింది. మళ్ళీ వెన్నెల కనబడుతోంది. నేలపైన ఎక్కడ చూసినా, మడుగులలో, వెన్నెల కనిపిస్తోంది. పేవ్‌మెంటు అంచులోని ఇనుప వలయంలో ముత్యాల తోరణాలుగా నీరు ఊగులాడుతోంది. ఒకటి వెంట ఒకటి ఎడతెగకుండా ముత్యాలు రాలుతున్నాయి.

నేను ఇప్పుడే వెన్నెలలో అతన్ని బాగా చూస్తున్నాను. ముందుకంటే ఇప్పుడు జుత్తు బాగా నెరిసిపోయింది. అప్పుడే అతనికి గడ్డం ఉండేది. ఇప్పుడు అది చిన్నదిగా - ట్రిం చేసుకున్నారు - అనిపిస్తోంది. పెద్ద వేదాంతి లాగ మౌనం. దేనిగురించో మనసులో దీర్ఘమైన ఆలోచన. ఏదో బరువుని మోయలేనట్లు ఒక నిట్టూర్పు . .

"మీరు ఆ అడయార్ ఇంటికి వెళ్ళిపోయారు . . అక్కడే ఉంటున్నారని మంజు చెప్పింది. . . నేను అక్కడికికూడా ఫోను చేసేను . ."అని నేను అంటూంటే అతను అన్నారు: "నేను ఎక్కడ

ఉన్నానని నాకే తెలియదు . . ఏమో ఉంటున్నాను . . Just pulling on . . What a life!" అని ఒక నిట్టూర్పు విడిచి, తన కోపాన్ని ఆ చిగరెట్టు మీద చూపుతున్నట్టు దాన్ని తీసి నేల మీద పారేసారు. చిగరెట్టు బూడిదనుంచి నిప్పురవ్వలు చీకటిలో మెరిసాయి.

"మీకు నా మీద ఎందుకు కోపం? ఎందుకు మీరు నన్ను ఎవాయిడ్ చేస్తున్నారు? నేనేం తప్పు చేసాను? నాకేమో ఎవరినీ పెళ్ళి చేసుకోడానికి ఇష్టం లేదు, అందువల్ల మీరు కోపించుకుంటే దానికి ఏమైన అర్ధముందా? నేను మీదగ్గర ఏమైనా కావాలంటున్నానా? Nothing! నాకే మీ వద్దు! I want only your company. మీరు నా ఫ్రెండు అని అనుకోడంకూడా తప్పా? మనం ఇక మీ జీవితమో, నా జీవితమో మార్చలేము, అలాంటప్పుడు మనలో ఎందుకీ వాదాలూ, సలహాలూ? మనం మనం ఉన్న జాగాల్లోనుంచి ఒకరినొకరు చూసుకుంటే అదే నాకు చాలు! I don't want anything more than that! Man - woman relationships or sexual connections - No! I just want your friendship; were we not good friends? " నేను అతన్ని అన్ని సంగతులు ఇంగ్లీషులోనే అడుగుతున్నాను. ఇవన్నీ ఎలాగ తమిళంలో అడగాలో నాకు తెలియదు.

"Ganga, I am sorry . . " అని అతను ఆరంభించారు. "నాకు నీ మీద కోపమో, నిన్ను అవాయిడ్ చేయాలనో ఏమీ లేదు. అప్పుప్పుడు నీ గురించి చింత వస్తుంది . . వస్తే? విచారంగా ఉంటుంది. . . . ఉత్తికే చింతా విచారం వస్తే ఎవరికి లాభం, చెప్పు? I have my own problems, still going on. Now I am really happy to see you . . . "

ఇతనికి నన్ను చూసి సంతోషమంట! అబ్బా . . వినడానికి చాలా హాయిగా ఉంది. . . "రండి . . ఇంటికి వెల్దాం . . రామలింగం మీ కారుని రెడిచేసి ఇంటికి వస్తాడు, అంతవరకు

మనం ఇంట్లో మాట్లాడుకుందాం . . ఇలాగ ఉన్నపాటున మనం కలుసుకున్నందుకు కొనియాడదాం. ఇప్పుడు మా అమ్మ, అన్నయ్య, వదిన, పిల్లలు అందరూ నాతోనే ఉన్నారు. నాకు పెళ్ళి అవలేదనే విచారమే లేదు. కాని అంతవరకు సంసార భారం ఉంది . . " అని నేను చెప్పి ముగించేసరికి ఇల్లు వచ్చేసింది.

** ** **

నేను అనుకున్నట్టే అన్నయ్య ఇతన్ని చూడగానే "రండి సార్ . . మీరు బాగా మారిపోయేరు . . " అని ఆహ్వానించాడు. ఇతను వాడి ఆరోగ్యం గురించి అడిగారు.

"ఇదంతా నా కర్మ సార్ . . " అని అన్నయ్య ఆరంభించాడు.

"అన్నయ్యా . . చాలు . . " అని నేను వెనకనుంచి వాడిని ఆపి "ప్లీజ్ రండి . . " అని ఇతన్ని మేడ మీదకి తీసుకెళ్ళాను.

మంచి వేళ! అమ్మ పూజ రూములో కళ్ళు మూసుకొని జపం చేస్తోంది. నేను వచ్చినది తెలిసుంటుంది. ఇతన్ని చూసి ఏమైనా అంటుందా? ముందులాగ ఏమీ కేకలు పెట్టదు అనుకుంటా.

"నేను నోరు తెరిచి ఏమైనా చెప్పగలనా? అదే ఈ ఇంటికి యజమానురాలు! అన్నదాత . . మనకు దారి లేనప్పుడు న్యాయం మాట్లాడడం ఎలాగ?" అని మనసులో అనుకుంటుంది కాబోలు . .

మేడ మీదకి రాగానే మొహమాటంతో నిలబడి అతను ఒక సారి అన్నీ చూసారు. ఇదిగో, ఆ షోకేసులో అతను ఆనాడు విడచిపెట్టిన సీసా, హేంగర్లో వేలాడుతున్న ఆ కోటూ - ఇవన్నీ చూసి అతనికి పాత సంగతులు జ్ఞాపకం వస్తాయా? కొత్తగా ఒక ఇంటికి వచ్చిన బిడ్డ భ్రమించినట్టు ఉంది అతని చూపు . .

"కూర్చోండి" అని నేను అన్నతరువాత " Thank you!" అని అంటూ అతను మేడ మీదనుంచి వొలుసి తొంగి చూసారు. ' May I smoke here? అని అడుగుతున్నట్లు నా ముఖం చూసారు. నేను ఒక ash tray అతని ముందు పెట్టి కిందకు వెళ్ళి శాంతాని అప్పడాలు వేయించి తెమ్మని చెప్పి తిరిగి మేడ మీదకు పరుగెత్తుకుంటూ వచ్చాను. వసంతా లాగ నేనుకూడా గెంతుతున్నాను కాబోలు! చాల excitement! "పిచ్చిదానా, ఎందుకు నీకీ తొందర?" అని నన్నే పరిహాసం చేసుకున్నాను.

వీధి బయట ఒక మోటర్ బైక్ వచ్చి ఆగినట్టుంది. మిస్టర్ మాన్యూల్ వస్తున్నాడు. మోటర్ బైక్ సరి ఐనట్టుంది. మిసస్ను తీసికెళ్ళడానికి వచ్చాడు కాబోలు. చేతిలోనుంచి సీసాను తీసాడు .. ఎప్పుడు చేసేదే .. మంచి సమయంలో వచ్చాడు.

"Come in, Mr. Manueul .. అని మేడనుంచి పిలిచాను. సీసాను కిందపెట్టి ఇతన్ని చూసాడు.

"You know Mrs. Manuel? .. మా ఆఫీసులో చూసి ఉంటారు .. ఇతను మిస్తర్ మాన్యూల్ " అని పరిచయం చేసాను.

"ప్రభాకరన్," అని ఇతను వాడిదగ్గర చెయ్యి చూపారు. మిస్తర్ మాన్యూల్ ఇవాళ కొంచం ఎక్కువగానే తాగేసాడు కాబోలు. కొంచం ఎక్కువగానే ఇగిలించాడు. తల గోకుకున్నాడు. నేను వాడికి డబ్బిచ్చి 'గుడ్ నైట్' చెప్పి తరిమాను ..

ఆ పార్చెల్ని విప్పి నేను సీసాన్ని బయటకు తీసాను .. కారులో నేను ఏడుస్తున్నాను అని అదురు పడినట్లు ఇప్పుడు కూడా ..

" What is this? అని అతను లేచారు ..

# 8

ఇతను మనసులో ఏమనుకుంటున్నారో? ఇతని ముఖం చూస్తే నాకేమీ బోధపడదు. ముఖం గడ్డంలో దాక్కుందేమో? కళ్ళు బాగా ఎఱ్ఱబడి ఉన్నాయి. ఇది ఒక కొత్త ఎఱ్ఱదనం. విచారమో కోపమో తెలియదు. ఏమో నేను ఇతన్ని చూడనట్టూ, ఇక్కడ రోజూ వచ్చి పోతున్న ఒక పాత ఫ్రెండుని ఉపచారం చేస్తున్నట్టు, అంటే మిసస్ మాన్యూల్ నాకు ఉపచారం చేస్తుందే, అలాగ . .

రెండు గ్లాసులు తెచ్చి అతని ముందు పెట్టాను. సీసా మూతను తిప్పుతున్నాను. ఇవన్నీ అతని ముఖం చూడకుండానే చేస్తున్నాను. కాని ఇప్పుడు చూసి తీరాలి . .

"Say when? " అని అతని గ్లాసులో పోస్తూనే అడిగాను. అతను ఏమి బదులు చెప్పకుండా నన్నే చూస్తున్నాను: "Thank you!"

"ఇది మళ్ళీ మన పాత స్నేహానికి జ్ఞాపకార్థం" అని గొణుగుతూ ఇతనికి గ్లాసు అందించాను. ఇతను ఏమీ అనకుండా నేను తాగడం చూస్తూనే తనూ తాగడం మొదలుపెట్టారు. ఇతను ఏమనుకుంటున్నారో? ఇతనికి ఇందులో బాధపడడానికిగాని ఆశ్చర్యపడడానికిగాని ఏమీ లేదు అనుకుంటా. ఇదంతా ఇతనికి సహజం కదూ? నేను తాగుతున్న సంగతి ఇతనికి తెలుసు కాబోలు. నేను ఎందుకు దీని గురించే ఆలోచిస్తున్నాను? Guilty conscience! . .

ఇతను గ్లాసును చూస్తూ ఏమో ఆలోచింస్తున్నారు.

"మనం అకస్మాత్తుగా కలుసుకొని ఇలాగ కూర్చున్నామని నేను నమ్మలేకున్నాను . . నాకు ఎంత సంతోషంగా ఉంది తెలుసా? నన్ను చూసి మీకూ సంతోషమేనా? " నా కంఠం మాత్రం పిన్నట్లు అతను నొసలు చిట్లించి, నన్ను చూస్తూ . . " Yes, I am happy . . " అని మర్యాదకి అన్నారు. ఆ 'హేప్పీ అన్న వార్తతో తనకే మీ సంబంధం లేనట్లు దాన్ని పలికారు.

"నేను తాగడం మీకు ఆశ్చర్యంగా ఉందా?" నేను ఇలా అడుగుతానని అతను ఎదురుచూడలేదు కాబోలు.

"ప్రతీ మనిషికి ఎది తాగవచ్చు, ఎది తాగకూడదు, అన్న సంగతిలో స్వాతంత్ర్యం ఉండాలి, " అని నాకు అనుకూలంగా జవాబు చెప్పి అతను నన్ను అడిగారు: "ఐతే ఎటువంటప్పుడు ప్రతీ మనిషికి స్వాతంత్ర్యం ఉండ కూడదు?" అతను ఏమంటున్నారు? ఒక క్షణంలో అతను నాలాగ, నేను అతని లాగ మారిపోయినట్లు అనిపించింది. నాకు అర్ధమవుతున్నట్లు ఇతను మళ్ళీ బోధన చేస్తున్నారు:

"Look, స్వాతంత్ర్యం అని నేను అన్నప్పుడు అందులోకూడా, మన ప్రవర్తనకి తగ్గినట్టుగా, ఒక పరిమితి ఉంది . . నువ్వు తాగాలంటే తాగగలవు . . కాని అందరికీ ఈ స్వాతంత్ర్యం ఉన్నా, వాళ్ళు తాగగలరా? స్వాతంత్ర్యం ఉన్నాకూడా దాన్ని అనుభవించలేనివారిని గురించి నీవు ఎప్పుడైనా ఆలోచించావా? ఇప్పుడంతా నేను ఆ మార్గంలోనే ఆలోచిస్తున్నాను. There are people! అందరికీ స్వాతంత్ర్యం ఉంది, కాని ఏం లాభం! వాళ్ళు దాన్ని అనుభవించలేరు! వాళ్ళు అనుభవించేదంతా ఆకలీ, దరిద్రమే! అలాగే స్వాతంత్ర్యం అనుకుంటూ తాగితే వాళ్ళ దేహం చెడిపోతుంది. తాగుడు దేహ ఆరోగ్యానికి శత్రువు! మనసుకీ చెడ్డదే! అది ఒక భూతం, మనల్ని పట్టుకుంది. స్వతంత్రం ఎవరికి - ఆ భూతానికా లేక మనకా? తాగడం మంచిదని నేను

అనను. తాగకుంటే అది ఒక సుగుణం. It's a virtue!" అని ఇతను ముగించారు. నేను నా పెదవిని కొరుకుతూ మనసులో ఇతని మాటలను అనుభవిస్తున్నాను. నా ముఖం చూస్తే క్షమాపణ కోరుతున్న బిడ్డలాగ కనిపిస్తున్నాను కాబోలు.

"ఐతే ఇందువలన ఒకరు ఇంకొకరిదగ్గర క్షమాపణ అడగవద్దు. నేను నిన్ను ఒక దేవతగా భావించేను" అని ఇతను గొణిగారు. "అన్ని దేవతులూ ఒకనాడు శాపాలకి బలి అవుతారు," అని Bibleనుంచి ఉదాహరణ చెప్తున్నారు. "ప్లీజ్ చెప్పండి . ."

"May I say something? అని చిగరెట్టు కాల్చుతున్న వేలుని నాకు చూపారు.

"May I smoke? అని నేను చిగరెట్టు పేకెట్టుని చేతిలో తీసుకున్నాను. దానికికూడా అతను ఉలిక్కిపడలేదు. "ప్లీజ్." పాకెట్టులోనుంచి ఒక చిగరెట్టు నేను తీయగానే తన లైటరుని నా దగ్గర చూపారు. ఎఱ్ఱగా ఆ జ్వాల బాగా వెలుగుతోంది.

"Gulp baby, gulp!" అని అతను అంటున్నారా? చిగరెట్టు పొగను ఒకసారి ఈడ్చాను. పొగను ఊదాను. నాకీ పొగ వాసన ఇష్టం కదా? లైటర్ గేస్ జ్వాలను ఆర్పాను. "Thanks!"

"Welcome," అని లైటర్ని పాకెట్టులో పెట్టుకొని అతను నన్ను, ఒక డాక్టర్ తన పేషంటుని పరీక్ష చేస్తున్నట్టు చూసారు. వీధిలో ఎక్కడో ప్రయాణం చేస్తున్న మోటర్ బైకు సందడి పెద్దగా వినబడుతోంది.

"ఆ Anglo Indian couple నిన్ను spoil చేసారు . . " అని మిసస్ మాన్యూయల్ని - అబ్బే, అతనికి ఆమె ఎక్కడ జ్ఞాపకం

ఉంటుంది? - ఇప్పుడు వచ్చిపోయిన మిస్టర్ మాన్యూల్ని తలచుకొని పళ్ళు కొరికారు. నాకు గభీమని నవ్వు వచ్చింది.

"Spoiling me? నన్నా? That Anglo Indian couple? వాళ్ళా నన్ను చెడిపారు?" అని కేకలు పెట్టి నవ్వాను.

"పాపం, వాళ్ళని తప్పు పెట్టకూడదు . ." అతను వాళ్ళని నిందించకూడదని " It is you who spoiled me! " అని నవ్వుతూనే చెప్పాను. కాని. వెంటనే, అలా చెప్పి ఉండకూడదు అని అనుకున్నాను.

"You are right," అని అతనుకూడా ఒప్పుకున్నారు. తల వంచుకొని నేను నన్నే చెడుపుకుంటున్నానని అనుకుంటున్నారేమో. మెట్లలో ఎవరో వస్తున్నారు. శాంతా ఒక ప్లేట్లో అప్పడాలతో వచ్చింది. Thank you!" చెప్పి దాన్ని అతనికి పరిచయం చేసాను.

"దీన్ని కాలేజిలో చేర్చాలి. మన మంజు చదువుతున్న అదే కాలేజిలో" అని నాలో నేనే అనుకుంటున్నాను.

"నీవు చెప్పేది కరెక్టే . ." అని షోకేసులో ఉన్న సీసా, పక్కన హేంగర్ లో వేలాడుతున్న తన కోటు అతను చూసారు. ఇప్పుడే కొంచం కొంచంగా అన్నీ అతనికి అర్ధమవుతున్నాయి. కొన్ని రోజులుగా మామయ్య కమండలం కూడా షోకేసుని అలంకరిస్తోంది. అందులో గంగా జలం కూడా ఉందవచ్చు. మామయ్య గురించి ఇతనికి చెప్పాను.

"మీకు తెలుసుగా మా వెంకు మామయ్య?"

"యస్! బాగా తెలుసు - అతనికి ఏమైంది?"

"అతను పోయారు. కాశీలో ఒక సన్యాసిలాగ జీవించి కాలమైపోయారు."

"ఓ!" అని ఒక క్షణం కళ్ళు మూసుకొని మామయ్యకోసం ప్రార్థన చేసారు. అతను ప్రార్థించడం చూసి నాకు ఆశ్చర్యంగా ఉంది. కళ్ళు తెరిచిన వెంటనే అడిగాను: "మీకు దేవుడు మీద నమ్మకం ఉందా?"

"ఇప్పుడు మరి ఎందులోనూ నమ్మకం లేదు" అని నన్ను చూసి నవ్వారు. ఇతను నవ్వుతే ముందులాగ యవ్వనం కనిపిస్తోంది. ఇంకొకసారి నవ్వితే బాగుంటుందని అతని ముఖం చూస్తున్నాను.

** ** **

"పులి అడవిలో ఉంటుంది; ఆవు పాలిస్తుంది; ఎద్దు బండి లాగుతుంది; గుఱ్ఱం వేగంగా పరుగెడుతుంది," అని ఒక మైకులో అందరికీ చెప్పుతున్నట్లు ఆనంది పాఠం చదువుతోంది.

"ఏమే, గుర్రం బండి లాగదా ఏమిటి?" అని శాంతా మేడమెట్టులు దిగుతూ అడిగింది.

" No, my child!! అన్ని గుర్రాలూ బండి లాగవు," అని శాంతాకి చెప్పారు ఇతను. శాంతా ఇతన్ని చూడగానే ఇతని తలపు అంతా ఎక్కడో వెళ్ళిపోయింది. ఇతను పందెంలో పాల్గొనే గుఱ్ఱాలగురించి మాట్లాడుతున్నారు!. ఇప్పుడు ఇతని పని అంతా రేసులోనేనట! ఇతని దగ్గర చాలా గుఱ్ఱాలు ఉన్నాయట!! అందులో ఒకటి బాగా తెల్లగా ఉంటుందట. దాని పేరు Holy River. అతను దాన్ని వర్ణించడం వింటే ఆ గుఱ్ఱాన్ని చూడాలని ఉంది. అదికూడా

పందెంలో పరుగెడుతున్నప్పుడు కింద పడి కుంటి అయిపోయిందట . . ఇవాళ సాయంకాలం దాన్ని తుపాకితో కాల్చి చంపేసారట! నేను నా చెవులను మూసుకున్నాను. ఇతని కళ్ళు ఎర్రగా ఉన్నాయి.

"ఎందుకు? ఎందుకోసం దాన్ని కాల్చి చంపాలి?"

"దానికి మనం చూపే మర్యాద - అదే," అని అతను అంటున్నారు.

"Oh . . She was a queen! She lived royally, died royally . . ఆ గుఱ్ఱం కాలు ఈడ్చుకొని నడవడం మనం చూడగలమా? 'Please kill me!' అని అడుగుతున్నట్టు నా ముఖం అది చూసింది. నేను కళ్ళు మూసుకొని . . . ." ఆ తుపాకీ గుండు ధ్వని విన్నట్టూ, ఆ గుఱ్ఱం తల బద్దలై, కూతపెట్టి కింద దొర్లిపడిన ఘోరం భరించలేనట్లు కళ్ళు మూసుకొని ఏడ్చారు: "పోయింది, అంతా పోయింది!" అని కళ్ళు తుడుచుకున్నారు. అంతా మరిచిపోవాలని ఇంకొక గ్లాసు తీసుకొని అలాగే మింగారు.

"మనం తాగడం గురించి కదా మాట్లాడుతున్నాం? నీకు తెలుసా ఎందుకు పద్మ నన్ను ఇంట్లోకి రావొద్దు అని చెప్పిందని? అది చెప్పడం ఉండనీ . . She was able to convince me on that point! నేను ఆ ఇంట్లో ఉంటే అబ్బాయిలు చెడిపోతారు. పెద్దవాడు బాబు తాగుతున్నాడు . .దానికి నేనే కారణమట నేను వాడికి చిన్న వయసులోనే తాగనించి చెడిపానట . . అవును, నేను పిల్లలకు ఒక sip ఇచ్చాను. మంజుకి కూడా ఇచ్చాను. చిన్నవాడికీ ఇచ్చాను. బాబు తాగుతున్నాడట. నేను మరేం న్యాయం చెప్పగలను? సరే అని వచ్చేసాను . . ." ముందులాగే తన కుటుంబంగురించి అన్ని సంగతులూ చెప్తున్నారు.

" Ganga, I was ready to leave the house. మనం ఉంటే మనకే చెడ్డపేరు . . అందువలన మనమే తప్పుకోవాలని నిశ్చయించాను . But one thing hurt me very much అర్ధ రాత్రిలో, వర్షం కురుస్తోంది, నన్ను ఇంట్లోకి రాకూడదు అని పద్మ అనేసింది. రాత్రంతా ఒక beggar లాగ నేను నిలబడ్డాను. This is a big insult! కాదా మరి? ఎన్నో insults . .ఆ అవమానాలన్నీ నా తలకెక్కలేదు. ఆ రోజుతో, సరే, ఇక ఈ ఇంటిపక్క వెళ్ళకూడదు అని తీర్మానం చేసాను. ఎప్పుడైనా మంజు వస్తుంది . . She is a nice kid . . .ముసలమ్మలాగ ఏమైనా బుద్ధి చెప్తుంది; వింటాను . అందువలన ఎవరికి లాభం?" విసుగ్గుంటూ అతను వాచీని చూసారు.

రామలింగం వచ్చేసాడు అనుకుంటా. ఇక ఇతను వెళ్ళిపోతారు. ఒక పెద్ద వర్షం కురిసి ఆగినట్లు ఉంది. ఇతనికి మనసులో ఎన్నో కష్టాలు ఉన్నాయి, అవన్నీ చెప్పుకోడానికైనా మా స్నేహం సాగకూడదా? ఎవరి బాధ ఎవరు మోయగలరు? ఇతను ఇలాగ వచ్చి పోవడం నాకు ఎంత ఆదరణగా ఉంది! అదేం ఇతనికి బోధపడదు? ఇతనికి ఏం భయం? అలా భయపడే మనిషైతే అతను ఈ పరిస్థితికి వచ్చుండరు . . ఆ పద్మ ఇతన్ని ఒంటరిగా ఆ వర్షంలో ఇంట్లోకి రావద్దు అని చెప్పడం ఎంత సాధారణంగా ఇతను నాకు చెప్పుతున్నారు? నాకు వినడానికే బాధగా ఉంది. ఏం మనిషివయ్యా నువ్వు? అప్పుడుకూడా ఇక్కడ పిచ్చిదానిలాగ ఒకర్తె నీకోసం కాచుకొని ఉన్నాదని నీకు జ్ఞాపకం రాలేదా?

"Good night! Thank you very much! " అని కారులో ఎక్కి కూర్చున్నారు ఇతను. మళ్ళీ ఎప్పుడు వస్తారు? " See you later, " అని చెప్పకుండా వెళ్తున్నారే . . నేను కారు తలుపు వదలకుండా నిలబడ్డాను.

"ఇలాగ వస్తూ ఉండండి .. దేనిగురించీ విచారపడవద్దు. Please think of me! నాగురించి తలుచుకుంటారా.. మళ్ళీ ఎప్పుడు కలుసుకుందాం?" అని అడుగుతున్నప్పుడు నేను ఉక్కిరిబిక్కిరి అయ్యాను.

అయ్యయ్యో! నన్ను చూస్తే మాత్రం పాపం అని ఎవరికీ అనిపించదా?

## 9

అతను వెళ్ళినతరువాత ఆ రాత్రంతా నాకు నిద్ర పట్టలేదు. నాకు మరేం కావాలి? జీవితంలో అన్ని సంఘటనలూ అకస్మాత్తుగా, ఒకటి తరువాత ఒకటి, జరుగుతున్నాయి. కాని ఒక్కొక్కదానికి మనం యుగాంతంవరకూ కనిపెట్టుకొని ఉండాలి. అతనిగురించి నేనూ, నాగురించి అతనూ, తాపత్రపడడం చాలా వినోదంగా ఉంది. ఇప్పుడు అతను నన్ను బాగా అర్థం చేసుకున్నారు; ఇక నన్ను చూడడానికి గాని నా సహవాసానికి గాని అతను భయపడరు. నాకు పెళ్ళవలేదని ఇక బాధ పడరు. అతను చెప్పారుకదా, నా గురించి తలపులు వస్తే విచారంగా ఉంటుందని. "విచారించి ఏం లాభం?' అని అతనులాగే నేను కూడా అనుకుంటాను. అతని గొంతు, మాటలు, మూడ్సు, ఫిలాసఫీ అన్నీ చూసి నాకు చాలా సంతోషంగా ఉంది. ఆర్.కే.వీ చెప్పినది ఎంత నిజం! అతనే నాకు ఆనాడు ఇతనిగురించి చెప్పి, ఫోటో చూపించి "ఇప్పుడు ఇతను ఒక genleman," అని అన్నారు.

ఆ తరువాత మామయ్యే ఇతనికి gentleman అని పేరు పెట్టారు. అవును, ఇతనిలాంటి మనిషిని మామయ్య ఊహించికూడ ఉండరు. ఒక క్రిమినల్ లాయరు ఎంత కపటంతో నవ్వుతూ నన్ను ఛాలెంజ్ చేసారు!:

"సమర్థత ఉంటే వాడినే వెతికి పట్టుకొనివచ్చి 'అతనే నా మొగుడు' అని చెప్పవచ్చుగదా?"

అంటే . . మొదటి పాయింటు . . దీనికి అతన్ని వెతికి కనిపెట్టడం చేతకాదు . . రెండవ పాయింటు . . అలాగే అతన్ని కనిపెట్టినా ఏ మొగవాడు ' అతను నేనే ' అని ఒప్పుకుంటాడు? 'నీలాగ నాకు ఎంతో మంది; నాలాగ నీకు ఎంతో మంది . .' అని తోసి పారేయడూ? బహూశా మొగవాళ్ళంటే అలాగే ప్రవర్తిస్తారు కాబోలు!

కాని ఇతను ఎంత ఉత్తమమైన మనిషి!

"పన్నెండు సంవత్సరాల ముందు . . ఒక రోజు . . మంచి వర్షంలో మీ కారులో మనం కలుసుకున్నాం . . ' అని చెప్పడంతో, దానికి ఎటువంటి జవాబు వస్తుందో అని నేను బెదిరిపోతుంటే . .

"So, your name is Ganga?" అని అతను అన్నీ ఒప్పుకున్నారుగా? He's really a gentleman! నేను ఆనాడు అతన్ని ఒక క్షణంలో నమ్మినది తప్పు కాదు . . నేను ఆనాడు అతన్ని నమ్మానా? నమ్మి ఉంటే మరి ఎందుకు ఏడవాలి? అమ్మని పట్టుకొని అన్నీ సంగతులూ ఎందుకు బట్టపయలు చెయ్యాలి? నేను ఇతన్ని నమ్మి ఉంటే 'రేపు మళ్ళీ ఎప్పుడు కలుసుకుందాం?" అని అడిగి ఉందేదాన్ని . . నమ్మకుండా ఎలాగ? Have I lost myself? అది ఎలాగ అయింది? దాక్షిణ్యం! అవును, దానికి పేరు దాక్షిణ్యమే . .

అమ్మ కింద వదినతో డీ కొట్టుకొని కేకలు పెట్టుతోంది: "దాక్షిణ్యం ధన నాశనం. . దానికి ఇందువల్ల ఏం లాభం చెప్పు? మన కోసం అది డబ్బు సంపాదిస్తోంది. . . కొన్ని రోజుల్లో కాలేజి కూడా తెరుస్తారు . . గంగాకి చాలా ఖర్చులు ఉన్నాయి . . "

"మీకెందుకు ఆ బెంగ?" అని అంటూ శాంతా వీళ్ళకి అడ్డు తగులుకుంది కాబోలు. అమ్మకి ఎందుకు ఈ బాధ? ఎలాగో పోనీ . . . ఈ కూతలు వినకూడదని నేను మేడ మీదకి వెళ్ళి తలుపు మూసుకొని, స్క్రీను లాగి నా గదికి వచ్చేసాను. అమ్మ మంచి సామెత చెప్పింది. అమ్మకి చాలా సామెతలు తెలుసు . .

"దాక్షిణ్యం ధన నాశనం." అవును, ఇతనికి కూడా దాక్షిణ్యం వలనే ధననాశనం అయింది. నేను ఫోనులో పిలుస్తే ఆ దాక్షిణ్యం వలనే నన్ను చూడకూడదని ఫోనులోకూడ మాట్లాడడం మానేసారు. నేను పిలుస్తే తప్పకుండా వస్తారు అని నా నమ్మకం; అదేం తప్పా?

నేనుకూడా దాక్షిణ్యం వలనే . . ఇంత పెద్ద మనిషి . . అతని కారూ . ఆ సెంటు వాసన . . అమ్మ చెప్పిన సామెత మళ్ళీ, మళ్ళీ జ్ఞాపకం వస్తోంది. 'అంత పెద్ద మనిషి రా అని అంటే రాను అని ఎలా అనగలదు?' అది దాక్షిణ్యంకి హద్దు!

మగవారికి దాక్షిణ్యం వలన ధన నాశనం మాత్రమే. కాని ఆడవాళ్ళకి దాక్షిణ్యం వస్తే సర్వనాశనం . . నా కథ వింటే బోధపడుతుంది దాక్షిణ్యం సర్వనాశనం!

Gulp! మింగు!

ఈ రోజు ఎందుకు ఇలా భోజనం చెయ్యకుండా, నిద్రపోకుండా, నేను తాగుతూ ఉన్నాను? తాగుతూనా? మొదటి గ్లాసు అలాగే ఉంది . . నేను సంతోషంగా ఉన్నాను . . తాగకుండానే సంతోషంగా ఉన్నాను . . అతను వచ్చారంటే ఇక నేను తాగకూడదు . . అతనికి సెర్వ్ చేసి, అతని ఎదుట కూర్చొని, అతని ముఖం చూస్తూ అతని మాటలు వింటూ అతనికి ఎటువంటి విచారం ఉన్నా అతన్ని ఓదార్చి . . .

అతనుతో ఉన్నప్పుడు నేను ఎందుకు తాగాలి? అతను స్థితబుద్ధితో 'తాగడం మంచిది కాదు' అని చేతిలో గ్లాసు పట్టుకొని చెప్పడం ఎంత బాగుంది! 'తాగుడు ఒక భూతం, దాన్ని స్వతంత్రం అని ఎలా చెప్పగలం?' అని అడిగారుగా? We should not try to justify our weakness. మన బలహీనతను మనం న్యాయమని వాదించకూడదట! అటువంటి మనోభావాలు ఒక ఉదాత్తమైన మనసులోనుంచే వెలువడతాయి .

ఇప్పుడు తరచుగా అతను నన్ను చూడడానికి వస్తున్నారు; అతనికి చాలా worries . . కష్టాలట . . అవన్నీ మరిచిపోయి కొంచ సేపు హాయిగా ఉండాలని అతను ఇక్కడకి వస్తున్నారట . . నా గురించి అతనికి ఎటువంటి బెంగ లేదట . .నేను మంచి గడసరి . . ఉపాయసాలి . . మంచిదాన్ని . . నేను తాగకుండా ఉండడం చూసి నన్ను పొగడుతున్నారు . .

అతనికి ఒక గ్లాసు అందిస్తూ " May I have a sip? " అని గ్లాసులో మొహం వంచి కొంచం romance చేస్తున్నాను . .

" I don't mind " అని అతను నవ్వారు. ఇప్పుడు నాకు మళ్ళీ అనాలి అనిపించింది.

"You are a gentleman . . " నేను ఆ గ్లాసుని అలాగే అతనికి ఇచ్చేసాను.

"గంగా . . " అని ఒక పెద్ద నిట్టూర్పు. తరువాత పక్కన ఉన్న ఆఫీసు ఫైళ్ళను చూసారు. వాటి మీద S.F.A అనే అక్షరాలు చూసి నన్ను అడిగారు:" S.F.A. అంటే ఏమిటి?"

"Senior Financial Advisor ," అని చెప్పాను. "You?" అని ఆశ్చర్యంగా నన్ను చూస్తున్నారు. "అంటే మీ ఆఫీసులో Financial matters లో నువ్వు advice ఇస్తావా?"

"యస్! ఈ ఫైల్సన్నీ ఇవాళే చూసి తీరాలి ".. అందులో . . . రేపు Board of Directors meeting ఉంది అని జ్ఞాపకం వచ్చింది . .ఇతని గురించి కూడా ఆలోచిస్తున్నాను . . ఇతని worries అన్నీ financial కాబోలు . . లేకపోతే మరేంటి!

"మీకేం బాధ చెప్పండి? మీ business problem ఏదైనా ఉంటే కూడా నాకు చెప్పవచ్చు . . లేకపోతే వేరే విధమైన బాధలా?" అని అడిగాను. అతను బాధలు మరచిపోవడంగురించి మాట్లాడడం నాకు చాలా బాధగా ఉంది . . బాధలు మరచిపోతే ఎవరికి లాభం? అవి ఇంకా ఎక్కువ అవుతాయి. ఏదైనా సరే ఫైసల్ చేయాలి. అందులోనూ ఆర్థిక సమస్యలు - తప్పకుండా ఫైసల్ చేసి తీరాలి. ఇతను తన కష్టాలనుంచి బయటపడడానికి ఏ ప్రయత్నమూ చెయ్యడం లేదు. - Why not I try to help him? లేకపోతే ఏమైనా మంచి ఆలోచన ఇవ్వవచ్చు కదా? . . .

"మీ ఆర్థిక విషయాలు నాతో మాట్లాడడానికి మీకు ఏమైనా మొహమాటమా?" అని అడిగాను. వెంటనే అతని ముఖం ఎట్లాగా మారిపోయింది. " No, . . .No . . "

"నేను దేనికీ పనికి రానివాడిని . . ఎవరి సలహా కూడ నన్ను కాపాడదు . . నేను నాగురించి ఆలోచించి ఒకటి నిశ్చయం చేసుకున్నాను. Yes, Ganga, you can't help me! నేనేం ఇంకొక మనిషి దగ్గర సహాయం తీసుకుంటానా? This hand will only extend to give, not to beg! " అతను అలా చెపుతుంటే ఎంత సొగసుగా ఉంది!

"You must have read Shakespeare నువ్వు బాగా చదివిన మనిషి కదా?"

"Yes." అతను గొప్పగా చెప్పినాకూడా, నేను సాధారణమైన సంగతిలాగ ఒప్పుకున్నాను.

ఇప్పుడు అతను Shakespeare నాటకంలో Timon చివరకి అడవిలో విరక్తి చెంది కటువుగా చెప్పే సీను గురించి అంటున్నారు: "నేను వెన్నెలలాగ క్షీణించి పోగలను కాని పెరగలేను." అది ఎంతో భావయుక్తంగా, చక్కగా 'Timon of Athens' లోనుంచి చెప్తున్నారు!

నేను చప్పట్లు కొడుతూ మెచ్చుకున్నాను. "ఎప్పుడో ఆ రోజుల్లో చదివినది జ్ఞాపకం వచ్చింది," అని సిగ్గుతో చెప్పారు. "నాకు అటువంటి loneliness . . అందువలనే నీ companyలో అంతా కొంచం కొంచంగా మరచి పోతున్నాను," అని అన్నారు అతను. అది చాలు నాకు!

" What about your girl friends? " అని అడిగాను. ఇతనే చాలా సార్లు వాళ్ళగురించి నాకు చెప్పి ఉన్నారు. దానిగురించే ఇప్పుడు అడుగుతున్నాను అని అతనికి బోధపడడానికే కొంచం సమయం పట్టింది.

" I don't have any friends at all! ఇప్పుడు నాకు ఉన్న బంధువులూ, స్నేహితులూ అంతా నువ్వే!" అని సంతోషంగా చెప్పారు. "Thanks!" అని నేను అన్నాను.

"గంగా, నేను నీతో ముఖ్యంగా ఒక విషయం మాట్లాడాలి. . ." అని గ్లాసుని పైకెత్తి సీరియస్‌గా అతను ఏదో ఆలోచిస్తున్నారు. నేను

గ్లాసు తీసుకొని, దాన్ని నింపి తిరిగి అందించేవరకు ఆలోచనలోనే ఉన్నారు. ఏమిటి చెప్తారో అని నాకు ఒకటే బెంగ!

"Thanks!" గ్లాసు తీసుకొని ఇంకొక గుక్క!

"Good night," అని గ్లాసుని బోర్లించి, కోటుని తీసుకొని లేచారు. నేను అతనికి కోటు తొడుక్కోడానికి సాయం చేస్తూ, "మరేదో ముఖ్యమైన విషయం అని అన్నారుగా . . " అని జ్ఞాపకం చేసాను.

"యస్ . . నేను నిన్ను బాగా అర్థం చేసుకున్నట్లు, నువ్వు కూడా నన్ను బాగా అర్థం చేసుకోవాలి. నిన్ను కలుసుకోవడంలో నాకు చాలా సంతోషం . . ఐతే ఇది కలకాలం వీలవుతుందా? ఒకవేళ నేను రాలేదు అనుకో, అప్పుడు నీవు దాన్ని ఒక healthy spirit లో అర్థం చేసుకోవాలి . . నేను నిన్ను అవాయిడ్ చేయను; I have my own worries నేను ఎక్కడ ఉన్నా నిన్ను తలుచుకుంటాను; Then, God is great " అని దేవుడుని తలుచుకొని ఆకాశంవైపు చూపారు.

మాట్లాడుతూ మేడమీదనుండి కిందకు వచ్చేసాం. అన్నయ్య నిద్రపోకుండా ఈజీ చైర్ లో కూర్చున్నాడు. వాడికి ఇతను good bye చెప్పారు ఆరోగ్యంగురించి అడిగారు . . అన్నయ్య ఎప్పటిలాగే బాధ పడుతుంటే ఇతను వాడికి చెప్పారు:

"చివరికి ఎలాగైనా పాడయే ఈ దేహంగురించి విచారం వొద్దు సార్. మనసుని బాగా చూసుకోండి . . That is more important ."

అవును మరి; వేదాంతం మాట్లాడే వయసు అతనికి వచ్చేసింది. ఆ గతికూడా పట్టేసింది.

అతన్ని సాగనంపి నేను ఇంట్లోకి తిరిగి వెళ్ళాను.

## 10

నేను చెప్పానుగా . . నేనూ అతనూ చాలా కాలం కలుసుకోకుండా ఉన్నాం. మనం ఒకరిని తప్పకుండా కలుసుకుంటాం అన్న నమ్మకంలో ఎన్ని రోజులైనా వాళ్ళని చూడకుండా ఉండగలం. ఇక చూడడం సాధ్యం కాదు అంటే ఒక క్షణమైనా వాళ్ళని విడచి ఉండడం చాలా కష్టంగా ఉంటుంది. ఇప్పుడు నాకు అటువంటి యావ లేదు. ఇతను వస్తున్నారు కదా? కొన్నిసార్లు వస్తారు; నేను ఫోను చేస్తే తప్పకుండా వస్తారు. కొన్నిసార్లు 'ఇవాళ వీలు కాదు, రేపు వస్తాను' అని చెప్పి అలాగే మరునాడు వస్తారు. ఒకవేళ అతను రాకపోతే, నేను కూడా 'అతనికి చాలా worries' అని సమాధానం చెప్పుకుంటాను; అతను నన్ను అవాయిడ్ చేస్తున్నారని, నన్ను కలుసుకుంటే ఏమైనా complications వస్తాయని అతను భయపడుతున్నారని, అర్థంలేని ఆలోచనలు పెట్టుకోను . .

ఇక్కడకి వచ్చినతరువాత కొన్నిసార్లు అతను వాళ్ళ ఇంటికి ఫోను చేసి మంజుతో మాట్లాడతారు. తరువాత 'గంగాతో మాట్లాడు' అని రిసీవరుని నాకు ఇస్తారు. మంజుతో మాట్లాడినప్పుడు నేను ఆమెను మా ఇంటికి రమ్మని పిలుస్తాను. ఆమెకూడా వస్తానంటుంది కాని ఇప్పటివరకూ ఒకసారికూడా రాలేదు. పద్మ ఆమెను మంచి కంట్రోల్లో ఉంచినట్టుంది. అదీ మంచిదే . . నేనుకూడా మంజుకి "ఉద్యోగం అని ఏదీ లేనప్పుడు ఎందుకు ఆడవాళ్ళు ఒంటరిగా బయట తిరగాలి?" అని సమాధానం చెప్పాను.

ఇతను వచ్చినప్పుడు ఇతనికి ఉపచారం చెయ్యడానికి ఎప్పుడులాగే మిస్టర్ మాన్యూల్ సప్లై చేస్తున్న డ్రింక్సు ఇంట్లో కొనిపెట్టేసాను. నేను ఇప్పుడంతా తాగడమే లేదు అని చెప్పవచ్చు. ఎప్పుడైనా మిసస్ మాన్యూల్ వస్తే ఆమెకు కంపెనీ ఇవ్వాలని నేను కూడా ఒక గ్లాసు నింపుకొని సిప్ చేస్తూ కూచుంటాను; మిసస్ మాన్యూల్ కి చాలా ఆశ్చర్యంగా ఉంటుంది.

ఆనాడు ఇతను వచ్చినప్పుడు మాన్యూల్ చూసాడుగా? ఆయన వెళ్ళి మిసస్ మాన్యూల్కి చెప్పి ఉండాలి. నాతో సంబంధించిన మగవాడు అనగానే అది ప్రభు అని ఆమె అర్థం చేసుకోవద్దూ? ఇంకొక మగవాడితో స్నేహం అని అనుకుందా ఏమిటి? ఏం కర్మ! నేను అలాంటిదానా? నా మనసులో ప్రభుపై నాకున్న అపేక్ష ఈ ఏంగ్లో ఇండియన్ లేడీకైనా బోధపడుతుందా? ఏంగ్లో ఇండీన్ లేడీలూ స్త్రీలే కదా! నేను ఆమె మనసులోని తలపులగురించి ఆలోచిస్తున్నానే గాని, ఆమె అలాంటి సంగతుల గురించి నన్ను ఎప్పుడూ అడగదు. అడిగితే నేను ఏం బదులు చెప్తానో అని భయం . . ఆ నాడు, ఒక రోజు . . నేను కావాలనే ఆమెతో కలసి ఒక గ్లాసు సారాయి తాగి, అలాగే కళ్ళు తిప్పుతూ ఇతని గురించి మాట్లాడేను:

"మిస్తర్ ప్రభూ నేనూ మళ్ళీ ఇవాళా రేపూ కలుసుకుంటున్నాం, నిన్నకూడా అతను వచ్చారు . . " అని నేను అనగానే మిసస్ మాన్యూల్ " Yes, I know " అని కనుసైగ చేసింది.

" How do you know?"

"మిస్టర్ మాన్యూల్ చెప్పారు."

"ఏమని చెప్పారు? వివరంగా, అతను ఏం చెప్పారో చెప్పు . . " అని ఆమెను బలవంతం చేసాను.

"కొత్తగా ఒకతను గడ్డంతో ఇంట్లోకి వచ్చి కూర్చున్నారు అని అన్నారు. నేను వెంటనే అనుకున్నాను: ఇదెవరూ కొత్త మనిషి కాదు; **He is her only friend** అని చెప్పేను." మిసస్ మాన్యూల్ స్మార్ట్ లేడీయే! నేను తాగడం మానేసాను అని ఆమెకు చెప్పాను: " **My man does not like my drinking.** "

"ఇది ఒక భూతం అని అతను అంటున్నారు . .నన్ను ఏమైనా ఒక భూతం పట్టుకోవాలి కదా? అది అతనే కానీ . . కొందరికి భూతం, మరి కొందరికి కుల దైవం . . ఐతే ఇక నేను తాగను అంటే ఒక ఆషాడభూతి వేషం వేసుకొని ఊరిలో అందరినీ మోసం చేయాలని అర్ధం కాదు. **"Anyway, now we can drink,"** అని ఎప్పటిలాగే నేను నా రోజులు మిసస్ మాన్యూల్తో గడుపుతున్నాను.

** ** **

ఇవాళే మా కాలేజ్ రి ఓపెనింగ్. మా కాలేజి అనే నా మనసులో ఉంది. ఆ ప్రింసిపాల్ ఇంకా ఉందేమో? మరెవ్వరైనా వచ్చేరేమో? ఏ ప్రింసిపాల్ మారినాకూడా ఎవరైనా పాత స్టూడెంటు ఉండరా? ఆర్.కే.వి కూడా ఉంటారు .

కాలేజి లైబ్రరీకి శాంతాతో వెళ్ళి ఆమెకు ఆర్.కే.విని పరిచయం చేస్తే మంచిది. అతను దాన్ని బాగా చూసుకుంటారు. అతని కథలుకూడా అనేక పత్రికలలో వస్తున్నాయి. సీరియల్స్ కూడా రాస్తున్నారు. నాకు అతని కథలు మాత్రమే చదవడం అలవాటు. ఇప్పుడు అతను రాజకీయ విషయాలుకూడా రాస్తున్నారు. నేను అవేమీ చదవను. కాని దానికి కూడా తహతహలాడే ఒక పాఠకుల

గుంపు ఉంది. ఆర్.కే.పి ఎది రాసినా అది బాగుంటుంది. అతన్ని ఒక సారి కలుసుకుంటే నాకూ సంతోషంగా ఉంటుంది. నన్ను చూస్తే అతనికి కూడా ఆశ్చర్యంగా ఉంటుంది . .

పొద్దుటనుంచే పండుగ రోజు లాగ ఇంటిలో ఒకటే పూజలూ, స్లోకాలూ, కర్పూర వాసనలూ! శాంతాని ఇవాళ కాలేజీలో చేర్చాలి. అమ్మకీ, అన్నయ్యకీ, నేను కాలేజికి వెళ్ళినది జ్ఞాపకం ఉంటుంది. అన్నయ్యే నన్ను కాలేజికి తీసుకెళ్ళాడు.

"బాగా చదివి పాసవ్వాలి," అని అందరూ నన్ను ఆశీర్వదించారు. నేనూ బాగానే చదివాను. పాస్ అయ్యాను. ముఖ్యంగా ఈ ప్రపంచంలో ఎలా మెలగాలని - దేనినుండి తప్పుకోవాలో - ఎవరు నాకు నేర్పలేదు. వాళ్ళు ఏం నేర్చుకున్నారో అదేగదా నాకు నేర్పించగలరు? అందువలన ఇప్పుడు ఈ అమ్మాయిని కూడా ఏదైనా చెప్పి బెదరించాలని అర్ధమా?

రామలింగం కారుతో రెడిగా ఉన్నాడు. నేను ఆఫీసుకి వెళ్ళే టైముకి ఒక గంట ముందే బయలుదేరాలని వాడికి చెప్పాను.

కిందనుంచి "అత్తయ్యా, నేను రెడీ!" అని శాంతా గెంతుకొని వచ్చి మేడమెట్ల దగ్గర నిలబడి నన్ను పిలిచింది.

"రామలింగాన్ని రమ్మను. ఈ ఫైల్స్ అన్నీ తీసుకొని కారులో పెట్టమని చెప్పు." అని అంటూ మేడమీదనుంచి కింద శాంతాను చూసాను. నాలాగే సింపిల్గా ఒక పరికిణీ, వోణీ, నేను కొని ఇచ్చిన రిస్టు వాచీ, భుజం మీద వేలాడే ఒక సంచి, వీటితో శాంతా నిలబడుతోంది.

"ఏమే శాంతా, ఇవాళ మొదటి రోజు కదా - ఆ పట్టు పరికిణీ కట్టుకోకూడదు?" అని వదిన శాంతా చెవిలో గుసగుసలాదుతోంది. అది ఎలాగ అమ్మ విన్నదో?

"చాలు . . పట్టూ, బనారస్ సిల్కూ ఇవేమీ కాలేజికి వద్దు . . ఎందుకీ తళుకులూ బెళుకులూ?" అని అమ్మ నాకుకూడా చెప్పుతున్నట్లు విసుక్కుంది. రామలింగం ఫైళ్ళు తీసుకొని నాకు ముందే కారుకి వెళ్ళిపోయాడు. నేను శాంతాన్ని చూసి మనసార ఆశీర్వదించాను. . ఎందుకే, నాకు నమస్కారం? ముందు నానమ్మకి నమస్కారం చెయ్యి . . అన్నయ్యా, వదినగారూ . . అందరూ వరుసగా నిలబడండి . .ఎందుకు వదినగారు ఏడుస్తున్నారు? అన్నయ్య కూడా కళ్ళు తుడుచుకుంటున్నాడు . . కన్నవాళ్ళకి ఆనందం, సంతోషం, విచారం, అలసట, గాబరా, అన్నీ కలసి వచ్చాయి. "అన్నయ్యా! ఇవన్నీ ఆనంద బాష్పాలే కదూ?" అని నేను పరిహాసం చేసాను. వాడుకూడా కళ్ళు నీళ్ళంటతో నవ్వుతూ 'అవును' అని నవ్వాడు.

** ** **

కారు వెళ్తోంది. దూరంలో కాలేజి బిల్డింగు కనిపిస్తోంది. వరుసలు వరుసలుగా పిల్లలు కాలేజికి వస్తున్నారు, పోతున్నారు. నేను కాలేజికి వెళ్ళే పిల్లల్ని తలుచుకున్నాను. రామలింగంలాంటి డ్రైవరూ, కారు, అన్నీ ఆ రోజుల్లో ఉండి ఉంటే ఇవన్నీ జరిగి ఉంటాయా? "చూడు, చెడిపోయే వాళ్ళు ఎలాగా చెడిపోతారు . ."అని ఇతని మాటలు గుర్తుకి వచ్చాయి. అయ్యో దేవుడా, ఈ పిల్లలందరూ చెడిపోకుండా, బాగా చదివి మంచి పేరు పొందాలని అందరికోసం నా మనసు ప్రార్థన చేస్తోంది.

నా పక్కన కూర్చొని తన కల్పనలో మునిగి ఉంది శాంతా; . దాన్ని ఓరకన్నుతో చూసాను . . మా ఇద్దరినీ చూసి తల్లి,

కూతురు అని కాలేజిలో అనుకుంటారో ఏమో? అంతా బాగా అయి ఉంటే నాకు కూడా ఇలాగ ఒక కూతురు ఉండి ఉండేది . .

మమ్మల్ని తల్లి కూతురు అని కల్పన చేసుకుంటే, వెంటనే ఒక తల్లి బాధ్యత, భయమూ వచ్చేసాయి . .

"శాంతా, ఇవాళ సాయంకాలం నేను నీకు కారు పంపిస్తాను, .కాని రోజూ కారు వస్తుందని నువ్వు అనుకోకూడదు . . కాలేజి పక్కనే ఉందికదా? నువ్వు నడచి రావొచ్చు . .బస్ లో రావొద్దు . . నీకు ఒక గొడుగు కొనాలి . . గొడుగు వొద్దు . . రామలింగం, ఒక మంచి రెయిన్ కోటు కొనాలి . ."

"అమ్మగారూ . . ఆఫీసుకి తీసుకొని రమ్మని చెప్తాను . . మీరే చూసి మంచిది కొనండి "

"ఎవరైనా వాళ్ళ కారులో lift ఇస్తే అందులో నువ్వు ఎక్క కూడదు . . నీకు కారు కావాలంటే ఆఫీసుకిగాని, ఇంటికిగాని కాలేజినించి ఫోను చెయ్ . . " ఎందుకు నేను ఇవన్నీ చెప్తున్నాను?

శాంతాకూడా ఆ తలపుతోనే నన్ను చూస్తోంది. దానికేం తెలియదా, ఈ అత్తయ్య కథలన్నీ? తెలుస్తే మంచిదే . . నా చరిత్ర తెలుస్తే ఈ లోకానికే బుద్ధి రాదూ? మా ఇంట్లో ఇంకొక పిల్లకి ఇటువంటి ప్రమాదం జరుగకూడదు . .

ఆర్.కే.పి గారి 'అగ్ని ప్రవేశం' జ్ఞాపకం వచ్చింది. తిరిగి వెళ్ళుతున్నప్పుడు అతన్ని తప్పకుండా చూసి ఒక మాట చెప్పాలి.

కారు కాలేజి కాంపవుండులో ప్రవేశించింది. ఒక నందవనంలో ప్రవేశించినట్లు కళ్ళు మురిసిపోతున్నాయి . . పిల్లల కూతలూ పిట్టలు ముద్దాడుతున్నట్లు ఉన్నాయి. గంటలు

కొట్లుతున్నట్లు ఉన్నాయి వాళ్ళ పలుకులు . . ఇద్దరు పిల్లలు నవ్వుకుంటూ రోడ్డు మధ్య పరుగెత్తుకొని వస్తున్నారు . . ఆడ పిల్లలు ఈ ప్రపంచాన్ని దేవతలుగా అనుభవించాలి; ఏ దెయ్యమైనా వచ్చి వాళ్ళని పట్టుకోకుండా దేవుడు కాపాలి. రామలింగం కారు ఆపాడు.

శాంతాన్ని క్లాసులో వదిలిపెట్టినవరకు ఆర్.కే.పిగారి జ్ఞాపకమే నాకు రాలేదు. తిరిగి వచ్చి కారులో ఎక్కడానికి ముందు ఎదుట ఆ లైబ్రరీ కనిపించింది.

"కొంచం ఉండు," అని కారుకి వెళ్ళుతున్న రామలింగాన్ని ఆపి, నేను లైబ్రరీ లోకి దూరి చూసాను.

నెత్తిమీద నామంతో ఆ క్లార్కు కనిపించారు.

"ఆర్.కే.పి. ఇంకా రాలేదా?"

"ఆర్.కే.పి?" అని తమలపాకు నములుతున్న నోరు తెరిచి నన్ను బాగా చూసాడు; మంచి ముసలాడైపోయాడు.

"అతన్ని ఉద్యోగం నుంచి తీసి పారేసారు . . " అని గట్టిగా నవ్వాడు ఈ నామాల క్లార్కు.

## 11

చాలా రోజులుగా అనుకుంటూనే ఉన్నాను, ఆర్.కే.పిని ఒకసారి చూసిరావాలని. ఇప్పుడు అతనికి ఉద్యోగం పోయిందట! ఇప్పుడు అతను ఏం చేస్తున్నారు? అతనికేం, ఫ్రీలాంస్ రైటరుగా జీవించగలరు. అనేక పత్రికలలో అతని కథలు వస్తున్నాయి. అవన్నీ చదవడంవలన అతన్ని చూడలేదనే తలపు రాదు. He is

great! ఇంగ్లీషు లోనూ, తమిళంలోనూ ఇప్పుడు వస్తున్న ఎన్నో నవలల్ని పశువు గడ్డి మేసినట్లు చదివినాకూడా, ఆర్.కే.పి గారి నవలలో ఒక వాక్యంలో దొరికే తృప్తి రావటం లేదు. వీటిగురించి మాట్లాడితే పెద్ద చర్చ అయిపోతుంది. నేను ఏ చర్చలోనూ కలుసుకోను. ఆర్.కే.పి తో ఇవన్నీ మాట్లాడితే అతను చెప్పేది ఇంకొక దృష్టిలో అర్ధమవుతుంది. అతను సాహిత్యానికి సంబంధించిన విషయాలలో పొల్లు కబుర్లు మాట్లాడరు. అతని అమ్మగారిని తలుచుకున్నాను. 'ఢిల్లీకి రాజైనా తల్లికి బిడ్డ' అని ఆమె తెలుగు సామెత చెప్తుంది. ఎంత అధికారంతో ఆమె ఆర్.కే.పిని చలాయించేది! ఆ అమ్మాయి కౌసి ఇప్పుడు పెద్ద పిల్లగా పెరిగి ఉంటుంది . .

"రామలింగం, ఈ రోడ్డులో తిరిగి పదహారు నంబర్ ఇంటి ముందు కారు ఆపు . . ."

ఐదు సంవత్సరాల్లో చాలా ఇళ్ళు గుర్తు తెలియకుండా మేడలు కట్టుకొని ఈ వీధి బాగా మారిపోయింది. గభీమని ఒక ఆలోచన: ఆర్.కే.పి ఇల్లు మార్చి మరెక్కడికైనా వెళ్ళిపోయారేమో? ఐతేనేం, ముందులాగే అతని ఆఫీసుకి ఫోను చేస్తే కొత్త అడ్రెసు దొరకదా ఏమిటి?

పదహారు నంబరు ఇల్లు మారనేలేదు. ముందు అన్నయ్య ఉన్న ట్రిప్లికేన్ ఇల్లులాగ ఇవన్నీ త్వరగా మారవు కాబోలు . .

"రచయిత ఆర్.కే.పి. గారి ఇల్లు ఇదేనా?" అని రామలింగాన్ని అడగమన్నాను. "లోపల ఉన్నారు, తిన్నగా వెళ్ళండి," అని ఒకామె చెప్పింది. కారులోనించి దిగగానే ఆ పది సంవత్సరాల కౌసిని నేను గుర్తు పట్టేసాను . . .

"మా నాన్నగారిని చూడడానికి వచ్చేరా?" ఎంత బాగా ఆమె నన్ను అడుగుతోంది! "మీరు ముందు మా ఇంటికి వచ్చారు, నాకు తెలుసు . . . నాన్నగారు లోపల ఉన్నారు,రాస్తున్నారు, రండి," అని నా చేయి లాగుతోంది. "నీ పేరు కౌసికదూ?" అని నేను కూడా ఆమెతో ముందే పరిచయమైనది తెలిపినట్లు అడిగాను. రామలింగం కారుని రోడ్డులో ఎక్కడ పార్కు చేద్దామా అని ఆలోచిస్తున్నాడు.

"సరే, నువ్వు కారుని ఇక్కడెక్కడా పార్క్ చెయ్యలేవు; నువ్వు మెయిన్ రోడ్డుకి వెళ్ళి, ఒక మంచి బిస్కట్ పేకెట్ ఒకటి కొని అర్ధఘంట తరువాత వచ్చి కారు హార్న్ చెయ్యి" అని చెప్పి వాడిని పంపాను. ఈ రోడు వెడల్పు కారంత ఉంటుంది. అదీ కాక ఒక సైకిల్ రిక్షావాడు ఆ రోడు వంకలో నిలబడి కేకలు పెడుతున్నాడు . . .

"రండి . . రండి . . బాగున్నారా? . . కాలేజికి వేళ్ళేరా? లైబ్రరీలోకి వెళ్ళి చూసేరా? ఆ నామాలక్లార్క్ "ఆర్.కే.పి ని ఉద్యోగం నుంచి తీసి పారేసారు! " అని చెప్పి ఉంటాడే? పాపం, మంచివాడు. హాస్యంగా మాట్లాడుతున్నానని అనుకొని చెడ్డపేరు సంపాదించుకుంటాడు. అందువలన అతన్ని తప్పు పెట్టుకోకండి. జనాల్లో చాలా రకాలు . . మనల్ని అర్ధం చేసుకోలేనివారు బుద్ధిలో తక్కువ అనుకున్నారా? వాళ్ళు పిల్లలు లాగ . . మన కాలేజిలో చదువుతున్న పిల్లలు మాత్రం పిల్లలు అనుకున్నారా? లెక్చరర్స్, ప్రొఫెస్సర్స్, ప్రించిపాలూ, వార్డనూ . . వీళ్ళందరూ, ఇరవై నుంచి అరవై వయసులోని ఆడవాళ్ళు, నేను చూసినంతవరకు, పిల్లలు లాగే ఉన్నారు . . "

---అయ్యయ్యో! ఏమిటి ఈ ఆర్.కే.పి ఇలాగ మాట్లాడడం ఆరంభించారు! అతనే ఇంకా మాట్లాడుతున్నారు, నేను ఇంకా నోరుకూడా తెరవలేదు! ఒక నమస్కారం చెప్పి, ఒక కుర్చీలో

కూర్చొని తల ఊపుతూ అతను ఎది చెప్పినా అవును, కాదు అని చెప్పకుండా ఒక చిరునవ్వు లేకపోతే ఒక చలనంలో బదులు చెప్తూంటే . . ఇతను ఎవరినైనా మాట్లాడనిస్తేగదా?

"ఏమైందో తెలుసా మీకు? అగ్ని ప్రవేశం అని ఒక కథ రాసానుగదా . . దానితరువాత, దాంతో నాకు శని పట్టుకుంది. ఏమిటో వివాదం, చర్చలు అని అన్నారు, సరే అని అన్నిటికీ వెళ్ళి అందరి ప్రశ్నలకీ బదులు చెప్పాను . . గభీమని ఈ literary discussion personal levelకి వెళ్ళిపోయింది . . ఎవరో అమ్మాయి తన్ను ఆధారంగా పెట్టి ఆర్.కే.వి కథ రాసారని ప్రింసిపాలుకు ఫిర్యాదు చేసింది. నా కష్టం చూడండి . . ఈ అమ్మాయికూడా ఆ కథలో వచ్చే అమ్మయిలాగ ఒక పెద్ద కారులో ప్రయాణం చేస్తుందట, తన boyfriendతో! దానికి నేనేం చెయ్యను? టోపీ సరిగ్గా ఊంటే తొడుక్కోవలసిందే అని చెప్పి వచ్చేసాను . . దానితరువాత ఏమీ చేయకుండా ఉండుంటే సరిపోను . . కాని ముందే ఒక పత్రికకు మాట ఇచ్చినందువల్ల అశ్వమేధం అనే కథ - మీరు చదివేరా? - రాసాను . . అ అమ్మాయి నన్ను మళ్ళీ తరుముతూ వచ్చింది . . ఆమెకు 'గుడ్డి గుర్రం' అనే nickname ఉందట! ఆ కర్మ నాకు తెలుసా? కావాలనే, మళ్ళీ ఆమెను అవమానించాలని ఈ కథ రాసాను అని ఆమె వాదం! పెద్ద రిపోర్టుతో ఆమె తండ్రి కూడా వచ్చారు. అతను ఒక లాయరట, మరేం కావాలి? మన ప్రింసిపాలు ఒక పెద్ద వీరాంగన కదా? ఆమె ఒణికిపోయింది. నాకు "మీరు లైబ్రరియన్ గా ఉండండి, లేకపోతే రచయితగా ఉండండి . . ఈ రెండు పనులూ చేయాలంటే మేము మిమ్మల్ని ఈ కాలేజినుంటి బయటకు పంపించే నిర్బంధం రావొచ్చు . ఇదొక పెద్ద గొదవ అయిపోయింది. మీరే ఒక రాజీనామా లెటర్ ఇచ్చేయండి . . " అని సలహా ఇచ్చింది.

"నేను చెప్పాను: అది వీలు కాదు. కావాలంటే 'మీరు కథలు రాయడంవల్ల మిమ్మల్ని డిస్మిస్ చేస్తున్నాము' అని ఒక చీటీ రాసి

ఇవ్వండి " అని చెప్పాను. వెంటనే పదిహేను నిమిషాలలో టైపు చేసి నాకు అందిచ్చాడు ఆ నామాల క్లార్కు. నేను ఇంటికి వస్తే మా అమ్మ కూడా నన్ను తిట్టింది . . . "

తటాలున అతను ఉక్కిరి బిక్కిరి ఐపోయారు. కళ్ళంట నీళ్ళు. పెదిమలు అదురుతున్నాయి. "మీకు తెలుసా? మా అమ్మ పోయింది." కళ్ళు మూసుకొని నమస్కారం చేసారు. ధార ధారగా కారుతున్న కన్నీరు బొట్లను తుడుచుకుంటున్నారు.

అతని తల్లి పోవడం విని నాకు ఏడవాలని తోచలేదు . . కాని ఒక బిడ్డలాగ అతను ఏడవడం చూసి నాకూ దుఃఖంగా ఉంది.

"మీరు పెద్దవారు . . బాధపడకండి . . " అని సమాధానం చెప్పాను.

"ఎంత పెద్దవాడైనాకూడా . . వాడికీ ఆమె తల్లి గదా? . . ."

"ఎప్పుడు మీ అమ్మగారు పోయారు? నాకు ఒక సారి ఫోను చేసి చెప్పి ఉంటే . . " అని అన్నాను. ఆ నాడు అతని అమ్మగారు ఆర్.కే.విని వాడలు కొట్టినట్లు మాట్లాడడం గుర్తుకొచ్చింది. నా పక్కన నిలబడి తన చీర కొనతో కళ్ళు తుడుచుకుంటున్న అతని భార్యను చూసాను.

"ఒక నెల అయింది. ఒక శుక్రవారం రాత్రి . . ఇతను బిడ్డలాగ ఏడుస్తున్నారు . . నేనేం చేస్తాను చెప్పండి?" అంటుంది ఆమె.

ఒకలాగ ఏడవడం ఆపి, సమాధానమై మౌనంగా నన్ను చూసారు ఆర్.కే.వి. అప్పుడుకూడా నేను రెండు వెక్కిలు విన్నాను . .

"మీకు జ్ఞాపకం ఉందా? మా అమ్మ ఎలాగ మాట్లాడేది? తిట్టేది? అదంతా నా మీద ప్రేమవలనే! తన కొడుకు గురించి ఆమె గర్వాన్ని దాచడం అన్నమాట .. అవాళ 'ఐతే ఇక రాయడం ఆపేయమంటావా?' అని అడిగాను . నేను ఏదో అపచారంగా మాట్లాడినట్లు ఆమె ఉలిక్కిపడింది. .'కాళిదాసుడికి నాలికలో త్రిశూలంతో రాసినట్లు సరస్వతి కటాక్షం నీకు లభించింది. . వీళ్ళందరికీ నీ మీద అసూయరా .. నువ్వు రాయడం ఆపేయగలవా? నువ్వు రాసేదంతా నీ ప్రతాపం అని అనుకుంటున్నావా? నేను అప్పడాలు ఒత్తి, భక్షణాలు అమ్మి మన ఇంటిని చూసుకుంటాను .. కాని భయపడి మన ఆత్మను మనం అమ్మకూడదురా .' . అని అంది. మా అమ్మ మాట అంటే నాకు ధైర్యం, ఆమె తిట్టు ఒక లాలింపు. ఆమె పోయింది .. ఇక నాకూ అందరికీ ఆ అంబికయే తల్లి . ." అని గోడమీద వేలాడుతున్న శారదాదేవి పటం చూసారు.

"ఏమే .. కాఫీ ఇవ్వవూ? నివ్వుకూడా అమ్మను తలుచుకుని నిలబడితే ఎలాగ?' అని భార్యను అధికారం చేసారు. "కాఫీ పౌడర్ లేదని లోపల పిలిచి చెప్పకూడదు .."

"టీ .. ఇప్పుడు టీ తయారు చేస్తున్నాను .. మీకు టీ అంటే ఇష్టమేనా? " అని నవ్వుతూ ఆమె నన్ను అడిగింది.

"ఓ .. టీ అంటే నాకు చాలా ఇష్టం " అని ఆమె పరిస్థితిని అర్థం చేసుకుని బదులు చెప్పి తల తిప్పి ఆమె ముఖం చూసాను. ఆ ముఖం బాగా తుడిచిపెట్టినట్టు ఉంది; చెవులు, ముక్కులో ఏమీ ఆభరణాలు లేవు. నుదుటి మీద బొట్టు, కంఠంలో మంగళసూత్రం పెద్ద ఆభరణాలుగా వెలుగుతున్నాయి. కౌసి చిరిగిన తన పరికిణీ చమత్కారంగా దాచుకుని నాన్నగారికీ నాకూ టీ తెచ్చింది. చాలా బీదకుటుంబలోని పిల్ల అని తెలుస్తోంది. ఆమె వయసులో నేనూ అలాగే ఉండేదాన్ని ..

ఇతని కుటుంబానికి ఏమైనా సహాయం చెయ్యగలనా అని ఆలోచిస్తున్నాను . . మా ఆఫీసులో ఒక Recreation Club ఉంది. ఒక Literary Association ఆరంబిస్తే? చాలా ఫండ్స్ ఉన్నాయిగా? ఒక లైబ్రరీ కూడా ఆరంబించవచ్చు . . ఇతనికి ఒక ఉద్యోగం ఇవ్వడమన్నది ఏం పెద్ద పని కాదు . . ఇతనిలాంటి జ్ఞానం, అనుభవం ఉన్న రచయితలు ఎక్కడ దొరుకుతారు?

"మీకు వేరే సంస్థలో ఇదేలాంటి లైబ్రరియన్ ఉద్యోగం దొరికితే ఒప్పుకుంటారా?" అని అడిగాను. సంతోషంతో 'సరే' అని చెప్తారు అనుకున్నాను.

" Never!" అని మొహంలో కొట్టినట్లు జవాబు ఇచ్చారు: "ఇక ఏ సంస్థలోనూ, ఒకరి దగ్గర చేతులు కట్టుకొని, సంతకం పెట్టి, జీతం తీసుకొని, జీవితం గడపడానికి నాకు ఇష్టం లేదు " అని చెప్పి రెండు చేతులూ తట్టారు.

ఇప్పుడు ఇతనుకూడా చాలా కధలు, సీరియల్స్ రాస్తున్నారుగా? ఇతనికి కావలసిన రాబడి ఉందా?

"మన దేశంలో వచ్చిన సన్మానంతో ఒక రచయిత జీవించడానికి వీలు అవుతుందా?" అని అడిగాను.

"ఒక మనిషి జీవించడానికీ అతని రాబడీకి ఏమైనా సంబంధం ఉందా?" అని అతను అడిగారు. "నేనేమిటి కారూ బంగళాతో జీవిస్తున్నానా? నా భార్య ఆభరణాలు కావలని అంటూందా? నేను నా బిడ్డకి మంచి జ్ఞానం, గుణం ఇవ్వగలను . . అది అలా ఉంచండి . జీవించడం అనేది నాకేం పెద్ద ప్రశ్న కాదు . . నేను ఇలాగ మాట్లాడడం మీకు ఆశ్చర్యంగా ఉందా? 'పత్రికలలో పెద్ద పోస్టర్లు వేసి ఆర్.కే.పి గురించి వైభవంగా ప్రకటనలు

చేస్తున్నారే, అతను మంచి ధనవంతుడు కాదా?' అని అడుగుతున్నారా? అదంతా ఒట్టి బయటి తళుకు! వినండి .. . ఒక లక్ష రూపాయలు పెట్టి ఆర్.కే.పి గారు కథ రాస్తున్నారని ప్రకటన చేసి నాకు పులుసులో ముక్క అన్నట్టు ఏదో ఇస్తారు . . It's all right . . వీళ్ళ అర్థిక విషయాలు నాకు బోధపడవు . . నా కుటుంబ ఆర్థిక విషయాలు నా చేతిలోనే ఉన్నాయి . .ఇప్పుడు నాకు ఒక ఐడియా ఉంది. పక్కన మెయిన్ రోడులో ఒక lending library ఆరంభించాను; దానికోసం మంచి పుస్తకాలు కలెక్ట్ చేస్తున్నాను. ఏవేవో చెత్త పుస్తకాలు కాకుండా, మంచి బుక్స్ కలెక్ట్ చెయ్యాలి. మంచి పాఠకులను వెతకాలి. మీ జ్ఞాపకం వచ్చింది. నేనే వద్దాం అని అనుకున్నాను. మంజు, మీకు తెలుసుకదా, మీరు ఆమె ఇంటికి వస్తారు అని చెప్పింది. ఆమె తాతగారి లైబ్రరీ ఒకటి అడయారులో ఉంది. ఆ ప్రభు దాన్ని తెరచిపెట్టి 'మీకు కావలసిన పుస్తకాలన్ని తీసుకోండి,' అని అనేసారు . .

అలాంటి వాళ్ళు - పెద్ద మనసుతో ఉన్న మనుషులు - చాల మంది నాకు ఫ్రెండ్సుగా ఉన్నారు . . తరువాత . . ఓ, మీకు చెప్పడం మరచిపోయాను . . ఇప్పుడు చాల మంది నన్ను వాళ్ళ సభలలో మాట్లాడాలని పిలుస్తున్నారు . . వాటికీ వెళ్తున్నాను . . .రోజులు ఎలాగో గడుపుతున్నాను . . . "

రామలింగం కారుని రోడులో ఆపి హార్న్ వాయించుతున్నాడు.

## 12

ఆర్.కే.పి గారు ఆరంభించిన లైబ్రరికి పుస్తకాలు ఇస్తానని నేను కూడా అతనిదగ్గర ఒప్పుకున్నాను. నేను పుస్తకాలు కొంటే చదివినవెంటనే పారేస్తాను; పుస్తకాల్లో కొన్ని మాత్రమే ఐశ్వర్యంలాగ ఉంచుకోవాలని అనిపిస్తాయి. Wodehouse

పుస్తకాలు ఎన్ని చదివినా ఒక Western Music, ముఖ్యంగా Light Music - Pop Music కాదు - కొంచం British touchతో విని ఆనందిచ్చినట్టు చదివితేకూడా బాగా ఉన్నాయని చాలా పుస్తకాలు ఉంచుకున్నాను; అవన్నీ అతని లైబ్రరీకి ఇచ్చేయాలి. ఆర్.కే. పి గారు రాసిన పుస్తకాలు ఇవ్వకూడదు. అవి నాకు ఒక బహుమానంలాగ. అమ్మా, అన్నయ్య, అందరూ అతని కథలు చదివేవారే . . మనసుని కుమ్ముతున్నట్లు రాసినాకూడా, 'అది న్యాయమే' అని మింగుతూ మళ్ళీ మళ్ళీ చదివేవారు ఎంత మంది ఉన్నారు!

మంచి వేళ! ఆ అమ్మాయి ఎవరో అనుకున్నట్లు మన ఇంటి అమ్మాయి, మన కుటుంబం మనసులో పెట్టుకుని ఆర్.కే.పి రాసారు అని వీళ్ళెవరూ అనుకోలేదు . . .మిస్టర్ ప్రభుని గురించికదా ఆర్.కే.పి రాసారు! ప్రభుకూడా, ఆర్.కే.పి తనగురించి రాసారని అనుకోలేదు .

"కొందరి బుద్ధి అలాగే . . సినిమా చూసినా, కథలు చదివినా అందులో తమ్మల్నే గుర్తు పట్టుతారు. అందులో తప్పేం లేదు . ..శ్రీరాములవారు, గాంధీ వాళ్ళతో గుర్తు పడితే ఉన్న భేదం బాగా అర్థమవుతుంది. ఇప్పుడు వచ్చే కథల్లో వీళ్ళని మనసులో పెట్టుకొని రాయాలా ఏమిటి?" అని ఆర్.కే.పి పరిహాసం చేసారు.

అతను నిన్న మా ఇంటికి వచ్చారు, ఒక ట్రైవీల్ బండితో. "పుస్తకాలు ఇస్తామన్నారు కధా? వీళ్ళందరినీ చూసి చాలా రోజులు అయింది. ఇప్పుడు మీకి వీలవుతుందా?" అని అడుగుతూ book-shelf ని చెయ్యితో తడిమారు.

"నేను అవాళే అన్నీ కట్టి పెట్టేసాను. ఇవన్నీ శాంతా కాలేజి పుస్తకాలు. మీదకి రండి," అని అతన్ని మేడ మీదకి తీసుకెళ్ళాను. ఆర్.కే.పి ఇప్పుడు వస్తారని తెలిసింటే అతని కన్నులో

పడకుండా దాచి ఉంటాను. మేడ మీదకి వచ్చినవెంటనే అతని చూపు ముందు ఆ విస్కీ బాటిలు, గ్లాసుల మీద పడాలా? ఐనా అతనికి అంత క్యూరియాసిటి లేదు. చూసివుంటే అతని ముఖం ఎలాగ మారి వుంటుంది, అతను మనసులో ఏం అనుకుంటారో అని నేను నాలో కల్పన చేసుకున్నాను. తెలిస్తే మాత్రం ఏమిటి? తాగి ఎలాగ ఒక బ్రాహ్మణ యువతి చెడి పోతుందని, తన వ్యక్తిత్వంతో, అతను రాస్తారు .. రాయనీ!

** ** **

చాలా రోజులయ్యాయి మిస్టర్ ప్రభుని చూసి .. ఒక సంవత్సరం పైగా అయిపోయింది .. శాంతా పి.యు.సి పాసైయి ఆమెను కాలేజీలో అడ్మిట్ చేయడానికి ముందు అతను వచ్చారు .. తరువాత నెలకి ఒకసారి వచ్చుండేవారు అనుకుంటా .. అతను స్పష్టంగా తన స్థితిని చెప్పేసారు .. ఆ తరువాత అతన్ని రమ్మని బతిమాలడంలో ఏమైనా అర్థముందా? అతని కష్టాలన్నీ దేవుడు దయవల్ల తీరాలి ..అతను ఇప్పుడు దేవుడ్ని తప్పిస్తే మరేం నమ్మటం లేదు గదా? అతను అన్ని ఒత్తిడిసునుండి తప్పాలి ..నేను అతనికి ఇంకొక ప్రశ్నగా అవకూడదు .. నేను ఇవాళా రేపూ అతనికి ఫోను చెయ్యడం లేదు .. తాగడమనేది అసలే లేదు .. మిసస్ మాన్యూల్ జన్మదినం ఏదో కొంచం తాగినతరువాత నేను పడ్డ అవస్థ తలచుకుంటే .. నా దేహమంతా ఒకటే దురద .. చర్మం కందిపోయి గడ్డ గడ్డగా పెద్ద పొక్కులు .. దేవుడా, ఏమైనా వ్యాధి వచ్చేసిందేమో అని భయపడిపోయాను .. సారాయి అంటే నాకు అలెర్జి వచ్చేసింది .. నాకు ఆశ్చర్యంగా ఉంది .. జడ్డిలాగ డాక్టరు దగ్గరకి వెళ్ళలేదు .. డాక్టర్ ఏం చేస్తుంది? అలెర్జికోసం ఏదైనా మందు ఇస్తుంది .. అది తీసుకుంటే బాడీ ఇమ్మ్యూన్ అయిపోతుంది. ఇదేం కర్మ? ఎందుకు అలా సారాయి మింగాలి? ఆ అలెర్జి కోసం నేను తాగడం మానేస్తే మా అమ్మ ఒప్పుకుంటుందా?

ఇప్పుడు కూడా నేను తాగుతున్నానని అమ్మ అంటోంది, నిందిస్తుంది. నేను ఇప్పుడు తాగటం లేదు అని వీళ్ళకి చెప్పుకోవాలా? అదేం అక్కరలేదు . . నాకు ఎవరిగురించీ విచారం లేదు . . విచారించడానికి టైము లేదు . . నా ఆఫీసు, నా ఉద్యోగం, నా పుస్తకాలు . . ఇవి చాలదా?

** ** **

"ఈ శాంతా కాలేజీలో చదవడం వలన ఏం లాభం? కాలేజీలో చదివిన వాళ్ళ జీవితం ఎలా ఉందో మనకు తెలియదా?" అని అమ్మ విసుక్కుంది.

"అమ్మా . . " అని ఆమెను నేను హెచ్చరించేను. "అమ్మాయి కాలేజీకి వెళ్తున్నప్పుడు ఎందుకు ఇలా మాట్లాడుతున్నావు? దానికి చదువు వద్దు; ఎక్కడైనా మంచి వరుడు వస్తే పెళ్ళి చెయ్యాలంటే అదేదో కొంచం సహజంగా చెప్పవచ్చు గదా? " అని నేను అనగానే అమ్మ నన్ను బాగా పట్టుకుంది.

"అవునే . . నీ నోటిలో పంచదార పొయ్యాలి . . బాగా చెప్పావు .. నేను కూడా అదే అంటున్నాను . . నువ్వు ఎప్పుడూ మేడ మీద ఉంటావు, నీ దగ్గరకి వచ్చి రెండు మాటలు చెప్పుదామంటే నీకు నచ్చదు . . ఈ సమయంలో చెప్తే నువ్వు వింటావు కదా? మంచి సంబంధం గురించి ఎప్పుడు మాట్లాడితేనేం? నాణు అయ్యరుగారి అబ్బాయి కుంబకోణంలో లెక్చరరుగా పని చేస్తున్నాడట . . శాంతా వాడికే అని మీ అత్తయ్య అంటున్నాదట . . ఆమె చెప్తే నాణు అయ్యర్ తప్పకుండా ఒప్పుకుంటారు . . ."

"ఐతే కానీ . . ఎది జరగాలో అది జరుగుతుంది . . ఇప్పుడు నేను శాంతాతో కాలేజికి వెళ్ళవచ్చు కదా? . . రావే శాంతా . ." అని ఆమెతో బయలుదేరాను.

నేను అమ్మతో మాట్లాడినదంతా శాంతా కూడా విన్నాది. పెద్దవాళ్ళు తన పెళ్ళి గురించి మాట్లాడితే ఒక పిల్లకి ఎలా ఉంటుంది? నా పెళ్ళి గురించి వీళ్ళు మాట్లాడినప్పుడు నేనెక్కడ పిల్లగా ఉన్నాను? నేను కాలేజి వెళ్ళిన రోజుల్లో ఎవరైనా గంగాకి పెళ్ళి చెయ్యాలి అని చెప్పి ఉంటే నాకు ఎలా ఉండేది? అతను మొట్టమొదట ' Please get in! ' అని నన్ను చూసి కారు తలుపు తెరిచినప్పుడు . . అప్పుడు నాకు ఎలా అనిపించింది? . . అలాగే ఉండి ఉంటుంది . .

"శాంతా, నీకు చదువు చాలు, పెళ్ళి చెయ్యాలి అని నానమ్మ అంటోంది . ." కారులో వెళ్తున్నపుడు శాంతాన్ని అడిగాను.

"నానమ్మకి మరేం పని లేదు, ఏమైనా చెప్తూ ఉంటుంది.. ." అని శాంతా విసుక్కుంది.

"నీ ఇష్టం ఏమిటి, అది చెప్పు . . చదువు కానీ . . ఆ నాణు అయ్యర్గారి అబ్బాయినే చూద్దాం . . ఇప్పుడు ఏమీ అనకుండా ఉంటే నానమ్మ నోరు మూసుకొని ఉంటుంది . . నువ్వు ఆ అబ్బాయిని ఎప్పుడైనా చూసేవా?"

"చూసి ఉంటాను, జ్ఞాపకం లేదు. నానమ్మ ఎందుకు తొందరపడుతుందో మీకు తెలుసా? వాళ్ళకి చదువుకున్న అమ్మాయి వద్దంట ." శాంతా ఏమీ ఇష్టం లేనట్టు పెదవి విరిచింది.

నేను అమ్మతో చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి: ఏది జరగాలో అది జరుగుతుంది

** ** **

మంజు ఫోను చేసింది. ఆమె తనే ఫోను చేసి చాలా రోజులయింది. ఆఫీసులో ఇతన్ని తలుచుకుంటూ కూర్చున్నప్పుడు ఫోను వస్తే ఇతనే పిలుస్తున్నారని ఫోను తీసేను. కాని మంజు!

వాళ్ళ నాన్నగారు ఎక్కడో వెళ్ళిపోయారట . . బెంగళూరులోనూ లేరట . . ఆ Adyar House లో నుంచి వంటవాడు ఒక రోజు అర్ధరాత్రిలో తిరిగి వచ్చేసాడట . . కారుని తీసుకొని అడ్డం వచ్చిన నౌకర్లను తిట్టుకుంటూ ప్రభు వెళ్ళిపోయారట . . మరి తిరిగి రాలేదు . . ఆ అడయారు హౌసుని అధికారులు వచ్చి సీలుపెట్టివెళ్ళారట.

ఆమె చెప్తూంటే నేను తల ఊపుతున్నానేగాని నాకు మనసు గందరగోళంగా ఉంది. నేనేం చెయ్యను?

"కారులోగదా వెళ్ళారు? కారుని వెదికితే మనిషి దొరుకుతారుగదా? నేను కనుక్కోగలను . . మీ అమ్మగారు ఏమంటున్నారు? " అని అడిగాను.

పద్మ చెప్పిందట: 'అతనికి ఏమీ అవదు. అప్పులు తాళలేక చేతిలో ఉన్న డబ్బుతో అతను ఎక్కడైనా పారిపోయి ఉంటారు. డబ్బు ఖాళీ అవుతే మళ్ళీ ఇక్కడికే వస్తారు . . అతన్ని ఎందుకు వెతకాలి? నీకేం పని లేదు . . ఆ అమ్మాయికీ పనిలేదు,'. అని అందట. ఇప్పుడు తనే నాతో ఫోనులో మాట్లాడింది:

"మీరు పాపం . . అతను మంచి స్నేహితులకి కూడా పనికిరాని మనిషిగా ఐపోయారమ్మా . . కాలక్రమంలో మీరు అర్థం చేసుకుంటారని నేను అనుకున్నాను . . ఇప్పుడైనా మీకు తెలిసిందా, అతను ఎటువంటి మనిషి అని? మిమ్మల్ని చూసికూడా చాల కాలమైంది. . నేనూ మంజూ మిమ్మల్ని గురించి మాట్లాడుకుంటాం . . ఇంటికి రండి ఒక రోజు . ."

'ఇదేమిటి ఈమె ఇంత నిర్దాక్షిణ్యంగా మాట్లాడుతుంది?' అని మొదట అనిపించినా, పద్మ ఎందుకు ఇలా ఉందని నాకు తెలుసు. అందువలనే ఆమె ఏంచెప్పినా సహించుకొని వింటున్నాను . .

నాకు మాత్రం ఏమిటి? నేనుకూడా, పద్మలాగే అతను ఎప్పుడు వస్తారని కాచుకోవలసిందేనా?

** ** **

అయింది. ఒక సంవత్సరం అయిపోయింది. మంజు ఫోను చేయకపోతే ఇలాగే ఉండి ఉంటాను . . పాపం మంజు! నాన్నగారికి ఏమైందో అని ఫోనులో మాట్లాడుతున్నప్పుడు అదిరిపోయింది. పద్మకి ఎందుకా వ్యాకూలత లేదు?

అతను ఎక్కడికి వెళ్ళి ఉంటారు? పద్మ చెప్పలేదూ, 'మీరు భయపడుతున్నట్లు అతనికి ఏం అయి ఉండదు; ఏమైనా అవుతే పేపర్లో వస్తుంది; అతను తాగేసి దేనితోనైనా దొర్లుతుంటారు,' అని?

ఛీ . ఛీ . అతను ఎక్కడైనా ఉంటారని ఆమె నమ్మడం సరే. . . కాని అతన్ని గురించి ఇలాగ మాట్లాడడం అన్యాయం! గత కాలంలో ఆమె అనుకున్నట్లు అతను ఉండి ఉండవచ్చు . . అతను ఒక పెద్ద స్త్రీ లోలుడై ఉండేవారు అనడానికి నేనే సాక్షి . . ఆ పెద్ద మనిషి

ఎప్పుడో పోయాడు . . దానికి కూడా నేనే సాక్షి . . ఇప్పుడున్న ప్రభు ఒక అద్భుతమైన gentleman!

అతను నమ్మే దేవుడు తప్పకుండా అతన్ని కాపాడుతాడని నేను ప్రార్థిస్తున్నాను . . మరేం చెయ్యను?

ఓ మిస్టర్ ప్రభు! ఎక్కడికి వెళ్ళిపోయేరు మీరు? మీకేం అయింది? ఎక్కడున్నా సరే నన్ను తలుచుకుంటాను అని అన్నారు గదా? ఇప్పుడు తలుచుకుంటున్నారా?

## 13

దీపావళి! తెల్లవారాడానికి ముందే ఇల్లంతా ఒకే హడావిడిలో ఉంది. ఎక్కడ చూసినా సందడి. ఆనందీ, వసంతా, పట్టు పరికిణీలూ, వోణీళతో మెట్లు ఎక్కి మేడ మీదకి వస్తున్నారు. నేను నిద్ర లేచినా దుప్పటి కప్పుకొని ఊరంతా కాల్చుతున్న టపాకీల శబ్దం వినలేక చెవులు మూసుకొని పడుకున్నాను.

"అత్తయ్యా, Happy Deepavali" అని వసంతా చెప్పింది. నేను బెడ్డు పక్కన ఉన్న స్విచ్చి ఆన్ చేసి, బెడ్డు మీదనే కూర్చొని దానికి "Happy Deepavali, గంగా స్నానం అయిందా?" అని అడిగాను

వీధిలో పేపరు అమ్మే అబ్బాయి సైకిలు గంట వినిపించింది. ఆనంది రెండు అడుగుల్లో దూకి మెట్లు దిగి కిందకి వెళ్ళింది.

ఆనంద వికటన్ దీపావళి సంచికని చేతులో మోసుకుంటూ ఆనంది మీదకు వచ్చింది. బెడ్డు మీద దాన్ని పరిచి మేమిద్దరం బొమ్మలు చూస్తున్నాం. కిందనుంచి వదిన వసంతాని పిలుస్తోంది.

" నేను తరువాత ఒంటరిగా చూసుకుంటాను; అదే నాకు ఇష్టం," అని చెప్పి వసంతా వదిన పిలుపు విని కిందకి వెళ్ళిపోయింది.

దీపావళి సంచికలో ఆర్.కే.పి గారి కథ ఉంది; దాని పేరు 'లక్షాధిపతులు'.

"నాకు తెలిసిన ఒక లక్షాధిపతి కథ" అనే మొదటి వాక్యంతో కథ ప్రారంభమైంది.

** ** **

ఇవాళ, ఆరు గంటలవరకూ, అతను ఒక లక్షాధిపతి.

సరిగ్గా, ఆరు గంటలు కొట్టి పదిహేను నిమిషాలకి, మిస్టర్ అయ్యంగార్ - అతని వకీలు, ఆర్థిక సలహాదారి - నుదుట మీద పెద్ద నామంతో ఇంటి ముందు దర్శనమిచ్చాడు. ఇంటిలో కాలు పెట్టగానే అతని కళ్ళు కిందకి జారాయి.

ఆ సమయం ఇంటి యజమానుడు, యువకుడు, బాగా మత్తెక్కి ఉన్నాడు. గత రెండు రోజులుగా అతను తన గదిలో తలుపు మూసుకొని రోజంతా తాగుతున్నాడు. అప్పుడప్పుడు తనలో తనే ఏదో మాట్లాడుకుంటూ, పెద్ద గొంతుతో అర్థం లేని పిచ్చిమాటలు చెప్పుకుంటూ కాలం గడుపుతున్నాడు.

ఈ రెండు మూడు రోజుల్లో అతను స్నానం చెయ్యడానికి గాని, భోజనానికి గాని తన గదిని వదలి బయటకు రాలేదు. అతన్ని అడగడానికి గాని, చెప్పడానికి గాని అతని మిత్రులో బంధువులో ఆ ఇంటిలో లేరు.

ఇక అతను ఒక భర్తయో, తండ్రియో కాదు, పిల్లలెవరూ లేరు. అతను ఆ ఇంటికి యజమానుడు, అంతే. ఇంటిలో ఉన్నవారు అతని నౌకర్లు మాత్రమే; అందువలన ఒక భార్యలాగ అతను ఎది చెప్పితే అది చెయ్యడానికి వాళ్ళు సిద్ధంగా ఉన్నారు.

అప్పుడప్పుడు ఆ ఇంటిలోని ముసలి సేవకుడు చిన్న దొర గది బయట నిలబడి, తడుముకుంటూ, "తమ్ముడూ . . తమ్ముడూ . ." అని పిలిచాడు; జవాబేమీ రాకపోవడంతో తన యజమానుని చిరాకు, ఆగ్రహం గ్రహించి చివాలున పాదం వెనక్కి తీసాడు.

యువకుని మిత్రులు, ఎప్పుడూ అతని చుట్టూ తిరిగే గుంపు, ఇప్పుడు రావడం మానేసారు.

ఇంట్లో ఉన్న అతని నౌకర్లు రోజంతా తమ యజమానుని గురించి ఏమేమో కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఇవాళ సాయంకాలం యువకుడు కొత్త బట్టలతో తన గదినుంచి బయటకు వచ్చి తన వకీలుని కలుసుకోడానికి గేటుదగ్గరకి వచ్చాడు. అతన్ని చూస్తే జాలి వేస్తోంది; ఆసుపత్రిలోనుంచి వచ్చిన రోగిలాగ ఉన్నాడు.

మిస్టర్ అయ్యంగార్ యువకుని గదిలో ప్రవేశించిన వెంటనే గది తలుపులు మూసుకున్నాయి.

కొంత సమయం ముందు ముసలి నౌకరు వచ్చిన అతిధికి కాఫీ ఇవ్వడానికి గదిలోనికి వెళ్ళినప్పుడు ఒక మేజామీద చెదిరిన పత్రాలూ, కాగితాలూ చూసాడు. కూర్చోడానికి ఇష్టం లేక యజమానుడు గదిలో ఈ చివరనుంచి ఆ చివరకు నడుస్తున్నాడు.

ఆఖరికి వకీలు వచ్చిన పని ముగించుకొని వెళ్ళుతున్నప్పుడు ఒక పాతకాలపు మిత్రుని పిడచిపోతున్నట్లు భావించాడు. యువకుని భుజాన్ని తట్టుతూ అతను మాట్లాడాడు. కళ్ళ అద్దాల్ని తీసేసి, పొంగి వస్తున్న దుఃఖంతో యువకుని ఓదార్చాడు:

"ఇదేమో ధనవంతుల జీవితంలో ఒక సర్వసాధారణమైన సంఘటన. నా ఉద్యోగంలో ఇది నాకేం కొత్త కాదు. కాని మీ నాన్నగారి యోగ్యత, నిష్కళంకమైన అతని హృదయం తలుచుకుంటే ఇటువంటి దుర్ఘటన అతని కుటుంబంలో ఎవ్వరూ, ముఖ్యంగా అతని పిల్లలు, అనుభవించకూడదు. ఇదంతా ఆ భగవంతుని లీల; నువ్వు ధైర్యంగా ఉండు."

ఆ మాటలు యువకుని మతిలో, జ్ఞానంలో ప్రవేశించడానికి కొంత సమయం పట్టింది. ఏదో భ్రమలో కోల్పోయినట్లు అతని దృష్టి అంతా లోకప్పులో ఎక్కడో ఉంది. వకీలు శెలవు తీసుకొని వెళ్ళిపోయిన తరువాతకూడా చాలా సేపు యువకుడు విగ్రహంలా ఇంటి గేటుపక్కనే నిలిచిపోయాడు.

తిరిగి ఇంటిలో ప్రవేశించినప్పుడే అతను తన నౌకరులను గమనించాడు. అంతవరకూ వాళ్ళందరూ ఇంటి వెనుక భాగంలో ఏదో స్తంభమో లేక తలుపు దగ్గర దాక్కొని చాటుగా తమ యజమానుని చేష్టలు చూస్తున్నారు. ఇప్పుడు అతను ఉన్నపాటున తమ్మల్ని చూడగానే కొంతమంది అతని దృష్టిలోనుంచి తప్పించుకోవాలని గభాలున దూకి తమ తమ చోట్లకి పరుగెత్తారు; మరికొందరు ఏమీ తెలియనట్లు తమ తమ పనుల్లో మునిగి ఉన్నట్లు నటించారు. అది చూసి ఆ చిన్న దొరకి విపరీతమైన కోపం వచ్చింది.

అతను వాళ్ళని చాలా నీచమైన భాషలో, పచ్చి బూతులతో తిట్టాడు. చివరకి ఇలా ముగించేడు: "మీరందరూ మురికిపట్టిన

కుక్కలు! ఇంకా బ్రతుకుతారేం, చచ్చిపోండి! మీకేం నష్టం లేదు! మీరందరూ తాపీవాళ్ళే! తక్కినవారి డబ్బుతో బ్రతకడమే మీ పని! పొండి, నేను పోతే మీకు ఇంకొకడు దొరుకుతాడు!" చివరకి ఆ ముసలి నౌకరుని తలుచుకొని, " ఓయ్ ముసలాడా, నేను చెప్పేది నీకు కూడాను!" అని అరిచాడు.

అలా పచ్చిబూతులూ కేకలూ పెట్టుకుంటూ అతను మళ్ళీ తన గదిలోకి వెళ్ళి తలుపు మూసుకున్నాడు. గదిలో ప్రవేశించగానే అతనికి గోడమీద వేలాడుతున్న తన తండ్రి ఛాయాచిత్రం కనిపించింది; వెంటనే యువకుడు సిగ్గుతో తల వంచుకున్నాడు: ఒక మంచి కుటుంబంలో పుట్టిపెరిగిన తనకు ఇటువంటి చెడ్డ ప్రవర్తన ఏమాత్రం కూడదని కుంగిపోయాడు.

ఇక తను ఏం చేయాలి? అతనికి దారేం తోచలేదు. ప్రస్తుతం తన అవస్థ చూస్తే, తన దగ్గర డబ్బేమీ లేదని తెలిసిన తరువాత, అతనికి తన మీదే జాలి కలిగింది. తన నౌకరులకంటే తన గతి విషాదకరమైనదని అతనికి బాగా బోధపడింది. ఏమైనా పని చేసి డబ్బు సంపాదించగలడా? అదేం వీలుకాదు. అతనికి డబ్బు ఖర్చుపెట్టడమే తెలుసు; అప్పుడు కూడా ఇంకొకరు అతని అదుపులేని ఖర్చులను కాపలా కాయాలి.

ఒకానొకప్పుడు అతనికి చాలా పెద్ద పిత్రార్జితమైన ఆస్తి లభించింది. అతను తాగుడూ, రంకుతనంలాంటి దురలవాటులలో దుర్వినియోగం చేసిన తరువాత కూడా వంశపారంపర్యంగా తన కుటుంబంతోనూ, నౌకర్లతోనూ జీవించడానికి కావలసిన ధనం అతని దగ్గర ఉండేది. అతను అదంతా పోగొట్టుకున్నాడు. అందుకు ఒకటే కారణం, అతని బలహీనత: పేరాశ!

అతనికి డబ్బంటే అత్యాశ; అందుకు కారణముంది.

పది సంవత్సరాల ముందు అతని భార్య అతన్ని తిరస్కరించింది. తన భర్త చేస్తున్న వివేకంలేని ఖర్చులు, అతని మొండితనం తాళలేక ఆమె అతన్ని విడచి వెళ్ళిపోయింది. ఆమె ఒక మంచి, చదువుకున్న అమ్మాయి. భర్త ఇల్లు వదలిపెట్టి వెళ్ళినప్పుడు ఆమె ఆడిపోసిన మాటలు ఇప్పుడు ఆ భర్త హృదయాన్ని పొడిచాయి:

"ఏం మనిషివయ్యా నువ్వు? అన్యుల సొమ్ముతో కులుకుతున్నావు! నీ ధనం పెరగడం లేదు; ఇంకా చెప్పాలంటే అది కూడా, నీకు తెలియకుండా, కరిగిపోతోంది! చూడు, కొన్ని రోజుల్లో అంతా పోగొట్టుకొని నువ్వు బికారిగా ఊరులో తిరుగుతావు!"

ఆమె అంత నిష్ఠూరంగా అతన్ని నిందించడానికి కారణం ఆమె ఎంత ప్రయత్నం చేసినా ఆ భర్తలో మార్పు రాకపోవడమే. అన్ని ప్రయత్నాలూ చేసినతరువాతనే ఆమె అతన్ని విడచి వెళ్ళిపోయింది. తానొక భర్త అనే అహంకారంతో అతను ఆమె మొరలను అలాగే తోసి పారేసాడు.

"నీకేం తెలుసు? చూడు, నేనెలాగ ధనం వృద్ధి చేస్తానో!" అని అతను గప్పాలు కట్టాడు. అనుమానస్పదమైన బేరాలూ, పట్టుపడులూ చేసి చివరకి నష్టపోయాడు.

ఇప్పుడు అతను తనలో గొణుక్కున్నాడు: " అది నిజంగానే ఒక ధర్మపత్ని! అది చెప్పినదంతా ఎంత నిజం! ఊరిలో తిరగడమా? అది మాత్రం జరగదు!"

హాలులో ఒక నౌకరు తన మిత్రులకి చెప్తున్నాడు: "మన చిన్న దొరగారు దివాలా తీసినట్లున్నారు!" అది విని ఆ ముసలి నౌకరు తల వంచుకున్నాడు.

** ** **

కొన్ని గంటల తరువాత, అర్ధ రాత్రిలో, ఇంకా తెల్లవారలేదు - యువకుడు మనసులో ఒక నిర్ణయం చేసుకొని తన గదిలోనుంచి బయటకు నడిచాడు. ఇంటిలో ఉన్న నలుగురు నౌకర్లు హాలులోనూ, వసారాలోనూ, నిద్రపోతున్నారు.

యువకుడు ఇంకా మైకంలోనే ఉన్నాడు. చీకట్లో తడుముకుంటూ ద్వారం దగ్గర వచ్చేసరికి కాలు జారింది. అప్పుడు ఆ ముసలి నౌకరు పరుగెత్తుకొని వచ్చి యజమానుని చెయి పట్టుకొని, "తమ్ముడూ, ఎక్కడకి వెళ్తున్నావు?" అని అభిమానంతో అడిగాడు.

"నువ్వింకా నిద్రపోలా?" యువకుడు అతన్ని ఎగతాళి చేసాడు. "ఈ ముసలితనంలో నీకు చావంటే భయంగా ఉందా? మరెందుకీ జాగరం?" అని అర్థం లేని నవ్వుతో ఇగిలించాడు. అతని గర్జన ఆ మౌన రాత్రిని కలవరపరచింది.

అలా నవ్వుతూ యువకుడు కారు గరాజు ఇనుప తలుపులు తెరిచాడు. పెద్ద ధ్వనితో అవి తెరుచుకున్నాయి. అతను కారు డ్రైవరు సీటులో దూకి, ఇంజను స్టార్ట్ చేసి, కారుని రివర్సులో నడిపి, బయట రోడ్డు మధ్య ఆపాడు.

దీనమైన ఆ యువకుడు కారులో ప్రయాణం చెయ్యడం చూసి ముసలివాడు అదిరిపోయాడు. కలవరపడుతూ కారువైపు

పరుగెడుతూ దొరతో బతిమాలాడు: "ఇప్పుడు వద్దు బాబూ! కావాలంటే పగటిపేళ వెళ్ళండి, బాబూ!"

"పగటిపేళా?" యువకుడు నిట్టూర్పుతో జవాబు చెప్పాడు. అతను రాత్రి పగలు అనే భేదం మరిచిపోయి చాలా కాలమైంది. నవ్వుతూ కారు కిటికీనుంచి ఆ పెద్ద గృహాన్ని, తను పుట్టిపెరిగి తల్లి తండ్రులతో నివసించిన ఆ ఇంటిని చూసాడు. రెప్ప వెయ్యకుండా కొన్ని నిమిషాలు అతని చూపు ఆ మేడింటి మీద పడింది. ఇదే అతను దాన్ని ఆఖరుసారిగా చూడడం. కళ్ళు మూసుకొని ముసలి నౌకరుతో చెప్పాడు: " ఇక వాళ్ళు వచ్చి మిమ్మల్ని వెళ్ళగొట్టడానికి ముందే మీరందరూ ఇల్లు ఖాళీ చేసేయండి!"

"తమ్ముడూ . . ." అని ముసలివాడు ఏడుస్తూ తన రెండు చేతులూ పైకెత్తి ఏదో చెప్పడానికి ముందే ఆ కారు ధూళి రేపుతూ స్మశానంలో అంత్యకర్మలో మన్ను పోస్తున్నట్లు త్వరగా వెళ్ళిపోయింది.

ఆ కారు రోడ్డు మీద దూసుకుపోవడం చూసి ఆ ముసలి నౌకరుకి అర్థమైనదంతా ఒకటే: ఆ కారు గురి అంతా చావులోనే ఉంది. ఇక తను ఏడవక ఏం చేస్తాడు?

హెడ్ లైట్లు అంధకారాన్ని చీల్చుకుంటూ, దారీ, తెన్నూ, గమ్యం ఏవీ ఎరక్కుండా తనకిష్టం వచ్చినట్లు ఆ కారు ప్రయాణం చేస్తోంది.

యువకుడు కారుని త్వరగా నడిపాడు. అతని గమ్యం ఏదో ఒక దిక్కుమాలిన ప్రదేశం. అక్కడ శిథిలావస్తలో తన కారుగాని, తన శవాన్నిగాని, ఎవరూ కనుక్కోలేరు. ఇప్పుడు అతని తాపత్రయమంతా తన బ్రతుకు గురించి కాదు; చావు గురించే.

గత సంవత్సరం ఈ కారుని నడుపుతూ ఒక కొండలమయమైన రోడ్డులో, ఒక ఇరుకైన మలుపులో, తటాలున, హెచ్చరిక లేకుండా, ఒక ఘోరమైన అపాయం నుంచి చలాకీగా చాలా మందిని తను కాపాడిన సంఘటన అతనికి ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది. ఆ నాడు, కొంత సమయం తరువాత, ఒక మెట్ట భూమిలో నిలబడి యువకుడు కింద పల్లంలో బండరాళ్ళనూ, ఎదిగిన వృక్షాలనూ, చూసాడు. కారులోని ప్రయాణికులు, ఒక్కరు తప్పకుండా, భగవంతుని దయవల్ల చచ్చి బతికామని గ్రహించి గడ్డకట్టిపోయారు. యువకుడు గురి తప్పి, క్షణాల్లో కారు దార్లి పడి పల్లంలో పడి ఉంటే ఎటువంటి ఘోరానికి అందరూ బలి అయి ఉంటారని తలచిన మాత్రం కలవరపడ్డాడు. కాని ఇప్పుడు ఆ ఘోరాన్ని తను నిజంగా అమలుచేయబోతున్నాను అని ఆనందిస్తున్నాడు. కారుని ఇంకా వేగంగా నడిపాడు. అతను ఇల్లు వదలిన కొన్ని గంటలలో ఆ కారు వంద మైళ్ళకి పైగా ప్రయాణం చేసింది.

"టైము ఎంత?" అని తనలో తనే అడుక్కున్నాడు. ఇంటినుండి బయలుదేరినప్పుడు అతను తన వాచీ మరిచిపోయాడు. కారులోని టైమరు పని చెయ్యలేదు; దానికి రెండు మూడు రోజులుగా కీ ఇవ్వలేదు.

"ఎంత టైమైతే మాత్రం ఏమిటి?" అని గొణుక్కుంటూ కారుని ఇంకా వేగంగా నడిపాడు. శీతలమైన గాలులు బలంతో కారుని అన్ని దిశలనుంచి బాదాయి. ఆ రాజబాటలోని పొడుగాటి చెట్లు అంతులేని వరుసగా కనిపించాయి.

కారుని అతను కుడిపక్కకి తిప్పగానే దిగంతంలో ఒక రేఖ కనిపించింది. ఆ రహదారిలో, దూరంలో, ఒక నల్లని మచ్చ, ఒక మనిషి తన రెండు చేతులూ పక్కవాటుగా చాపి ఆ వస్తున్న కారుని ఆపడానికి సిద్ధమైనట్లు కనిపించింది.

మనుషులకి ఎంత నమ్మకం! ఆ ఒంటరి మనిషికి తన కారు ఆపగలనని ఎంత పొగరు! 'నేను ఆత్మహత్యకి తయరుగా ఉన్నాను; ఇంకొక చావు గురించి నాకేం కలత?' అని యువకుడు గొణుక్కున్నాడు. 'ఈ మనిషి ఎవ్వరో నా కారు ముందు పడి చావాల్సిందే! దీనికి ఏం పేరు? హత్య? ఇంతవరకూ తను ఎవరినీ హత్య చెయ్యలేదు. కాని ఇప్పుడు అతని చావుకి అడ్డమొచ్చేవారు ఎవరైనా సరే, అతనితోపాటు అతని గమ్యానికి రావడానికి అతనికేం అభ్యంతరం లేదు.

కళ్ళు బాగా తెరిచి చూడగా ఆ రాజబాటలో తను చూస్తున్న ఆశావాది ఒక ముసలమ్మ అని అతనికి బోధపడింది. ఆమె చావుకి తను కారణమవుతానా అనే బెంగ అతనికి లేదు; దుర్బలురాలైన ఆ స్త్రీ ఒంటరిగా ఆ రాజబాటలో ఒక చేతి కర్రతో సైగ చేస్తూ ఒక వేగమైన యంత్రాన్ని ఆపడానికి సిద్ధంగా ఉంది; ఆమె నమ్మకమంతా ఆ కారు నడిపే వ్యక్తి మీదే . . .

సరళమైన ఆమె నమ్మకాన్ని వమ్ము చెయ్యడానికి అతనికి మనసు రాలేదు. అదీకాక, ఇప్పుడు ఆమె చావువల్ల తనకేం లాభం? తను ఆత్మహత్య చేసుకోడం తప్పదు; ఈ ముసలమ్మకోసం కారుని కొంచం ఆపితే ఏం నష్టం? యువకుడు కోపంతో బ్రేకు మీద కాలు పేసాడు. కారు తటాలున రోడ్డు మధ్య కులికి, చక్రాలు లాగడంవల్ల కొన్ని అడుగులు ప్రయాణం చేసి, చివరకి ముసలమ్మ సమీపంలో వచ్చి ఆగింది.

యువకుడు కారు కిటికీనుంచి తొంగి చూసి ఆమెను తిట్టడానికి ముందే ముసలమ్మ అతన్ని తన రెండు చేతులతో దండం పెట్టి, ఒక చేతితో తన వెనుకన దూరంలో ఉన్న ఒక గుడిసె చూపి కన్నడంలో ఏమో చెప్పింది. అతను ఆమెను వింతగా

చూడగానే అతనికి తన భాష తెలియదని గుర్తించి ఒక చేతితో కృంగించిన తన పొట్టను చూపించింది.

యువకుడు కారునుంచి బయటకు వచ్చాడు. ముసలమ్మ అతని చెయ్యి పట్టుకొని గుడిశెకి దారి తీసింది.

యువకుని వాటం, ఆకారం చూసి ముసలమ్మకి భయమేమీ కలగలేదు కాబోలు. అతనితో ఏదో బేరం చేస్తున్నట్లు తన చీర కొంగు అందుకొని అందులో తను జాగ్రత్తగా దాచిపెట్టిన ఒక రెండు రూపాయల నోటుని తీసి - అది ఎనిమిది మడతలలో ఉంది - అతనికి అందిస్తూ అతని దగ్గర ఏదో ఉపకారం కోరుతునట్లు అతని గడ్డాన్ని ప్రేమతో తాకింది. ఆమె చేష్ట యువకునికి కొంచం పిడ్వారంగా కనిపించింది; నవ్వాలనికూడా అనిపించింది.

"సరే, ఈ తమాషా ఏదో చూద్దాం," అని అతను ఆ రెండు రూపాయల నోటుని పుచ్చుకున్నాడు.

"ఈ ముసలమ్మకి ఎంత వయసుంటుంది?" అని అతను తనలో తనే ప్రశ్నించుకున్నాడు. ఇంత వయసులో అతను ఎవరినీ ఇందకుముందు చూసి ఉండలేదు. బాగా నెరిసిన కనురెప్పలు; దృఢమైన ఎముకలతో నిక్కబొడుచుకున్న దేహం; ఆమె నడకలో మంచి పట్టు ఉంది.

ముసలమ్మ ముందుగా తన చేతికట్టను ఆనుకుంటూ దారంతా భగవంతుని ప్రార్థిస్తూ అప్పుడప్పుడు వెనక్కి తిరిగి యువకునితో మాట్లాడుతూ నడుస్తుండగా అతను ఆమెను వెంబడించాడు.

అక్కడ ఒక గుడిసెలో ఒక స్త్రీ ప్రసవవేదనతో బాధపడుతోంది. పక్కన ఏ మగవాడూ లేదన్న నమ్మకంతో తన రెండు కాళ్ళను యధాలాపంగా పిడదీసి, నేలమీద బోర్లపడి ఉంది.

ఆమె దేహం నుంచి బొట్టు బొట్టుగా రక్తమూ, నీరూ, కారుతున్నాయి.

ముసలమ్మ ఎందుకు తన్ను గుడిసెకు రమ్మని చెప్పిందని అతనికి ఇప్పుడు అర్థమైంది. నిశ్చయంగా ఆ స్త్రీ ఈ ముసలమ్మ కూతురుగాని, మనవరాలుగాని కాదు; వారిద్దరి సంభాషణ వింటే ఇద్దరికీ ఎటువంటి రక్త సంబంధం లేదని తెలిసింది; యువకునికి ముసలమ్మ వైఖరిలో బోధపడ్డ సారాంశం ఇంతే: ఈ మాత్రం సహాయం చెయ్యడానికి మనసు రాకపోతే మానవ జీవితానికి ఏమైనా అర్థముందా?

యువకుడూ, ముసలమ్మ ఆ స్త్రీని తమ చేతులతో పట్టుకొని కారుకి దారి తీసారు. కొంత దూరం నడచిన తరువాత అదేం లాభం లేదని యువకుడు ఆ స్త్రీన్ని తన రెండు చేతులతో ఒక బిడ్డలాగ పుంజుకొని కారు దగ్గరకి నడిచాడు. ముసలమ్మ అతని ముందే కారుని చేరుకొని స్త్రీని కారు వెనుక సీటులో కూర్చోపెట్టడానికి సిద్ధం చేసింది. ఇక ఆసుపత్రి ఏ దిశలో ఉందని తెలియక యువకుడు ఆలోచనలో పడ్డాడు.

అతని కలతని అర్థం చేసుకొని ముసలమ్మ తన చేతికర్రను కారు వెనుకవైపు చూపింది.

యువకుడు మళ్ళీ ఆలోచించాడు: ' ఈ స్త్రీలకి సహాయం చెయ్యడంవలన నేను కారు దిక్కు మార్చినాకూడా, నా ఆత్మహత్య తలపుని నేను విడచిపెట్టలేదు.' కొంత సమయం ముందు చావుకోసం ప్రయాణం చేసిన ఆ కారు ఇప్పుడు దిక్కు మార్చి కొన్ని అడుగులు వెనక్కి తిరిగి వేగంగా ముందుకు దూకింది.

ఊరూ పేరూ తెలియని ఒక గవర్ణమెంటు ఆసుపత్రిని ఆ కారు చేరుకున్నప్పుడు బాగా తెల్లవారింది.

యువకునికి తన అవస్థ తలుచుకుంటే విచిత్రంగా ఉంది: తను ఎదురు చూసినది చావు; కాని ఇప్పుడు చూడబోయేది ఒక కొత్త జన్మ! ' సరే, ఈ తమాషా ఏదో చూడవలసిందే!' అని అనుకుంటూ అతను కారు సీటులో నడుం వాల్చాడు. చాలా రోజులుగా విశ్రాంతి, భోజనం, నిశ్చలమైన మనసు లేకపోవడం వలన అతని దేహం బాగా అలసిపోయింది. కన్ను రెప్పలు మూసుకున్నాయి; ప్రాతఃకాల పిట్టల కూతలు అతనికి జోలపాటలు పాడాయి. అతను అలాగే నిద్రపోయాడు.

గభీమని అతను లేచాడు. అదేమిటి బిడ్డ ఏడ్పా లేక ముసలమ్మ కంఠమా? ముసలమ్మ కొత్త బిడ్డని చూడమని అతన్ని పిలిచింది. నిగనిగలాడే సూర్యకాంతిలో కన్నులు చిలికించుకుంటూ యువకుడు ఒక నూతన ప్రపంచాన్ని దర్శించాడు. ముసలమ్మ అతని చెయి పట్టుకొని ఆసుపత్రిలో ప్రవేశించింది. ప్రసూతి శాలలో నడుస్తూ, ప్రతి మంచం దగ్గర ఒక పెద్ద పూల కుండీలాగ ఒక బిడ్డను, అతను గమనించాడు.

ముసలమ్మ బిడ్డను దాని తల్లి రొమ్మునుంచి వదలించి యువకునికి అప్పగించింది. ఆ బిడ్డను చూసి యువకుడు తనలో చెప్పుకున్నాడు: ' ఈ బిడ్డ లక్షాధిపతి కాదు; అంత మాత్రాన దీనికి ఈ ప్రపంచంలో జీవించడానికి అర్హత లేదా?' బిడ్డను తన ముఖం దగ్గర తీసుకొని ఆశీస్సులు చెప్తూంటే ముసలమ్మ అతనికి ఇంకోసారి తన కృతజ్ఞతను చెప్పుకుంది.

యువకుడు బిడ్డను ముసలమ్మకి అప్పగించి ఆసుపత్రి బయటకు వచ్చాడు. ఉన్నపాటున అతనికి ఏడవాలనిపించింది, కాని ఆపుకున్నాడు. అతనికి ఇప్పుడు మంచి ఆకలి; చాలా రోజులుగా తనేమీ తినలేదని అతనికి జ్ఞాపకం వచ్చింది. పాకెట్టునుంచి ఆ రెండు రూపాయల నోటు - ఆ ముసలమ్మ ఇచ్చినది - బయటకు

తీసి ఆసుపత్రి పక్కన ఉన్న ఒక కొట్టుకి వెళ్ళాడు. అతని ఆకలి కొంత సేపట్లో తీరింది. ఇక ఆ బిడ్డ జన్మ దినాన్ని మనసులో పెట్టుకొని కొన్ని మిఠాయిలు కొన్నాడు.

తిరిగి ప్రసూతి శాలకి వెళ్ళి అక్కడ ఉన్న లేడీ డాక్టరు, ముసలమ్మ, ఆ నూతన తల్లి, అందరికీ మిఠాయీలు పంచాడు. మిగిలిన చిల్లరతో ఆసుపత్రి ఎదుట ఉన్న ఒక టీ స్టాల్ కి వెళ్ళాడు.

ఇప్పుడే మొట్టమొదటిసారిగా అతను సామాన్యులతో, వారి మధ్య కూర్చొని, టీ తాగుతున్నాడు. వారందరి ముఖాలు బాగా గమనించాడు. ఆ సామాన్య ప్రజలు - మగవారూ, ఆడవారూ - సంతోషంగానే ఉన్నారు.

'వీరందరిలో ఎవరూ లక్షాధిపతులు కారు.' ఆ తలపే అతనికి చాలా ఊరటగా ఉంది. " అందువలనే వాళ్ళు సంతోషంగా ఉన్నారు కాబోలు!"

గడచిన కొన్ని గంటలలో జరిగిన సంఘటనలలో తను కలుసుకున్న మనుషులు అతని జ్ఞాపకంలో వచ్చారు: ఆ ముసలమ్మ, ఆమె పోషణలో ప్రసవించిన ఆ స్త్రీ; ఇక ఈ ప్రపంచంలో నమ్మకంతోనూ, విశ్వాసంతోనూ జీవించబోయే ఆ శిసువు. మానవ జీవితమనేది ఎటువంటి సామాన్యమైన, గ్రామీణుల, పామరుల మధ్య వెలుగుతోందని యువకుడు అర్థం చేసుకున్నాడు.

'ఇక నాకూ, వీళ్ళకీ ఏమిటి భేదం?' అని తనలో తనే ప్రశ్నించుకున్నాడు. అకస్మాత్తుగా జీవితమనే ప్రవాహం తన్ను తన సొంత భూమినుంచి ఊడతీసి ఇంకొక పరాయి భూమిలో నాటి ఒక కొత్త మనుగడకి దారి చూపిస్తున్నట్లు అతను భావించాడు.

టీ తాగి లేచినప్పుడు అతను ఎదుట ఉన్న తన కారుని చూసాడు. ఎవడో ఒక గ్రామస్తుడు కారు దగ్గర నిలబడి డ్రైవరు సీటులో తన్ను వెదకుతున్నట్లు అతనికి అనిపించింది. ఇంతలో ఇంకొక మనిషి ఆ గ్రామస్తుని చేరుకొని తన చేతితో మన యువకుని చూపాడు.

"ఏమిటి సంగతి?" అని అనుకుంటూ యువకుడు త్వరగా తన కారు దగ్గరకి వెళ్ళాడు.

ఆ గ్రామస్తుడు - ఆ ఖాదీ వస్త్రాల మనిషి - కారు పక్కన నిలబడి, కన్నడంలో ఏమో చెప్తున్నాడు. యువకునికి భాష అర్ధం కాలేదని తెలుసుకొని ఇంకొకతను అతనికి తమిళంలో చెప్పాడు:

"ఇతను నర్సాపురం - ఇక్కడనుంచి పది మైళ్ళ దూరంలో ఉంది - వెళ్ళాలని అంటున్నాడు. ఒక పేషంటు - ఆమెకి పొట్టలో ఆపరేషన్ అయింది - ప్రయాణం చెయ్యాలి. చాలా జాగ్రత్తగా ఊరు చేరాలి. ఎంత కావాలి?"

యువకునికి ఏమీ బోధపడలేదు. అతని ముఖంలోని కలతను చూసి ఆ గ్రామస్తుడు వెంటనే కొన్ని పది రూపాయల నోట్లను యువకుని చేతిలో పడేసి ఆసుపత్రిలోకి మాయమయ్యాడు.

కొంత సేపు తరువాత ఆ గ్రామస్తుడు, మరొక యువతి - ఆమెకే ఆపరేషన్ అయింది - కారులో ప్రయాణం చెయ్యడానికి సిద్ధమయ్యారు. ఆ కారు డ్రైవరు కారుని నిదానంగా, అతి జాగ్రత్తగా నడపడం చూసినవారికి ఆ కారు ఒక నూతన జీవితంలో అడుగుపెట్టిందని అర్ధమవుతుంది.

ఆ లక్షాధిపతికి అది బోధపడి చాలా సేపయింది.

# 14

"ఏమిటే, ఏం చేస్తున్నాది మీ అత్తయ్య? ఇంటిలో గంగో తప్ప అందరూ గంగా స్నానం చేసేసారు. అది ఎప్పుడూ తన ఇష్టం వచ్చినట్లు ఉంటుంది . ఎవరైనా దాన్ని అడగ్గలరా? దీపావళి పండుగ రోజైనా దాని తలలో ఒక చంచా తైలం పెడదామని నేను కాచుకొని ఉన్నాను . . ఏమే వసంతా, నీన్నెవరు అత్తయ్యకి ఇంత పొద్దునే ఆ దీపావళి సంచిక ఇవ్వమని చెప్పారు? అది చదవడం ఆరంభించించి కాబోలు, ఇక ఎప్పుడు కిందకి దిగి వస్తుందో? "

అమ్మ మాటలన్నీ నేను వింటూనే ఉన్నాను. ఆర్.కే.వి. గారి కథ చదివి ముగించేసాను.

"ఇదిగో వచ్చేసాను," అని అంటూ కిందకి దిగి వచ్చాను. అందరూ దీపావళి సంబరాల్లో కనిపిస్తున్నారు. నేను మాత్రం నిద్రలోనే ఉన్నట్టు కనిపిస్తున్నానా?

" Happy Deepavali! " అని అన్నాడు అన్నయ్య. ఎక్కడో ఒక టపాకాయ పేల్చిన సద్దు వినిపించింది.

"గంగా స్నానం అయిందా?" అని అందరినీ అడిగాను. "అందరికీ అయింది, నువ్వే బాకీ . . రా . . " అని అమ్మ వంటగది దాటి పెరట్లో నిలబడి నన్ను పిలుస్తోంది.

** ** ** ** ** **

గత సంవత్సరం శాంతా దీపావలికి మా ఇంటికి వచ్చింది; పెళ్ళైన తరువాత అదే దానికి మొదటి దీపావళి పండుగ.

అది P.U.C. ప్యాసై రిజల్ట్సు రావడానికి ముందే అందరూ దాన్ని తంజావూరుకు తీసుకెళ్ళి ఆ నాణూ అయ్యరు అబ్బాయి గోండు కి పెళ్ళి చేసేసారు. అందరూనా? శాంతావే పెళ్ళికి రెడి అని అంటే నేనేం చెయ్యగలను? ' నీకు పద్దెనిమిది కదా ఐయింది . . ఒక graduation ఐనా ముగించు . ." అని నేను అన్నాను.

ఈ కాలం ఆడపిల్లలకి జీవితంలో ఏది ముఖ్యమని బాగా తెలుసు. శాంత ఏమన్నాదో తెలుసా? " నాకు చదవడానికి ఎటువంటి కష్టమూ లేదు, అది అంత ముఖ్యమూ కాదు. ఎప్పుడైనా చదువుకోవచ్చు, పాసవవచ్చు. కాని పెళ్ళి అలాగ కాదు; అది వచ్చినప్పుడు వదలిపెట్టే తరువాత చాల రోజులు దానికోసం కాసుకోవలసిందే . . ."

నాకు శాంతా మనసు బాగా అర్ధమైంది. In a way she is right! నేను కూడా ఆమెతో చేరి పెళ్ళికి ఏర్పాట్లు చేసి దాన్ని బ్రహ్మాండంగా నడిపి ఒక సంవత్సరం అయింది. ఇప్పుడు శాంత స్థానంకి వసంత వచ్చేసింది. ఈ సంవత్సరం ఇది B.Sc. రాయబోతుంది. దీనికి పెళ్ళై ఒక సంవత్సరంలో అత్తగారింటికి వెళ్ళిపోతుందేమో? అలాగ ఐతే మంచిదే; దీని జాగాకి ఆనంది వచ్చేస్తుంది.

పక్కింటినుంచి ఇద్దరో ముగ్గురో పిల్లలు వచ్చి నిలబడ్డారు. వసంతా , ఆనంది , బయట పటాకీలు కాలుస్తున్నారు.

వంటగదినుంచి ఒకటే పొగ, నూనెవాసన; వాటిమధ్య దగ్గుకుంటూ వదిన ఏవో తినుబండారాలు చేస్తోంది.

"వదినగారూ, గంగా స్నానం అయిందా?" అని ఆమెను అడిగాను.

"నాకు ఇంకా ఒక గంట పడుతుంది. నాకేం తొందర? నువ్వూ పిల్లలు సంతోషంగా ఉంటే అదే చాలు. శాంతాకి దొరికినట్టు వసంతాకి కూడా ఈ సంవత్సరం ఒక వరుడు కుదరాలని దేవుణ్ణి ప్రార్థిస్తూ . . " వదిన మాట్లాడదు. కాని మాట్లాడడం ఆరంభిస్తే ఆపదు.

వసంతా వాళ్ళ అమ్మ మాటలు విని మా దగ్గరకి వచ్చింది.

"అమ్మా, నీకు ఇది తప్పితే మరేం మాటలు రావా?" అని వదినని మందలించింది.

"ఏమిటే? ఇందులో తప్పేం ఉంది? శాంతా ఇప్పుడు ఎంత చక్కగా సంసారం చేస్తోంది!" అని నేను కూడా ఎగతాళి చేసాను.

"అత్తయ్యా, నేను పెళ్ళి చేసుకుంటే తప్పని అనను. కాని ఒక ఆడపిల్లని పక్కన పెట్టుకొని 'దీనికి పెళ్ళి అవుతుందా లేదా?' అని పెద్దలు మాట్లాడుతుంటే నాకు ఒకటే మంట! తరువాత ఆ అమ్మాయికి వేషాలు వేసి అందరి ముందూ నిలువుతారు; పాటలు పాడమంటారు; సిగ్గు, లజ్జతో గిజగిజలాడమంటారు - ఇవన్నీ Nonsense! ఒక మాట చెప్తాను, వినండి! ఆ రోజుల్లో ఒక ఇదేళ్ళ అమ్మాయికీ, ఒక పదేళ్ళ అబ్బాయికి పెళ్ళి చేసేవారట - బాల్య వివాహం! అది ఎంతో మంచిది. అందులో ఎటువంటి అవహస్యం, అవమానం, బేరం ఆ అమ్మాయికి తెలియదు కదా? ఇవాళా రేపు కూడా . . "

నాయనా, ఈ చిన్న పిల్ల ఏం మాటలు మాట్లాడుతోంది!

"అవును, నాకు అలాగే పెళ్ళి అయింది . . " అని గొణుక్కుంటూ అమ్మ ఒక పళ్ళెంలో మిఠాయిలతో వచ్చింది. "అప్పుడు నాకు వయసు

ఎని మిదో లేక పదో . . గంగా నాన్నగారికి పదివేను . . అవన్ని ఇప్పుడు వదలేసారు కదా? ..."

"ఇప్పుడు అవన్నీ వదిలేసారు కదా? అలాగే పెళ్ళి చేసుకోవడం, చేసుకోకపోవడం వాళ్ళ వాళ్ళ ఇష్టం అని వదిలేయండి . . . అత్తయ్యా, ఏమంటారు నా వాదం?" అని నేనుకూడా దాని పక్షమే అని అనుకొని అడిగింది.

" చెప్పు . . ఇంకా చెప్పు . ." అని మిఠాయి తింటూనే నేను ఆలోచిస్తున్నాను.

## 15

టెలిఫోనులో ఎవరో పిలుస్తున్నారు . . .

"వసంతా . . పెళ్ళి అడుగు . . ఎవరైనా దీపావళికి greetings చెప్తున్నారేమో?"

"హలో . . !"

"హాయ్ మంజు . . Happy Deepavali! అత్తయ్య కావాలా . . ఇదో వస్తున్నారు . . మరేం సంగతులు? . . పెళ్ళా? నీకా? Congratulations! అత్తయ్యా, మీ మంజు . . మనం పెళ్ళిగురించి మాట్లాడేం కదా, ఆమెకు పెళ్ళంట . . " కన్నులు చిట్లించి ఎంత ఎగతాళిగా ఈ వసంత మాట్లాడుతోంది!

మంజుకి పెళ్ళి ఏర్పాట్లు అవుతున్నాయి కాబోలు . . ఆమెకు వయసు ఇరవై ఐదు ఉంటూందా? శాంతాకి ఇరవై ఐపోయింది . . మనుషులు పెరగడంలో పెంత లేదు కాని కొందమందికి వయసుతోపాటు బెంగ కూడా వచ్చేస్తుంది కాబోలు . ఏమో వీళ్ళ

పిల్లలకి స్పెషల్గా వయసు మీద పడుతున్నట్లు వీళ్ళు బాధ పడుతున్నారు. ఇది అందరికీ జరిగేదే కదా?

ఆ రోజు అమ్మ దీపావళి పండుగకి నా తలకి నూనె పెట్టి "ఏమిటే, నీకు ఇలాగ జుత్తు నెరిసిపోయింది?" అని హడలిపోయి అడిగింది. మరి నాకేం వయసు అవలేదా? నా జుత్తు నెరిసిపోవడం నేను గమనిస్తూనే ఉన్నాను. ఇక కొన్ని రోజుల్లో ఒక వెండి రేఖ నా తలలో కనబడుతుంది; నాకు బాగానే ఉంటుంది: పెద్ద మనిషిలాగ, గంభీరంగా . . ఇందిరా గాంధి లాగ . .

అమ్మకి ఇంకా ఆశ ఉంది కాబోలు . . నేను ఎప్పుడైనా పెళ్ళి చేసుకుంటాను అని. బాగుంది, మంచి కథ!

పెళ్ళి చేసుకోడం, పిల్లల్ని కనడం, ఇవన్నీ లేకుండా ఆడవారు తమ తమ ఇష్టప్రకారం జీవించినాకూడా వాళ్ళ వయసు పెరగడం, జుత్తు నెరిసిపోవడం . .ఇవన్నీ ప్రకృతిలో జరిగేవే కదా?

ముందు నన్ను మంజు మిస్ గంగా అని పిలిచేది; ఇప్పుడు ఎస్ మేడం అంటోంది. ఆఫీసులో అందరూ నన్ను మేడం అనే పిలుస్తారు.

మంజు నాతో ఫోనులో మాట్లాడుతున్నప్పుడు పక్కనే పద్మ ఏమో అంటోంది; ఆమె కంఠం కూడా టెలిఫోనులో వినిపిస్తోంది. ఆమెకు నాతో మాట్లాడాలని ఉందా?

" ఉండండి . . మా అమ్మ మీతో మాట్లాడాలట . ."

" నేనే . . పద్మ మాట్లాడుతున్నాను . . మిమ్మల్ని చూసి మాట్లాడాలి . . మీ ఇంటికి వద్దామనికూడా అనుకున్నాను . . మీరు బాగున్నారా? అతను లేకపోతే మీరు మమ్మల్ని చూడడానికి రాకూడదా? ఇక్కడ నాకు రోజంతా ఈ నౌకరులను మేపడంలోనే సరిపోతుంది . . మంజుకి పెళ్ళి నిశ్చయం చేసాం . . అబ్బాయి మా బంధువుడే . . మా అన్నయ్య కొడుకు . . మంజు పుట్టినవెంటనే మా వదినగారు వచ్చి వాళ్ళ అబ్బాయికి చేసుకుంటామని చెప్పేసారు . ఇప్పుడు వాళ్ళు తొందర పడుతున్నారు . . అబ్బాయి అమెరికాలో చదివాడు . . ఇప్పుడు చదువు ముగించి అక్కడే పని చేస్తున్నాడు . . ఏ భగంతుని పుణ్యమో విదేశంలో ఉన్నా మన జాతీ నియమాలని మరవకుండా తల్లి తండ్రుల మాట విని పెళ్ళి చేసుకొనే పిల్లలు ఈ రోజుల్లో ఉండడం ఆశ్చర్యమే కదా? ఇవన్నీ మీరు మంజుకి చెప్పాలి . ."

" ఏం, మంజుకి ఇష్టమే కదా?"

" దానికి ఇష్టమే . . కాని పెళ్ళికి వాళ్ళ నాన్నగారు రావాలట! రాక్కుండా ఎక్కడకి పోతారు? అతను ఎక్కడో సౌఖ్యంగా ఉన్నారు. మీకు జ్యోశ్యంలో నమ్మకం ఉందా? నా జాతకంలో అతనూ నేనూ కొన్ని రోజులు విడి విడిగా జీవిస్తామని ఉంది . . ఏమైనా నేనే అతనికంటే ముందు వెళ్తాను . . అందువలనే నేను ఖరాఖండిగా చెప్తున్నాను: నేను ప్రాణంతో ఉన్నంతకాలం అతనికి ఎటువంటి ప్రమాదమూ రాదు. మంజు వివాహ పత్రిక పేపర్లో ప్రకటన చేస్తే అది చూసి అతను తప్పకుండా వస్తారు అని నా నమ్మకం. ఈ మంజు మొండిగా అతను రావాలంటోది . . అతన్ని ఎక్కడ వెతకడం? . . ."

పద్మ ఇంత ఆత్మీయంగా నాతో మాట్లాడడం ఇదే మొదటి సారి. చివరకి వాళ్ళ ఇంటికి నేను తప్పకుండా రావాలని కోరింది.

"కొంచం మంజుని మాట్లాడమని చెప్పండి," అని అన్నాను. మంజు రిసీవరు తీసుకొని "మా ఇంటికి వస్తారా?" అని ఆత్రుతతో అడిగింది.

" వస్తాను . . మీ నాన్నగారిని నేనే పెదకి కనుక్కోగలను అనిపిస్తోంది . ." అన్నాను.

"మేడం, మీకు తెలుసా? మీరు చూసేరా అతన్ని? అతను ఈ ఊరులోనే ఉన్నారా?" పాపం ఎంత మమకారంతో మంజు అడుగుతోంది!

"తప్పకుండా మనం కనుక్కోగలం. . భయపడకు . . తొందరపడితే ఎలాగ? నేను సాయంకాలం మీ ఇంటికి వస్తాను. మీ ఇంటికి ఆనంద పికటన్ దీపావళి సంచిక వచ్చిందా? అందులో ఆర్.కే.పి గారు ఒక కథ రాసారు. అది నీపింకా చదవలేదంటే వెంటనే చదువు . . ఆర్.కే.పి గారిని ఒక సారి కలుసుకోవాలి, మీ ఇంటికి వచ్చారటగా?"

"ఎప్పుడైనా వస్తారు . . ." అని చెప్పి మంజు దీపావళి సంచిక పేజీలు తిరగేస్తుంది కాబోలు.

** ** **

"రండి . . రండి " అని నన్ను, మంజుని, లైబ్రరీ ద్వారం దగ్గర చూసినవెంటనే ఆర్.కే.పి గారు లోపలికి ఆహ్వానించారు.

" ఈ పెద్ద మెయిన్ రోడ్డులో ఆర్.కే.పి లైబ్రరీ అంటే చాలా మంచి పేరు. ఎటువంటి ఖ్యాతి అంటే ఒక బస్సు స్టాపు కూడా ఉంది. 'R.K.V. Library!" అని కండక్టరు కూడా అరుస్తాడు," అని

చెప్పి అతను నవ్వారు. 'నిరుద్యోగం వలన నాకేం దెబ్బ తగలలేదు, బాగానే ఉన్నాను,' అని ఆ నవ్వుకి అర్ధం.

## 16

బాగానే ఉంది ఈ లైబ్రరీ. . ఒక పెద్ద హాలు . క్లాసు రూంలాగ చాలా మేజాలూ కుర్చీలు ఉన్నాయి. మధ్య ఒక పెద్ద మేజా మీద దిన, వార, మాస, పత్రికలు ఇంగ్లీషు, తమిళ బాషలలో ఉన్నాయి. మేజాల చుట్టూ ఉన్న కుర్చీలలో కూర్చొని ఎవరెవరో చదువుతున్నారు. హాలు చుట్టూ ఉన్న బీరువాలలో పుస్తకాలు ఉన్నాయి; రచయితల పేర్లు వరుసగా వారి చరిత్ర, తక్కిన పివరాలు అన్నీ రాసి పెట్టారు. సాహిత్య పిమర్శనం చేసేవారికి చాలా ఉపయోగంగా ఉంటుంది. ఇంగ్లీషు, తమిళం, ఇంకా అన్య బాషలకి వేరే ఒక పిభాగం ఉంది. 'పాతకాలపు తమిళ గ్రంధాలు ' అని కూడా ఒక పెద్ద పిభాగం ఉంది. ఆర్.కే.పి. గారికి లైబ్రరీయన్ గా చాలా అనుభవం ఉంది కదా?

ఆర్.కే.పి అనే బోర్డుతో ఒక ప్రత్యేక గది ఉంది. అందులో శారదా దేపిగారి పటం మాత్రం ఉంది. మమ్మల్ని కూర్చోమని చెప్పిన తరువాత ఎదుట నిలబడి ఆర్.కే.పి మేజా మీద బెల్ కొట్టారు.. వెంటనే ఒక అబ్బాయి రూపంలో ఒక ముప్పై ఏళ్ళ మనిషి వచ్చి నిలబడ్డాడు. " వీడు నా assistant. . . చెప్పరా వీళ్ళకి నీ పేరు . ." అని అతన్ని పరిహాసం చేసారు. " అబ్బాయికి ఆడవాళ్ళంటే చాలా సిగ్గు . . రామభద్రా, వెళ్ళరా, వెళ్ళి ఆ గనేష్ అయ్యరు దుకాణంలో కాఫీ తీసుకురా . ." అని వాడిని పంపేసి, మా పక్కన తిరిగి, " ఎలా ఉంది లైబ్రరీ? " అని అడిగారు.

"సభ్యులకి చందా ఐదు రూపాయలు మాత్రమే; మరి, పేదవాళ్ళుకూడా చదవాలి కదా? అందరికీ రాయడం, చదవడం

తెలుసు . . ఈ నాడు తమిళ బాషలో పత్రికల సంఖ్య పట్టలేనంతగా పెరిగిపోయింది. ఇవన్నీ కొని చదవాలంటే వీలవుతుందా? అందుకోసమే ఈ సర్వీసు . . మొత్తం నూరు మెంబర్సు ఉన్నారు. నెలకి ఐదు వందల రూపాయలు వసూలు అవుతుంది. . . ఈ జాగాగి అద్దె రెండు వందలు . . అదేమో ఎక్కువ అనుకోకండి . . ఈ ఇంటి యజమానుడు నాయక్కరు చాలా పెద్ద మనిషి అతనికి అక్షర జ్ఞానం లేదు కాని అతను ఒక పెద్ద సాహిత్య పిపాసి . . .మీకు ఆశ్చర్యంగా ఉందా? సాహిత్య అభిమానంకి అదేం ముఖ్యమా? నేను పెద్ద రచయిత అని అతను నమ్ముతున్నారు . నా కథలగురించి అడుగుతారు . .' ఇప్పుడేం కథలు రాస్తున్నారు?" అని అడుగుతూ నా పక్కన కూర్చున్నారంటే అతను నాకు వంద కథలు చెప్పేస్తారు . . అలాంటి మనుషులని మీరు ఎక్కడైనా చూసి ఉన్నారా? అలాంటివారు చాలా మంది ఈ సమాజంలో ఉన్నారు. పామరులకు . . . సరే, మీరు ఎందుకు వచ్చేరో? నేను ఏదో డబ్బా వాగుతున్నాను . . కాఫీ తాగండి . . రామభద్రా, బయట కారులో వీళ్ళ డ్రైవరు ఉన్నారు, అతన్నికూడా కాఫీ తాగమని చెప్పు . . "

" 'లక్షాధిపతులు' కథ చదివాను . . చాలా బాగుంది అని పొగడడం అందుకోసం మాత్రం కాదు . .వీళ్ళ నాన్నగారి గురించి ఇంత బాగా రాసినందువల్ల . ."

"కొంప మునిగిందిరా!" అని నెత్తిమీద కొట్టుకుంటూ ఆర్.కే.పి మమ్మల్ని చూసి నవ్వుతున్నారు. "ఇక కథలు రాయడం మానేద్దామా అనికూడా ఆలోచిస్తున్నాను . . చూడండి, ఇదొక పెద్ద గొడవగా తయారైంది - నా కథల్లో వచ్చే పాత్రలు ఎవరని అనుక్కుంటూ . . అన్నీ పోచుకోలు కబుర్లు . . కథ అంటే కథ మాత్రమే . . వాళ్ళని నిజ జీవితంలో వెతక్కండి . . వెతికి వాళ్ళని నిజ జీవితంలో సరిదిద్దుదామని అనుకోకండి. అలాంటి మనుషులు ఉన్నారని తెలుసుకోండి . ." అని కన్ను కొట్టారు.

ఇతనికి తప్పకుండా మిస్టర్ ప్రభు ఎక్కడ ఉన్నారో తెలుసు అని నేను నిశ్చయం చేసుకున్నాను. పాపం, మంజు మాత్రం అతని మాటలు విని మోసం పోయి దీనంగా నన్ను చూస్తోంది.

" Wait! అని నేను ఆమెకు రహస్యంగా సైగ చేసాను.

" ఇప్పుడు మీరిద్దరూ ఎందుకు వచ్చేరో నాకు అర్ధమయింది. నాకూ సంకటమే . . నేను అతనికి మాట ఇచ్చేను, అతను ఎక్కడున్నదీ ఎవరికీ చెప్పను అని . . నేను ప్రమాణం చేసిన తరవాతే అతను నన్ను వదిలారు . . సరే, చెప్పకూడదు, కథ రాయకూడదా అని రాసేసాను . ఇక అతన్ని మీరు కనుక్కోవలసిందే . ." అని రెండు చేతులూ చాపి నవ్వుతున్నారు ఆర్.కే.పి.

నాకు బోధపడింది. ఉత్తినే మంజుని ఉడికించడానికి ఆర్.కే.పి పెద్ద సుస్పెంసులో పెడుతున్నారని. ఇతను ప్రభుని చూసి ఉన్నారు, అతనితో మాట్లాడి ఉన్నారు. తన గురించి ఏమీ చెప్పకూడదని ప్రభు షరతు పెట్టి ఉండాలి. ఏదైనా సరే దాని గురించి మాట్లాడడంకంటే రాయడమే ఉచితం అని ఆర్.కే.పి. తలిచి ఉండాలి. ఇవన్నీ ప్రభుకి తెలుసా?

"సరే, ఈ కథని మిస్టర్ ప్రభు చదివి ఉంటారా? మీరు అతన్ని ఆధారంగా పెట్టుకొని కథ రాసేరని అతనికి తెలుసా?"

"అదేమీ నాకు తెలియదు. నా కథలు ఎవరు చదువుతారు, ఎవరు చదవరు; ఎవరికి అవి నచ్చుతాయి, ఎవరికి అవి నచ్చవు; ఎవరికి బోధపడుతాయి, ఎవరికి బోధపడవు; వీటిగురించి నాకేం విచారం లేదు. చివరకి అందరూ చదువుతారు . . మిస్టర్

ప్రభుకి తమిళం చదవడం రాదనే సంగతి మీకు తెలియదు కాబోలు . ." అని చెప్పి ఆర్.కే.పి మంజు ముఖం చూసారు.

" సార్, నాన్నగారు ఎక్కడ ఉన్నారు? ఈ ఊరులోనే ఉన్నారా? అది మాత్రం చెప్పండి సార్ . ." అని మంజు అతన్ని బతిమాలుతోంది.

"మీరు నన్ను అడగడం చూస్తే ఒక మంత్రగాడు దగ్గర జ్యోశ్యం అడుగుతున్నట్లుంది. నేనూ అలాగే మీకు చెప్తాను, వినండి . . ఇక్కడనుంచి పశ్చిమ దిక్కులో రెండు వందల మైళ్ళు ప్రయాణం చేస్తే బంగారు భూమి అనే గ్రామం కనిపిస్తుంది. అక్కడ భూగర్భంలో ఒక బంగారు గని ఉందట. కాని ఆ గ్రామంలో ఉన్న వాళ్ళందరూ పరమ దరిద్రంలో జీవిస్తున్నారు. ఒడలు ఒంచి, గనులు తొలిచి బ్రతికే ఆ ప్రజలు భూమి మీద దరిద్ర దేవతకు బలి అవుతున్నారు . . ఇందులో విశేషం ఏమిటంటే వాళ్ళందరూ మనవాళ్ళే, అంటే మన తమిళులే! ఏ ఊరైనా సరే అక్కడ కూలిలుగా పోయి నిలబడేవారు మన వాళ్ళే! తమిళ దేశం వదలి తమిళ భాష మాట్లాడని ప్రాంతంలో ఉండేవారికే ఈ తమిళ బాషమీద అపార భక్తి, ప్రేమ వచ్చేసాయి. ఆ భక్తివలనే వాళ్ళు ఒక తమిళ సంఘం నడుపుతున్నారు. ఆ సంఘం వార్షిక ఉత్సవంలో ప్రసంగించడానికి నేను వెళ్ళాను . . .

ఉత్సవం ముగించిన తరువాత బయటకు వచ్చినప్పుడే మీ నాన్నగారిని చూసేను. ఒక పాత కారులో ఒక పిల్లవాడికి ఆటలు చూపిస్తూ ఆయన కనిపించారు. మొదట గుర్తు తెలియక ఊరుకున్నాను. ఏమిటో ప్రభులాగ ఉన్నారే అని అనిపించింది. నేను మాట్లాడకపోతే అతను ఏమీ తెలియనట్టు ఊరుకొని ఉండేవారు; కాని నేను పోల్చుకొన్న వెంటనే అతను నన్ను తన ఇంటికి తీసుకొని వెళ్ళారు. మీరేమైనా చెప్పండి . . అతను ఒక పెద్ద మనిషి. కొందరు ఆర్థిక స్థితి, వాళ్ళు జీవించే జాగాలు

శిథిలమైపోయినా తమ గొప్పతనం కోల్పోరు అన్న సంగతి ఆ రోజు నాకు ఋజువయింది . .

'ఓ, మిస్టర్ ప్రభు . . మీ జీవితం ఈ సమకాల జనులకి ఒక మంచి పాఠం' అని నేను అనగానే అతను నాకు చెప్పారు: ' సొంత అనుభవాలనుంచి పాఠాలు నేర్చుకొనే ఘట్టాన్ని నేను దాటేసాను. ఉన్నదేదో దాన్ని అంగీకరించి నేను కాలం గడుపుతున్నాను. ఈ నా జీవితాన్ని ఎవరైనా వచ్చి చెడగొట్టేలాగ మీరేం చెయ్యకండి . .' అని నన్ను కోరుకొన్నారు.

ఆ రాత్రి అతని బంగళాలో ఒక గెస్టుగా గడిపాను. ఆ గుడిసెని అతను బంగళా అని పిలుస్తున్నారు. ఒక మెకానిక్ షాపు నడుపుతున్నారు. ఊరుకి బయట హైవేస్ రోడ్డు పక్కన అతని ఇల్లూ, షెడ్డూ ఉన్నాయి. ఇద్దరో ముగ్గరో అతని దగ్గర పని చేస్తున్నారు . . అతను మంచి మెకానిక్ అని అంటున్నారు. ఒక పిల్లవాడిని పెంచుతున్నారు . . మనిషికి జీవితంలో ఒక నమ్మకం, పట్టుదల కావాలి కదా? అందుకే ఆ పిల్లవాడు! వాడికి నాలుగేళ్ళు నిండాయి . . ప్రభు నిమ్మళంగా ఒక కొత్త జీవితం నడుపుతున్నారు . .అతను ఒక పెద్ద . . నేనేం చెప్పను అనుభవశాలి . ." అని ఆర్.కే.పి. తన తండ్రిని పొగడుతూంటే అది విని మంజుకి కలవరంతోపాటు కళ్ళంట నీళ్ళు పొంగుతున్నాయి.

"మిస్టర్ ఆర్.కే.పి., " అని నేను వాళ్ల సంబాషణ అడ్డగించాను. "మీరు ప్రభుని చూసినదీ, అతన్ని మెచ్చుకొన్నదీ అంతా మీ కథలో బాగా వర్ణించేరు. ఇప్పుడు సంగతి ఏమిటంటే మంజుకి పెళ్ళి నిశ్చయమయింది . . "

"బలే, బలే . . మంచిది, అది చెప్పరేం మీరు? Congratulations! వరుడు ఎవరో?" అని మంజుని అడిగారు.

"నేను చెప్పేది వినండి . మంజు మామయ్య కొడుకు వరుడు .. అమెరికానుంచి వస్తున్నారట ..మీకు తెలుసుకదా .. పద్మ ఏదైనా ఎంత పట్టుదలతో చేస్తారని? మంజుకి ఈ పెళ్ళంటే ఇష్టం లేకపోలేదు .. కాని వాళ్ళ నాన్నగారు రాకుండా ఈ పెళ్ళి జరగకూడదని ఆమె మొండిగా ఉంది. మొండితనంలో ఆమె తల్లికి సాటే . . ఇప్పుడు ఈ పెళ్ళి జరగడం మీ చేతుల్లో ఉంది . ఐతే ఇప్పుడు ప్రభు జీవిస్తున్న పైఖరిని వీళ్ళెవరూ disturb చెయ్యరు .. మీరు తప్పకుండా సహాయం చేస్తారని నాకు తెలుసు. . ." అన్ని సంగతులూ పూర్తిగా ఆర్.కే.పికి ఒక మూడో మనిషిలాగ చెప్పినాకూడా మిస్టర్ ప్రభుని చూడాలని నా మనసు తొందర పడుతోంది.

అతను ఆ రోజుల్లో చెప్పేవారుకదా? 'ఎక్కడైనా ఎవరికీ తెలియని ఊరుకి పెళ్ళి అక్కడ కష్టపడి ప్రతి దినం నా చేతులతో డబ్బు సంపాదించి భోంచెయ్యాలి ..' అని.

ఒక scotch bottle పక్కన పెట్టుకొని ఆ రోజుల్లో అతను మాట్లాడిన వేదాంతం జ్ఞాపకం వచ్చింది.

"సరే . . మంజు పెళ్ళి జరగాలి కదా? ఆ శుభ వార్త చెప్తే అతనుకూడా సంతోషపడతారు. . . . చెప్పండి . . ఎప్పుడైనా మనం బయలుదేరవచ్చు . ." అన్నారు ఆర్.కే.పి.

"రేపు ఏ వారం? శుక్రవారమా? శుక్రవారం మా లైబ్రరీ పని చెయ్యదు . . మీరు పెళ్ళాలంటే ఎప్పుడైనా పెళ్ళవచ్చు . . నేనూ రావాలా? మీకు రేపు వీలవుతుందా? బస్సులోకూడా పెళ్లవచ్చు, Express బస్సు కూడా ఉంది . ."

"మీరు కూడా మాతో రావాలి సార్ . . బస్సులో వద్దు, కారులో వెళ్దాం . రేపు పొద్దునే వచ్చి మిమ్మల్ని మేం pick up చేస్తాం . ." అని మంజు ఉత్సాహంతో చెప్పింది.

" Thank you very much . . very much, " అని మంజు అతని చెయి పట్టుకొని ఊపింది. నేను నా మనసులో పొంగే వ్యాకులతని అణచుకుంటూ వీళ్ళతో వెళ్ళడం గురించి ఆలోచిస్తున్నాను.

## 17

పద్మ మాతో రానని చెప్పేసింది. కాని ఎలాగైనా ప్రభుని మాతో తప్పకుండా తీసుకురావాలి అని రహస్యంగా నా చెవిలో చెప్పి పంపించింది.

"మరి నాకేం గొడవ వద్దు; మనం వెళ్ళే సమయంలో అతను ఏ మూడ్లో ఉంటారో ఎవరికి తెలుసు? అతను చాలా కోపిష్టి అని అక్కడ ఉన్నవాళ్ళు చెప్పడం నేను విన్నాను. ఇప్పుడు అతన్ని గడ్డాలూ, మీసాలతో చూస్తే మీరూ భయపడి పోతారు! నేను అతని జాగా చూపి కారులో ఉంటాను. అతను పిలుస్తేనే వస్తాను . ." అని ప్రభు గురించి కొత్త కబుర్లు చెప్పుకుంటూ ఆర్.కే.పి. మాతో ప్రయాణం చేసారు.

నేనూ, మంజు వెనకటి సీటులో ఉన్నాం. ఆర్.కే.పి. డ్రైవరు పక్క సీటులో కూర్చొని, " ఈ మెయిన్ రోడ్డులో తిరగాలి; మళ్ళీ ఇంకొక right turn; ఆ మైదానం చుట్టూ తిరగాలి . . చూడండి, అక్కడ కనబడుతోంది, అదే ప్రభు బంగళా," అని చెప్పిన స్థలం మేం కారునించి మెడ సారించి చూసాం. ఒకటే ధూళి మయం . . పొద్దున్నే బయలుదేరాం, ఇక్కడ వచ్చేసరికి ఎనిమిది ఐపోయింది. ఎండ లేదుగాని, బాగా చలేస్తుంది.

కారు వచ్చి ఆగినవెంటనే ఎవరో హైవే ప్రయాణికులు కారు రిపేరు కోసం వచ్చారని అనుకున్నారు కాబోలు; లోపలనుంచి ప్రభు మాటలు పినిపించాయి:

"Good morning, మీరు కొంచం wait చెయ్యాలి . . My son is getting ready . . Quick . . quick . . No, no, you finish first, they will wait . ". అని పిల్లవాడికి breakfast ఇస్తున్నారు. ఒక చిన్న కప్ లోనుంచి గంజీయో లేక సూపో చంచాలో తీసి పిల్లవాడి నోటికి అందిస్తున్నారు. కారులోనుంచి చూస్తే అతని వీపు, పసివాడి ముఖం బాగా కనిపించాయి. మధ్య రిపేరు కోసం ఆపిన ఒక కారు మాకు అడ్డంగా ఉంది. పిల్లవాడి నోరు తుడిచి, ఆ పచ్చ కలరులో అంటుకున్నదేమో తుడిచి, తల దువ్వి, షూస్ తొడిగి, పసివాడిని ఎత్తుకొని ప్రభు బయటకు వచ్చారు.

ఏదో కాన్వెంటు పేరు రాసిన ఒక మిని బస్సు కరెక్టుగా వచ్చి ఆ షెడ్డు ముందు నిలబడింది. పసివాడికి ఒక ముద్దు ఇచ్చి బస్సులో ఉన్న తక్కిన పిల్లలతో వాడినికూడా ఎక్కించారు. పిల్లవాడు Ta Ta, Daddy అని ముద్దుగా అంటున్నాడు. ఇతనుకూడా చేతులు పైకెత్తి పిల్లలందరికీ ఆశీస్సులు చెప్పి తిరిగి మమ్మల్ని చూసారు.

" నాన్నగారూ . . ." అని పిలుస్తూ కారులోనుంచి దిగి మంజు పరుగెడుతోంది.

" మ . . మ . . మంజు . . " అంటూ ఇతను కూడా ఆమె చెయి పట్టుకొని ఒక నిమిషం భ్రమించిపోయినట్లు గట్టిగా నవ్వుతున్నారు. మంజు ఏడుస్తోంది. ప్రభు ఆమెను ఓదార్చి లోపలికి రమ్మని చెప్పి నన్నుకూడా చూసారు. " హలో గంగా . . What a surprise!

Good morning, Mister R.K.V! " - మమ్మల్ని ఎంత సంతోషంగా ఆహ్వానిస్తున్నారు!

'మరి మీరేమో చెప్పారుగా ఆర్.కే.పి. . . ' అని అనుకుంటూ అతన్ని చూసాను.

"మంజుకి పెళ్ళి నిశ్చయమయింది . . మీరు రాకుండా ఎలాగ? మీ అమ్మాయి నాన్నగారు ఇప్పుడు వస్తేనే పెళ్ళి ఏర్పాట్లు చెయ్యవచ్చు అని అంటూంటే నేనేం చెయ్యను చెప్పండి? ఈ శుభవార్తతో మిమ్మల్ని చూస్తే మీకు ఇచ్చిన మాటకి పోసి రాదని వీళ్ళందరినీ నాతో తీసుకొని వచ్చేసాను . . హి . . హి . . " అని ఆర్.కే.పి. అనావశ్యంగా అతనికి సమాధానం చెప్పుతున్నారు.

" ఓ . . మిమ్మల్ని చూసి నాకు ఎంత సంతోషంగా ఉందో తెలుసా? రండి . . రండి . . . come in, Ganga" అని మమ్మల్ని ప్రభు ఇంటిలోకి పిలిచారు.

ఇతని గతకాల జీవితం, ఇప్పుడు ఇతను ఉంటున్న ఆశ్రమం వంటి ఇల్లు చూస్తే నాకు ఆశ్చర్యంగా ఉంది. ఒంటరిగా తన భవిష్యత్తులో నమ్మకంతో ఒక పిల్లవాడితోసహా ప్రభు ఎంత బాగా జీవితాన్ని పునరుద్ధారణ చేసుకున్నారు! 'This is my world!' అని తన ప్రపంచాన్ని మాకు చూపిస్తున్నారు అతను . . . .

" Good. . good . . మీ life నాకు బాగా నచ్చింది . . " అని అంటూ నేను ఆ ఇల్లంతా తిరిగి చూసాను. ఇంటి వెనుక చాలా కోడి పుంజులు మేస్తున్నాయి. ఒక పెద్ద పంజరం కూడా ఉంది. ఇతను వాటిని పెంచుతున్నారట . .

"నాన్నగారూ, ఇదేం కొత్త హాబీయా? " అని మంజు అడిగింది.

"హాబీ మాత్రం కాదమ్మా, మంచి income కూడా . . గవర్నమెంటులో ఏదో aid ఇస్తున్నారు . . What do you call that? మొత్తానికి డబ్బు వస్తోంది . . దీనిపేరు Road Island, " అని ఒక కోడి పుంజుని దూకి పట్టుకొని పక్కనే పెట్టుకున్నారు. తరువాత దాని పూర్వ చరిత్ర, అది ఎన్ని గుడ్లు పెట్టింది, దాని బిడ్డలు ఎక్కడ ఉన్నాయి అనే వివరాలు ఉత్సాహంతో చెప్తున్నారు. నేను అతని ముఖం చూస్తూ నాలో ఏదో తలపులో అతని మాటలు వింటున్నాను. ఆర్.కే.వి. కథలు రాయడానికి ఆలోచనలు కూడతీసినట్టు " ఈ కోడి ఏ జాతి?" అని తెల్లగా ఉన్న ఒక పుంజుని చూపి అడిగారు. మెడనిండా ఒక చామంతిపూల దండ వేసుకొని మల్ల యుద్ధానికి సిద్ధమైన వస్తాదు లాగ ఆ పుంజు నన్ను చూసి తన ఎఱ్ఱ శిఖాన్ని బాగా ఊపగానే నేను భయపడి వెనక్కి కాలు తీసాను. నా భయాన్ని చూసి ప్రభు నవ్వారు.

" దీని పేరు White Leghorn," అని అంటూ దాని గురించి ఆర్.కే.వి. కి వివరాలు చెప్తున్నారు.

"Come in," అని మమ్మల్ని భోజనానికి ఇంటిలోకి రమ్మన్నారు. అక్కడ డైనింగ్ రూములో మేజామీద భోజనం రెడిగా ఉంది. ఇతని మెకానిక్ షాపు కూడా పని ఆరంభించింది. ఇతని దగ్గర పని చేసే వాళ్ళలో కొందరు ఇప్పుడు వచ్చి పని ఆరంభించారు. ఇతను మాతో మాట్లాడడం ఆపి " ఇప్పుడే వస్తా . ." అని చెప్పి వాళ్ళకి ఏవో సలహాలు ఇచ్చి తిరిగి మా దగ్గరకి వచ్చారు. వంటకి ఒక బట్లరు ఉన్నాడు. మేం వచ్చినప్పుడు వాడే breakfast తయారు చేసాడు కాబోలు. మేం మళ్ళీ ఇంట్లోకి రాగానే వాడిని ప్రభు మాకు పరిచయం చేసారు. " ఏ మల్లయ్యా . ."

"వీడు మూగ. అందువలనే నాకు సౌఖ్యంగా ఉంది . ." అని చెప్పి నవ్వుతున్నారు. వాడికి ఏదో సైగ చేసి బయటకి పంపించారు.

"ఇవాళ వాడికి వంట గదిలో పని చెయ్యవద్దని సెలవు ఇచ్చేసాను. వీడు ఒక సుద్ద మొద్దు. అతిథులు వచ్చేరని స్పెషల్గా బీఫ్, మటన్ కొని తెస్తాడు . ." అని చెప్పి నవ్వారు.

" నాన్నగారూ, మీరు బీఫ్ కూడా తింటారా . ." అని మంజు జుగుప్సతో అడిగింది. మంజు మటన్, చికన్, చేపలు తింటుందట, బీఫ్, పోర్క్ మాత్రం తినదట. మాంసాహారం అంటే ఇవన్నీ ఒకటే కదా అని నాకు అనిపించింది. వీట్లో ఏం భేదాలు అని నేను ఆశ్చర్య పడుతున్నాను. "అమాయకత్వం అని వస్తే అన్నీ కొత్తగానే కనిపిస్తాయి," అని ఆర్.కే. పి. గారు అన్నారు.

మేజా చుట్టు కూర్చొని భోజనం చేస్తున్నప్పుడే మంజు పెళ్ళి మా సంభాషణలో వచ్చింది.

"మంజు!" అని ప్రభు ఆమెని కొత్తగా ఒకసారి పిలిచి తండ్రి అనే వాత్సల్యంతో నవ్వారు: " Who is that lucky boy? నువ్వే సెలెక్ట్ చేసేవా, లేకపోతే మీ అమ్మా?" మంజు నవ్వుతూ చెప్పింది: " అంతా అమ్మ డిసైడ్ చేసిన అబ్బాయే! మన భాస్కరే! రేపు స్టేట్స్ నుంచి వస్తున్నారు . . మేం ఇక్కడ వచ్చేసాం . . మీరు లేకుండా నాకెందుకు పెళ్ళి?" మంజు ప్రభుని తనతో ఊరుకి రావడానికి ప్రయత్నం చేస్తోంది. కాని అతను తను ఎప్పుడో చూసిన యువకుని తలచుకొని అతని ముఖం జ్ఞాపకం రాకపోవడంతో బాధ పడుతున్నారు.

గభాలున బలంగా ప్రభు నవ్వడంతో నేను అదిరి పోయాను.

"Manju, life is beautiful . . Your literature, epic, drama, cinema are nothing compared with life . . Yes, I say this life . . " అని చెప్పి మేజా మీద గట్టిగా బాదారు.

ఇప్పుడు అతని కంఠం అతని దేహం లాగే బరువుగా మారి పోయింది.

" Now, I am a worker! చెమట ఓడ్చి జీపిస్తున్నాను . ." అని అంటూ వొంగి తన అరచేయిని చూసుకున్నారు.

"Manju, My baby!" అతని కళ్ళు చెమ్మగిల్లాయి. "నేను మిమ్మల్ని, అందరినీ మరిచిపోయాను. Yes, I am no more your father! He is dead . . Now I am living another life! ఇంగ్లీషులో దానికి ఒక పేరుంది: Resurrection . ."

" Yes, Resurrection; Tolstoy నవల బాగుంటుంది. ." అని నేను మనసులో అనుకున్నాను. తండ్రీ కూతురూ అనురాగంతో మాట్లాడుకోడం చూసి ఆర్.కే.పి. బుగ్గ మీద చెయ్యి వేసుకొని ప్రేమతో వాళ్ళని గమనిస్తున్నారు.

"May I have a drink?" అని అడుగుతూ, లేచి, ఒక బాటిల్ని తీసుకొని వచ్చారు ప్రభు: " Ganga, say when?" అయ్యయ్యో , నాకు కూడానా? " No, thanks, అన్నాను నేను.

"నేను ఉన్నానని మొహమాటమా మీకు? పరవాలేదు, I don't mind your drinking . ." అని నన్నే చూసి పలుకుతున్నారు ఆర్.కే.పి. ఇక 'నాకు వద్దు ' అని నేను చెప్తే అది ఒక అబద్ధం, సాహసం. అవన్నీ నాకు అలవాటు లేదు.

"Thank you, cheers for a happy married life to Manju . . " అని నేనూ ప్రభులాగే గ్లాసులని టింగ్ చేసి . . My goodness! ఎలాగ మింగడం దీన్ని? ఎందుకు నాకు ఇంత aversion? నేను sip చేస్తేనే అతను తాగుతారు కాబోలు . . గ్లాసులోకి తొంగి చూసి నన్నుకూడా గమనిస్తున్నారు ప్రభు.

"Gulp baby, gulp it." అని మనసులో చెప్పుకుంటూ నేను కూడా . . .

" ఆ తరువాత జరిగినదంతా నేను ఇతనిదగ్గర చెప్పేసాను . . మంజు, నిజం చెప్పాలంటే నా వలన అందరికీ అవమానం, ఒక భారం అని అయినతరువాత ఇక ఎందుకు ఈ బ్రతుకు అని, I wanted to finish my life. కాని మన కథ మన ఇష్టానికి పూర్తి ఐపోతుందా ఏమిటి? అప్పుడే ఇంకొక కథ ఆరంభమవుతుంది . . . మీరు అందరూ వస్తారు అని తెలిసింటే బాబ్జీని స్కూలుకి పంపించకుండా ఇంట్లోనే ఉండమని చెప్పి ఉంటాను . . . ఏ కన్నయ్యా? " అని పక్కనే ఉన్న ఒక నౌకరుని పిలిచారు. త్వరగా సాయంకాలానికి ముందుగా వెళ్ళి ఆ పిల్లవాడిని స్కూలునుంచి తీసుకురమ్మని చెప్పారు. "That boy is my world! Manju . . నేను అంటున్నానని నువ్వు ఏమైనా అనుకొని బాధ పడకు . . నాకు మిమ్మల్ని చూస్తే ఎవరో అన్యులను చూస్తున్నట్లు ఉంది . . నాకు ఇంత వయసులో ఒక అమ్మాయి ఉందని నేను నమ్మలేకున్నాను . . ఎందుకో తెలుసా? మీరు వేరే క్లాసు, నేను వేరే క్లాసు . . నేను ఇక్కడ ఉండే కూలీలతో పెరిగిపోయాను . . And I have a son! ఇందులో జోక్ ఏమిటంటే son ఉన్నాడుకాని no wife! అది తలుచుకుంటే మనసుకి చాలా హాయిగా ఉంది . . . గంగా, నీకు జ్ఞాపకం ఉందా మా నాన్నగారి పీలునామా? Do you remember that? "

" Yes, I remember . . అని అన్నాను.

" ఆ పీలునామాలో మా నాన్న నాగురించి ఇలాగ . . ." అతని మాటలు నాకు ఇప్పుడు గుర్తుకొచ్చాయి.

## 18

సాయంకాలం నాలుగు గంటలకి ఒక కాన్ వెంటు మిని బస్సు వచ్చి ఆగింది. ఉదయం ఎంత బాగా ఆ పిల్లవాడికి డ్రెస్ చేసి పంపించారు ఇతను! ఇప్పుడేమో ఆ తెల్ల చొక్కాయి బాగా మురికిపట్టిపోయింది; భుజం మీద ఒక సంచి వేలాడుతోంది. చేతిలో చెప్పులూ, చిందరవందరగా జుత్తూ - వీటితో 'Daddy' అంటు పిల్లవాడు పరుగెత్తుకొని వచ్చాడు.

"Come on my boy!" అని ప్రభు రెండు చేతులతో పిల్లవాడిని తీసుకొని వచ్చారు. "ఇది Auntie, ఇది అక్క, ఇది Uncle," అని మమ్మల్ని పరిచయం చేసారు. పిల్లవాడు చాల ముద్దుగా ఉన్నాడు. " I am Subhash Babu . ." అని తన పేరు చెప్పి ఒక్కొక్కరితో చెయ్యి ఊప్పాడు.

" పిల్లవాడి పేరు - సుభాష్ బాబు - విన్నారా? ఇతను మనల్ని మరిచి పోయారట! " అని మంజు తండ్రిని పరిహాసం చేసింది.

" అవును మంజు . . మరి మరిచిపోయానంటే ఏమిటి అనుకున్నావ్? మీ పేరులుకూడా జ్ఞాపకం రావు అని అనుకున్నావా? నాకేం మీ మీద కోపమా? మీ అందరినీ బంధువులుగా, కలుసుకొని జీవించలేను అని అంటున్నాను. సరే, బాబు, సురేష్, అందరూ ఎలాగ ఉన్నారు?" అని తన పిల్లలగురించి అడిగారు ప్రభు.

"పెద్దవాడు మీ లాగే ఐపోయాడు, నాన్నగారూ . . మీరు లేకపోవడం గుర్తుకి రానట్టు . . " అని ఆమె అనడంతో ఆమె ఎందుకు అలాగ అంటున్నాదని అర్థం చేసుకొని ప్రభు అడిగారు:

"What do you mean? వాడు తాగడం గురించి చెప్తున్నావా? అదేం పెద్ద సంగతి కాదు . . వాడు చదువు ముగించేడా?"

మంజు పెదవులు బిగించి లేదు అని జవాబు చెప్పింది.

"ఎంతవరకు చదివాడు?"

"వాడు కాలేజికి వెళ్ళడం మానేసాడని వాడిని వాళ్ళు డిస్మిస్ చేసిన ఒక సంవత్సరం తరువాతే అమ్మకి తెలిసింది."

ప్రభు ఒక పెద్ద నిట్టూర్పు వదిలారు. "పాపం, పద్మ . . దానికి జీవితంలో ఒక్కొక్క సారి, ఒక్కొక్కరి మూలంగా ఒక కష్టం! సరే, చిన్నవాడు ఎలాగ ఉన్నాడు?"

"వాడు B.A. తో చదువు ఆపేసాడు. వాడే, నాన్నగారూ, చాలా బాధ్యతతో అన్నీ చూసుకుంటున్నాడు. అమ్మకి వాడే చాలా సాయం. అమ్మకూడా ఇప్పుడు బాగా మారిపోయింది, మునపటి లాగ కాదు; మీ గురించికూడా మాట్లాడుతోంది . . అమ్మకి మీ మీద చాలా నమ్మకం, విశ్వాసం ఉంది . ." అని మంజు చెప్తూంటే ప్రభు ఆమెను ఆపారు.

"మనుషులు మారకుండా జీవితం గడపలేరు, మంజు . . మారి తీరాలి . . మారాలని ఇష్టపడుతున్నామా లేదా అని నాకు తెలియదు, కాని మారక తప్పదు . . That is natural . . నేనే బాగా మారిపోయాను . మీరందరూ సంతోషంగా ఉన్నారని తెలిసి నాకు చాలా సంతోషంగా ఉంది . . Thanks, Manju, అమ్మకి నాగురించి తెలుసు . . Anyway, she is a good mother. ఒక మంచి తల్లి కావాలంటే కొందరు చెడ్డ భార్యలుగా ఐపోవాలా? పద్మ ఒకప్పుడు నిత్యమూ తగువులాడుతుండేది . .

దానికి కూడా అదే కారణమా? అన్నిటికీ నేనే కారణం . . దాని తరువాత ఆ వీలునామా కారణం . . Can a father write such a will?" అని తటాలున ఉచ్ఛస్థాయిలో ఈ ప్రపంచాన్ని అడుగుతున్నట్లు ప్రభు తన వేలు చాటిస్తూ అన్నారు:

" 'నా ఏక పుత్రుడు ప్రభాకర్ ఎందుకూ పనికిరానివాడు. దురలవాట్లూ, చెడు సహవాసాలూ, వాడికి ఉన్నాయి. అందువలన నా కోడలు, ప్రబాకరుని భార్య పద్మాశినికి నా పిత్రార్జిత ఆస్తికి వారసురాలుగా నియమిస్తున్నాను; ఈ వీలునామా నేను స్థిరబుద్ధితో రాసాను'" ఇతను తండ్రి రాసిన వీలునామాని బాగా బుక్కుపెట్టినట్టున్నారు.

పక్కనే ఆడుకుంటున్న పిల్లవాడిని తీసుకొని తన ఒడిలో పెట్టుకొని ప్రభు మాట్లాడారు:

"I am also going to write a will . ." అని తల ఎత్తి మంజుని చూసారు. " 'నా దత్త పుత్రుడు బాప్జీ అనే సుభాష్ బాబు దేవుని అనుగ్రహం వలన నాకు దొరికిన ఐశ్వర్యం' . . How is my language? " అని తను ముందే బుక్కుపెట్టిన ఆ తమిళ వాక్యాలని చెప్పి, "ఎలా ఉంది? నేను Tamil నేర్చుకుంటున్నాను . . ఆ నాడు ఇతను నాకు మాతృ బాష తెలియదని పరిహాసం చేసారు . . What a shame! నేను ప్రాథమిక పుస్తకాలు కొనుక్కొని, స్వయంగా ఒక నెలలో తమిళంలో రాయడం నేర్చుకున్నాను . . ఎందుకో తెలుసా? మా నాన్న రాసినట్టు నేను కూడా తమిళంలో వీలునామా రాయలని అనుకుంటున్నాను . . వీలునాకి తమిళంలో పత్రం అని పేరు . . మిస్టర్ ఆర్.కే.పి. గారు, నేను చెప్పేది సరేనా?" అని ప్రభు అడిగారు.

"మీరేమో జీవితాన్ని ఒక సవాలుగా తీసుకొని, ఆ పోరాటంలో, గెలిచిన మనిషి. ఆ నాడు నేను పరిహాసం చేసినది మనసులో పెట్టుకొని మీరు Tamil నేర్చుకుంటారని నేను ఊహించలేదు . ." అని క్షమాపణ కోరుతున్నట్లు ఆర్.కే.పి. ప్రభుని పొగడారు.

"Thank you . . Thank you . . " అని పిల్లవాడి ముఖంలాగ ఆ పొగడ్తలో ప్రభు మొహం ఎఱ్ఱబడింది. " అవును, Life is a challenge! ఆ సవాలుని తీసుకొని . . మరి మీరేమో ఇంకొక మాట చెప్పారుగా . . ఏమిటది? పోరాటం! అంటే struggle, fight, clash! Yes, that's our class character!"

"నాన్నగారూ . . . . నాన్నగారూ . . చెప్పండి మీ పీలునామా గురించి . ." అని మంజు చికాకు పెట్టింది. తండ్రీ కూతురూ ముందులాగే సన్నిహిత బంధువులైపోయారు. ఇన్ని రోజులూ వీరిద్దరూ వేరు వేరు గా ఉన్నట్లు ఏ మాత్రం జాడ కనిపించడం లేదు. నిజమైన ప్రేమ అంటే ఇదేనా?

" ఇదే నీతో పెద్ద గొడవ . . ఏదైనా ఒక మాట చెప్తే నువ్వు వెంటనే పట్టుకుంటావు . . మంజు, నువ్వు కొంచంకూడా మారలేదు . . " అని ముందులాగే ప్రభు ఆమెతో మాట్లాడుతున్నారు.

" ఈ ప్రపంచంలో ఏమైనా మారవచ్చు కాని కన్నవాళ్ళకీ వాళ్ళ పిల్లలకీ ఉన్న బంధాలు అలాగే ఉంటాయి . . " అని అంటున్నారు ఆర్.కే.పి.

" అది కాదు సార్ . . ఆ బంధాలనికూడా ధనం అనే ఒక పెద్ద భూతం నాశనం చేస్తుంది . . Yes, man is a devil! మా నాన్నగారు మంచి మనిషి . . అతని వర్గం డబ్బు కూడబెట్టే వర్గం . . డబ్బు కూడబెట్టలేనివారిని వాళ్ళు కిరాతగులుగా చూస్తారు .

డబ్బు ఒకటే వాళ్ళకి గౌరవం ఇస్తుంది . . ఈ సమాజంలో నీచమైనవారికి కూడా ధనం ఉంటే మర్యాద లభిస్తుంది . . లేకపోతే ఎవరు వీళ్ళకి రావు బహదూరు, సర్ బిరుదులు ఇచ్చి ఉంటారు? నేను వాళ్ళని తప్పు పెట్టలేదు, ఇందులో నిజం ఏమిటని చూడాలని అంటున్నాను. So they think money alone makes many things in the bloody world! డబ్బే ఈ ప్రపంచంలో ప్రధానం అని అందరూ అంటున్నారు . . నా దగ్గర ఏమైనా మంచి గుణం ఉందంటే అది ఇదే . . నేను డబ్బుని ఎప్పుడూ నా కాలి ధూలితో సమానంగా భావిస్తాను. . ఈ సమాజంలో ఉండే వేత్తలూ, పండితులూ, ఎవరైనా సరే, వాళ్ళని ధనం మూలాన రోడ్డులో తిరిగే కుక్కల్ని పట్టుకున్నట్లు స్వాధీనం చేసుకోవచ్చు . . డబ్బు ఉంటే ఎటువంటి మూర్ఖుడైనా పండితులని తన దగ్గరికి లాగి సలాం చేయించుకోగలడు. దానికి కారణం ఏమిటి? డబ్బే . . అందువలనే మా నాన్నగారు అలాంటి పేలునామా రాసారు . . నన్ను చూసారు, నా క్వాలిటీ అంతా డబ్బు దుర్వినియోగం చెయ్యడమే . . ప్రభుని ఎవరు చెడగొట్టారు? Money . . దాన్ని ప్రభు నిర్మూలం చేస్తాడు అని మా నాన్నగారు అనేవారు . . నాకు ప్రభాకర్ అనే పేరుకు బదులు ప్రహ్లాదుడు అని పేరు పెట్టి ఉండాలి అనేవారు . . " అని చెప్పి గట్టిగా నవ్వారు.

నేను వాచీ చూస్తున్నాను . . ఇక బయలుదేరాలి కదా? ఇప్పుడు బయలుదేరుతేనే రాత్రి ఇల్లు చేరవచ్చు . . రేపు ఆఫీసు ఉంది . . ఇతను ఇలాగ మాట్లాడడం వింటూ ఉంటే టైము పోవడం తెలియదు; ఇప్పుడంతా ఇతను బాగానే మాట్లాడుతున్నారు . . ఏ విషయమైనా ధీర్ఘంగా ఆలోచిస్తున్నారు. ఆర్.కే.వి. అన్నట్లు ఇతనికి అనుభవం ఒక అద్భుతమైన జ్ఞానంగా మారి పోయింది.

" చాలా చదువుతున్నారా?" అని నేను కూడా అడిగాను. అతను నవ్వుతూ చెప్పారు: " No, no . . దానికంతా నాకు టైము లేదు.

ఇక్కడ సాయంకాలం చాలా పబ్లిక్ మీటింగులు జరుగుతాయి. పిల్లవాడితో వెళ్ళి అక్కడ వింటే మనకి ప్రపంచం అర్ధమవుతుంది. మంచిదీ, చెడ్డదీ అన్నీ మాట్లాడుకుంటారు. మనకి కావలసింది దొరుకుతుంది. అటువంటి ఒక మీటింగులోనే మన ఆర్.కే.పి. గారిని చూసాను .. సరే మంజు, అమ్మ దగ్గర చెప్పి నీ పెళ్ళికి అన్ని ఏర్పాట్లూ చేయమని చెప్పు . . నేను రెండు రోజుల్లో వస్తాను . . ఇక్కడ పనులు ముగించాలి . . నేను తప్పకుండా వస్తాను. . నా గురించి worry వొద్దు. నా కూతురు పెళ్ళి నేనే వచ్చి జరిపిస్తాను. May God bless you! " అని మంజు బుగ్గని తాకి, నుదుట మీద ఒక ముద్దు పెట్టి, ఆమెను ఆశీర్వదించారు.

బాప్జీ అందరికీ ముద్దుగా టా టా చెప్పాడు.

** ** **

ఇక్కడ ఇంట్లో మళ్ళీ పాలిటిక్స్ ప్రారంభం! శాంతో కానుపు కోసం ఇంటికి వచ్చేసింది; తంజావూరునుండి ఆ ఆంటీ, నాణూ అయ్యరూ వచ్చి ఇంట్లో కూర్చున్నారు. ఈ నాణూ అయ్యరే దీనికంతా మూలకారణం అనుకుంటా. ఎందుకు నాకు ముందే రాయకుండా అతను వచ్చారని నాకు తెలియదు. ఇప్పుడు వాళ్ళు అన్నయ్య గణేశన్ బంధువులు కదా? ' నేనేం కార్యదర్శిగా రాలేదు.' అని చెప్తున్నట్లు ఉంది అతని ప్రవర్తన! సరే, నాదేం పోయింది?

నేను ఆఫీసు వెళ్ళేవరకు అందరూ ఏమీ చెప్పకుండా నోరు మూసుకొని కూర్చుంటారు. నా తల అటు మాయమవగానే వీళ్ళ గొడవ ఆరంభం అవుతుంది అనుకుంటా. ఏమిటి సంగతి? మామయ్య ఉంటే ఈ నాణూ అయ్యర్ని అదుపులో ఉంచేవారు . . ఈ ఆంటీ వలనే ఇతను ఇలా ఐపోయారట . .

"వెంకట్రామయ్యర్ గారి ఆస్తికి ఈ గంగా ఎలాగ వారసురాలయింది? " అని ఇన్ని రోజుల తరువాత నాణూ అయ్యరు నా వెనుకన వాదం చేస్తున్నారట. అమ్మ ఏమీ చెప్పకుండా ఊరుకొందట.

ఇవన్నీ అమ్మ నాతో మేమిద్దరం మాత్రం ఎప్పుడైనా కలుసుకుంటే చెప్పే వార్తలు.

ఎవరికి కావాలి ఈ డబ్బూ, ఆస్తీ! "డబ్బు అంటే నా కాలి ధూలితో సమానం . . " అని ప్రభు ఆ రోజు చెప్పి నవ్వడం జ్ఞాపకం వచ్చింది. అతనిలాగే నేనుకూడా మనసులో అనుకున్నాను.

నేను ప్రభుని కలుసుకోవాలని పదే పదే తలుచుకుంటున్నాను. తలుచుకుంటే? ఇక్కడనుంచి అతను ఉండేది రెండు వందల మైళ్ళ దూరమే కదా? ఒక శనివారమో ఆదివారమో కారు తీసుకొని అతని గుడిసె బంగళాకి వెళ్ళి రావొచ్చు కదా? సరేలే, అతనే మంజు పెళ్ళికి వస్తానని చెప్పారు కదా అని నాకు నేను సమాధానం చెప్పుకున్నాను.

## 19

శాంతాన్ని చూస్తే నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. ఇప్పుడు నాకంటే పెద్ద మనిషిగా మారిపోయింది. ఒక స్త్రీకి జీవితంలో దొరికే పెద్ద స్థానం మాతృత్వమే కదా? దానితోపాటు ఒక ధోరణి కూడా వచ్చేస్తుంది కాబోలు. శాంతా ఎప్పుడూ కొంచం సాధువు. అత్తగారి ఇంటికి వెళ్ళినతరువాత వేరే మనిషిగా మారిపోయింది. నన్ను చూస్తే నవ్వుతూ సిగ్గుతో మొహం వంచుకుంటుంది. నేను ఏమైనా పరిహాసం చేస్తే అలాగే ఆమె మొహం ఎఱ్ఱబడిపోతుంది. ఆమె ఎవరి పక్షమూ కాదు. ఆమెకు ఈ పెద్ద మనుషుల అల్పమైన

సంగతులతో ఏం సంబంధమూ లేదు. దాన్ని చదురంగంలోని బంటు లాగ ఈ నాణు అయ్యరూ, తంజావూరు ఆంటీ వాడుతున్నారు.

నా తరఫున ఆంటీతో అమ్మ మాత్రం వాదాడుతుంది కాబోలు. ఏం వాదాడగలదు? ఆంటీ ఏమైనా కటువుగా మాట్లాడితే వెంటనే అమ్మ బొలబొలమని కాన్నీరు కార్చుతుంది. ఇదెందుకు ఆంటీతో నోరివ్వాలి, చిక్కుకోవాలి?

కింద నాణు అయ్యరు నేలపై కూర్చొని తొడమీద తమలపాకు రుద్దుతూ తుంటరితనంగా మాట్లాడుతున్నారు. పాపం, అన్నయ్య ఇక్కడా అక్కడా కదలకే కుండా అతసిదగ్గర బాగా చిక్కుకున్నాడు.

"చూడండి నాణూ గారు. మీరు ఇలాగ ఈ ఆస్తి పత్రాలుగురించి నాతో మాట్లాడితే ఏమీ లాభం లేదు .. మాకు వీటితో ఏం సంబంధం చెప్పండి .. వాటిగురించి మీరు అందరిదగ్గర ఫిర్యాదు చేస్తున్నట్లు మాట్లాడడం బాగా లేదు. ఇప్పుడు మీరు మా పియ్యంకులు ఐపోయారు .. ఆ దాక్షిణ్యం వల్ల నేను మీ మాట పినడం ఒక మర్యాదకోసమే! మేం మరేం చెయ్యగలం, చెప్పండి? మీరు నాతో చెప్పే పిషయాలు నేను గంగాతో చెప్పగలనా? మీరే గంగాతో మాట్లాడండి. ఆమె ఎది సరియో న్యాయమో దాన్ని తప్పక ఒప్పుకుంటుంది .." అని అన్నయ్య మెల్లిగా నాణు అయ్యర్ చెపిలో చెప్పుతున్నాడు.

నేను ఇప్పుడే ఆఫీసునుంచి వచ్చాను. వసంతా మేడమీదకి వచ్చి నాకు కాఫీ పట్టుకొచ్చింది.

"థేంక్స్, వసంతా . ." అని అంటూ నేను రూము బయటకు వచ్చాను. కాఫి ఇచ్చేసి వెళ్ళిపోతుందని అనుకుంటే వసంతా సోఫాలో కూర్చొని ఉంది. చేతిలో ఏదో పుస్తకం.

"కింద వీళ్ళ సంభాషణలో నాకు చదవడం వీలుకాదు," అని అంటూ వసంతా నా ముఖం చూసింది. ఆ చూపులో కనికరం, వ్యాకులత బాగా తెలిసాయి.

"ఏమిటే వసంతా అలాగ చూస్తావు?" అని నేను ఆమె పక్కన కూర్చున్నాను. కాఫీ తాగాను. వసంతా నన్నే చూస్తోంది. నేనుకూడా ఆమె గురించే ఆలోచిస్తున్నాను.

వసంతాకి ఈ సంవత్సరం మెడికల్ కాలేజిలో అడ్మిషన్ దొరికింది. కొంచం వేరే తరం అమ్మాయి. చాలా brilliant girl; ధైర్యశాలి. మంచి దృఢమైన మనసు. ఎక్కువగా మాట్లాడదు. ఆడవాళ్ళ సంగతులలో ఏమాత్రం తలపెట్టదు. నేనంటే చాలా ఇష్టం. ఏమైనా చెప్పతలచుకుంటే మొహమాటంలేకుండా నేరుగా చెప్పుతుంది. చాలా సింపుల్ గా డ్రెస్ చేసుకుంటుంది. సిల్కు, నగలు, పవుడరు, స్నో అంటే అసలే మంట. కథ పుస్తకాలు చదవదు. Newspaperని ఒక మజాకోసం ఇలా అలా తిప్పుతుంది. అందులో ఏమైనా చదిపినాకూడా దాన్ని గురించి ఎవరితోను ప్రస్తాపించదు. సినిమా డ్రామాలగురించి ఎవరూ మాట్లాడకూడదు. వసంతాకి చాలా మంది ఫ్రెండ్సు ఉన్నారు: అందులో boys, girls, ఉన్నారు. ఐతే వాళ్ళందరూ చదువులో ఉన్న ధ్యాసవలనే ఆమెకు స్నేహితులుగా ఉన్నారనే సంగతి వాళ్ళు కలుసుకున్న వెంటనే పక్కలో కూర్చొని పుస్తకాలూ, నోట్సు

తిరగవేయడంతో బోధపడుతుంది. నేను దీనిలాగే ఉండి ఉంటాను. ఏప్పుడైనా ఆమె నోరు తెరిచి మాట్లాడితే పెళ్ళి, కుటుంబం, మన దేశ స్త్రీల గురించి ఆమెకు ఎటువంటి ధీర్ఘమైన, నవీన అభిప్రాయాలు ఉన్నాయని అని రుజు అవుతుంది.

"అత్తయ్యా, మీతో కొంచం మనసు విప్పి మాట్లాడాలి. వీలవుతుందా? మీకు ఇప్పుడు అవకాశం ఉందా? ఏం తొందర లేదు. మీకు ఎప్పుడు సదుపాయమో అప్పుడు మాట్లాడదాం . . " అని మర్యాదగా నన్ను అడిగింది.

"మనం ఎందుకు బయటకి వాకింగ్ వెళ్ళకూడదు? మాట్లాడాలంటే నడుచుకుంటూ మాట్లాడవచ్చు. నేను ఇంకా కొంచం చేపట్లో వాకింగ్ వెళ్తాను. నువ్వు కూడా రావొచ్చుగా?" అని అన్నాను.

"ఓ కే, థేంక్స్ . . నేను కూడా కొంచం చదవాలి . . " అని అంటూ వసంతా లేచి కిందకు వెళ్ళింది.

** ** **

"ఒకానొకప్పుడు నేనూ వెంకు మామయ్య ఇలాగే మాట్లాడుకుంటూ ఈ స్పర్టాంకు రోడ్డులో వాకింగ్ వెళ్ళేవాళం. నీకు తెలియదు కదూ వెంకు మామయ్య? అతను చాలా పెద్ద మనిషి. పండిత శిరోమణి . . ఆ నాటి వాతావరణంలో అతని గొప్పతనం ఎవరికీ తెలియలేదు. అంత ఎందుకు, అతనికే అది తెలియలేదు. ఇప్పుడు నీకు నేను ఎలాగో అలాగే అతను నాకు ఆ రోజుల్లో ప్రేమ, ఆదరువు చూపారు. అతను అలాగ ఉండడానికి కారణం అతనికి పిల్లలు లేకపోవడమే . . ." అని ఏమేమో పాత కథలు చెప్పుకుంటూ నేనూ వసంతా వాకింగ్ వెళ్తున్నాం.

"అప్పుడు మీకు నా వయసు ఉంటుందా?" అని వసంతా అడిగింది.

"ఇంచు మించుగా . . నేను తంజావూరుకి మామయ్య ఇంటికి వెళ్ళినప్పుడు I was seventeen." వయసు అనేది ఒక ఆటంకమే. ఇద్దరు మనసు విప్పి మాట్లాడాలంటే వయసును గుర్తించే మాట్లాడాలి. అది నా స్వభావం. అలాగే నా వయసుకంటే చిన్నవాళ్ళుకూడా నా దగ్గర నడుచుకోవాలని నేను ఎదురుచూస్తున్నాను. కాని వసంతా అందుకు ఒప్పుకోదు. తనూ ఒక adult అనే మనోభావంతో ధైర్యంగా మాట్లాడే పిల్లలను మనం చులకన చెయ్యకూడదు అనే అనుభూతితో నేను జాగ్రత్తగా ఇమెతో మాట్లాడుతున్నాను. అసలు ఇవాళ వసంతా సీరియస్‌గా ఏదో మాట్లాడాలని అడగడంవలనే కదా మేం ఈ వాకింగ్ వచ్చాం?

"నీవేమో నాతో మాట్లాడాలి అని అన్నావుగా? నేను ఏమో సంబంధం లేకుండా ఇలాగ అలాగ ఏమో అంటున్నాను " అని నేను ఆమెకు జ్ఞాపకంచేసాను.

"నేను మిమ్మల్ని ఏం అడగాలి అనుకున్నానో దానికి relevantగా మీరు మాట్లాడుతున్నారు," అని వసంతా జవాబు చెప్పింది. "Please go on; I like to know something more about Venku Uncle . . "

దీనికి వెంకు మామయ్య గురించి ఇంకా ఏమో తెలియాలట! అతన్ని గురించి నాకు తెలిసినదంతా నేను ఎవరికీ ఇదివరకు చెప్పలేదు, ఇక చెప్పను కూడా. ఈమె ఎందుకు ఇలాగ అడుగుతోంది? నేను ఆమెకు చెప్పాను:

"నాకు ఈ సమాజంలో పుట్టిన ఏ మగవాడి మీదా పెద్ద గౌరవం లేదు." How blunt, . . " అని గొణుక్కుంటూ వసంతా నన్ను

చూస్తోంది. 'Go ahead, నాకు ఆ uncle గురించి తెలుసుకోవాలి. ఈ ప్రపంచంలో ఉన్నవాళ్ళని గురించి మిమ్మల్ని ఎవరు అడిగారు?' అని అడుగుతున్నట్లు ఉంది ఆమె చూపు.

'ఎందుకు అలా అన్నాను?' అని ఒక నిమిషం ఆలోచించాను. "సామాన్యంగా మగవారికి ఆడవారికంటే ప్రత్యేకమైన బలం ఉంది; అలాగే ప్రత్యేకమైన బలహీనత కూడా ఉంది . . "

ఇంతవరకు వసంతా మౌనంగా ఉంది. ఇప్పుడే నోరు తెరిచి నన్ను సరిదిద్దుతోంది.

"Why only men? Women are also equally strong and weak."

"ఇక్కడ కొంచం కూర్చుందాం," అని పేవుమెంటు చివరన ఉండే ఒక సిమెంటు గోడ పై కూర్చొని - అది ఒక పొడవైన బెంచీ లాగ ఉంది - నేను ఆకాశాన్ని చూసాను. ఏదీ మాట్లాడే మూడ్లో లేను. గభీమని చీకటి కప్పేసింది; తలకి మీద వెన్నెల కనిపిస్తోంది. తేలి వస్తున్న గాలిని అనుభవిస్తూ ఇద్దరమూ చాలా సేపు మౌనంగానే ఉండి పోయాం. ఆ వెన్నెల కాంతిలో ఈ కూవం చెరువూ, ఇసక తీరమూ ఎదుట గట్టులో ఉన్న ఆ ladies college హాస్టలు కిటికీలలో దీపాలు చూస్తే ఒక స్వప్నలోకంలాగ ఉంది.

"ముందు W.C.C. స్టూడెంట్స్ అందరూ ఈ పక్క రావడానికి దారి ఉండేది. దాన్ని ఇప్పుడు మూసేసారు కాబోలు . . " అని ఏమో అర్థం పర్థం లేకుండా నేను మాట్లాడుతున్నాను. వసంతా నన్ను లెక్క చెయ్య లేదు. తటాలున తన స్వభావంతో ఆమె తన వేళ్ళని నా పక్కన చూపుతూ అడిగింది: "అత్తయ్యా . . నేను మిమ్మల్ని మూడు సంగతులు అడగాలి: Number One: మిమ్మల్ని ఎందుకు నాన్నగారు ఆ రోజుల్లో ఇంటినుంచి వెళ్ళగొట్టారు? Number

Two: The relationship between you and that uncle. అతను తన ఆస్తిని మీకు అప్పగించినది గురించి ఆ నాణూ అయ్యారు చాలా 'slander' చేస్తున్నారు. ఆ ఆంటీ ఏమీ చెప్పకుండా సైలంట్ గా ఉండడం నాకు అసహ్యంగా ఉంది. ఇక మూడవది: మంజు family మాత్రం మీతో చాలా అన్యోన్యంగా ఉండడానికి ఏమైనా ప్రత్యేకమైన కారణం ఉందా?" అని అడిగి వసంతా నా ముఖం చూసింది.

## 20

వెన్నెల కాంతిలో నా కళ్ళలో ఏమైనా మార్పు కనిపించిందా? వసంతా నా చెయి గట్టిగా పట్టుకుంది.

"అత్తయ్యా, I admire you! కాని వీళ్ళందరూ ఏమేమో అంటున్నారు. You can't be a woman of that sort! ఇంటిలో నానమ్మ, అమ్మ ఎది అడిగినా "నీకెందుకే ఈ గొడవ? ఊరుకో," అని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ పెద్దవాళ్ళ మాటలు వింటే నాకు చాల బాధగా ఉంది. ఆ uncle చాలా చెడ్డ మనిషి అంటున్నారే! Was he really a bad man? "

"No!" అని నేను ఆ మాటని తిరస్కరిస్తూ, వసంతా చెయి మకారంతో తీసుకొని ఆమె ముఖం చూసాను. నా మీద ఇంత ప్రేమ, అభిమానం ఉన్న ఈ అమ్మాయి ఇంటిలో నా గురించి అపవాదాలని విని చాలా చంచల పడుతోంది.

"ఆ మామయ్య చాలా పెద్ద మనిషి. తన అంతిమ కాలం వరకూ అతను ఒక ఋషి లాగే జీవించారు. అతని గురించి నేను అపచారంగా ఏమీ చెప్పను, చెప్పకూడదు. నేను ముందే చెప్పానుగా . . అందరు మనుషులూ తాము ఎప్పుడో చేసిన ఒక పాపంవలన జీవితమంతా తీరని నిందకు బలి అవుతారు. ఆ

మామయ్య కూడా అలాంటి పాపం చేసి ఉండవచ్చు . . అతనికీ నాకూ ఉన్న relationship . . అతను నన్ను ఆదరించి పెంచిన ఒక guardian అనే బంధమే! He was more than a father to me."

ఇవాళ వాకింగ్ వచ్చి ఒక గంటకు పైగా ఇక్కడే ఒక చోట కూర్చుండిపోయాం.

"వసంతా . . నువ్వు నన్ను అడిగిన ఇదే ప్రశ్న మరెవరినైనా అడిగావా? మీ అమ్మ, నానమ్మ, నాన్నగారు ఎవరినైనా అడిగి ఉంటే నీకు సరైన జవాబు చెప్పి ఉంటారే!"

"లేదు అత్తయ్యా . . నేను వాళ్ళెవరినీ అడగను . . నాకేం కబుర్లు కావాలా? నాణూ అయ్యర్ మాట్లాడుతుంటే వీళ్ళందరూ నోరు మూసుకొని ఉండడం చూస్తే వీళ్ళెవరికీ మీమీద మంచి అభిప్రాయం లేదని నాకు అనిపించింది. . . నానమ్మ మాత్రం మిమ్మల్ని defend చేస్తుంది. కాని నానమ్మ మీ గురించి మాట్లాడడం ఆరంబిస్తే కంట తడిపెట్టుకొని ఏమేమో అంటుంది . . నాకేం అర్థం కాదు . . చురుకుగా ఈ నాణు అయ్యర్ని తంజావూర్ ఆంటీనీ pack చేసి పంపిస్తే మన ఇల్లు హాయిగా ఉంటుంది . . నాకు చదవడానికి కూడా టైము దొరకటం లేదు . ." అని వసంతా ఫిర్యాదు చేసింది.

"సరే, టైముంది, ఇంటికి వెళ్దాం," అని లేచి నడిచాం. సంబాషణ ఆగిపోయింది కాని ఇద్దరూ ఒకే సంగతి గురించి ఆలోచిస్తున్నాం.

"ఒకానొకప్పుడు నేను అమాయకురాలుగా ఉండేదాన్ని. బిడ్డలాగ విన్నదంతా నమ్మేదాన్ని. ఆడపిల్ల అలాగ ఉండవచ్చా? మంజు నాన్నగారిని ఎందుకో నమ్మి నా ముఖంలో మట్టి పూసుకొని

అవమానానికి పాలయ్యాను. దాన్ని బుద్ధిమంతురాలుగా దాచిపెట్టి ఉండవచ్చు. కాని ఆ చమత్కారం మన ఇంట్లో ఎవరికీ చేతకాదు. అందువలన నాకేం విచారం లేదు. అన్నయ్యకి నా వలన ఎంత అవమానమూ, బాధా కలిగి ఉంటుందని నాకు ఇప్పుడు బాగా తెలిసింది. మామయ్య గురించి చెప్పాలంటే, అతను తక్కినవాళ్ళకి మంచి వారో చెడ్డవారో, నేను అతనిదగ్గర చాలా తెలివితేటలతో నడుచుకున్నాను. అతనికి అంతిమ కాలంవరకూ నా మీద ప్రేమ, మర్యాద ఉండేవి. ఇవన్నీ నమ్మడానికి ఈ నాణు అయ్యర్కి కష్టమే. మామయ్య గురించి వాళ్ళు తెలుసుకున్నదీ, అనుభవించినదీ అంతే. మామయ్య చాలా కోపిష్టి, చెడ్డవారు అని అతను చెప్తారు. మనుషులు అందరిలోను ఒక మంచి గుణం ఉంటుంది కదా? మామయ్యలో దాన్ని నేను కనిపెట్టాను. తరువాత? What's your second question? Oh, about my connection with Prabhu family . ." వసంతాకి నేను ఎలాగ నాకూ ప్రభు కుటుంబానికు ఉన్న బంధాన్ని వివరించగలను?

"వసంతా, నువ్వు చూసి ఉన్నావా మిస్టర్ ప్రభుని, మంజువాళ్ళ నాన్నగారిని?"

"లేదు . ." అని వసంతా తల ఊపింది.

"He was my man . . అప్పుడే అతనికి పెళ్ళైపోయింది. పిల్లలు కూడా ఉన్నారు. But I couldn't help it . . నేను చెప్పాను కదా, అది ఒక పిచ్చితనం; ఇక అటువంటి అపవాదమేమీ జరగదు. నేను పెళ్ళి చేసుకోకుండా ఉండడానికి ఎన్నో కారణాలు ఉన్నాయి . . కాని ఒక స్త్రీ పెళ్ళి చేసుకోకుండా జీవిస్తే ఆమె ఎంత చదువుకున్నా ఎంత పెద్ద పొసిషన్ లో ఉన్నా ఇలాగ నలుగురు మాట్లాడడం ఆపలేం . . అదంతా ఆలోచించే మన శాంతా పెళ్ళి చేసుకొని ఒక గృహలక్ష్మిగా మారిపోయింది.

నువ్వు కూడా నీ డాక్టరు చదువు ముగించి . . ." నేను ఆమెకు బుద్ధి చెప్పాలని దాన్ని ముఖం చూసాను, కాని ఇందులో వసంతా జోరపడింది.

"అత్తయ్యా, పెళ్ళి అంటే ఏదో అపవాదానికి భయపడి చేసుకొనే పని అంటున్నారా? అవును, you are right. కాని మనం ఎందుకు అపవాదానికి భయపడాలి? Marriage అంటే అలాగ ఒక negative aspect ఐపోయింది. నేను దీని గురించి ఎంత మందితో మాట్లాడినా వాళ్ళు ఏమంటున్నారో తెలుసా? ఏమో వయసు పిచ్చి వలన అందరు అమ్మాయిలూ ఇలాగే పెళ్ళి వద్దు అంటారట! కాని తరువాత ఎవరినైనా పెళ్ళి చేసుకుంటారట!" అని పెదవులు ఇరికించుతూ నవ్వింది.

"అవును, నిజమే. కొందరి జీవితంలో ఆపదలాగ ఏదో అకస్మాత్తుగా వచ్చి పెళ్ళికి ఆటంకమవుతుంది. అందువలనే వాళ్ళు పెళ్ళి చేసుకోకుండా ఉండి పోతారు. సామాన్యంగా ప్రకృతిలో మానవ జీవితానికి మహత్వం పేళ్ళే కదా?" అని నేను కూడా ఒక పెద్ద మనిషిలాగ లెక్చర్ కొట్టాను.

వసంతా నా మాటలు విని మౌనంగా తల ఊపుతూ నాతో నడుస్తున్నాది. పక్కవాటుగా తిరిగి ఆమెను చూస్తే ఈ అమ్మాయి నాకంటే ఇప్పుడు బాగా పెరిగి ఎత్తైన ఆకారంలో ఒక పెద్ద మనిషిగా మారి పోయిందని నాకు అర్ధమయింది.

"అత్తయ్యా," అని అంటూ ఆగి వసంతా నా ఎదుట నిలబడింది. "నేను ఇప్పుడు ఒక adult! అంటే మానవ దేహం గురించి, లైంగిక ప్రశ్నలగురించి అన్నీ తెలిసిన ఒక scientist అన్నమాట! నానమ్మ చెప్తున్నట్లు ఒక లేడీ డాక్టరు అవబోతున్నాను. అందువలనే నేను పెళ్ళికి తగిన పిల్ల అని వీళ్ళందరు అంటున్నారు. కాని ఈ పెళ్ళికి మన వేదాలూ,

శాస్త్రాలూ, చట్టాలూ, సంస్కృతీ చెప్పే అర్థాలకీ, నిజ జీవితంలో మనం చూసే సత్యాలకీ చాలా భేదం ఉంది. ఏమో ప్రకృతి, జీవితంలో మహత్వం అని అంటున్నారే . . ఇందులో పెళ్ళి చేసుకొనే ఒక అమ్మాయికి ఏం మహత్వం లభిస్తుందని కొంచం వివరించి చెప్పగలరా? అది ఒక yoke! కాడిమాను! స్త్రీలని అవమానించే, వసపరచుకొనే ఒక మూర్ఖమైన, అసహ్యమైన ఆయుధం! అసలు నేను ఎందుకు మిమ్మల్ని ఇంత admire చేస్తున్నాను? మీరు పెళ్ళి చేసుకొని ఎవరో ఒకరికి సేవ చేస్తూ ఉంటారని నేను కల్పన కూడా చెయ్యలేను. నేను అలాగ మిమ్మల్ని చూస్తే అది ఎంత శోకమైన దృశ్యంగా ఉంటుంది? No, I can't imagine that. నన్ను మాత్రం అలాగ చూడాలని మీకు అనిపిస్తే దానికి అర్థం ఏమిటి? ప్రేమా? I think it is ignorance. నేను ఎందుకు ఇంకొక వ్యక్తికి స్వాధీనం ఆవాలి? 'అలాగే మీ కాదు, ఆడవారూ, మగవారూ సమం' అని అనవద్దు. This is a man's world."

వసంతా చెప్పే న్యాయాలు నాకు తెలియదా? కాని . . ఈమె ఎందుకు ఇలాగ మాట్లాడుతోంది? నేను ఇలా తలచడంకూడా న్యాయమేనా? ఒక అమ్మాయి ఇలాగ ఆలోచించాలంటే ఆమె జీవితంలో కూడా ఏమైనా ఆపద ఏర్పడాలా?

"ఆడవారూ, మగవారూ సమం అని కథలు రాసే వాళ్ళని చూస్తే నాకు ఒకటే మంట! ఇందులో భారతియార్ కూడా నా లెక్కలో ఉన్నారు. How could it be possible? పెళ్ళి చేసుకోకుండా స్త్రీల పక్క నిలబడడానికి కూడా వీళ్ళకి యోగ్యత లేదు! Bloody exploiters! వెంటనే 'అందరూ నీలాగ ఉంటే లోకం ఎలా వృద్ధి అవుతుంది?' అని ఎవరూ అడగవద్దు. అందరూ అలాగ ఉండరు. Biological, psychological justificationతో లోక వృద్ధి చేసేవాళ్ళు అది చేస్తూనే ఉంటారు. నేను ఎందుకు ఈ

కాడి మానుని నా మెడలో మోసుకొని కష్టపడాలని అడుగుతున్నాను . . .

చెప్పమనండి . . ఎవరైనా స్త్రీని? అమ్మ, నానమ్మ, ఆంటీ ఎవరినైనా చెప్పమనండి . . 'మేం పెళ్ళి చేసుకొని స్వర్గంలో జీవిస్తున్నాం' అని . . వాళ్ళే అంటున్నరుగా . .'మేం నరకంలో ఉంటున్నాం,' అని రోజూ వాళ్ళు ఏడుస్తున్నారుగా? వాళ్ళతో కలిసి నేను కూడా ఎందుకు ఏడవాలి? నా వల్ల కాదు. No, I can't."

ఇల్లు చేరేవరకు మాట్లాడుతూ ఉన్నాం. ఇప్పుడుకూడా వసంతా సన్నమైన స్వరంతో పక్కన ఉన్నవారికి వినిపించినట్లుగా నాతో మాట్లాడుతోంది.

"నాకు అలాగ జీవించడానికి ఇష్టం లేదు. అందువలనే వాళ్ళందరు మీగురించి లేనీ పోనీ కబుర్లు చెప్పుతూ 'నువ్వుకూడా నీ అత్తయ్యలాగే అవుతావా?' అని అంటున్నారు. నేను మీలాగ, మీతోనే ఉండాలని ఆశ పడుతున్నాను. మీరేదో ఆ మామయ్య ఆస్తికోసం అతనితో ఎలాగో ఉన్నారని వీళ్ళు నిందిస్తున్నారే, అదే అర్థంతో నా పెళ్ళిగురించి మాట్లాడుతున్నారు. అంతేకాక నా జీవితంలో ఈ ఆడ మగ సంపర్కాలు నాకు ఎటువంటి సంతోషమూ ఇవ్వలేవు. I swear!" అని వసంతా నాకు సత్యం చేసింది.

ఈనాటి పిల్లల మనసూ, జ్ఞానమూ, ఎంత భయంకరమైన తీక్షణంతో ప్రకాశిస్తున్నాదని చూసి నా గుండె తల్లడిల్లి పోతోంది.

** ** **

సరే, నేను నిశ్చయం చేసుకున్నాను. నాకు మామయ్య ఆస్తిలో ఏమీ వొద్దు అనే అభిప్రాయం ఆ రాత్రి నా మనస్సులో రూపొందింది.

ఆ రోజుల్లో తెల్లవారవడానికి ముందే టేబుల్ లైట్ పెట్టుకొని పరీక్షకు చదువుతానే అలాగే ఇవాళ మామయ్య పీలునామా మళ్ళీ ఇంకొకసారి చదివాను. కొన్ని చోట్ల కళ్ళు తుడుచుకున్నాను. ఆ పీలునామాలో గుర్తించిన అంశాలని వేరేగా ఒక లిస్టు తయారుచేసాను.

దాన్ని చేతిలో తీసుకొని మెట్లు దిగి కింద వచ్చేసరికి నాణు అయ్యర్ కాఫీ తాగుతూ కనిపించారు. 'దేవుడా, నాకు కోపం రాకూడదు; దీన్ని నేను నాణు అయ్యరుగారి ముఖంలో పారేయకూడదు,' అని ప్రార్థిస్తూ . . .

" ఏమండీ. నాణు గారూ. . " అని నేను పిలవగానే అతను లేచారు.

"కూర్చోండి . . " అని అతనికి చేతితో సైగ చేసాను.

"ఇదిగో . . ఇపి మీకూ మీ ఆపిడకీ చెందిన ఆస్తులు. నాకు ఎందుకు ఈ భారం? అందువలనే కదా ఈ అపవాదాలన్నీ? మీరే పీటిని పరిపాలన చేస్తున్నారు. నేను పట్టాను పెట్టుకొని ఏం చెయ్యను? నాకు ఎటువంటి పిచారమూ లేదు. ఈ భారాన్ని మీరే మొయ్యండి. అందుకు నేను నా కృతజ్ఞత తెలుపుతాను, . . " అని అంటూ ఆ ఆస్తితో నాకు ఉన్న అన్ని సంబంధాలను నెమ్మదిగా తెంచుకున్నాను.

"ఇదిగో చూడు . . గంగా, . . ఇక్కడ కొంచం రా . . " అని అమ్మ తడమాటుతూ నన్ను పిలుస్తోంది. దీనికి ఎందుకి ఈ ఆరాటం?

"ఎందుకమ్మా మనకి ఈ భూములూ పొలాలూ . . నీకెందుకీ అజ్ఞానం ?" అని అనుకొని వంటగదికి వెళ్ళాను.

"ఏదైనా సరే, తొందరపడకుండా, నిదానంగా ఆలోచించి చెయ్యి," అని అమ్మ బతిమాలింది.

"అంతా నిదానంగా ఆలోచించే చేసాను . ." అని అన్నాను, దాని దగ్గరకూడా ఒక ముసిముస్సి నవ్వే!

"అమ్మా! సీతాదేవి అపవాదంనుంచి తప్పుకోడానికి అగ్ని పరీక్ష చేసింది. నాకు వీలైనదంతా ఈ భారాని తీసి పారేయడమే!" ఐయ్యో! నాకు కూడా కోపం వచ్చేసింది! . .

వెంకు మామయ్య వీలునామా గాలిలో తేలి చివరకి నాణు అయ్యర్ కాలు ముందు పడింది. కావాలంటే అతను తీసుకోనీ!

## 21

మంజుకి పెళ్ళి. మిస్టర్ ప్రభు నిన్న రాత్రి వచ్చారట. పొద్దున లేవగానే నాకు ఫోను చేసారు. అతనూ పద్మా నేరుగా వచ్చి నాకు పెళ్ళి ఆహ్వాన పత్రిక ఇస్తారట. పద్మ ఇప్పుడే మొట్టమొదటిసారి ఈ ఇంటికి వస్తున్నాది. అందుకోసం నేను కొన్ని స్పెషల్ ఏర్పాటులు చేస్తున్నాను. నేను చాలా ఉత్సాహంగా ఉన్నానట. వసంతా మేడమీద నా గదికి వచ్చి నాకు సాయం చేస్తూనే నవ్వుతోంది . .

బయట కారు వచ్చి ఆగింది. మేడమీదనుంచి కిటికీ తెర లాగుతూ "రండి . . రండి . ." అని మాట ఇచ్చేను. తరువాత మెట్లు దిగివచ్చి మేడమీదకి రమ్మని వాళ్ళని పిలిచాను. ఇదంతా చూస్తూ మనసులోనే ఏమో అనుకుంటోంది కాబోలు ఈ వసంతా! I don't care!

ముందు అన్నయ్యే ప్రభుని చూసి "రండి సార్, . . " అని శోకంతో మాట ఇచ్చేడు. ప్రభు వాడి చెయ్యి పట్టుకొని సముదాయించారు. "Now you look better! కొరతలను తలుచుకొని బాధ పడితే ఏం లాభం? లేకపోతే మీ health బాగానే ఉంది." అన్నారు అతను.

వదిన కూడా ప్రబుని చూసి ఏవరో బంధువులనుకొని అక్కడే నిలబడింది. నేను పద్మకి అన్నయ్య, వదిన, వసంతా అందరిని పరిచయం చేస్తూ అమ్మని వెతికాను. పూజ గదిలో మంత్రాలు జపించే స్వరం మెల్లిగా వినబడింది.

"మా అమ్మ . . " అంటూ పద్మకి మా పూజగదిని చూపాను. ఆమె పూజగదిని నమస్కరించింది.

"రండి . . " అని పద్మనీ అతన్నీ మేడ మీద నా గదికి రమ్మని పిలిచాను. ఇదే కదా నా ఇల్లు.

"రా, పద్మా . . " అంటూ మేడ మీదకి రావడానికి తడబడుతున్న పద్మని పిలుస్తూ ప్రభు ముందుకు వచ్చారు. సుభాష్ బాబుని మోసుకొని పద్మా మేడ మీదకి వచ్చి నా ముందు వదలింది: "ప్లీజ్, కూర్చోండి . . . "

వాళ్ళిద్దరినీ ఒక చోట కూర్చోబెట్టి చూస్తున్నప్పుడు నాకు ఎంతో హాయిగా ఉంది. ఊరికే ఇంటిలో ఉన్నప్పుడే పద్మ సిగసిగలాడుతుంది. ఇప్పుడు ఆమె కూతురుకి పెళ్ళి, వేరే చెప్పాలా? దేహమంతా వజ్రాలు తళ తళ లాడుతున్నాయి. వదిన అలాగే కళ్ళు చెరిచి పద్మని చూస్తున్నాది! వసంతాకి ఇవన్నీ చాలా తమాషగా ఉంటుంది అనుకుంటా . . పద్మ తన కళ్ళతోనే ఈ

ఇంటిని లెక్కపెడుతోంది. "మీ ఇల్లు చిన్నదిగా బాగుంది. మా మంజు ఈ ఇల్లు మంచి సౌఖ్యంగా ఉంది అనేది," అని పొగడింది.

ఈ గొప్పవారి పైఖరి  చాలా పిచిత్రంగా ఉంది కదూ! పీళ్ళ ఇల్లు ఒక రాజ భవనంలాగ ఎంత పిస్తారంగా ఎన్ని వసతులతో ఉంది! అందువలనే అది నచ్చలేదా? ఐతే ఎందుకు అంత పెద్ద ఇల్లు కట్టుకోవాలి? కాని అవన్నీ కావాలి అంటున్నారే! ఎన్ని సామానులు, వంటవాళ్ళు, వాళ్ళ కుటుంబాలూ, తోటమాలికి అవుట్ హావుసూ ఉన్నాయి? వాటికి మించి ఎందుకు ఆ ఇల్లు కట్టుకున్నారు? పూర్వీకులు కట్టిన ఇల్లు అది. పీళ్ళు వేరే ఇళ్ళు కట్టుకున్నారు. వాటిని అద్దెకు వదిలి ఉంటారు. పద్మ ఈ ఇంటిని చూసే చూపుకేం అర్ధం? "నేను చాలా ఇళ్ళకి యజమానురాలు, తెలుసా?" అనే ధోరణి . .

తను ఒంటరిగా  ఇల్లు చూసుకోవడం, పెళ్ళి ఏర్పాట్లు చేయడంగురించి పద్మ మాట్లాడుతోంది.

హేండ్ బేగు నుంచి పెళ్ళి పత్రిక తీసి దానితోపాటు ఒక కలం భర్తకి అందించి నాకు రాసి ఇమ్మని చెప్పింది.

అతను అది తీసుకొని రాయడానికి ముందు ఏదో ఆలోచిస్తున్నారు. తరువాత నవ్వుతూ 'తమిళంలో ఎలాగ miss అని రాయడం అని చింతుస్తున్నాను ' అని అంటూ చివరకు మిస్ గంగా అని రాసి Ganga & Family అని రాసి మర్యాదతో ఆ పెళ్ళి పత్రికని నాకు అందించారు. నేను కళ్ళలో ఒత్తుకొని మనసార ఈ దంపతులను ఆశీర్వదించాను.

ఆహ్వాన పత్రిక చాలా సొగసుగా, ఆడంబరంగా ఉంది; మూడు రోజుల పెళ్ళి; పెళ్ళి అంశాలన్నీ పేజి పేజికి ఒక వ్యాపార ప్రకటనలాగ వర్ణించబడి ఉన్నాయి.

"గంగా, మీరు అందరూ పెళ్ళికి మూడు రోజులముందే మా ఇంటికి వచ్చెయ్యాలి. మంజు మీ ఫ్రెండు. మీరేమో ఆమె పెళ్ళికి పరాయి మనుషులులాగ రిషెప్షనుకి మాత్రం వచ్చారంటే మంజుకు కోపం వస్తుంది . . " అని కొంచం అధికార ధోరణిలో పద్మ నన్ను హెచ్చరించింది.

నేను వెంటనే నిశ్చయం చేసుకున్నాను: రిసెప్షనుకి వెళ్తే చాలు, అని!

గభీమని "బాబ్జీ ఎక్కడ?" అని అడుగుతూ డాబామీదకి ప్రభు పరిగెత్తారు.

"నేను ఇక్కడే ఉన్నాను, daddy! ఇక్కడనుంచి చూస్తే Electric train కనబడుతోంది . . . Come on daddy, come on, . " అని ఆ పిల్లవాడు పిలవగానే ఇతనుకూడా అక్కడికి వెళ్ళిపోయారు.

కిందనుంచి కాఫీ, టిఫను అన్నీ వస్తున్నాయి.

"నావల్ల ఎదీ తినడం వీలుకాదమ్మా; కొంచం కాఫీ మాత్రం . . ఇంకా ఎందమందిని చూడాలో తెలుసా?" అని పద్మ చేతిలో ఉన్న ఆహ్వాన పత్రికలు చూపించింది.

పిల్లవాడికీ ఇతనికీ ఒక చిన్న ప్లేటులో biscuits, apples, నేనే తీసుకొని వెళ్ళాను.

"ఆంటీకి థేంక్సు చెప్పు" అని పిల్లవాడికి మేన్నర్సు నేర్పిస్తున్నారు ఇతను.

"మీరూ బాజ్జీ కొంచెం గంగాతో ఇక్కడే ఉండండి. నేను మాత్రం ఒక రవుండ్ వెళ్ళి వచ్చేస్తాను . . " అని కాఫీ గ్లాసుతో పద్మ కూడా డాబా మీదకి వచ్చింది.

"ఆంటీ! అదిగో ఇంకొక Electric train, . . " అని పద్మను పిలిచి పిల్లవాడు ఎగురుతున్నాడు.

ఓ! ఈమెను కూడా ఆంటీ అనే పిలుస్తున్నాడా?

"నన్ను mummy అని పిలవాలిరా," అని పద్మ బిడ్డని లాలించింది. "సరే, నేను వెళ్ళి త్వరగా వచ్చేస్తాను. " భర్త దగ్గర, ఇంకో తక్కినవారిదగ్గర సెలవు తీసుకొని వెళ్ళి కారులో ఎక్కి, డ్రైవరుని, " వెళ్ళు . . తొందరగా వెళ్ళు . . టైము అయింది, . . " అని తరిమింది.

నేను ఆమెకు సైగ చేసి మేడ మీదకి వచ్చాను. ఇతను పిల్లవాడిని తిసుకొని దూరంలో ఉన్న భవాన్ని చూపి "అదిగో చూడు, అదే L.I.C.," అని అంటున్నారు.

"పద్మ చాలా మారిపోయారు కదూ?" అని అడుగుతూ అతని ఎదుట నిలబడ్డ నన్ను దీర్ఘంగా చూసారు ప్రభు.

"Yes, అందరూ మారిపోయాము . . ఎంత మారినా కూడా వాళ్ళ వాళ్ళ క్వాలిటికి తగినట్లుగానే మారడం అవుతుంది . . ."

" మిమ్మల్ని ఇక్కడే ఉండిపొమ్మని పద్మ అడిగారా?"

"ఇంతవరకూ అడగలేదు. కాని తప్పకుండా అడుగుతుంది అని నా అభిప్రాయం . . కాని నాకు అది వీలుకాదు గంగా . .నాకు

వీళ్ళమీద ఎటువంటి ద్వేషమూ లేదు . I can love them more from a distance . . "

"నేను ఉత్తికే ఒక మాటకోసం అడుగుతున్నాను: ఒక వేళ పద్మ తన పిల్లల దగ్గర అంతా ఒప్పగించి తను కూడా మీతో వచ్చి ఉంటాను అని అంటే , మీరు ఆమెను తీసుకుంటారా?"

"Why not? నా ప్రపంచం చాలా విశాలమైనది. It will accommodate any number of people. మీ middle class world లాగ 'ఇవన్నీ నాకే' అని దడి కట్టుకొని, గేటుని మూసి, తాళం పెట్టి, పో అని అరిచే ప్రపంచం కాదు నాది! You are all welcome to that world! నేను చావాలనే తలపుతోనే బయలుదేరి వెళ్ళాను. కాని నాపై జీవితంలో ఒకనికి నమ్మకం ఉంది అని తెలియగానే నా ప్రపంచం, జీవితం అంతా 'పెద్దగా' మారిపోయాయి . ." అని చేతిని విస్తరించి అతను నిలబడి 'నటించడం' చూసి ఆ పిల్లవాడు నవ్వుతున్నాడు. నేను కూడా ఇతని చేష్ట ఆనందిస్తున్నాను.

గతకాలంలో ఇలాగ ఇతనూ నేనూ మాట్లాడిన సంగతులు ఇప్పుడు జ్ఞాపకంలో వచ్చాయి.

" I don't think . . పద్మ అలాగే మీ చెయ్యదు . . You people can't change - basically!"

"నాకు వీలు అవుతుంది. I can give up everything . . ఈ ఇల్లూ, ఉద్యోగం, కారూ, నగలూ, డబ్బూ అన్నీ వదలేసి మీ లాగే మీతో వచ్చి నేను జీవించగలను . . దానికి ఏమంటారు?"

"అదంతా నీకు సాధ్యమే కావచ్చు! కాని ఒక మగవాడిని పెళ్ళి చేసుకొని వాడితో జీవించడానికి నీకు ఎందుకు సాధ్యమవలేదు?

అదే నేను అడుగుతున్నాను. Basically, మీ వలన చేత కాదు, సరేనా? I don't think I am insisting on your marriage, that's your business. . . "

"Now it is too late . . " అని నేను గొణుక్కున్నాను కాబోలు.

"No, Ganga, వయసు యాభై, అరవై సంవత్సరాలు అయినా కూడా పెళ్ళి చేసుకొనే వాళ్ళు ఈ modern lifeలో ఉన్నారు. You are not modern in thinking! చూడడానికి, చదువు, ఉద్యోగంవలన మీరు modern women లాగ కనిపిస్తున్నారు, అంతే! You women represent the Puranic, Vedic, feudal qualtiy with a coating of European mixed culture!"

"మీరు వాదిస్తున్నప్పుడు నేను అందులో కలుసుకోవచ్చా?" అని అడుక్కుంటూ రెండు కుర్చీలు లాగుతూ మా దగ్గరకు వచ్చింది వసంతా!

"Please sit down; నువ్వే కదా నేను ఆ రోజు వచ్చినప్పుడు, 'పులి అడవిలో జీవిస్తుంది; ఆవు పాలు ఇస్తుంది; గుఱ్ఱం బండి లాగుతుంది,' అని పాఠం చదివావు?" అని శాంతాన్ని తలుచుకొని వసంతాన్ని ఇతను అడుగుతున్నారు.

'ఓ, మీకు పాత సంగతులు బాగా జ్ఞాపకం ఉన్నాయే!' అని మనసులో అనుకున్నాను. "అది శాంతా. దీని అక్క. దీని చెల్లెలు ఆనంది ఆ పాఠం చదివింది ఆ రోజు. Come on, what are you going to say?" ఇప్పుడు వాళ్ళు ఇద్దరూ నా దగ్గర బాగా చిక్కుకున్నారు.

"Modern life అంటే పెళ్ళి అనే yokeలో ఆడవాళ్ళు తలను ఇవ్వ వలసిందేనా?" అని నేరుగా తన పాయింటుకే వచ్చేసింది వసంతా.

"Not necessarily . . ." అని ఇతను ఆరంభించగానే మౌనంగా ఆ మాటలు పిసింది వసంతా.

"పెళ్ళి అనే ఏర్పాటుని అంగీకరించిన వారిగురించే ఇప్పుడు మా సంభాషణ . . నువ్వు దాన్ని పూర్తిగా ఎదురించే అమ్మాయి కాబోలు! Well, నువ్వు నా పక్షం! ఆడవారూ మగవారూ వేరేగా ఒంటరిగా ఆత్మ గౌరవంతో జీవించాలంటే అది అన్ని కాలాల్లోనూ వీలు అవుతుంది . . వాళ్ళే ఈ పెళ్ళీ సంసారాల్లో చిక్కుకొని వాళ్ళ పిల్లలను కాపాడవచ్చు . . ." అని ప్రభు అంటున్నారు.

The so called social aberration అని ఇతను ఉపయోగించిన ఆ వార్తకు అర్ధం కోరుతూ వసంతా చాలాసేపు అతనితో వాదం చేస్తోంది.

## 22

"Do you hate men? నీకు మగజాతి అంటేై ద్వేషమా?" అని ప్రభు చాలా కనికరంతో వసంతాని అడిగారు.

"Not at all! నాకు చాలా ఫ్రెండ్స్ ఉన్నారు, even men! వాళ్ళతో ఫ్రెండ్లీగా, బ్రదర్లీగా ఉంటున్నప్పుడు how can I hate men? నాకెందుకు వాళ్ళమీద ఏవగింపు? కాని నన్ను ఒక మగవాడి భార్య అనే స్థానంలో చూస్తే ఒక భార్య అనే హోదాలో నేను ఈ మగజాతిని ద్వేషింపకుండా ఉండలేను! ఏ స్త్రీకైనా ప్రకృతిలో అలాగ వచ్చే ఆ ద్వేషాన్నే స్త్రీ ధర్మంగా మార్చేసారు; దానికి పతివ్రతా ధర్మం అని ఈ మగజాతి పేరు పెట్టి ఆ భార్య

మెడలో పూలదండలు వేసేసారు. Can't men and women live together without sexual relations? అలాగ వీలు కాదు అనే ఆడవారినీ, మగవారినీ మనం ఆశీర్వదించి బహిష్కరించాలి. దానికి పేరు ద్వేషమా?"

వసంతా మాటలు విని గడ్డాన్ని రుద్దుతూ ప్రభు దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. ఏం, వసంతాకి బదులు చెప్పడానికి అతనికి చేత కాదా? . . .

"ఎస్ . . నేను నువ్వు చెప్పేది ఒప్పుకుంటాను . . కాని ఒకప్పుడు నేను కూడా నువ్వు చెప్పేది అర్థం అవకుండా ఉండి ఉంటాను. . . చాలా మంది ఇప్పుడు కూడా దీన్ని అర్థం చేసుకోలేరు . . ఈ ప్రపంచంలో ఏ సత్యాన్నీ వెంటనే ఎవరూ అర్థం చేసుకోరు. . . నువ్వు చెప్పేది చాలా ముఖ్యమైన విషయం . . అవును, చాలా ఘనమైన విషయం . . " అని ప్రభు పొగడారు.

నేను కూడా ఒకసారి వసంతాలాగ ఆలోచించినది నాకు జ్ఞాపకం వచ్చింది. 'ఆడ మగ లైంగిక సంపర్కం లేకుండా పిల్లలు మాత్రం కావాలి' అని నేను తలచినది ఇటువంటి పరిస్తితిలోనే కదా? అది సాధ్యమా అని తెలుకోడానికి ఎన్ని పుస్తకాలు చదివాను? ఆ రోజుల్లో Test Tube Babies అని నేను చదివిన ఒక విజ్ఞాన వ్యాసం ఇప్పుడు కూడా నా లైబ్రరీలో ఉంది. Modern science లో ఇలాగ ఏవైనా experiments జరుగుతునే ఉంటాయి. చాలా వింతలని అది పరిక్షించి నిరూపిస్తుంది కూడా. కాని ఇవన్నీ ఎలాగ ఒక శాశ్వతమైన మానవ జీవితానికి సహాయం చేయగలవు అని నేనే మనసులో తలుచుకొని నవ్వి మరిచిపోయాను. అది నాకు ఇప్పుడు కూడా బాగా జ్ఞాపకం ఉంది. కాని ఇప్పుడు ఈ వసంతా మాటలు వింటుంటే . అది ఎంతో సామాన్యంగా కనిపిస్తోంది . . చాలా పాత ఐడియా; సాధ్యం కూడా. వసంతా ఎంత స్పష్టంగా వివరించి చెప్తోంది!

"ఏమండీ . . ఇప్పుడు మన దేశంలో ఎడి తీర్చలేని ప్రశ్నగా ఉంది, చెప్పండి? మనం అడక్కుండానే అందరూ చెప్తున్నారుగా! Overpopulation! You know very well. దాన్ని పరిష్కరించడానికి మనం ఎంతో పాడుపడుతున్నాం కదా? కాని ఆ ప్రశ్నకు ముఖ్యమైన కారణం మనం మరిచి పోయాం. When you think that man and woman can aovid children yet live together, why not they think of living together and avoid any sex? "

"Good question!" అని ఆమోదిస్తూ ప్రభు నవ్వారు. "ఇందుకే కదా మన పెద్దవాళ్ళు సన్యాసం గురించి చెప్పారు . . "

"అవును . . సన్యాసమే . . but with a social purpose. సన్యాసంకి ఒక సామాజిక తీరు లేకపోవడం వలనే సన్యాసి అంటే మర్యాద పోయింది. ఏదో సంసారంలో అయిష్టం వలన జీవితాన్ని ద్వేషించికొని దాన్ని శపించి పారిపోవడం సన్యాసం కాదు! ఒక ఇంటి యజమానుడికి ఉండవలసిన బాధ్యతతో 'మేము మా సొంత కాళ్ళతో సిలబడి ఈ సమాజంకి మా ధర్మాల్ని నెరవేర్చుతాము' అని అన్నతరువాత ఒక కొత్త తరం తయారవుతుంది. ఇది తామే ఒక సిబంధనగా వాళ్ళు పెట్టుకోవాలి. మీరో లేక మరి ఎవరో పెద్దలు దీన్ని ఉపదేశం చెయ్యకూడదు. You have no right to that. అందువలనే ఈ పెద్దవాళ్ళందరూ 'మీరూ మాలాగే పెళ్ళి చేసుకొని పిల్లలతో వర్ధిల్లండి' అని బోధిస్తున్నారు. ఇది ఎలాగ ఉందంటే మనం కథలో చదివే ఆ తోకలేని గుంట నక్క లాగ. తక్కినవారికి ఎపి సామాన్యమైన సంగతులో అవే మాకు ఆశ్చర్యంగానూ, ముఖ్యంగానూ కనిపిస్తున్నాయి."

"మాకు . . . .అంటే మీరు ఎవరు? " అని ఒక సిగరెట్టు కాల్చుతూ ప్రభు అడిగారు.

"మాకు అంటే . . . We doctors, scientists, artists ఇక వచ్చే కొత్త generation . . . . Take this human body; మానవ దేహం అనేది ఒక భోగవస్తువు అని నమ్మేవారు పామరులు కదా? కాని ఒక కళాకారునికి ఆ దేహం ఆరాధనకి తగిన సొగసుగా కనబడుతుంది; మాకు మా ప్రేమకూ మర్యాదకూ ఉచితమైన objectగా కనిపిస్తుంది. How could we ridicule our own bodies? " అని అడిగింది వసంతా. ప్రభు ఏదో అడుగుదామని "How is it that . . అని అన్నారు.

"Yes, it is ridiculous . . మన సమాజంలో పెళ్ళి అనేది ఎలాగ మనుషులని, ముఖ్యంగా ఆడవారిని దూషణ చేస్తున్నాదని ఇప్పుడు వాదించి నిరూపణ చెయ్యాడాంకి ఎటువంటి అవశ్యకత లేదు . . "

"ఏమిటే వసంతా . . వాళ్ళేమో కూతురు పెళ్ళి పత్రిక ఇవ్వడానికి వచ్చారు . . నువ్వు పెళ్ళే కూడదు అనే నీ సిద్ధాంతం వాళ్ళకి చెప్తున్నావే? " అని నేను ఆమెను నవ్వుకుంటూ మందలించాను.

"O! I am sorry . . మీ మంజు నాకు కూడా ఫ్రెండే! నాకు కొంచం సీనియర్ . . Please convey my greetings to her . . నేనేమో పెళ్ళిని ridicule చెయ్యలేదు. అది ఎలాగ ఉందని generalగా discuss చేస్తే తప్పా?" అని ఆమెకూడా నవ్వింది. ఇంత సేపూ సీరియస్గా మాట్లాడుతున్న ఆమె ముఖంలోని ఎట్టిదనం ఇప్పుడే కొంచం మారింది.

"O! You know Manju? . . ఐతే నీకు కూడా ఒక invitation." అతను ఒక కవరు తీసి దాని మీద 'కుమారి G.Vasanta ' అని రాసి ఇచ్చారు.

"థేంక్స్!" అని దాన్ని పుచ్చుకొని వసంతా చెప్పింది: "మమ్మల్ని అందరినీ మంజు ఫోనులోనే invite చేసేసింది. మేం ఒక set junior doctors వస్తాము . ." అని అంటూ లేచి నడిచి మేడ మీది వెరండా లైట్ వేసి కిందకు వెళ్ళింది.

** ** **

టైము అయింది. ఇంకా పద్మ రాలేదు. ఇతనికి తాగడానికి మూడ్ వస్తే? . ఇప్పుడు నా ఇంటిలో 'అది' దొరకదు అనే సంగతి ప్రభుకి తెలియదా లేక అతను మరిచిపోయారా? ఇప్పుడు ఏం చెయ్యను? మిస్సస్ మాన్యూల్కి ఫోను చేద్దామా అనుకుంటూ ప్రభు ముఖం చూసాను. "ఏమిటి సీరియస్గా ఆలోచిస్తున్నారు?" అని మాటకు అన్నాను. చాలా రోజుల తరువాత ఇప్పుడే నేనూ అతనూ ఒంటరిగా ఒక చోట కలుసుకున్నాం అనిపిస్తోంది.

వసంతా బాబ్జీని కిందకి తీసుకువెళ్ళింది. పిల్లవాడు అందరితో కలుసుకొని స్నేహంగా మాట్లాడడం వినిపిస్తోంది. ఇతను నవ్వుకుంటూ నాతో అన్నారు: "నువ్వు వసంతాని చాలా అద్భుతమైన అమ్మాయిగా పెంచావు . ."

అతని పొగడ్తను అలాగే స్వీకరించడంలో న్యాయం లేదని నాకు అనిపించింది.

"No, no . . . . ఈ ఇంటిలో పిల్లలు స్వతంత్రంగా మెలగడానికి నేను ఏమైనా సహాయం చేసి ఉండవచ్చు . . అంతే తప్ప మనం ఎవరి బుద్ధికీ, వృద్ధికీ పూచీ కాదు. దీని అక్క శాంతా ఒక average type! కాని ఒకటి చెప్పాలి . . మన తరువాత వచ్చే generation మనకంటే brilliantగా ఉంటుంది అని అనిపిస్తోంది . . ఇదే వయస్సులో నేనుకూడా చదివాను . . కాని ఇంత మట్టుకు నా బుద్ధి పెరిగి ఉండేదా అంటే లేదనే చెప్పాలి. ఈ పిల్లలు జీవించే

కాలం వేరే మాదిరి కదా? . . అది ఒక పెద్ద కారణం . By the way, మీకు liquor కావాలా? ఏర్పాటు చెయ్యాలా?" అని కంఠ ధ్వనిని కమ్మించి ప్రభుని అడిగాను.

"No, thanks! ఇప్పుడంతా ఆ రోజుల్లాగ నేను తాగటం లేదు; two cups before supper, అంతే . . ఇదిగో, పద్మ వస్తే బయలుదేరాలి . . " అని వాచీని చూసారు.

పద్మ వచ్చేసింది. కారు ఇంటి ముందు ఆగింది. ఆమె ఇంటిలోకి రావడానికి ముందే ఇతను లేచారు.

"నేను రేపు వస్తాను . . గంగా, నిన్నూ, మీ ఇంటిలో ఉండే అందరినీ నేను చాలా admire చేస్తున్నాను . . ముఖ్యంగా ఈ వసంతా is a wonderful girl . . నీవు అన్నావుగా average type అని? అదే మంజు, పద్మా . . నువ్వు . . నేను . . కాని ఈ అమ్మాయి నిజంగానే modern woman - ఒక ఆధునిక స్త్రీ! అదే వసంతా . . May god bless her! . . " అతను సెలవు తీసుకున్నారు.

"So, Vasanta, thank you very much for your thought-provoking ideas . . నువ్వు తప్పకుండా మా ఇంటికి రావాలి. బాప్జీ! అక్కయ్యని మన ఇంటికి రమ్మని అడుగు . . " అని పిల్లవాడితో బయటికి నడిచారు.

"ఆంటీ . . అక్కయ్యా . . అందరూ మా ఇంటికి రండి . . " అని ముద్దుగా పిల్లవాడు పిలిచాడు.

"Good bye! Mr. Ganesan, . . ." ప్రత్యేకంగా ప్రభు సెలవు పుచ్చుకున్నారు. పూజ గదిలోనుంచి అమ్మ ముఖం మాత్రం కనిపిస్తోంది. నేను ఆసి పక్కన నిలబడి, అతను

నడుస్తుంటే నడుస్తూ, ఏమైనా చెప్పితే దాన్ని విని ఆనందిస్తూ, మౌనంగా ' Oh! My man!" అని మనసులో పిలుస్తున్నాను.

"Good night!" కాంపవుండు గేటు వరకు వెళ్ళాను; అతను కారిలో ఎక్కగానే కారు తలుపు మూసాను. పద్మ చెయి ఊపింది. నేను వాళ్ళని సాగనంపాను.

** ** **

మంజు పెళ్ళి ఒక ఉత్సవంలాగ జరుగుతోంది. నేను వెళ్ళినప్పుడు ప్రభువే వచ్చి నా కారు తలుపు తెరిచి నన్ను ఆహ్వానించారు. చూస్తే అసలు పాత ప్రభులాగే ప్రకాశిస్తున్నారు. కళ్ళు మాత్రం నన్ను చూసి "ఎలాగ ఉంది నా వేషం?" అని రహస్యంగా నవ్వుతున్నాయి. ఇతని పిల్లలూ, బాప్జీ అందరూ ఇతనిలాగే ఒకే ఊనిఫారంలో డ్రెస్ చేసుకొని పెళ్ళయిన దంపతులతో నిలబడి, నాతో పాటు, ఒక ఫోటో తీసుకున్నారు.

నన్ను చూడగానే ప్రభుకి ఒకటే ఉత్సాహం. "నువ్వే మిటి ఇలాగ చేసేసావు? ఎవరో లాగ రిసెప్షన్ కి మాత్రం వస్తే ఎలాగ? పెళ్ళికి రెండు మూడు రోజులముందే ఇక్కడకి వస్తావు అనుకున్నాను. ఏం, చాలా పనా, ఆఫీసులో?" అని మమకారంతో అడిగారు.

టీ పార్టీలో నాతో కూర్చొని అతను మాట్లాడారు. "వీళ్ళందరూ డబ్బు సంపాదించడం ఇందుకే! ఎంత వేస్ట్, బూటకం! మనకెందుకు, వాళ్ళ లైఫ్ అంతే!" అని వొంగి రహస్యంగా నా చెవిలో చెప్పారు. ' నేనేమీ ఈ గుంపులో ఒకడ్ని కాను ' అని గర్వంగా చెప్పుకుంటున్నారు.

ఎవరో పెద్ద గాయకుడు పాడుతున్నారు. భైరవి రాగంలో అతను చేసే ఆలాపన చాలా హాయిగా ఉంది; కాని తక్కినవారి

కబుర్లలో అది కొంచం కొంచంగా తేలి గాలిలో వస్తోంది. మేం ముగ్గురం, నేనూ, బాబ్జీ, ఇతనూ కారులో కూర్చొని ఉండడం చూసి పద్మ చేతులాడుకుంటూ పరుగెత్తుకొని వచ్చింది.

"ఏమండీ . . మీర్రు పొద్దున ముహూర్తానికి వస్తారని ఎదురు చూసేను . . ఇదిగో చూసారా మీ గంగాన్ని . . " అని భర్తకు నా గురించి ఫిర్యాదు చేసింది. ఆమెకూడా మాతో కూర్చొని ఎప్పుడూ లేని నిమ్మళంతో మాట్లాడింది.

"గంగా . . నువ్వే చెప్పు . . నేను తప్పు చేసాను, అది నిజం. ఒక సమయం నేనూ ఇతనూ తగువులాడుకున్నాం, అందువలనే ఇంత కాలమూ వేరే వేరేగా ఉండి పోయాం. ఇప్పుడు మాకు వయసు అయింది, పిల్లలు కూడా పెరిగిపోయారు. ఇంకా ఎందుకు మేం ఇలాగ ఒంటరిగా జీవించాలి? ఈ పిల్లవాడిని మనమే ఇక్కడ పెంచుదాం అని అంటున్నాను . . ఇతను ఒప్పుకోరు . . ఐతే 'గంగా చెప్పితే వింటారా?' అని నిన్ను తలుచుకున్నాను. సరే, ఈ పెళ్ళి సందడి కానీ అని అనుకుంటే నువ్వు రేపే వెళ్ళిపోతాను అంటున్నావు . . . ." అని పద్మ అంటోంది. ఐయ్యో! పద్మ ఏడుస్తున్నాది!

## 23

పద్మ ఎప్పుడూ లేని చనువుతో నాతో "ఉండండి, ఎందుకు తొందర? రెండు రోజులుగా మిమ్మల్ని ఎదురు చూసాను. ఇలాగ వచ్చిన వెంటనే వెళ్ళాలంటే నేను ఒప్పుకోను. భోజనం చేసి నెమ్మదిగా వెళ్ళవచ్చు. మీ డ్రైవరును కూడా పంపేయండి . . మన కారులోనే వెళ్ళవచ్చు . . " అని ప్రేమతో, మనస్ఫూర్తిగా ఉపచారం చేసి నన్ను ఆపేసింది. సరే అని నేను కూడా ఈ పెళ్ళి వేడుకలు చూస్తూ ఉండిపోయాను.

పద్మకి ఒక చోట కూర్చోడానికీ వీలుకాకుండా ఎన్నో పనులు. కొంచం తీరిక దొరికినా నా పక్కన కూర్చొని తన కుటుంబం గురించి మాట్లాడుతుంది. ఎలాగైనా నేను ప్రభుతో మాట్లాడి అతను ఈ ఇంటిలోనే ఉండిపోవాలట. ఆమెకు నా మీద ఇంత నమ్మకమూ, ఆదరణ ఉండడం నాకు ఆశ్చర్యంగా ఉంది.

నాకు తెలిసిన అందరు మనుషులూ బంధువులలో నన్ను ఏ విధమైన కళంకం లేని స్త్రీగా, గౌరవంతో చూస్తున్న పద్మకి ఇకనైనా మంచి జీవితం దొరకాలని నా మనస్సు ప్రార్ధన చేస్తోంది. నేను మరేం చెయ్యగలను? అందరూ సుఖంగా ఉండాలని ప్రార్ధన చెయ్యాలి . . ఆమె చెప్తున్నట్లు నేను ఎలాగ అతని మనసు మార్చగలను? ప్రభు నాకు goodbye చెప్పి ఎప్పుడో వెళ్ళిపోయారుగా? ఇతనికీ నాకూ మధ్య జరిగిన సంగతులేవీ పద్మకి తెలియవు అనుకుంటా . .

ఈ పద్మ నాగురించి తన భర్తగురించి ఏమనుకుంటుందో అని నేను ఎంత భయపడ్డాను! ఇప్పుడే నాకు అర్ధమయింది:పద్మకి ఎవరినీ తప్పెట్టని మనసు. తన ఆస్తివలనా, కుటుంబ హోదా వలనా ఆమె కోపిష్టి కావచ్చు; చర చర మని మాటలు విసిరే స్త్రీ కావచ్చు; కాని ఆమెది పరిశుద్ధ మనసు.

నాకూ ప్రభుకీ ఉన్న friendshipని అందరిలాగ ఒక నిజమైన ఆడ మగ వ్యవహారం కాదని తలిచే ఒకే ఒక మనిషి ఈ పద్మ. అందువలనే ఆమెకు నమస్కారం చేసి నా కృతజ్ఞతను తెలపాలని కూడా నాకు అనిపిస్తోంది.

ఈ పద్మకు నా మీద చాలా మర్యాద, గౌరవం. నేను పెళ్ళి చేసుకోకుండా ఉండడం నా స్వాతంత్ర్యం అని ఆమె పొగడుతోంది; తన భర్తకి నా లాగే చాలా ఘనమైన మనుషులతో సంపర్కం ఉందని నమ్మతోంది. నాకూ ప్రభుకి ఏర్పడిన

సంబంధం చాలా గౌరవమైనది అని నమ్మే ఒకే ఆత్మ పద్మ. నేను కూడా పద్మని ఒక మంచి స్నేహితురాలుగా భావిస్తున్నాను. ఈ స్నేహంవలనే పద్మనీ ఆమె భర్తనూ నేను చేర్చగలను అని పద్మ నమ్మడం చూసి నాకు దిగ్భ్రాంతిగా ఉంది. కాని మంచి మనసుతో ప్రయత్నం చేస్తే అది వీలవుతుందా? . సరే చూద్దాం . . కాని, ఇది జరిగే పనా? చూద్దాం . . .

** ** **

పెళ్ళి అయినతరువాత మంజు తన భర్తతో అమెరికాకి బయలుదేరింది.

వాళ్ళ ఇంటినుంచి వరుసక్రమంగా బయలుదేరి కారులు ఎయిర్ పోర్టుకి వెళ్ళాయి. వాళ్ళ కుటుంబంతో నేనుకూడా మంజుని సాగనంపడానికి ఎయిర్ పోర్ట్ వెళ్ళాను. మాకు ముందు వెళ్ళిన కారులో మంజు, ఆమె భర్త, వసంతా, ఇంకా రెండు స్నేహితులు, వెళ్తున్నారు. నేనూ, పద్మా, బాప్జీని మధ్య పెట్టుకొని ఈ పెద్ద కారులో వెనక సీటులో ఉన్నాం. పక్కనే పూల దండలూ, పుష్పాలూ కుప్పగా నిండిపోయాయి. ముందు సీటులో మిస్టర్ ప్రభు, అతని ఇద్దరు అబ్బాయిలు; పెద్దవాడే డ్రైవు చేస్తున్నాడు.

ఇంక కొంచం సేపట్లో మంజు మా అందరికీ టాటా చెప్తుంది. పద్మకి ఇన్ని రోజులుగా ఉన్న సంతోషం ఎక్కడో మాయమైపోయింది. కూతురిని వదలిపెట్టాలనే విచారం ఆమె ముఖంలో బాగా తెలుస్తోంది.

మంజుకూడా ఇంటిలోనుంచి బయలుదేరినప్పుడు అమ్మ, నాన్నగారిని నిలబెట్టి నమస్కారం చెయ్యడానికి వొంగినప్పుడు . . అంతే . . వెక్కి వెక్కి ఏడవటం ఆరంభించింది . . ఇంకా ఆపనే లేదు, కన్నీరు కారుస్తూ ఉంది. నేను వసంతాన్ని చూసేను.

"పెళ్ళంటే హాయిగా కులాసాగా ఆడపిల్లలు గెంతుతారు అని అనుకుంటున్నారుగా మీరు .. బాగా చూసుకోండి .." అన్నట్లు ఉంది ఆమె చూపు.

"ఈ ఎడబాటు వలన ఏర్పడే విచారాన్ని మరచి ఎప్పుడూ ఇలాగే సంతోషంగా ఉండండి .." అని నేను పద్మకి సమాధానం చెప్పాను. చేతి రుమాలుతో ముక్కుని తుడుచుకుంటూ గొంతు కమ్మిన అలికిడితో పద్మ చెప్పింది:

"ఆడ పిల్లగా పుట్టితే ఈ శోకాన్ని సంతోషమనే భావించాలి. మంజుని వదలిపెట్టడంలో నాకు విచారం లేదు. ఎవరినో నమ్ముకొని మన అమ్మాయిని అప్పగిస్తున్నాం; ఆమెను ఎక్కడికో మనం ఎరుగని దేశానికి పంపిస్తున్నాం. ఆమె సౌఖ్యంగా జీవించాలని మన చింత .." పద్మ మాతృ హృదయం నాకు బాగా బోధపడింది. ఆమె ఆరాటం తెలుసుకొని నేను కూడా మౌనంగా ఉన్నాను.

ఎయిర్ పోర్టు మంజు స్నేహితులు, పద్మ బంధువులతోనే నిండినట్టు కనిపించింది. ప్రభు, బాబ్జీ ఎవరో అన్యులులాగా మా పక్కన వచ్చి కూర్చున్నారు. లాంజీలో అన్ని దేశాల మనుషులు విధ విధమైన వస్త్రాలతో ఇలాగా అలాగా నడుస్తుంటే వాళ్ళని చూసి నాకు చాలా వింతగా ఉంది. ఇంకా కొంచం సేపట్లో మంజు ఆమె భర్త ప్రయాణం చేసే బొంబాయి ప్లేను గురించి ప్రకటన వినబడుతుంది; తరువాత ఈ జాగా అంతా ఖాళీ ఐపోతుంది ..

వసంతా నడుం తన చేతితో కౌగలించుకొని మంజు నా దగ్గరకి వచ్చింది. " నేను తిరిగి వచ్చేటప్పుడు ఈమె పెళ్ళి చేసుకొని ఉంటుంది అని నేను అంటున్నాను. మీరేమంటారు,

గంగా?" అని ఒక సోఫాలో నా పక్కన ఇరుకుకొని వచ్చి ఇద్దరూ కూర్చున్నారు.

మంజు మాటలని ఆమె తండ్రి కూడా గమనిస్తున్నారు. "నువ్వు అలాగ అనుకోడం మంచిదే .. కాని వసంతాన్ని ఈ విషయంలో నువ్వు అంత ఈజీగా convince చేయడం జరగదు .. గంగా , Am I right? " అని ప్రభు నన్ను అడిగారు.

నేను ఉత్తికే నవ్వాను.

"పెళ్ళి చేసుకోవద్దు అని ఈమె ఎంత మందిని convince చేసి తన పక్షంలో కలుపుకుందో మీకు తెలుసా? నన్నుకూడా convince చేయడానికి ట్రై చేసింది, కాని ఓడి పోయింది. అందువలనే ఈమె పెళ్ళికి ఒప్పుకోడానికి నేను ఆఖరి ప్రయత్నం చేస్తున్నాను .. " అని కళ్ళుచిముట్లుతూ మంజు అంటోంది. ఆమె భర్త, అతని పేరు సుకుమార్, బుక్ స్టాల్ల్ నుంచి ఏమేమో పుస్తకాలు కొని తెచ్చి మా ముందు టీపాయిలో పెట్టి మర్యాదగా నవ్వి మాతో కూర్చున్నాడు. వసంతా ఆ పుస్తకాల్ని చూస్తూ క్రమంగా ఒకటి మీద ఒకటి తీసి పెట్టింది.

"Who is your favorite author?" అని వసంతాని ప్రభు అడిగారు.

వసంతా తన చేతిలో ఉన్న పుస్తకంలో ఉన్న లియో టాల్స్టాయ్ పేరు చూపింది.

"Leo Tolstoy! అని ప్రభు అన్నారు. వెంటనే మంజు "లియో తోల్స్తాయ్ అని చెప్పాలి .. " అని అతన్ని దిద్దింది.

"ఐతే నా అభిమాన రచయితనుండి ఒక నిదర్శనం చూపుతాను . . " అని తన నాలికని కొరుకుతూ వసంతా ఆ పుస్తకంలో ఏదో ఒక పేజీని వెతికింది. ఆమెకు అనుకూలంగా ఆ వాక్యం, ఉదాహరణ దొరకలేదు కాబోలు. తనే మనసులో ఆలోచించి తన సొంత భాషలో అభిప్రాయాన్ని చెప్పింది: "డాక్టరులూ, విజ్ఞానులూ, నేతలూ - పిళ్ళని ఆడవారూ మగవారూ కూడా ఈ సమాజంకి ఇవ్వవచ్చు. కాని ఒక మంచి తల్లిని, మంచి భార్యని ఆడవారు తప్ప మరి ఎవ్వరు ఇవ్వగలరు? వాళ్ళు వాంఛతో అటువంటి స్త్రీ రత్నాలుగా మారేవరకు ఈ ప్రపంచంలో మనం గొప్పగా ఆశించేది ఇంతే . " అని మంజు ఇంగ్లీషులో చెప్పింది.

"ఆశించకూడదు అని ఎవరు అన్నారు? . . " అని వసంతా గొణుక్కుంది. ఆమెకి మంజు నోరు మూయడానికీ లేకపోతే ఆ టాల్స్టాయో, తోల్స్తాయో నేరుగా కనిపిస్తే అతనికే సరిగా జవాబు చెప్పడానికీ తెలుసు. కాని ఇప్పుడు మంజుతో వాదం చెయ్యవద్దని సరసంగా ఉండిపోయింది. ఆమె పైఖరి నాకు మాత్రం బోధపడింది.

బొంబాయి ప్లేను గురించి ప్రకటన ఒకటి ఎవరికీ బోధపడాకుండా గర్రు బుర్రుగా వినిపించింది. అప్పుడే మైక్రోఫోనులో కూడా గోల. ప్రకటన ఏమిటని అందరూ తెలుసుకున్నారు; లేచి వరుస వరుసగా ఉన్న ఆ గ్లాసు తెరల వెనక ఉన్న మైదానంకి నడిచారు. మంజు ఆఖరిగా వెళ్తామని అమ్మనీ నాన్నగారినీ కౌగిలించుకొని బిడ్డలాగ ఏడుస్తోంది; ఇంకోసారి నమస్కరించింది. అందరికీ చెయ్యెత్తి సెలవు తీసుకొంది. నా దగ్గరకి వచ్చి హేండ్ షేక్ చేసింది. వసంతాని కౌగిలించుకొని, ముద్దు పెట్టి నాకూ ఆమెకూ మాత్రం వినబడుతున్నట్లు మాట్లాడింది.

"పెళ్ళి చేసుకొని కన్నవాళ్ళని వదలి ఇంతవరకు లేని ఒక కొత్త జీవితానికి ప్రయాణం చెయ్యడం కష్టమే, వసంతా . . కాని ఇది ఒక బాధ్యత అని తెలుసుకో . . నువ్వు ఇప్పుడు డాక్టరు అవబోతున్నావు . . అది పిని ఒక సామన్య వ్యక్తికి నీ మీద జాలి కలగవచ్చు. ఎందుకంటే నువ్వు జుగుప్స కలిగే పనులూ, సామాన్య వ్యక్తులు తాకడానికి కూడా సమ్మతించని రోగులని ముట్టుకొని, తుడిచి మందు వేస్తావు . . మల పరీక్ష అసహ్యమని మీరు డాక్టర్లు ఎప్పుడైనా తలచి ఉంటారా? అది ఒక అవశ్యమైన పవిత్రమైన పని అని భావిస్తున్నారుగా? . . అలాగే . . ఇది స్త్రీగా పుట్టిన వాళ్ళ duty . life commitment . . నువ్వు కూడా త్వరగా . . Commit yourself." మళ్ళీ మంజు ఆమెకు ముద్దు పెట్టింది.

అందరూ ఒకే సమయంలో మనసార మంజుని, ఆమె భర్తని ఆశీర్వాదం చేసి అమెరికాకి సాగనంపేం. ప్లేను కళ్ళనుండి మాయమయ్యే వరకు పద్మ ఆకాశాన్ని చూస్తూ నిలబడింది.

** ** **

"బాఫ్జీయే దీనికి తీర్పు చెప్తాడు. దానికి మనం అందరూ సమ్మతించాలి. వాడు ఏం చెప్తాడో పిందాం . ." ముందు సీటునుంచి తిరిగి వెనక సీటులో కేడ్ బరీస్ చాకలేట్ తింటూ అది ముఖమంతా అంటుకొని ఉన్న బాఫ్జీని ప్రభు చూసారు.

మేం ఎయిర్ పోర్టులోనుంచి తిరిగి వచ్చినప్పుడు పద్మ ప్రభుని ఇక్కడే ఉండిపొమ్మని అడిగింది కాబోలు.

"ఇదిగో చూడు . . ఈ ఆంటీ, ఈ మమ్మీ, ఈ పెద్ద అన్నయ్య, చిన్న అన్నయ్య, కారూ, బంగళా, చాలా కేడ్ బరీసు, బిస్కట్లు, మమ్మ, పప్పు, టాయ్స్, డాల్స్, అన్నీ ఉన్నాయి కదా? " అని పిల్లవాడికి కధ

చెప్తున్నట్లు ప్రభు ఆరంబించారు. బాప్జీ చాకలేట్ తినడం ఆపి తండ్రి ముఖం చూసాడు.

"వీళ్ళందరూ సిన్నూ, నన్నూ ఇక్కడే ఉండిపొమ్మని అంటున్నారు . . వాళ్ళకి చాలా సంతోషంగా ఉంటుందట . . నువ్వు ఇక్కడ ఉండే పెద్ద కాన్వెంట్లో చదవవచ్చు. ఇక్కడ కారులో నువ్వు మాత్రం హాయిగా స్కూల్కి వెళ్ళి రావొచ్చు . . ఇక్కడే ఉండి పోదామా? yes or no చెప్పు చూద్దాం," అని తన ఇష్టతను బయటకు చూపకుండా పిల్లవాడి మనసు తెలుసుకోడానికి ప్రభు అడిగారు. బాప్జీ ఏమంటాడో?

## 24

బాప్జీకి కళ్ళు తళతళమని మెరిసాయి. పిల్లవాడు మంచి బుద్ధిశాలి. వాడికి ఈ ఒక వారంలో పద్మ దగ్గర బాగా చనువు ఏర్పడిందని తెలిసింది. నా దగ్గరకూడా బాగా అంటుకున్నాడు. కాని తండ్రిలాగే పరువు, ప్రతిష్ట ఉన్నాయి. చాలా sensitive అబ్బాయి!

"చెప్పు, yes or no?" ప్రభు ఇంకొకసారి అడగ్గానే తన జవాబు ఈమెకు విచారం కలిగిస్తుందని అర్థం చేసుకున్నట్లు పద్మని చూసాడు బాప్జీ. ఆమె కూడా నిరుత్సాహంతో పిల్లవాడి ముఖం చూసి నవ్వింది. బాప్జీకూడా ఆమెను చూసి నవ్వాడు.

"మమ్మీ, నువ్వుకూడా మాతో మా ఇంటికి వచ్చేయి," అని పిలిచాడు.

"ఈ ఆటలే మీ నాతో వద్దు! నేను అడిగినది yes or no! మరేం కథలు వద్దు!" అన్నారు ప్రభు.

"మన ఇంటికే వెళ్దాం Daddy . . . " అని పిల్లవాడు అన్నప్పుడు పసివాడి హృదయంలో ఒక వారంలో తన సొంత ఊరు బంగారు భూమి వదలిపెట్టిన శోకం తెలిసింది.

"పద్మా, నా మాట విను . . నేను ఎలాగో ఆ ఊరిలో ఒక మాదిరిగా గౌరవంగా సెటిల్ ఐపోయాను. ఆ ప్రజలతో కలుసుకొని జీవించడం మీకు ఇప్పుడు వీలు పడదు . . నేనేం అక్కడ ఉత్తికే కూర్చొని ఉన్నానా? ఎన్ని బాద్యతలను విడచిపెట్టి ఇక్కడ ఒక వారం ఉండిపోయాను! పెద్ది కంపేనీల పనులు ఇప్పుడే వస్తున్నాయి . . అక్కడ పదిమంది పని చేస్తున్నారు . . వార్క్ ఆర్డర్స్ ముగించి ఉంటారు. నేను వెళ్ళి కొత్త పనులు ఏర్పాటు చెయ్యాలి . . మనం ఇన్ని రోజులూ మనలో తగువులాడుకొని వేరే వేరేగా జీవించాం అని తలుచుకొనడం వలన బాధపడి ఉండవచ్చు. కాని ఇప్పుడు మంజు పెళ్ళి అయినతరువాత మనకేం ప్రశ్న? ఈ సంతోషాన్ని కాపాడడమే ముఖ్యం. లేకుంటే మనం ఇంతకాలం కష్టపడి కాపాడిన ఆ మర్యాదకూడా మనకి దక్కకుండా పోవడానికి chance ఉంది . . నువ్వు ఒకసారి బంగారు భూమికి రా . . ఎప్పుడు కావాలన్నా నేనుకూడా వస్తాను . . " అని ప్రభు పద్మకి సమాదానం చెప్పారు. ముఖం ఎఱ్ఱబడి ఆమెలో ఉల్లాసం కొంత తగ్గిపోయింది.

"నీకు మంజు లేకపోవడంవలన కొంచ కాలం బోరు కొట్టుతుంది. తరువాత అంతా సరి ఐపోతుంది. ఒరే సుభాష్ . . నీకేం వయసు అవలేదా? నువ్వు ఒక పెళ్ళి చేసుకున్నావంటే మీ అమ్మకి ఒక కోడలు వస్తే అంతా సరి అయిపోతుంది," అని పెద్దవాడితో అతను అన్నారు.

సుభాష్ కారు డ్రైవు చేస్తూ తిరిగి చూసాడు. ఆ రోజుల్లో ప్రభు కళ్ళలో సిగసిగలాడే ఆ పాము చూపు ఇప్పుడు వీడి కళ్ళలో తెలిసింది. "మీ eternal dispute లో నన్ను ఎందుకు

లాగుతున్నారు? నేను పెళ్ళి చేసుకొని దాన్ని ఇంటిలో వదిలేసి ఇంకొక బంగారు భూమికి పెళ్ళి ఆవులు మేస్తే ఎవరేం చెప్పగలరు?" అని ఘాటుగా తండ్రిని అడిగాడు. ఇతనికి కోపం వస్తుందేమో అని పద్మ భయపడుతోంది. నాకు తెలుసు; ఇతను తప్పకుండా తన పిల్లల మీద కోప్పడరు. సుభాష్ తాపత్రయం చూసి ప్రభు నవ్వారు.

"Yes, yes . . మేం మిమ్మల్ని ఎవరినీ compel చెయ్యలేం; that is not right . . కాని parents అని అనుకొని advice ఇస్తే తప్పా?" అని వాడిదగ్గర నెమ్మదిగా మాట ఇచ్చారు.

"హూం . . ఎవరికి కావాలి మీ advice?" అని అందరి చెవిలో వినబడినట్లు గొణుక్కున్నాడు పెద్దవాడు.

"Yes, advice ఎవరు కావాలని అడిగారో వాళ్లకే ఇవ్వాలి. అదికూడా వాళ్ళకి ప్రైవేట్గా ఇవ్వాలి. ఒక ఎడ్వైస్ని పుచ్చుకోడమో, నిరాకరించడమో వినేవాళ్ళ బుద్ధిపట్టి ఉంటుంది . . పద్మా, ఏమీ యోగ్యత లేకుండా నీవూ నేనూ ఏం advice ఇవ్వగలం అని మన పిల్లలు అడుగుతున్నారు . . సుభాష్, నువ్వు చెప్పేది చాలా correct! ఎవరైనా అడుగుతేనే మనం advice ఇవ్వాలి. లేకపోతే ఉన్న ఆ మర్యాదకూడా పోతుంది. You are right మేమిద్దరూ ఎటువంటి పొత్తు లేని భార్యాభర్తా ఐనాకూడా, you are my son . మీరు మమ్మల్ని నిర్లక్ష్యం చెయ్యడం మీకే మంచిది కాదు . . This is a reality . . not an advice . . " అని సిగరెట్టు తాగుతూనే ప్రభు ఏమేమో అంటున్నారు.

'మీ advice ఎవరికి కావాలి?" ఒక అబ్బాయి తన తండ్రిని అలాగ అడక్కూడదు అని నాకూ అనిపించింది. ప్రభుకి అదే బాధగా ఉంది కాబోలు . .

"పద్మా, అందుకే నేను అంటున్నాను. ఈ క్లాస్ ప్రజలతో కలిసి ఉంటే మన మర్యాద దక్కదనే నేను వేరే క్లాస్ ప్రజలతో వెళ్ళిపోయాను. వాళ్ళెవరూ నా బంధువులో నా బాష తెలిసినవారో కాదు. కాని వాళ్ళు నన్ను ఎలా గౌరవిస్తున్నారు అని నువ్వే వచ్చి చూడు! సమయం వస్తే నేను నిన్ను నా wife అని వాళ్ళకి పరిచయం చేసిన తరువాత నీకే బోధపడుతుంది. అక్కడ ఎవరైనా నన్ను చూసి ఇలాగా మర్యాద లేకుండా మాట్లాడితే నేను ఏమీ చెప్పకపోయినా ఇంకొక సామాన్య కూలివాడు వాడికి మంచి పాఠం నేర్పుతాడు . . "

ప్రభు ఇంటికి వచ్చేవరకు బంగారు భూమి జీవితం గురించే మాట్లాడుతూ వచ్చారు. కాని ' నువ్వు కూడా అక్కడకి వచ్చేయ్ ' అని పద్మకి చెప్పకుండా జాగ్రత్తగా అతను మాట్లాడారు . .

** ** **

ప్రభు సుభాష్ బాబు వాళ్ళ ఊరికి బయలుదేరి వెళ్తున్నారు కాబోలు. రెయిల్వే స్టేషన్‌కి వెళ్ళే దారిలో నా దగ్గర చెప్పుకొని వెళ్ళాలని మా ఇంటికి వచ్చారు. బయట కారు వచ్చి ఆగింది; ఇతనూ పిల్లవాడు మాత్రం దిగి వస్తున్నారు. పద్మ కూడా వస్తుందని ఎదురుచూసాను - కాని ఆమె రాలేదు . .

"రండి . . రండి . . " అని ఇంట్లోకి పిలిచాను.

" I am on my way . . నీతో సెలవు తీసుకోవాలి కదా? "

"ఎన్ని గంటలకి మీ ట్రెయిన్ - Brindavan Express కదా? నేను కూడా స్టేషన్‌కి వస్తాను," అని ఆఫీసుకి తయారవుతున్న మనిషి వీళ్ళని "కొంచం కూర్చోండి . ." అని హాలులో ఉండమని

చెప్పి ఆఫీసు కారుని సెంట్రల్ స్టేషంకి తీసుకురమ్మని రామలింగంకి ఫోను చేసాను.

ప్రభు అన్నయ్యతో మాట్లాడుతున్నారు. వసంతా కాలేజికి వెళ్ళే తొందరలో ప్రభుకి Good morning చెప్పి పరుగెత్తింది. ఇతను దానికి ఒక పిల్లలాగా టాటా చెప్పి " ఎప్పుడైనా నా గుడిసె బంగళాకి నువ్వు కూడా రావాలి . . " అని అన్నారు.

" Sure, thank you sir, క్లాసుకి టైమయింది . . All the best; Ta . . Ta, బాబ్జీ . . " అని అంటూ వసంతా పరుగెత్తింది అనుకుంటా . ఆమె మాటలు నాకు సన్నగా వినిపించాయి.

మేడ గదిని మూసి తాళం వెయ్యడానికి వెళ్ళాను. ఎవరో టెలిఫోనులో పిలిచారు.

"ఎస్ . . గంగా . . "

" నేనే! . . పద్మ మాట్లాడుతున్నాను . ."

"అతను ఇప్పుడే వచ్చారు . . నేను కూడా స్టేషన్‌కి వెళ్దామని బయలుదేరాను . . చెప్పండి . . 'పద్మ రాలేదా?' అని అడుగుదామనుకున్నాను, ఇంతలో మీ ఫోను వచ్చింది . . "

" నేను ముందు రావాలనే అనుకున్నాను; కాని నా మనసేమీ బాగా లేదమ్మా . . అక్కడవచ్చి ఏడుస్తూ ఉంటే బాగుంటుందా? ఇప్పుడు కూడా నాకు దుఃఖం పొంగి వస్తోంది . . నా స్థితి ఇలా అయింది . . ఇక ఇతను లేకుండా నేను ఆ పెద్దవాడుతో ఏం బాధ పడతానో? . . . ఆ రోజు నువ్వు చూసావుగా . . వాడికి తండ్రి అంతే ఎంత మర్యాద అని? " గంగా ఏడుస్తూనే ఉంది. నేను వాచీసి చూసాను. అది తెలుసుకున్నట్లు పద్మ నాకు చెప్పింది.

"సరేమ్మా, నీకు ట్రెయిన్ కి టైమయింది. చాలా థేంక్స్. . ఏదో నీపైనా అతన్ని సాగనంపడానికి వెళ్తున్నావు. మంచిది. నేను నీకు తరువాత ఫోను చేస్తాను . ."

"అతను హాల్లో ఉన్నారు, పిలవమంటారా? అతనితో మాట్లాడతారా?" అని ఒక మాటకి పద్మను అడిగాను.

"వద్దమ్మా . . మాట్లాడవలసిందంతా మాట్లాడేసాం . . .అతని న్యాయం నాకు అర్థమయింది. అతనైనా సౌఖ్యంగా ఉండనీ . . పెట్టేస్తాను . . " అని పద్మ ఫోను కట్ చేసింది.

కారులో వెళ్తున్నాం. బాప్జీ నా ఒడిలో కూర్చున్నాడు. "పద్మ పిలిచిందికదూ?" అని అడిగారు ప్రభు.

"అవును . . మీరు ఊరుకి తిరిగి వెళ్ళడం గురించి పద్మకి చాలా దుఖం . ."

"నేను నా అభిప్రాయాన్ని దానికి క్లియర్గా చెప్పానుగా . . "

"Of course, ఆమెకూడా క్లియర్గా మిమ్మల్ని అర్థం చేసుకొని సరే అని ఒప్పుకుందికదా? కాని అందువలన దుఃఖం ఉండదా ఏమిటి? " పద్మకి అనుకూలంగా నేను మాట్లాడడం విని ఇతను ఆశ్చర్యపోతున్నట్లు నన్ను చూసారు.

"దాని దుఃఖానికీ కష్టానికీ కారణాలు ఒకటా, రెండా? నూరు ఉంటాయి. నా వలన దానికి ఏర్పడే కష్టాలే అన్నిటికీ మూలకారణం. కాని ఇప్పుడేం చెయ్యగలం? అవన్నీ పాత కథలుగా, పాత సంగతులు ఐపోయాయి . . పద్మకి ఇప్పుడు నా గురించి ఏం బెంగ? దానికి కూతురు గురించి బెంగ . .

అన్నిటికీ మించి పెద్దవాడు ఒక ప్రాబ్లం! ఐతే వీటిగురించి ఉత్తికే విచారపడితే ఏమిటి లాభం చెప్పు? బాధపడేవాళ్ళు ఏమైనా చెయ్యాలి . . ఇక దీనితో మనకి సంబంధం లేదు అని నేను నిశ్చయించి వెళ్ళిపోయాను . . " అని అంటూ ఒక చిగరెట్టుని చేతిలో తీసుకున్నారు ప్రభు.

తరువాత అతను నా కుటుంబాన్ని పొగడారు. వసంతాన్ని ఇంకా బ్రహ్మాండంగా పొగడారు.

"సరే . . మీకు నేను అడిగినది జ్ఞాపకం ఉందా? దానిగురించి మీరేం చెప్పలేదే?" అని అడిగాను.

"ఏమిటి నీవు అడిగేవు?" అని ఏదో మరిచిపోయినట్లు అగ్గిపెట్టిని వెతికారు. అది పక్కన సీటు మీదనే ఉంది. అది తీసుకొని అతనికి చిగరెట్టు ముట్టించడానికి తయారయ్యాను.

"థేంక్స్ . . " అంటూ నా చేతినుంచి వెలుగుతున్న అగ్గిపుల్లను తీసుకొని తనే చిగరెట్టు ముట్టించారు. నేను అతన్నే చూస్తున్నాను. అతనిలో ఇప్పుడు మంచి father image కనిపిస్తోంది. ఒక good old friend వైఖరి ఉంది. ఆ రోజుల్లో జుత్తు నెరిసినాకూడా ఒక boyish look కనిపించేది. ఇప్పుడేమో అనుభవంవలన, చింతనవలన, ఒక saintly look వచ్చేసింది.

"ఏమిటి నువ్వు అడిగేది గంగా?" అని ప్రభు మాళ్ళీ నన్ను అడిగారు.

"మీకు జ్ఞాపకం లేదంటే మిమ్మల్ని మళ్ళీ అడగడానికి నాకు ఇష్టం లేదు. అవకాశం వస్తే నేనే మిమ్మల్ని అడుగుతాను. . " ఇక దాని గురుంచి అడగవద్దు అని నిశ్చయం చేసుకున్నాను.

"ఓ . . దాని గురించా? . . " అని గుర్తు వచ్చినట్లు ప్రభు నన్ను చూసారు.

"దేని గురించి?"

"About your coming to my world . . " అని నవ్వారు.

"అవును . ." అని తల వంచాను.

రైయిల్వే స్టేషను వచ్చేసింది. మేం ముగ్గురూ దిగి ప్లేట్ ఫారంలో నడుస్తున్నాం. వీళ్ళ ఇద్దరినీ సాగనంపే వరకు ఏమేమో అర్ధం పర్ధం లేని కబుర్లు మాట్లడుతున్నాను నేను.

బాజ్జీ రైలు కంపార్టుమెంటులోనుంచి మమ్మల్ని చూస్తూ కూర్చున్నాడు. నేనూ ఇతనూ బండి బయలుదేరేవరకు మాట్లాడదాం అని ప్లేట్ ఫారం లో నిలబడి ఉన్నాం. ఇతని డ్రైవరూ, రామలింగం ప్లేట్ ఫారంలో కలుసుకొని మమ్మల్ని చూసి మా దగ్గరకి వస్తున్నారు. బండి కదిలింది. నేనూ ప్రభూ చేతులు కలుపుకున్నాం. నేను బాజ్జీకి కిటికీ ద్వారా ముద్దు ఇచ్చాను.

"నీ రెటైర్ మెంటు తరువాత నీకెప్పుడు ఇష్టమో అప్పుడు నా ప్రపంచంలో కలుసుకోవచ్చు " అని అంటూ బండి ఎక్కి ప్రభు నాకు సైగ చేసారు.

"Bye . . see you again . . . "

## 25

పద్మకి జాతకాల్లో చాలా నమ్మకం ఉందనుకుంటా. ఎవరో చెప్పారట యాభై ఏళ్ళ తరువాత ఆమెకు ఏదో పెద్ద గండం అని.

దానిగురించి నాకు ఇంతకు ముందే ఎప్పుడో చెప్పింది, కాని నేను దాన్ని సీరియస్‌గా తీసుకోలేదు; తటాలున సంభాషణ మార్చేసాను.

ఇప్పుడు పద్మ నాకు చాలా సన్నిహిత స్నేహితురాలులాగ రోజూ ఒక సారి ఫోను చేస్తుంది. " నువ్వు ఫ్రీగా ఉన్నావుగా? నేను రావొచ్చా?" అని అడుగుతూ ఒక బిడ్డలాగ నా ఇంటికి వచ్చేస్తుంది. ఒక రోజు ప్రభుగారి తండ్రి రాసిన వీలునామాతో వచ్చింది; దాన్ని మార్చి అన్ని ఆస్తులూ ప్రభు పేరుకే రాయాలట. ఆ ఆస్తులను ప్రభు తనకు ఇష్టం వచ్చినట్లు వ్యర్థం చేసినా తనకు ఇష్టమే అని పద్మ నాతో చెప్పింది. ఈ ఆస్తులను ప్రభు దగ్గరనుంచి దొంగలాడి ఈ పాపాత్ముడు సురేష్ నాశనం చెయ్యడంలో న్యాయమేమీ లేదట. ఇవన్నీ ప్రభుకి వివరించి చెప్పడానికి పద్మకి చేత కాదట; ఆ పని నేనే చెయ్యాలని అని పద్మ అంటోంది. కాని ఆమె అనుకున్నట్లు ప్రభు వ్యవహారాల్లో నేనేమీ చెయ్యలేను. నేను నా ఉద్యోగం నుంచి రెటైరు అయినంతవరకూ ఏమీ చెయ్యకుండా అంతా భరించుకొని ఆ తరువాత ప్రభు ప్రపంచంలోకి వెళ్ళిపోతాను అనే చింతలో పద్మకి ఏమీ అనకుండా ఆమె ఎది చెప్పినా తల ఊపుతున్నాను . . .

ప్రతీ ఆదివారం పద్మ అమ్మవారి గుడికి వెళ్తుంది. అక్కడ ఎవరినో శకునం చెప్పమని అడుగుతుంది. దాని గురించి నాతో చాలా అభిమానంతోనూ భక్తితోనూ చెప్పింది, కాని నాకు అది చాలా primitive గా అనిపించింది. ' నువ్వు కూడా నాతో రా . .' అని పద్మ నన్ను అడిగింది; నేను కూడా 'వస్తాను' 'వస్తాను' అని ఇంత కాలమూ గడిపేసాను. ఎప్పుడో ఒక రోజు బాగా చిక్కుకుంటాను.

"అమ్మవారు గుడే కదా . . పాపం, పద్మ వచ్చినప్పుడల్లా పిలుస్తోంది. అందరూ ఆ గుడిని పొగడుతున్నారు . . నాకు

పిలయితే వెళ్ళి రాగలను . . కాని నన్నెవరు పిలుస్తారు? . . ." అని అమ్మ కూడా తన వంతు ఆ దేవాలయాన్ని పొగడుతున్నాది.

నాకు ఈ కోపిల, గుడి . . పూజ . వీట్లో ఏ నాడూ ఏం నమ్మకమూ లేదు. దేవుని నమ్మడానికీ వీటికీ ఎటువంటి సంబంధమూ లేదు. ప్రార్థనలూ, వ్రతాలూ, సమర్పణలూ . . . . దేవుని కోసం ఇవన్నీ చేసే గుంపులను చూస్తే నాకు ఒకటే మంట. నాన వలన వీళ్ళు దేవునికి లంచాలిచ్చి తప్పించుకోడానికి ప్రయస్నిస్తున్నారని నా నమ్మకం. .

ఈ పద్మకూడా తన భర్త వ్యవహారాల్లో తను తప్పు చేసానన్న చింతతో ఇలా ప్రవర్తించడం చూసి నాకు పాపం అనిపించింది. కాని వీటి గురించి నా అభిప్రాయం - అంటే దేవుడిని దర్శించడం, పాపాలు తీరాలని స్నానం చేయడం - చెప్తే ఆమె బాధ పడుతుంది. అందువలనే నేను ఏమీ అనకుండా సరే అని తల ఊపుతున్నాను . .

"ఈ వారం మీరు వెళ్ళి రండి. వచ్చే వారమో లేక ఆ తరువాత నేను మీతో వస్తాను; మీ మాటలు పింటే నాకూ రావాలని ఉంది," అని అంటూ ఫోను కట్ చేసేసాను.

** ** **

వసంతా ఆసుపత్రినుంచి వచ్చింది. ఇప్పుడు ఆమె డాక్టరై పోయింది. ఎవరో ఒక అబ్బాయి - అతను కూడా డాక్టరు కాబోలు, మెడలో స్టెత్ ఉంది - ఆమెతో వచ్చాడు. నేను మేడ మీదనుంచి వాళ్ళని చూస్తున్నాను. ఇద్దరూ రోడ్డులో మాట్లాడుతూ నడుస్తున్నారు. మాటల సందడిలో ఇల్లు చేరడంకూడా వాళ్ళు గుర్తించ లేదు. వాళ్ళ చేష్టలూ నవ్వులూ చూస్తే ఒక silent movie లాగ ఉంది . . ఇప్పుడే వాళ్ళ నవ్వు బాగా పినిపిస్తోంది; అందులోనూ వసంతా కంఠమే ఇంకా బాగా

పిసిపిస్తోంది. ఆమె నవ్వుతూ గేటు తలుపు తెరిచింది. ఆ అబ్బాయి ఆమెకి గుడ్ బై చెప్పి శెలవు తీసుకున్నాడు.

"Why don't you come in? You can have some coffee; Don't be too shy . . " అని అతని భుజంపై తట్టి ఇంటిలోకి రమ్మంది.

"అత్తయ్యా . . " అని అంటూ ఇంట్లోకి రాగానే వసంతా మేడ మీదకి వచ్చింది. "నా ఫ్రెండు ఒకతను నాతో వచ్చాడు. అతను Mangalorean, Tamil తెలియదు. మీరు కిందకి వస్తారా? ఉత్తికే హాలో చెప్తారా?" అని నన్ను మేడ మీదనుంచి లాగింది. నేను మెట్లు దిగుతూ ఉండగానే అతను నాకు నమస్కారం చేసేసాడు.

"కూర్చోండి . " అని నేను కూడా అన్నాను. వసంతా నాకు అతన్ని పరిచయం చేసింది. ఈ అర్జున్ ఆమెకి మంచి స్నేహితుడు కాబట్టి చాలా ఉత్తమమైన యువకుడు అని నా నమ్మకం. చాలా reserved గా ఉన్నాడు.

"ఇక్కడే పక్కన ఒక హాస్టల్ లో ఉంటున్నాను. మీ ఇల్లు నా జాగాకి వెళ్ళే మార్గంలో ఉంది. బస్సులో చాలా రష్ కాబట్టి మేమిద్దరం నడుచుకుంటూ వచ్చేసాం," అని అతను చెప్పాడు.

"My goodness, మూడు మైళ్ళు నడిచి వచ్చేరా? . . " అని అడుగుతూ వసంతా ముఖం చూసాను.

వసంతా అందరికీ ఒక ట్రేలో కాఫీ తెచ్చింది. ముందు నాకు ఇచ్చింది.

"ముందు గెస్టుకి ఇవ్వాలి, . . " అని అతని చెవిలో వినబడినట్లు చెప్పాను.

"ఇదిగో . . గెస్టు . . . ." అని వసంతా నవ్వుతూ అతని వంక ట్రేన్ను చూపింది. అతను కూడా నవ్వుతూ థేంక్స్ చెప్పాడు. వాళ్ళిద్దరి వైఖరీ, మాటలూ చూస్తే చాలా అన్యోన్యమైన స్నేహితులని బోధపడింది. అన్నయ్య గదిలో ఉన్నాడనుకుంటా. ఈ ఇంటిలో తన స్నేహితులకి పరిచయం చెయ్యాలంటే అందుకు నేనే ముఖ్యమైన మనిషి అని వసంతా అభిప్రాయం కాబోలు. కాఫీ తాగిన కొన్ని నిమిషాలలో అర్జున్ సెలవు తీసుకున్నాడు. వసంతా గేటువరకూ వెళ్ళి అతన్ని సాగనంపింది.

వీళ్ళ ఇద్దరిలో ఇంత పొత్తు ఉందంటే వసంతా ఎందుకు తన మొండితనం వదలుకొని 'I am in love!' అని అర్జున్‌కి చెప్పకూడదు? చెప్తే మంచిదే కదా? వసంతాకి ఈ జాతులూ, మతాలూ, కులగోత్రాలూ వీట్లో నమ్మకం లేదు. వాళ్ళిద్దరిలో ప్రస్తుతం అటువంటి అబిప్రాయం లేకపోయినా future లో అలాగ రాకూడదా? నాకెందుకీ అర్థం పర్థం లేని కోరిక? నాకు ఇవన్నీ తలుచుకుంటే నవ్వు వస్తోంది.

"ఎందుకు అత్తయ్యా మీరు నవ్వుతున్నారు?" అని అడుగుతూ వసంతా మేడమీదకి వచ్చింది. నేను ఆమెను చూసి ఇంకొకసారి బాగా నవ్వాను. కాని నా అభిప్రాయాన్ని ఆమెకు చెప్పడానికి నాకు ధైర్యం రాలేదు. చెప్తే నా అజ్ఞానం చూసి ఇంకా పెద్దగా నవ్వుతుంది. మా ఆఫీసులోని మిస్సస్ మాన్యూల్ గురించి ఏదో జోక్ అని చెప్పి తప్పించుకున్నాను.

వసంతా తనే ఆ అర్జున్ గురించి మాట్లాడింది.

"అతను చాలా మంచివాడు అత్తయ్యా, . . అతనికి బాల్యం నుంచే ఎవరూ లేరట . ."

"ఏం, అతని అమ్మా, నాన్నా ఏమయ్యారు? . ."

"వాళ్ళ గురించి తనకు ఏమీ తెలియదు అంటున్నాడు. వాళ్ళ తాతగారు బెంగళూరులో ఒక Christian Missionary నడిపే orphanage లో తన్ను వదలిపెట్టినది మాత్రం అతనికి గుర్తు ఉందట. దాని తరువాత ఆ తాతగారి గురించికూడా ఏమీ తెలియదు అని అంటున్నాడు. ఆ తాతగారు నుదుట మీద తిలకం, పిలక, ఇంకా దంజెంతో ఉండేవారని అంటున్నాడు; దానికి మీరి ఎదీ తెలియదట. అందువలన అతన్నికూడా ఒక బంధువు అని చెప్పుకోలేడు. ఆ orphanage లోనుంచి తీసుకొని ఎవరో అర్జున్ని పెంచారట. ఆ కొంకణి స్త్రీయే అతనికి తల్లి; అతన్ని పెంచిన తండ్రి పెద్ద ఇంజినీయరుగా ఉండేవారట. ఇప్పుడు అతను లేరనుకుంటా. అర్జున్ కి మంచి philosophical mood ఉంది. అతను god fearing. తక్కిన విషయాల్లో అతను నా పక్షం. He will never get married . . " అని వసంతా ఉత్సాహంతో చెప్పింది.

"అతను పెళ్ళి చేసుకోడు అంటే నీకెందుకే ఇంత సంతోషం?" అని అంటూ ఆ అర్జున్ ముఖం కల్పన చేసుకున్నాను. అతనికి కూడా వసంతా లాగే మొండితనం ఉందా?

వసంతా అర్జున్ గురించి ఇంకా ఏమేమో చెప్తోంది:

"అతను అనేవాడు: ఒక బిడ్డను కని ఈ ప్రపంచంలో వదిలేవాళ్ళు 'మనం ఇంకా ఎన్ని రోజులు ఉంటాం,' అని తెలియకుండా ఆ బిడ్డను orphan గా చెయ్యడం న్యాయమేనా? అది ఎంత పెద్ద ignorance! అర్జున్ ఎన్ని సౌఖ్యాలతో పెరిగినాకూడా తను తల్లి తండ్రులను ఎరగని బిడ్డ అని బాధ పడుతున్నాడు. కాని అతను ఒక wonderful person. మా ఆసుపత్రిలో నేనూ అతనూ ఒక batch. అతనికి నేను ఆపరేషంలో assist చేస్తాను. అత్తయ్యా, అది మీరు చూడాలి; ఆపరేషన్ అంటే అది ఎటువంటి

artistic craft అని మీకు అర్థమవుతుంది. He is really great! Hats off! " అని తన్ను మరిచి వసంతా అర్జున్ని పొగడుతోంది. 'సరే, ఒక డాక్టర్కే ఇవన్నీ బోధపడుతాయి' అని నేను నాలో అనుకున్నాను.

"నీకు అతన్ని ఎన్ని రోజులుగా తెలుసు? ఎందుకంటే నీ తలలో ఉన్న funny ideas అతని దగ్గర్నుంచే నీకు వచ్చాయా అని నాకు తెలియాలి . ." అని అడిగాను.

"No, no, అవన్నీ అతని తలలో నేనే ఎక్కించాను" అని అంటూ వసంతా నవ్వింది. " కాని ఒక సంగతి, అత్తయ్యా! ఐడియా అనేది ఒక తలనుంచి ఇంకో తలకి అంత ఈజీగా transfer చెయ్యలేం. ఐడియాలు పెనెట్రేట్ చెయ్యని బుర్రలుకూడా ఉన్నాయిగా. అర్జున్ని చూసి అందరు డాక్టర్లూ అలాగే ఉంటారని అనుకోకండి. వాళ్ళలోకూడా చాలా dirty elements ఉన్నాయి; వాళ్ళు ఈ అర్జున్ని పిచ్చివాడని అంటున్నారు. నేను డాక్టరయి G.H. కి వెళ్ళినతరువాతే అర్జున్ని కలుసుకున్నాను. Very decent fellow. కాని మా friendship చాలా interesting story," అని అంటూ కొంచం సేపు ముందు నేను మేడ మీదకు వచ్చి నవ్వినట్లు ఇప్పుడు వసంతా గట్టిగా నవ్వింది.

"ష్. . ష్. . ఏమిటే ఇది, ఇలా నవ్వుతున్నావు? రా . . ఇక్కడకి . . " అని దాన్ని లాగి పక్కన కూర్చోపెట్టేను. ఇప్పుడు వసంతా ఒక బిడ్డలాగ నాకు కనిపించలేదు. నాకు సమానంగా, కాదు, నాకంటే పరిపక్వమైన స్త్రీగా కనిపిస్తోంది. 'మరి అదే కదా సత్యం' అని దాన్ని చూస్తూ నా మనస్సులో అనుకున్నాను.

"పాపం, అతనుకూడా అందరిలాగే ఈ కాలం యువకుడు కదా? కాని అర్జున్ చాలా frank. Romantic language లో ఏదో ఒక పాట రాసి నా కోటు పాకెట్లో పెట్టాడు. నేను చూస్తున్నప్పుడే . .

హేంగర్లో వేలాడుతున్న నా కోటులో ఆ లెటరు చూసి నాకు నవ్వు వచ్చింది. ' That's mine . . ' అని అరిచాను.

'Yes, I know,' అని చెప్పి నవ్వాడు.

'Then, what is it?' నా చేతిలో ఇవ్వ వచ్చుకదా? అని అడిగాను.

'With pleasure,' అని అంటూ నా దగ్గరకి వచ్చి దాన్ని నా చేతిలో పెట్టి 'దయ చేసి నా ఎదుట దీన్ని చదవవద్దు' అని మొహమాటంతో అన్నాడు.

'అది ఏమిటని కుడా చెప్పవా?' అని ఉత్తికే దాన్ని పుచ్చుకున్నాను. నేను దాన్ని సీరియస్ గా తీసుకో లేదు. ఉత్తికే జోక్సు రాయడం, ఇంకొకరిని tease చెయ్యడం వీడి nature కాదని నాకు బాగా తెలుసు . . .

"తరువాత దాన్ని చదివి చూస్తే . . ." వసంతా ఆ లెటర్ని తలుచుకొని మళ్ళీ నవ్వుతోంది.

## 26

"Anyway, ఇప్పుడు మేమిద్దరం ఆ లెటరు గురించి తలుచుకొని నవ్వుకుంటాం," అని చెప్పి వసంతా ఏమో ఆలోచిస్తోంది.

"అత్తయ్యా, మీరు అడిగారుగా ఎవరి తలనుంచి ఎవరికి ideas వచ్చాయని? దాని గురించి మేం కూడా ఆలోచించాం . . అర్జున్

కూడా నాలాగే ఆలోచించాడనుకుంటా . . ఒకే వయసులో ఉన్నవాళ్ళకి సామాన్యంగా ఒకే విధమైన ఆలోచనలు రావడానికి చాలా కారణాలు ఉన్నాయి; అందులోనూ teenagers - boys and girls - వాళ్ళ చదువు, background, సమత్వం అనే వంకలో ఒకే విధమైన అభిరుచికూడా వచ్చేస్తుంది కదా? వాటిని మీరి మనం ప్రజలని blood groups లాగే personality groups గా పరీక్ష చేయవచ్చు అని అర్జుని వాదం. Personality అంటే మనకి బయట కనిపించే వ్యక్తి స్వరూపం కాదు; ఆ స్వరూపానికి ఒక అంతర్గత కారణం ఉంటుంది కదా? మనం మానవుల దేహం నుంచి రక్తం తీసినట్లు వాళ్ళ మనోభావాలనుండి ఒక బొట్టు తీస్తే దాన్నికూడా ఒక group గా పరీక్ష చేయగలం. అది సాధ్యమైతే రక్తం లాగే కొన్ని అంశాల రీతిలో వ్యక్తిత్వాన్ని కూడా మనం ఆరాయగలం అని అర్జున్ చెప్తాడు. So what molds it? వ్యక్తిత్వం అంటే ఒకరి మనోభావం, చింత, attitudes, outlook వీటిలో రూపొందిన స్వరూపమే కదా? We belong to the same age group. నాకూ అర్జున్‌కీ blood group కూడా ఒకటే . . 'అలాగే గుణాలనికూడా groups గా విభగించడం వీలవుతుందా?' అనే ప్రశ్న వచ్చింది. అది వీలయితే నేనూ అర్జున్ మనసులో కూడా ఒకే group లో ఉంటాం . . "

వసంతా మాటలు నేను విన్నాను. కాని అర్జున్ గురించి నేను ఆమెను ఏమీ అడగలేదు. నన్ను ఆమె తప్పు పెట్టకూడదని నా బెంగ. నేనేమో ఇంటిలో ఉన్న ఒక ముసలమ్మ లాగ దీన్ని పరిక్ష చేస్తున్నాను అని ఆమె అనుకుంటే . . .చీ ! నా గురించి వసంతా అలాగ అనుకుంటే ఎంత అసహ్యం! ఆమెకు అన్ని హక్కులూ ఉన్నాయి; ఆమె నాతో ఏమైనా చెప్పవచ్చు, చెప్పక పోవచ్చు . . అది ఆమె ఇష్టం . . ' ఆమెను ఒక సామాన్యురాలుగా భావించి నేను ఏదీ అడగకూడదు, అడగను ' అని నిశ్చయం చేసుకున్నాను.

వసంతా తనే అర్జున్ గురించి మాట్లాడుతున్న సంగతులు వింటూ ఉంటే నాకు రాబోయే యువతీ యువతుల మీద చాలా ఆరోగ్యమైన నమ్మకం ఏర్పడుతోంది. వసంతాలో విశేషమేమంటే ఆమె ఎది చెప్పినా దాన్ని scientific spiritలో నిరూపణ చేయడానికి ప్రయత్నించడమే. ఆ తరువాత ఆ గుణంవలనే వసంతా తక్కినవారిని కూడా తన పక్షంలోకి ఆకర్షిస్తుంది. ఆ అర్జున్ని అలాగే ఆమె తన వశం చేసుకుంది. ఆమె ఇందకుముందు చెప్పలేదూ? . . అర్జున్ తనకి సరైన తోడు అని ఆమె select చేసేసింది. O.K. ఐతే అందరిలాగ పెళ్ళి చేసుకొని వాళ్ళు జీవించకూడదా? అదే కదా అందరూ -పెద్దవాళ్ళూ, కన్నవాళ్ళూ - ఎదురు చూస్తారు? కాని వసంతా చెప్పే theory, philosophy వాళ్ళకి అర్ధమవుతుందా? లేక అవి బోధపడతాయా? నాకు తెలుసు: అన్నయ్యా, వదిన వసంతా గురించి కలవర పడుతున్నారు; దానికే మీ అవశ్యకం లేదని సమయం వచ్చినప్పుడు చెప్తే చాలు . . .

** ** **

"నన్ను అడిగితే వసంతా మన ఇంటికి, ఈ కుటుంబానికి, ఒక మంచి guide అని అంటాను. దాన్ని ఒక సామాన్యమైన ఆడపిల్ల అని అనుకొని దాని దగ్గర ఏమైనా పిచ్చి మాటలు చెప్పవద్దు. మంచిదో, చెడ్డదో, మీకందరికీ ఒకటో రెండు సంగతులు తెలుసు; అది కూడా తక్కినవాళ్ళు చెప్పడం వలన తెలుసు. కాని ఈ ప్రపంచం మారుతోంది. మనుషులందరూ మారలేరు. మన పిల్లల భవిష్యత్తు బాగా ఉంటుందని మనం నమ్మాలి. వాళ్ళకి మనం జీవించిన, మన పూర్వీకుల జీవితం సామాన్యంగానే కనిపిస్తోంది. దాన్ని వాళ్ళు చెడ్డది అని అనరు; మంచిదని కూడా చెప్తారు, కాని దానికంటే . . ఏమని చెప్పేది .. ఒక divine living కోసం వాళ్ళు ఎదురుచూస్తున్నారు.

అన్నయ్యా . . నీవు చదివేవా? చదవడం ఎందుకు, నీకు తెలుసుగా రామకృష్ణ పరమహంసుల దాంపత్యం ఎలా ఉండేదని? అతను పేదకాల మనిషి కాదు; ఆంగ్లేయులు మనల్ని పరిపాలించినప్పుడు జీవించిన మనిషే." నాకు తెలిసిన ఏమేమో సంగతులు అన్నయ్యకీ వదినకీ చెప్పి వాళ్ళు ఈ నాటి కామనాటకాలలో వసంతా అర్జున్ స్నేహాన్ని కలపకూడదని నా బెంగ. అందువలనే నేను సాయంకాలం కాఫీ తాగడానికి మేడ దిగి కిందకి వచ్చిన మనిషి వాళ్ళో కూర్చొని మాట్లాడుతూ ఉండిపోయాను.

"గంగా . . నీ మాటలు విని నాకు ఎటువంటి భయమూ లేదు. కాని దీనికి (వదినకి) చెప్పు. నువ్వు ఆఫీసుకి వెళ్ళిపోతావుగా? అమ్మకి ఇప్పుడంతా చెవిలో ఏమీ వినబడదు. . . నేనే ఇలాగా అలాగా కదలకుండా ఇంటిలోనే ఉంటాను . . నీ వదిన అస్తమానం నా ప్రాణం తీస్తోంది. ఈ వసంతా అర్జున్ తో తిరగడం దీనికి ఇష్టం లేదట . . " అని అన్నయ్య వదినగురించి నాకు ఫిర్యాదు చేసాడు.

నేను వదినను చూసాను. పాపం, ఆమెకి ఏమీ తెలియదు. అసలు చదువుకోలేదు; పిల్లలకి ఆమె దగ్గర ఎటువంటి మర్యాదా లేదు. ఆమె కోణంలో చూస్తే వసంతా చెప్పేదీ, చేసేదీ అనాచారమని ఆమెకు అర్థమవుతుంది. నా గురించి కూడా వదినకు అటువంటి అభిప్రాయమే. ఏదో నా తలరాత వలన నాకు ఏర్పడిన కష్టాలను చూసి నన్ను ఒక స్త్రీగా భావిస్తోంది. ఇన్ని రోజుల తరువాత ఈ వయసులో ఇదేమో గ్రహచారం అని వదిన కాలం గడుపుతోంది.

"ఐనా కూడా ఇలాగ అబ్బాయిలూ, అమ్మాయిలూ 'మేం ఫ్రెండ్స్' అని చెప్పుకుంటూ ఒళ్ళు తెలియకుండా తిరగడం చూసి మనం ఊరికే ఉండాలా?" అని వదిన అడిగింది.

"వదినగారూ .. మీకు వసంతా గురించి ఏమైనా అడగాలంటే నన్ను అడగండి. పాపం, అన్నయ్య ఏం చేస్తాడు? అతన్ని ఎందుకు బాధ పెట్టాలి?" అని సమాధానం చెప్పాను. మంచి వేళ, అమ్మకి ఏమీ వినబడదు. కళ్ళు కూడా నీరసమై పోయాయి. ఇవన్నీ తనకి సంబంధం లేని సంగతులై పోయాయి. ఇప్పుడు అమ్మ జీవితమంతా ఆ పూజ గది మూల అంధకారంలోనే .. నేను ఎప్పుడైనా ఇంటి ద్వారంలో నిలబడి చూస్తాను. ఎలా ఉండేది అమ్మ ఆ రోజుల్లో ...

"రామకృష్ణుల దాంపత్యం గురించి అతన్ని అడిగావు కదా? అతనికి తెలుసు కాబోలు, తల ఊపారు .. మరి నాకేం తెలియదు గంగా ...వాళ్ళిద్దరికీ పెళ్ళి అయింది కదా?" అని రామకృష్ణులు - శారదామణి పటం చూస్తూ వదిన నన్ను అడిగింది.

ఒక ప్లేటులో జంతికలు పెట్టి వదిన నాకు ఇచ్చింది. నేను పూజ గదిలో ఉన్న ఆ రామకృష్ణులు - శారదామణి పటాన్ని నా సొంత తల్లి తండ్రులను చూస్తున్నట్లు పుత్రవాంచతో చూసాను.

"భగవాన్ రామకృష్ణ ఒక బీద పూజారి. ఆ రోజుల్లో అతన్ని పెళ్ళి చేసుకున్న శారదామణి కూడా ఒక బీద కుటుంబంలో పెరిగిన పిల్ల. రామకృష్ణులు చూడడానికి సామాన్యుడైనా, చదువు లేకపోయినా, అతను ఒక దేవుని అవతారమని అందరికీ ఆ రోజుల్లో తెలియదు. శారదా ఒక అమ్మాయి. రామకృష్ణులు ఎప్పుడూ భక్తిలోనూ, ఈశ్వర ధ్యానంలోనూ మునిగి ఉంటారట. అలాంటి పిచ్చివాడికి ఆ పిల్లని ఇచ్చినవారు ఏమనుకుంటారు? అందరూ శారదామణిని పరిహాసం చేసేవారట. భర్త దగ్గరకి పెళ్ళి సంసార జీవితం నడపాలని కోరమని ఆమెను అడగమన్నారట.

కాని శారదామణి ఎటువంటి అల్పమైన ఆశాబంధాలు లేకుండా భర్తలాగే తను కూడా ఒక పరిశుద్ధమైన బిడ్డ లాగ ఉండేది.

శారదా మణి తల్లి "ఇలాగ మీరు ఉంటే ఎలాగ? నీకు ఒక బిడ్డ కావాలని ఆశ లేదా? ' అని అడిగింది. శారదామణి ఒక బిడ్డను తలుచుకొని ' అవును . . ఒక బిడ్డ ఉంటే చాలా సంతోషంగానే ఉంటుంది,." అని తల్లితో చెప్పిందట. తన కూతురు మాటలు వినీ ఆ తల్లి నవ్వుతూ చెప్పింది: "నీకు బిడ్డ కావాలంటే నీ భర్తను అడుగు. అతనే నీకు అది ఇవ్వగలడు . ." అని చెప్పి పంపింది.

నేను కథ చెప్తూంటే వదిన ఒక మారు వంటగదికి వెళ్ళి కూరగాయలిని కుంపటిలో మాడుతున్న పాత్రలో పోసింది. తిరిగి వచ్చి నా ఎదుట నిలబడి " సరే . . తరువాత . . ?" అని అడిగింది.

"తరువాత శారదామణి రామకృష్ణుల దగ్గరకి వెళ్ళి 'నాకు ఒక బిడ్డ కావాలి . . మీరే అది ఇవ్వగలరు అని అందరూ అంటున్నారే?' అని అడిగింది. అతను నవ్వారట. నవ్వుతూ ఏం చెప్పారు తెలుసా? 'నువ్వు అడిగేది న్యాయమే . . నేనే నీకు అది ఇవ్వగలను . . నీకు నేనూ నువ్వూ కన్న బిడ్డలు కావాలా లేకపోతే ఈ ప్రపంచంలో ఉండే అన్ని బిడ్డలూ నిన్ను తల్లి అని పిలిచేలాగా చాలా బిడ్డలు కావాలా?' అని అడిగారట.

శారదామణి ఏమందో తెలుసా? 'ఈ ప్రపంచంలో ఉండే బిడ్డలందరూ నన్ను తల్లి అని పిలిచే స్థానమే నాకు కావాలి' అని అందట. అలాగే ఇప్పుడు కూడా లక్షోప లక్ష సన్యాసులూ, సంసారులూ ఆమెను తల్లిగాను, భగవాన్ని తండ్రిగాను భావించి నమస్కరిస్తున్నారు. ఆ దంపతులు తమకే స్వకీయంగా ఒక బిడ్డ కావాలని ఆశపడి ఉంటే ఈ ప్రపంచానికి ఎంత నష్టం? వాళ్ళిద్దరికీ దేవుడు ఒకే లాంటి మనసు ఇవ్వడంవలనే కదా . . . అలాగే వసంతా అర్జున్ ఒక దైవీకమైన జీవితం గడపాలని అనుకుంటే వాళ్ళు పెళ్ళి చేసుకొంటేనేం లేక ఇలాగే కలిసి ఉండి లోకంలో మంచి పనులు చేస్తేనేం? దాని గురించి తక్కిన వాళ్ళకి

ఎందుకు ఆరాటం? భగవాన్ రామకృష్ణులు శారదామణిని ఒక దంపతులుగా సామాన్య పైఖరిలో చూస్తే అది ఎంత అపచారమో అంతకంటే అపచారం మనం ఈ వసంతా అర్జున్ గురించి చెడ్డ కబుర్లు చెప్పడం .. ఈ ఆధునిక యుగంలోని మన పిల్లలలో దైవ అంశం లేదు అని మనం తీర్మానం చెయ్యవచ్చా? .. అది తప్పు కాదా? ..

ఇదిగో చూడండి వదినగారూ .. మీకు మగ పిల్లలు లేరు .. దానికి బదులు వసంతా ఉంది అని అనుకోండి. శాంతా మీరు ఆశ పడినట్లే పెళ్ళి చేసుకొని పిల్లలతో హాయిగా ఉంది. ఇక వసంతాని అలాగే ఉండాలని మనం ఎందుకు అడగాలి? ఆమె ఒక పెద్ద డాక్టర్ అవబోతుంది. ఆమె జీవితానికి పిల్లలూ, కుటుంబమూ అనుకూలంగా ఉండకపోవచ్చు. ఆమెను ఎవ్వరూ నిర్బంధలించలేరు; దానికి అవశ్యకత లేదు .. నేను నా గురించి ఏం చేద్దాం అని ఇన్ని రోజులుగా ఆలో చిస్తున్నాను. . ఇప్పుడే నాకు జవాబు దొరికింది. వదినగారూ, ఈ సంగతి మీకే ముందు చెప్తున్నాను: వెంకు మామయ్య తన ఆస్తులను నాకు అప్పగించి కాశీకి వెళ్ళేరు కదా, అలాగే నేను కూడా నా ఆస్తులను .. ఇల్లూ, సేవింగ్సూ, నగలూ అన్నీ వసంతా పేరులో రాసి కాశీలో హాయిగా ఉండి పోతాను . ."

"ఏమిటే గంగా? నువ్వేం అంటున్నావు? నాకేం అర్ధం కావడం లేదు . . " అని వదిన ఆ రోజుల్లో అమ్మ నేనేమైనా చెప్తే ఉలికిపడినట్లు నన్ను అడిగింది.

"ఇవాళో, రేపో కాదు .. నేను రెటైరు అయిన తరువాతనే .. సరే ... ఇవన్నీ మీకు బోధపడకపోయినా పరవాలేదు . . నేను ఇంతకు ముంచు చెప్పిన రామకృష్ణుల కథ అర్ధమైంది కదా? అది చాలు," అని చెప్పి తిరిగాను. వసంతా కనిపించింది.

# 27

ఒకసారి నిమిషాలుగా, దినాలుగా నేను గడిపిన జీవితం ఇప్పుడు సంవత్సరాలలో జరుగుతోంది.

అంతే కాదు; ఇప్పుడు కాలమనే గుఱ్ఱం నాలుగు కాళ్ళలో దౌడు తీసి పది సంవత్సారలని ఒకే దూకులో ఆవరించేసింది. సమదళంలో పరుగెత్తినప్పుడు ఒక వేగం; మీదనుండి కురిసే జలపాతం లాగ మారినప్పుడు ఆ ఉరవడిలో ఇంకొక వేగం; చివరకు సముద్రంలో సంగమైనప్పుడు వేగమే ఎరుగని ప్రశాంతం.

మిసస్ మాన్యూల్ రిటైరు అవబోతుందట. నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది. వయసులో ఆమె నా కంటే రెండు సంవత్సరాలు పెద్ద. నేను కూడా రెండు సంవత్సరాలలో రిటైరు అవుతాను. నాకు ఇంకొక ప్రమోషన్ ఉంది; తరువాత కొన్ని రోజులు సెలవు; ఆ తరువాత కొత్త ఉద్యోగంలో గౌరవంగా కూర్చొని, కొన్ని మాసాలు జీతం పుచ్చుకొని . . . దాని తరువాత నదిలాగే . . సముద్రంలో సంగమిచ్చే ప్రశాంతం వచ్చేస్తుంది. ఓం శాంతి . . .

ఇందుకోసం ఎవరైనా దుఃఖ పడతారా? నాకు చాలా పిడ్వారంగా ఉంది. మిసస్ మాన్యూల్ రుమాలుతో ముక్కూ కళ్ళూ తుడుచుకుంటూ నా ఎదుట నిలబడింది. "మనందరం ముసలి వాళ్ళై పోయాం" అంటోంది. ఆ మాటలు చెప్పుతున్నప్పుడు కన్నీరు ముత్యాలుగా రాలుతోంది. ఈమెను సాగనంపడానికి ఆఫీసులో పెద్ద పార్టీ ఇస్తున్నారట. మిసస్ మాన్యూల్ అంటే మా ఆఫీసులో అందరికీ ఇష్టం. ఎవరికైనా తన పనికి పైగా సహాయం చెయ్యాలంటే మిసస్ మాన్యూల్ అవన్నీ చేస్తుంది. ఆమెకున్న అనుభవమూ సర్వీసూ ఉన్న మనిషిని మనం ఇంకొక తరంలోనే చూడగలం. మిసస్ మాన్యూల్ నాతో అంటోంది:

"నేను రెండు సార్లు పెళ్ళి చేసుకున్నాను. కాని నా జీవితంలో ఉద్యోగమంటే ఒకటే!"

"I see, " అని చెప్పి నేను నవ్వేసాను. మిస్టర్ మాన్యూల్ ఆమెకు రెండవ భర్త కాబోలు. ఆ సంగతి నాకు ఇప్పుడే తెలుసు. I am not curious. ఆమెకు ఇటువంటి విషయాల్లో ఉన్న interest నాకు లేదని ఆమెకే తెలుసు. నేనేమైనా అడుగుతాను అని అనుకుందేమో? నేను 'I see,' అని అనగానే ఆమెకూడా నవ్వేసింది. ఆమె చూపు ఎక్కడో లోకప్పులో ఉంది; కాని మనసులో మాత్రం గతకాల సంఘటనలను తలుచుకొని నాతో ఏమేమో అంటోంది.

ఈమె మొదటి భర్త పెళ్ళయిన ఒక సంవత్సరంలోనే పోయాడట; అతని ముఖం కూడా ఆమె మరిచిపోయిందట. పది సంవత్సరాల తరువాత మిసస్ మాన్యూల్ తనే చూసి రెండవ పెళ్ళి చేసుకుందట. ఈమెకు రిటైరు ఆవడానికి ఇష్టం లేదు. పిల్లలందరూ పనికిరాని వాళ్ళుగా ఐపోయారుట. ఈమెకు రిటైరు ఐన తరువాత వచ్చే ఆదాయం తక్కువ, అదే ఆమెకు బాధగా ఉంది. చాలా అప్పులు ఉన్నాయి; వచ్చే డబ్బంతా అప్పులు తీర్చడంలోనే సరిపోతుందట. ఏమేమో అంటోంది మిసస్ మాన్యూల్. ఆమెకి ముసలితనం వచ్చిందనడానికి ఇది చాలదా?

నేను కూడా ఆలోచిస్తున్నాను. ఉద్యోగం నుంచి రిటైర్ ఆవడానికి సామాన్యంగా ఎవరూ ఇష్టపడరు. ఐతే నా సంగతి వేరు. 'నీ జీవితం ఇక ఐపోయింది,' అని దయా దాక్షిణ్యం లేకుండా ఒక సంస్థ తన ఉద్యోగస్తులను ఇన్ని రోజులూ ఉపయోగించి, వాళ్ళని బాగా నలిపేసి చివరకు చెక్కులాగ పారేయడం ఎంత ఘోరం!

రిటైరు అయినవాళ్ళకి తటాలున ఇంతవరకూ ఉన్న పేరూ, మర్యాదా, జారి పోతాయి. మా ఆఫీసులో మిసస్ మాన్యూల్కి ఇంటిలో ఫోను ఇచ్చేరు. ఈ నెలతో పాటు అది ' కట్ ' చేసేస్తారు. అందుకోసం మిసస్ మాన్యూల్ ఏడుస్తోంది. అందరూ వాళ్ళ వాళ్ళ ప్రశ్నలు నాకు చెప్పడం - ఆఫీసులో, లేకపోతే ఇంట్లో - ఒక అలవాటు ఐపోయింది.

"నేను సర్వీసులో ఉన్నంతవరకూ నీ ఫోను 'కట్' చెయ్యకుండా చూస్తాను. నువ్వు ముందులాగే ఆఫీసులో కాకపోయినా నా ఇంటికి వచ్చి నాకు help చెయ్యవచ్చు. You can work part time," అని ఆమెకు మాట ఇచ్చాను.

మిసస్ మాన్యూల్ అంటోంది: ఉద్యోగం చేస్తూనే పోవాలట. లేకపోతే మనకి ఎవరి మర్యాదా దొరకదట. జీవితమంతా కష్టపడి చేసిన ఉద్యోగం వలన ఏమి లాభం? "మన దేశంలో నేతలు, రాష్ట్రపతులు, మంత్రులు, విజ్ఞానులు, రచయితలు, వేదాంతులు .. వీరందరూ ఎందుకు రిటైరు అవటం లేదు?" అని ఆమె కోపంతో అడిగింది.

అది విని నాకు నవ్వొచ్చింది.

"సరే .. ఇప్పుడు నువ్వు ఇంత కోపంగా రిటైర్మెంట్ గురించి మాట్లాడుతున్నావు కదా .. మన ఆఫీసులో ఇన్ని సంవత్సరాలలో ఎంతమందో రిటైర్ అయ్యారు, మనంకూడా వాళ్ళకి పార్టీలు ఇచ్చి సాగనంపాం .. నీకు వాళ్ళు ఎవరైనా గుర్తు ఉన్నారా? 'రేపు మనకూ అటువంటి దినం వస్తుంది' అని నీకు జ్ఞాపకం వచ్చిందా? ఒక generation గురించి ఇంకొక generation ఆలోచించడం లేదే?" అని నేను అడిగినది అర్థం చేసుకొని ఆమె తల ఊపుతోంది కాబోలు.

"నా రిటైర్మెంటు దినం రాబోతుందని నేను ఆనందిస్తున్నాను. నిత్యమూ ఒక పంజరంలో కాలం గడిపే పిట్టకి ఆ పంజరం మీద ఒక బంధం ఏర్పడుతుంది. ఆ పంజరాన్ని తెరిచి 'నువ్వు ఇక వెళ్ళవచ్చు' అని అనగానే ఆ పంజరాన్ని వదలి వెళ్ళడానికి ఇష్టం లేక ఆ పిట్ట ఏడుస్తున్నట్లు ఉంది నీ అవస్థ. నాకూ నీలాగే ఒక రోజు ఈ ఉద్యోగం నుంచి విమోచనం కలుగుతుంది. నేను చాలా gracefully రిటైరు అవుతాను".. అని చెప్పి ఒక రైటింగ్ పేడ్లో నా రిటైర్మెంటు తేదీ రాసాను.

** ** **

ఆ తేదీ కూడా వచ్చేసింది. నేను చాలా సంవత్సరాలుగా కాచుకొని ఉన్నానుగా? ముందే నేను తయారుచేసిన plan లాగ ఉందికదా నా జీవితం? అందులో ఒక సంఘటన నేను రిటైరు ఆవడం. దీనికెందుకు ఈ ఉపచారాలాలూ, పార్టీలూ? సరే .. అవనీ .. అని నవ్వుకుంటూ ఒప్పుకున్నాను.

ఎన్నోసార్లు ఒంటరిగా కూర్చొని అందరినీ, అంటే శాస్వతంగా నన్ను వదిలి వెళ్ళిపోయే సదోగ్యులను, వాళ్ళ ముఖాలూ ఊహించుకుంటూ నా కృతజ్ఞతలను తెలిపాను.

నా ఈ అద్భుతమైన జీవితానికి మూలకారణమైన తండ్రి ఒకతను ఉండి ఉంటారే .. అతని ముఖం కల్పనలో కూడా నాకు కనిపించదు; నేను అతని ఫోటో కూడా చూసి ఎరుగను. దేవున్ని ప్రార్ధిస్తునట్లు, అదే నమ్మకంతో, అన్నయ్య ముఖం తలుచుకున్నాను; అది కూడా మెల్లిగా కరిగిపోయి మిస్టర్ ప్రభు ముఖంగా మారింది. నేను నాన్నగారిని తలుచుకొని దేవుని నమస్కరించాను.

"అమ్మా .. అమ్మా .." అని ఐదు నిమిషాలు పిలిచిన తరువాతనే 'ఎవరది? .. ఎక్కడున్నావు? వసంతావా? ..

గంగావా?' అని అంటూ చీకటిలో నేలపై దోగాడుతూ తన బోసి నోరు తెరిచి బిడ్డలాగ అమ్మ నవ్వుతోంది.

నేను చెప్పేది ఏదీ అమ్మకి వినిపించదు. ఆమె దేహంలో ప్రాణం తప్పిస్తే ఏ ఇంద్రియాలూ పని చెయ్యడంలేదని అనిపిస్తోంది. నా కోసం అమ్మ పడిన కష్టాలూ అవమానాలూ తలుచుకుంటే మేమిద్దరం నడిపిన జీవితం ఒక నాటకంలాగ ఉంది. ఒక తల్లీ కూతురూ ఒకరినొకరు ఈసడించుకోడం, తిట్టడం, శపించడం, నాటకం కాకపోతే మరే మిటి?

"అమ్మా, నా అజ్ఞానం, నాతో పుట్టిన అమాయకత్వం వలన నేను నిన్ను చాలా బాధ పెట్టాను. నా గురించి నీ జీవితంలో నువ్వు కష్టపడినది ఎన్ని రోజులో! నువ్వు నిత్యమూ ఆరాటంలో మునిగి ఉండడానికి నేనే ముఖ్య కారణం. నువ్వు నన్ను ఆశీర్వదించడానికి నేను నీకు ఎటువంటి అవకాశమూ ఇవ్వలేదు. ఐతే అందుకోసం నేను నీ దగ్గర క్షమాపణ అడగాలా? ఇదిగో అమ్మా, నేను నీకు నమస్కారం చేస్తున్నాను . . " అని అమ్మకు చెప్పి కృంగించిపోయిన పోయిన ఆమె బుగ్గలిని తడిమి చూసాను.

బిడ్డలాగ ఉన్న అమ్మకి ఏమైనా తినిపించాలని అనిపించింది. వదిన ప్లేటులో ఏమో తెచ్చింది.

"ఏమిటది?" అని చెయ్యి చాపాను.

"మీ అమ్మకి నచ్చిన స్పెషల్ బాదం హల్వా . . బంగాళ దుంపతో చేసింది . ." అని రెండు ప్లేట్లను వదిన నాకు అందించింది.

అమ్మ బిడ్డలాగ హల్వాను చప్పరించింది. నేను అన్నయ్యను పిలిచి అది చూడమన్నాను.

నా plans అన్నీ అన్నయ్యకీ వసంతాకీ చాలా సార్లు వివరించి చెప్పేసాను. వెంకు మామయ్య రాసిన కావ్యం లాగ కాకుండా క్లుప్తంగా ఒక వీలునామా రాసేసాను. రేపు వసంతా అర్జున్ వచ్చినప్పుడు వాళ్ళకి ఈ వీలునామా ఇచ్చెయ్యాలి.

"ఏమే వసంతా . . " అని వదిన మేడమెట్లు చూస్తూ పిలిచింది.

"ఎందుకు ఆ కేకలు? అది ఏమైనా పనిలో ఉంటుంది . . " అని అన్నయ్య ఆమెను అణిగాడు.

"నేను మెట్లు ఎక్కి రాలేను. కిందకి వచ్చి అది ఈ హల్వా తినకూడదా?" అని వదిన విసుక్కుంది.

"నా దగ్గర ఇవ్వండి వదినా . . నేను దానికి ఇస్తాను . . " అని వదిన చేతినుండి ప్లేటు తీసుకొని మేడమీదకి వెళ్ళాను.

ఇప్పుడు మేడ వసంతా జాగాగా మారిపోయింది. ఒక మేజామీద తల వాల్చి మోయలేని ఒక పెద్ద పుస్తకాన్ని దాని మీద పరచి అందులోనుంచి ఏమో చదివి రాస్తోంది వసంతా.

నన్ను చూడగానే "అత్తయ్యా, మీరా ఇది తీసుకు వస్తున్నారు?" అని హడలిపోయి నన్ను అడిగింది.

"ఇప్పుడుకూడా ఈ ఇంటిలో నీ తరువాత నేనే చిన్నదాన్ని," అని నవ్వుతూ కుర్చీలో కూర్చున్నాను. మిస్టర్ ప్రభుకి లెటర్ రాయాలని అనుకున్నాను.

నా లెటర్‌పేడూ కలమూ ఎక్కడ పెట్టాను అని గుర్తుకి రాలేదు. ఉదయంనుంచీ వెతుకుతున్నాను . . ఇప్పుడే జ్ఞాపకం

వచ్చింది. రెండు మూడు రోజులుగా నేను నా హేండ్ బేగుని వాడలేదు. ఆ నాడు ఆఫీసులోనుంచి వచ్చి నా బీరువాలో దాన్ని పెట్టినది జ్ఞాపకం వచ్చింది.

లేచి దాన్ని తిసుకువచ్చి మిస్టర్ ప్రభున్ని ఎలా ఎడ్రస్ చెయ్యాలని ఆలోచిస్తున్నాను: My dear Prabhu:

## 28

"ఇదిగో చూడు గంగా . . . నీవు ఒంటరిగా దేశాంతరం వెళ్ళి తీరాలా? నీవు ఎది చేసినా ఆలోచించే చేస్తావు . . నేను నీ plan కి అడ్డంగా ఉన్నానని అనుకోవద్దు. నా వల్ల కొంచం ఇలాగా అలాగా నడవడానికి వీలయితే నేనుకూడా నీతో కాశీకి వచ్చేస్తాను . . గంగా నది తీరంలో కూర్చుంటే అంతిమ కాలం అందరికీ హాయిగా ఉంటుంది. . . " అని నన్ను కాశీకి వెళ్ళకూడదు అని చెప్పడానికి ప్రయత్నం చేసి చివరకి తను నాతో కాశీకి రావడం వీలు కాదని అన్నయ్య బాధపడుతున్నాడు.

పాపం, వయసు పెరగడానికి ముందే అన్నయ్య మంచి ముసలివాడైపోయాడు. అందువలనే వాడి మనసుకి తోచినట్లు ఏమేమో వాగుతున్నాడు. నేను అతని మాటలు వింటున్నాను కాని ఏమీ జవాబు చెప్పలేదు. అన్నయ్య అలాగే మాట్లాడుతూ నిద్రపోయాడు . . కొన్ని నిమిషాల తరువాత తను ఎక్కడ ఆ సంభాషణ ఆపాడో అక్కడే మళ్ళీ ఆరంభించాడు.

"కాశీకి కదా వెళ్తున్నావు? . . . అక్కడ మన వెంకు మామయ్య కట్టిన ఒక సత్రం కూడా ఉంది. మన ఊరునించి ఎవరైనా వస్తారంటే చాలు, వెంకట్‌రామ అయ్యర్ పేరు చెప్తే చాలు. అందులోనూ మన తమిళులని చాలా మర్యాదతో చూస్తారు వాళ్ళు. ఎవరైనా సరే నువ్వు వెంకట్‌రామ అయ్యరు మేనకోడలు అని

తెలుస్తే రాజోపచారం చేస్తారు . . నీవు వస్తావని అందరికీ చీటీ రాసేసావు కదా? . . అవును, భాష తెలియని ఊరిలో నీవు కష్టపడతావు . . " అని అన్నయ్య అంటున్నాడు. వయసూ స్థితి మారినా కూడా చెల్లెలికి బుద్ధి చెప్పాలని ఉంది అతనికి. నాకూ సంతోషమే! ఈ వయసులో నాకు బుద్ధి చెప్పేవారున్నారంటే నేను ఎంత పుణ్యం చేసి ఉండాలి!

మిస్టర్ ప్రభుకు రాయదలచుకున్న ఉత్తరం అలాగే నిలిచిపోయింది. పరవాలేదు. ఎందుకు తొందర? ఏం, నాకు ఈ ఇంటినుండి బయలుదేరడానికి ఇష్టం లేదా? అమ్మ, అన్నయ్య, వదిన, వసంతా, ఆనంది . . వీళ్ళతో ఇన్ని సంవత్సరాలు ఏర్పడిన బంధాలని విడిచిపెట్టి పోదామనుకున్నా ఇష్టం లేక అజ్ఞానంలో నేను చిక్కుకున్నానా?

కొందరు అనుకుంటారు . . వయసు అయినతరువాత సన్యాసిగా మారవచ్చు అని. సన్యాసానికీ వయసుకీ ఎటువంటి సంబంధమూ లేదు. సన్యాసం అనేది ఒక మనసు. కొందరికి పుట్టుకతోనే ఆ మనసు వచ్చేస్తుంది కాబోలు. మానవ ప్రవృత్తిలో ఈశ్వర కృపవలన ఇది అందరిలోనూ కనిపించే ఒక వైఖరి. పిల్లలని చూడండి; వాళ్ళ హృదయాలు ఎంత నిశ్చలంగా ఉన్నాయి! అటువంటి హృదయాన్ని ప్రజలు తమ జీవితంలో కనుగొనడమే మానవ జీవితంలోని లక్ష్య సాధన. బాల్యంలో ఏర్పడిన ఈ మనోభావాలు అంతిమ కాలంలో కూడా మనకి రావాలి. ఐతే అదేమీ సులభమైన పని కాదు. అందుకు నిదర్శనం కావాలంటే . . అన్నయ్య, అమ్మ, వదిన, పద్మ . . మిస్టర్ ప్రభున్ని వీళ్ళతో చేర్చవచ్చా? . . . అలాగే అర్జున్, వసంతా . . ఆనంది ఎందులో లెక్క? ఏం అదిమాత్రం వేరా? ఆనంది కూడా వసంతా మాదిరే . . అది డాక్టరు, ఇది టీచరు . . వీళ్ళందరికి స్వాభావికంగా సన్యాసం అంటే ఒక విధమైన అభిరుచి. ఆ దీక్ష ఉండడం వలనే వీళ్ళు ఆదర్శ జీవులు అని అందరూ అంటున్నారు. కాని తక్కినవాళ్ళ

గురించి వీళ్ళకే ఆరాటం? సన్యాసులంటే జీవితాన్ని వదలి పారిపోయేవారని చాలా మంది అనుకుంటున్నారు. వీళ్ళందరూ జీవితాన్ని బాధ్యతతో పరిశీలించి తమ సొంత కార్యకలాపాలని సామాజిక ధర్మంగా అర్ధం చేసుకొని ప్రజలకు మంచి సేవ చేస్తున్న త్యాగ మూర్తులు కదా?

ఇక నా సంగతి చెప్పాలంటే అది ఒకటే అయోమయంగా ఉంది. పిళ్ళతో కలిసి ఉంటే నాకు బాగానే ఉంటుంది. కాని నేను వెళ్ళి తీరాలే! స్వతంత్రంగా ఒంటరిగా ఎక్కడైనా దూరంలో నేను కాలం గడపాలి . .

వసంతా అర్జున్ ఈ ఇంటిని విస్తరించి ఇక్కడే ఒక Maternity Home నడుపుతారట. దానికి 'గంగా' అని పేరు పెడతారట. మంచిదే! గంగా అంటే నేనా? నేను మాత్ర మేనా? ఏ పేరు పెడితేనేం? మంచి పనులు చేస్తే ఈ లోకానికి మంచిది. నేను వీళ్ళతో ఉంటే ఎవరికి లాభం? నేను ఒక డాక్టరుగానో లేక నర్సుగానో ఉండి ఉంటే వీళ్ళతో కలిసి సేవ చెయ్యవచ్చు . . నా ముసలితనంలో వీళ్ళు నాకు సేవ చేస్తున్నట్లు అవకూడదు. అందుకే నేను అంటున్నాను: ఇక్కడ నేను ఉంటే ఎవరికీ ఉపయోగం లేదు. నేను ఇక్కడనుంచి తప్పక బయలుదేరాలి; ఎప్పుడైనా వెళ్ళవచ్చు. అమ్మని వదలి వెళ్ళకూడదు అని అనిపిస్తోంది. అందరూ అంటున్నారు, నేనూ ఆలోచిస్తున్నాను. ఐతే అందుకోసం 'అమ్మా, నువ్వు త్వరగా చచ్చిపో!' అని అనుకోవాలా? అందరూ ఏదో చేసి తీరాలని ఈ ప్రపంచంలో బతికి ఉన్నారా? అది వాళ్ళ కర్మ . . దానికోసం మనం ఎందుకు కాచుకొని ఉండాలి? ఇక్కడ ఇన్ని రోజులు ఉన్నతరువాత కాశీకి వెళ్ళగానే 'అమ్మ పోయింది,' అని టెలెగ్రాం వస్తే? . . . . అందువలన వెంటనే ఇన్ని మైళ్ళూ నేను తిరిగి రాగలనా? గంగలో అమ్మ కోసం ఇంకొక సారి స్నానం చేస్తే సరిపోతుంది . . ఇవన్నీ ఎవరితోనూ చెప్తే బాగుండదు . . వెళ్ళాలంటే వెళ్ళుతూ

ఉంటాం అన్న మాట. నేను తిరిగి రావడం గురించి తక్కినవాళ్ళు మాట్లాడనీ . . నేను దాని గురించి ఆలోచించను.

** ** **

సిదానంగా బయలుదేరుదాం అని నిశ్చయించి ఆరు మాసాలు ఐపోయాయి. ఈ లోపల అమ్మ గభీమని పోతుందేమో అని ఒక తలుపు. అంతిమ క్రియలు అన్నీ అయినతరువాత మనశ్శాంతితో వెళ్ళ వచ్చు కదా?

అదేం అది అంత ముఖ్యమా? 'అమ్మకి అంతిమ క్రియలు చేయడానికి అన్నయ్య ఉన్నాడుగా? నాకేం ఈ ఆరాటం?' అని అనుకున్నాను.

ఇవాళ ఎలాగైనా ఈ ప్రభుకు రాసేయాలి. నేను బయలుదేరే తేదీ నిశ్చయించి అతనికి తప్పకుండా రాయాలి.

"నా భుజాల్లో ఇంకా బలముంది. అందువలన నాకు ఇతరుల సహాయం అంత ముఖ్యం కాదు. ఈలా ఒంటరిగా నా అంతిమకాలం గడపడానికి నేను పడే ఆశకి మీరే మూల కారణం. మీరే ఇటువంటి ఏకాంత జీవితం గురించి నాకు ముందు చెప్పారు; దాన్ని వర్ణించారు; ఒకానొకప్పుడు అందుకోసం మీరు ఆశపడ్డారు కూడా . . .

కొన్ని రోజులు మనం కలిసి ఉన్నప్పుడో లేక మనం వేరువేరుగా గడిపిన ఆ రోజుల్లో ఒకనాడు మీరు తాగి నిషాలో చెప్పిన మాటలు ఒక తాగుబోతు కూతలు కావు. ఆ సమయంలో నేను అవి విరక్తి చెందిన ఒక ఆత్మ అంగలార్చున్నట్లు అనుకున్నానేమో! ఐతే విరక్తి లేక విధి వలన అటువంటి అవస్థ నా జీవితంలో ఏర్పడాలని నేను కాచుకొని ఉన్నాను.

మీకు జ్ఞాపకం ఉందా? నేను, మీరు, మంజు సాయంకాలం సముద్ర తీరంలో వాకింగ్ వెళ్ళేవాళ్ళం. అలాగే మీరూ నేనూ ఈ అంతులేని జీవితమనే తీరంలో నడుస్తున్నట్లు నేను కన్యగా ఉన్న రోజులనుంచీ కల్పన చేసుకొని ఇంకా అలాగే రోజులు గడుపుతున్నాను . . . .

ఈ గత పది సంవత్సరాలలో మీరు నన్ను చూడడానికి వచ్చినప్పుడు వసంతా స్నేహితుడు డాక్టర్ అర్జున్ని మీరు ఎప్పుడైనా చూసి ఉన్నారా?

మీరు అతన్ని త్వరలో కలుసుకుంటారు. అతని పేరులోనూ, వసంతా బాధ్యతలోనూ నాకు చెందిన కాని నాకు అనావశ్యమైన ఆస్తులు అన్నీ అప్పగించేసాను. వాళ్ళకి మనం ఈ ప్రపంచాన్నే అప్పగించవచ్చు. వాళ్ళు దాన్ని ఒక కొత్త స్వర్గంగా మార్చి కాపాడతారు. అందుకు కావలసిన జ్ఞానమూ, బలమూ కల ఒక కొత్త యుగానికి వాళ్ళు వారసులు.

మిస్టర్ ప్రభు! నేను దీన్ని రాయడానికి ఆరు మాసాల ముందే ఆరంభించి ఇవాళే ముగించాను.

ఇది మీకు వచ్చి చేరిన రెండు రోజుల్లో నేను మిమ్మల్ని కలుసుకుంటాను. సుభాష్ బాబు బాగా పెరిగి ఉంటాడు కదూ . . అతన్నీ మిమ్మల్నీ చూడాలని చాలా ఆతురతో ఉన్నాను.

అర్జున్ వసంతా నాతో మిమ్మల్ని కలుసుకోడానికి వస్తున్నారు. కారులో రావడం వలన సరిగ్గా ఎన్ని గంటలకి వస్తాం అని తెలియదు. ఎల్లుండి సాయంకాలం అక్కడకు వచ్చేస్తాం. అర్జున్ వసంతా వెంటనే మీ దగ్గర సెలవు తీసుకొని వెళ్ళిపోవచ్చు. వాళ్ళు బెంగళూర్లో ఏదో convention లో కలుసుకోవాలట. నేను మీతో ఉంటాను.

తక్కినవన్నీ మనం కలుసుకున్న తరువాత.

మీ గంగా

## 29

"గంగా ఎక్కడకి వెళ్తోంది? రాత్రి అవడానికి ముందే తిరిగి వచ్చేస్తుందా? ఏ ఊరుకు వెళ్ళాలి? జాగ్రత్తగా వెళ్ళిరావే అమ్మా," అని అంటోంది అమ్మ.

"చూసారా, ఇన్ని రోజులూ రామాయణం విని ఇప్పుడు 'సీత పినతండ్రి రాముడు కదూ?' అని నానామ్మ అడుగుతోంది," అని చెప్పి వసంతా నవ్వింది.

పాపం, వయసు పెరుగుతుంటే మనుషులు చిన్న పిల్లలలాగ వొంగి పోతారు; పిల్లల అన్ని గుణాలూ వచ్చేస్తాయి. అన్నీ మరిచిపోతారు. పక్కన ఎవరు ఉన్నారు అనికూడా గుర్తు రాదు. ఎన్ని రోజులు అమ్మ నా పక్కనే కూర్చొని ఒక బిడ్డను లాలించినట్లు మాట్లాడుతూ నేను కాశీకి వెళ్ళడం గురించి విని ఉంటుంది! అదంతా నిద్రలో మరిచిపోయిందా? నేను వెళ్ళిన తరువాత కూడా నా గురించి అడుగుతూనే ఉంటుంది. పిల్లలకి ఓదార్పు చెప్తున్నట్లు అన్నయ్య, వదిన 'ఇదిగో, గంగా వచ్చేస్తుంది', . . . 'ఆఫీసుకు వెళ్ళింది,' . . . 'మేడ మీద ఉంది,' . 'గంగా, ఇక్కడికి రా, . . నీ అమ్మ పిలుస్తోంది,' అని ఏదో చెప్పి అమ్మని నిద్రపోమంటారు.

ఈ ఇంటికి ఇద్దరే పెద్దవాళ్ళు. తక్కిన వారంతా వాళ్ళ బాధ్యతలో ఉన్న పిల్లలే. అర్జున్ వసంతా నన్ను బంగారు భూమికి సాగనంపడానికి సిద్ధమయ్యారు. పాపం, ఆనంది ముఖం ఎట్టబోయింది. నేను బయలుదేరినప్పుడు అది ఏడుస్తుందేమో? "నువ్వు కూడా బెంగళూరు వరకు మాతో ప్రయాణం చేసి తిరిగి రావొచ్చు" అని నేను అనగానే " నాకు పేపర్లు దిద్దాలి, మార్కు లిస్టు తయారు చెయ్యాలి" అని ఆమె చెప్పింది. "సగం దూరం వెళ్ళి మీకు గుడ్ బై చెప్పడానికి బదులు ఇక్కడే గుడ్ బై చెప్తాను," అని నా చెవిలో మాత్రం వినబడినట్లు గొణుక్కుంది.

"అత్తయ్యా, చీటీలు రాస్తూ ఉండండి. చాలా చీటీలు రాయండి. రోజూ ఒక పోస్ట్ కార్డు రాయడం ముఖ్యమైన పనిగా భావించండి . . కొన్ని రోజులు ఒంటరిగా ఉండి ఇక్కడకి వచ్చేయండి . . " అని నా చెయి పట్టుకొని ఆనంది బతిమాలింది.

"నువ్వు సెలవులకి అక్కడకి వచ్చేయి . . నాతో ఒక నెల ఉండవచ్చుగా . . " అని ఒక మాటకి అన్నాను.

** ** **

పాపం, వీళ్ళందరికీ నా మీద ఉన్న ప్రేమ నాకు వాళ్ళమీద లేదా? ప్రేమ అంటే ఎంత కాలం ఒకరితో ఒకరు కలిసి ఉండగలం? ఆనందిని చూసి "నేను చీటిలు రాస్తాను . . మీరందరూ ఎప్పుడైనా ఒకసారి రండి. నేను కూడా వస్తాను. నేను ఎక్కడో ఒంటరిగా స్వతంత్రంగా ఉంటే నా మనసుకి మంచిది. లేకపోతే ఇక్కడా అక్కడా తీర్థయాత్ర, క్షేత్రాటన అని తిరుగుతూ ఉంటాను. మీరలా ఉండగలరా? . నన్ను చూసి నా స్వతంత్ర్యం మీకు లేదని ఎందుకు బాధపడుతున్నారు? " అని పరిహాసం చేసాను.

అమ్మ, అన్నయ్య, వదిన, దేవుళ్ని నమస్కరించడం అయింది.

అర్జున్ వసంతా కారులో వచ్చి బయట ఆపి నా కోసం కాచుకొని ఉన్నారు.

"వెళ్ళి వస్తాను," అని అందరికీ చేతితో సైగ చేసి బయట నిలబడి ఈ ఇంటిని చూసాను. ఎన్ని రోజులుగా ఈ ఇంటితో నాకు సంబంధం అని తలుచుకుంటే నేనే కట్టిన ఇంటిని విడచివెళ్ళడం ఒక బిడ్డను వదలి వెళ్తున్నట్లు అనిపిస్తోంది.

"ఆనంది, నువ్వే ఇంటిని బాగా చూసుకొని, . . . మంచి పిల్లగా," అని మరేం చెప్పడానికి తోచక ఆమె బుగ్గలో ఒక ముద్దు పెట్టాను.

బయలుదేరడం ఐపోయింది. అర్జున్ వసంతా కారు ముందు సీటులో ఉన్నారు, నేను వెనుక . . కాళ్ళను చాపుతూ . . ఇదేమో పెద్ద కారు . . అర్జునిది . . ఇదేం కారు? మన దేశం కారు కాదు. ఇప్పుడు ఎందుకు కారు గురించి పరీక్ష?

"వసంతా . . వెళ్ళే దారిలో మంజు ఇంటి దగ్గర ఒక నిమిషం ఆపాలి. . పద్మని చూడాలి." . ఆమెను చూసి చాలా రోజులయ్యాయి . . ఆమెకీ వయసయింది కదా? అందరికీ వాళ్ళ వాళ్ళ కార్యకలాపాలు ఉన్నాయి కదా? అవన్నీ అవగానే 'ఇక చాలు' అని తల వాల్చడమేగా ఈ జీవితంలోని లక్ష్యం? అదీ కాక ఒకసారి ఏర్పడిన బంధం ఇంకొకసారి మరి ఎవరితోనూ ఏర్పడదు. ఆ బంధం కూడా ఒక జ్ఞాపకంగా ఉంటేనే మంచిది. ఏమో కలుసుకున్నాం, విడచిపోయాం, అని అనుకుంటే జీవితంలో శోకం ఉండదు. అలాగే నాకు ఏర్పడిన బంధాలని తలుచుకుంటే పద్మ గుర్తుకు వచ్చింది.

** ** **

కారు ఇంటి కాంపవుండులో ప్రవేశించగానే నా ఇంటిని చూసిన అదే దాహంతో దీన్ని కూడా చూసాను. ఇది ముందులాగ లేదు. అప్పుడున్న అందమూ నవ్యత పోయాయి కాబోలు. ఇల్లు పాత బంగళాలాగ మారిపోయింది. ఇంటికి రిపేర్లు చేయడమో, గోడలకి సున్నం అప్పించడమూ మరిచిపోయారు కాబోలు. ఒక గిడ్డంగి లాగ ఇక్కడా అక్కడా మూటలు మూటలుగా ఏమో కనిపిస్తున్నాయి. ఆ భాగాన్ని ఎవరికో - ఆ పక్కనే ఒక **Export & Import Compnay** బోర్డు వేలాడుతోంది - అద్దెకి ఇచ్చారు కాబోలు . .

ఆ పాత ముసలి వంటవాడు అలాగే ఉన్నాడు. నన్ను చూడగానే తన పాత యజమానుడిని చూసినట్టు అతనికి ఒకటే సంతోషం. "అమ్మగారూ, ఎవరు వచ్చారో తెలుసా?" అని కేకలు పెట్టి, "రండి, రండి, . . " అని లోపలికి రమ్మన్నాడు.

ఓ, ఇది పద్మా? ఈ ముసలివాడు నేనెవరు అని గుర్తించకపోతే నేను కూడా ఈమె ఎవరో అనుకొని తిరిగి వెళ్ళిపోయుంటాను.

పద్మ నన్ను చూడగానే గట్టిగా పట్టుకొని ఏడ్చింది. ఈమె ఏడుప్పు దుఃఖం వలన కాదు. నేనూ ఈమె ఇన్ని సంవత్సరాలుగా చూడకుండా ఉండిపోయాం కదూ? 'మనం అందరినీ విడచిపోతాం,' అనే భయంవలనే ముసలితనంలో దుఃఖం పొంగి వస్తోంది. ఏడవడం ఆపి ముఖం తుడుచుకొని పద్మ మాట్లాడినప్పుడు ఆమె కంఠ ద్వనికూడా మారిపోయింది. ముందు తన ఆరోగ్యం గురించి మాట్లాడింది; తరువాత మంజు గురించి. మంజు ఇక్కడే వచ్చి ఉండిపోవాలట. మంజుకు నలుగురు పిల్లలు: ఇద్దరు అబ్బాయిలూ, ఇద్దరు అమ్మాయిలూ. సుభాష్, బాబు పెళ్ళి చేసుకోమని అంటున్నారట. ఇప్పుడు చాలా బాధ్యతతో ఉంటున్నారట. "నాన్నగారిని మనం బలవంత పెట్టవద్దు, అతను ఎప్పుడు కావాలన్నా రానీ . . " అని పెద్దవాడే అంటున్నాడట. నాకు

అది విని చాలా సంతోషంగా ఉంది. ఆ రోజుల్లోని ప్రభు లాగే ఇప్పుడు అతని అబ్బాయిలు కనిపిస్తున్నారు. పెద్దవాడి తల అతని లాగే నెరిసిపోయింది!

"మీ ఆరోగ్యం ఎలా ఉంది?" అని పద్మని అడిగాను, ఒక పెద్ద లిస్ట్ ఇచ్చింది. పద్మ వాడే మందులు ఒక్కటి ఒక్కటిగా చూసి వసంతా చెప్పింది: "ఇదే మీకు చికిత్స. మందులు కంటిన్యూ చెయ్యండి . . కొంచం లేచి నడవాలి. ఎవరినైనా పట్టుకొని నడవాలి." అని పద్మ కాలిని రుద్దుతూ చెప్పింది.

"మేం ఇప్పుడు బెంగళూర్ వెళ్తున్నాం. అతన్ని నేను చూస్తాను. మిమ్మల్ని కూడా చూడాలని వచ్చాను. మీరు మిస్టర్ ప్రభుకి ఏమైనా చెప్పాలా? "అని కేకలు పెట్టాను. పద్మకి ఏమీ వినబడదట. చెవులను కుదుపుకొని నాకు జవాబు చెప్పింది:

"నేను ఇంకా చావలేదని చెప్పు. అతను బాగా ఉన్నారని చీటి రాయమను. నేను అతనికి పెట్టిన కష్టాలకి మంచి ఫలం అనుభవిస్తున్నాను. అతను అక్కడే ఉండనీ. నేను పోతే అతనికి చెప్తారు. అతను వస్తే . . (ఒక సారి దేవుని తలుచుకొని) ఇంకా ఎవరు ఎక్కడ ఉంటేనేం . . నేను అతన్ని తలుచుకుంటున్నాను అని చెప్పు" అని అంటోంది.

"నీవు రిటైరు ఐపోయేవా? " అని పద్మ నన్ను అడిగింది. నా ముఖం చూస్తూ ఏం అనుకుందో?

"మాకు కుల దైవం గంగమ్మ. నిన్ను తలుచుకోడం మా కులదైవాన్ని తలుచుకోడం ఒకటే . . మనకు ఎన్ని రోజుల స్నేహితం! అదంతా మరవకుండా నీవు నన్ను చూడడానికి వచ్చావు. అందరూ నీ లాగ ఉంటారా? నువ్వు బెంగళూరు వెళ్ళి తిరిగి వస్తావు కదా? " అని అడిగింది.

"లేదు. అలాగే కాశీకి వెళ్తాను . . " అని నేను అనగానే నన్ను పద్మ ముట్టుకొని నమస్కారం చేసింది. నేను కూడా ఆమెకు నమస్కారం చేసాను.

** ** **

బంగారుభూమి! మిస్టర్ ప్రభు కారు షెడ్డుని చేరుకున్నప్పుడు మధ్యాహ్నం ఐపోయింది. ప్రభూ బాజ్జీ మమ్మల్ని ఎదురుచూస్తూ వీధిలో నిలబడి ఉన్నాను. వాళ్ళ జాగా ఇప్పుడు చూడడానికి చాలా బాగుంది. షెడ్డు ముందు పువ్వులూ, crotons పొదలూ ఉన్నాయి.

ఓ! ఇవాళ ఆదివారం కదూ! అందుకే ఎటువంటి సందడీ లేదు.

మా కారు ఆగిన వెంటనే బాజ్జీ వచ్చి తలుపు తెరిచాడు. "ఎంత పెద్దవాడుగా నువ్వు పెరిగిపోయావు!" అని అంటూ వాడిని కౌగిలించుకున్నాను. నా భుజంలో వేలాడుతున్న సంచి తీసుకొని తన భుజంకి మార్చుకున్నాడు.

బయట నిలబడి రెండు చేతులూ చాపుతూ అందరినీ కౌగిలించడానికి సిద్ధంగా ఉన్నట్లు . . .

"రండి . . రండి . . " అని గడ్డంలోనుంచి కనబడే చిరునవ్వుతో ప్రభు మమ్మల్ని ఆహ్వానించారు. నాతో చెయి ఊపారు.

"నా చీటీ వచ్చిందా .." అని పిచ్చిదానిలాగ అడిగాను. వెంటనే నాలిక కరుచుకున్నాను.

"Oh, Gangaa, are you really retired? No . . . నేను నమ్మలేకుండా ఉన్నాను . . " అని అతను అంటూంటే అందరు లోపల కూర్చున్నాం.

"చూడండి . . అత్తయ్య సిగ్గు పడుతోంది . . See how she blushes . . " అని వసంతా అర్జున్ని తన మోచేతితో తాకింది.

## 30

రైలు కోసం వెయిటింగ్ రూములో కాచుకున్న ప్రయాణికులు లాగ ఇంకా ఎంత కాలం నేను ఇక్కడ ఉండాలి? ఆ రోజు వసంతా అర్జున్ నన్ను ఇక్కడకి తీసుకువచ్చి, దిగపెట్టి, లోపలికి వచ్చి టీ తాగి బెంగళూరు వెళ్ళి, రాత్రి డిన్నరుకి వచ్చి అర్ధరాత్రిలో వాళ్ళు సెలవు తీసుకొని . . . ఎన్ని మాసాలు ఐపోయాయి!

ఇక్కడ నాకేం పని లేదు. ఎవడో ఒక కొంకణి వంటవాడు కొత్తగా వచ్చాడు. నా కోసం శాఖాహారం వండడానికి ప్రభు అతన్ని ఏర్పాటు చేసారు. అడిగితే తన కోసమే అని అంటున్నారు. ఇప్పుడు ప్రభు తాగడం, non-veg అన్నీ వదిలేసారట. 'డాక్టరు కూడదు అని చెప్పేవరకు దేహాన్ని చెడుపుకొనేవాడు మూర్ఖుడు' అని అతను అంటున్నారు.

"నా ఆరోగ్యం బాగానే ఉంది. వయసు ఐపోయింది కదా? ఎంత మంచి దేహమైనా మన శక్తికి విరోధంగా ఏమీ చెయ్యకూడదు. Now it is high time అని పోయిన సంవత్సరం నుంచి ఇవన్నీ వదిలేసాను " అన్నారు.

"నేను ముందు నమ్మలేదు ఆంటీ! నాన్నగారు నిజంగానే చాలా అసాధరణమైన మనిషే!" అని బాజ్జీ అతన్ని నా ముందు

పొగడుతున్నాడు. మా ఇద్దరినీ భోజనానికి కూర్చోపెట్టి మర్యాద చేసాడు. " నువ్వు కూడా రా " అని నేను పిలిచాను.

"ఉండండి . . ముందు టేబులు మీద మీ ఇద్దరికి అన్నీ పెట్టిన తరువాత నేను . . ." అని అంటూ వంటగది నుంచి కడిగిన ప్లేట్లని తీసుకు వచ్చాడు.

మా ఇద్దరినీ కన్న తల్లి తండ్రులు లాగ బాజ్జీ ఉపచారం చేస్తున్నాడు. ప్రభున్నీ వాడినీ తండ్రి కొడుకులని కల్పన చేసుకున్నా నన్ను ఒక తల్లిగా భావించడం కష్టంగా ఉంది. నాకు వసంతా అర్జున్ ఎలాగో ఆలాగే ఈ బాజ్జీ కూడా అని అనుకుంటున్నాను.

బాజ్జీ పెద్దవాడై పోయాడు. ఉదయం షేవ్ చేసుకొని బయటకు వెళ్ళాడు. "చూసేరా, వీడికి మీసం కూడా వచ్చేసింది " అని ప్రభుతో పరిహాసం చేసాను.

నెరిసిన గడ్డంతో ప్రభు నన్ను చూసారు. "గంగా, నీకు కూడా తల నెరిసిపోయింది. మన స్థానంకి మన పిల్లలు వచ్చేసారు. మనం ఇక మన జాగా ఖాళీ చెయ్యవలసించే . . నేను ముందులాగ పని చెయ్యలేను . . బాజ్జీ ఎంత తీక్షణంగా పని చేస్తున్నాడో తెలుసా? వాడు నాకు చేతోడు ఇచ్చినట్లు నేను వాడికి ఏమీ చెయ్యలేను. కాని నేను ఎవరికీ భారంగా ఉండకూడదు. ఇవన్నీ తెలుస్తే బాజ్జీ బాధ పడతాడు . . నాకొక ఐడియా తోచింది. నువ్వు కాశీ వెళ్ళినప్పుడు నిన్ను దిగపెట్టడానికి వెళ్తానని చెప్పి నీతో నేను వచ్చేస్తానా? ఎక్కడైనా ఒక చెట్టు కింద మనం వండుకుందాం; ఏదైనా సత్రంలో నిద్ర పోదాం . . ఆ ఉత్సాహంలో మనం ముసలివాళ్ళైనా ఆరోగ్యంతో కాలం గడపవచ్చు . . " అని ప్రభు మనసు విప్పి నాతో మాట్లాడారు. బాజ్జీ కారు కింద దూరి ఏదో పని చేస్తున్నాడు. వాడికే ఇప్పుడు ఒక యజమానుడులాగ

అన్ని బాధ్యతలట. అతనిలాంటి expert mechanic ఈ ప్రాంతంలో ఎవరూ లేరట. ఎప్పుడు చూసినా ప్రభు బాబ్జీని పొగడుతున్నారు. 'సరే, అతనంటే ప్రభుకి ఇంత అభిమానం కదా? అతని మనశ్శాంతిని మనం ఎందుకు పాడు చెయ్యాలి? ఏదో ఇక్కడకి వచ్చినందుకు ఇతనితో కొన్ని రోజులు ఉందాం, తరువాత నేను మాత్రం కాశీ వెళ్ళిపోవాలి . .' అని నా ఆలోచన. ఇప్పుడు గభీమని ప్రభు ఇలాగ అడుగుతారని నేను ఎదురుచూడలేదు.

"ఏమిటి గంగా? నీతో నేను రావొచ్చా? " అని అతను ఇంకొకసారి అడిగారు. నా అంగీకారం, ఆనందం, ఆశ్చర్యం, అన్నీ ఒకటిగా కలిసిపోయాయి. అతని చెయి పట్టుకొని " మీరు ఏది చెప్పినా సరే, అలాగే చెయ్యడానికి నాకు ఇప్పుడు స్వతంత్రం ఉంది. అందువలనే ఇక్కడకి నేను వచ్చేసాను. మీరు నాతో వచ్చినా, నేను మీతో ఎక్కడికి వెళ్ళినా, అంతా ఒకటే! చెప్పండి, మనం ఎప్పుడు బయలుదేరుదాం? మనం ఏమీ ఆలోచించ వద్దు . . వెళ్దాం . . . ఎన్ని రోజులు కావాలైనా కాశీలో ఉండవచ్చు . . మరెక్కడైనా వెళ్ళాలన్నా కూడా సరే . . తిరిగి బాబ్జీని చూడాలంటే ఇక్కడికే మనం రావొచ్చు . . మీరు మాత్రం ఒంటరిగా ఇక్కడకి వచ్చి తరువాత కాశీకి రావొచ్చు . . చెప్పండి, మనం ఎప్పుడు బయలు దేరుదాం? " అని అతని ఆజ్ఞను కోరాను. ప్రభు వెంటనే జవాబు చెప్పలేదు . . .

బాబ్జీకి ఇతని ఐడియా గతుక్కుమని అనిపించి ఉండాలి. వాడికి ముక్కు చివరా, తమ్మెలూ జేవురించాయి. తల వంచి మౌనంగా భోజనం చేస్తున్నాడు. వాడికి రెండు పక్కాలా కూర్చొని మేం ఒకరినొకరు గమనిస్తున్నాం. వాడి బాధ చూసి ప్రభుకి కష్టంగా ఉంది. కొంచం వొంగి వాడి తలను నిమురుతున్నారు. పిల్లవాడి కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి. వాడికి సమాధానం చెప్పినట్లు ప్రభు పెద్ద నవ్వు నవ్వారు.

"Oh, my son . . " అని నిట్టూర్పు విడిచారు.

"మనం అందరూ ఇలాగ పరస్పరం ప్రేమించుకోడం మంచిదే. ఆ ప్రేమ వలనే మనం తక్కినవాళ్ళకి భారంగా ఉన్నామని తెలియడం లేదు. కాని మనుషులందరూ ఒకరికొకరు భారంగానే ఉంటున్నారు . . "

"లేదు నాన్నగారూ! మీరు నాకు భారమా?" అని వెక్కి వెక్కి ఏడ్చాడు బాజ్జీ.

ప్రభు మళ్ళీ నవ్వారు.

"Thanks. . నువ్వు కూడా ఒకప్పుడు నాకు భారంగా ఉండేవాడని నువ్వు ఒప్పుకుంటావా? లేదని నువ్వు చెప్పగలవా? ఆ భారం ఎందువలన నాకు కష్టంగా కనిపించలేదు? దానికే అంటున్నాను . . అది ప్రేమ వలనే! O.K. ?

అటువంటి ప్రేమ ఆడ మగ వారిలో ఉన్నా లేక తండ్రి కొడుకుల మధ్య ఉన్నా అది ఒక బంది ఐపోవచ్చా? ప్రేమలో ఉన్న ఇద్దరు ఎప్పుడూ కలిసి ఉండడం సాధ్యమేనా? మనం - ఒకరిని విడచి ఒకరు ఎంత ఘాటు ప్రేమలో ఉన్నా సరే - ఎలాగ కలుసుకున్నామో - అలాగే వేరే వేరే మార్గాలలో వెళ్ళి తీరాలి కదా? "

'సొంత అనుభవంతో పలుకుతున్న మాటలివి,' అని నేను మౌనంగా ప్రభుని వార్షించాను. 'చూడు, నేను ఎలాగ ఈ పిల్లవాడికి జవాబు చెప్తానో?' అని నాకు చెప్పి చెప్పనట్లు అతను నన్ను చూసి నవ్వుతున్నారు.

"ఇప్పుడు ఆంటీ తన ఇల్లు వదలి బంధువులందరినీ విడచి ఇలా దేశాంతరం వెళ్ళడం గురించి నువ్వు ఆలోచించావా?

జీవితమంతా ఎవరో విధించిన నియమాలతో మనం చెయ్యవలసినవి అన్నీ చేసి 'ఇక చాలు,' అన్నప్పుడు కొంత మందికే స్వతంత్రంగా మెలగడానికి రెక్కలు మొలుస్తాయి. వాళ్ళగురించి మనం బాధపడడం మంచిదేనా? నువ్వు సంతోషంగా మా ఇద్దరినీ సాగనంపుతేనే మేం వెళ్ళడానికి నిశ్చయించుకున్నాం. నీకు రవంత ఇష్టం కూడా లేదంటే మేం ఎక్కడికీ వెళ్ళం. కాని ఒకటి, దాన్ని నువ్వు అర్థం చేసుకోవాలి. నువ్వు నీ ప్రేమవలన మమ్మల్ని కట్టి పెడుతున్నావన్న మాట . . " అని చెప్పి ప్రభు బాజ్జీ లాగే మౌనంగా భోజనం చేస్తున్నారు.

"హూం . . నేను రాకుండా ఉంటే ఈ ప్రశ్నలేవీ వచ్చి ఉండవు. మిస్టర్ ప్రభూ . . . మీరు ఇప్పుడు నాతో రావాలని నిర్బంధం లేదు. నేను కాశీకి వెళ్ళేముందు మిమ్మల్ని చూసి కొన్ని రోజులు మీతో గడపాలనే నా ఆశ పూర్తి అయింది. నేను ఇక బయలుదేర వలసిందే కదా? " అని వాళ్ళ సంభాషణలో కలుసుకున్నాను.

"ఆంటీ, . . " అంటూ బాజ్జీ నన్ను చూసాడు. "మీరు రావడం వలన ఇక్కడ ఎటువంటి ప్రశ్నా లేదు. నాన్నగారు చెప్పేది అందరి జీవితంలో ఏర్పడే ఒక సంఘటన గురించి. ఇందులో నాకే మీ విచారం లేదు. మిమ్మల్ని నేను సంతోషంగా సాగనంపుతాను. మీరు ఎక్కడున్నా నేను వచ్చి మిమ్మల్ని కలుసుకుంటాను. నాన్నగారూ, మీరు కూడా మీ కొత్త రెక్కలతో ఎగరండి. . " అని చెప్పి బాజ్జీ తండ్రిలాగే పెద్ద నవ్వు నవ్వాడు.

"Thank you my son, . . " అని వాడి వీపుని తట్టి తన చెయి పిల్లవాడి భుజంపై ఆనుకొని ప్రభు నిలబడ్డారు. పాపం, అతనికి అశక్తి వచ్చేసింది. కాని ఎంత గంభీరంగా కనిపిస్తున్నారు అతను!

** ** **

బెంగళూరు వరకూ మమ్మల్ని తన కారులో - తనే నడుపుతూ - రైల్వే స్టేషన్ లో మమ్మల్ని సాగనంపడానికి బాజ్జీ వచ్చాడు. కంపార్ట్మెంటులో అన్ని సామానులూ ఎక్కించడం అయింది. ప్లేట్ ఫారం మీద మా ఇద్దరికీ బాజ్జీ సాష్టాంగ నమస్కారం చేసాడు. ఇతను వాడిని కౌగలించుకొని ముద్దు పెట్టారు.

ప్లేట్ఫారంలో కొంత మంది మా చేష్టలని చూసి నవ్వుతున్నారు. ముసలి తల్లి తండ్రులను కాశీకి సాగనంపడానికి వచ్చిన మా సుపుత్రుడు అని బాజ్జీని అందరూ చూస్తున్నారు.

నేను కూడా గంభీరంగా తల ఎత్తి అందరినీ చూస్తున్నాను.

రైలుకి పచ్చ దీపం చూపడం అయింది.

"Goodbye, my son!!"

** ** **

ఇంకా ఏం కావాలి? నేనూ ఇతనూ కలిసి ప్రయాణం చేస్తున్నాం. రైలులోనూ బస్సులోనూ మమ్మల్ని చూస్తున్న వాళ్ళందరూ మమ్మల్ని ముసలి దంపతులు అని అనుకొని నమస్కారం చేస్తున్నారు. మేం కూడా వాళ్ళని ఆశీర్వదిస్తున్నాం. ఇక మా గురించి తక్కినవాళ్ళో లేక మేమో అపార్థం చేసుకోడానికి వీలు కాదు.

మేం ఇద్దరం కలిసి ప్రయాణం చేసినా కూడా మేం వేరే వేరే ప్రపంచాల్లో సంచారం చేస్తున్నట్లు మౌనంగా కాలం గడుపుతున్నాం. నిద్ర పోవడం, లేవడం, స్నానం చెయ్యడం,

భోజనం చెయ్యడం . . . ఇవన్నీ అందరూ ఇక్కడ గుంపులు గుంపులుగా చేసే పనులే కదా? మేం ఇద్దరం ఈ ప్రజల సమూహంలో సంగమైపోయినట్లు అనిపిస్తోంది.

ఇసక తిప్పలలో ఒంటెల మీద సవారి; కొన్ని చోట్ల గుఱ్ఱాల మీద సవారి; గుఱ్ఱం లాగే కనిపించే కంచరగాడిద మీద సవారి. తలపై మంచుకోసం ఒక టోపీ. వరుస వరుసగా ప్రయాణం చేసే యాత్రికులు. నేనూ ఇతనూ రెండు ఒంటెల మీద, రెండు గుఱ్ఱాల మీద, రెండు కంచరగాడిదల మీద, కూర్చొని వేరే వేరే ప్రపంచాలలో సంచారం చేస్తున్నాం.

ఋషికేశం, హరిద్వార్, బద్రీనాథ్, గంగోత్రి, మానసరోవర్, కైలాసం, అంటూ ఎన్నో క్షేత్రాలు తిరిగి మళ్ళీ కాశీకే - ఈ మఠానికే - గంగా నది తీరానికి వచ్చేసాం. ఇప్పుడు కూడా కావాలంటే ఎక్కడైనా ప్రయాణం చెయ్యడానికి మేం సిద్ధంగా ఉన్నాం.

ఎంత మంది సన్యాసులూ, అనాథులూ, దిమ్మరులూ, ఇక్కడ ఆనందంగా జీవిస్తున్నారు! వాళ్ళలాగే వాళ్ళతో మేమూ తిరిగాం. పురాణ కాల మట్టీ మనుష్యూ కలిసి ఉన్న ఇటువంటి జీవితం కంటే పవిత్రమైన వేరొక జీవితం ఎక్కడైనా ఉందా?

ఒక చెట్టు కింద మూడు రాళ్ళను పరిచి, నిప్పు చేసి, వండుకున్నాం.

నది తీరానికి వెళ్ళి వెంకు మామయ్య జ్ఞాపకార్థంగా నా దగ్గర ఉన్న కమండలంలో నీళ్ళు తీసుకొని వచ్చారు ఇతను. 'ఇది మా కర్మ భూమి, మేం అందరం దేవుని పిల్లలు,' అని అందరూ ధ్యానించే ఈ భక్తి జీవితం నాకు చాలా ఆనందంగా ఉంది.

మామయ్య కాశీ గురుంచి రాసినవన్నీ అతను స్వానుభానువంతో చెప్పిన సత్యాలు.

ఈశ్వర కృపవలనే ఇక్కడ గంగా ప్రవాహం చేస్తోంది.

మంచి మఠం; మంచి పండితుల సహవాసం; సన్యాసుల యోగం; బైరాగుల మౌనం; దేశంలో నుంచి అన్ని దిశలా ఇక్కడకు వచ్చే ప్రజల సమ్మర్దం.

గంగా జలమంటే దేవామృతం; అది తాగితే ఏ వ్యాధీ మన పక్కకి రాదు.

నేనేం తమిళ్ నాడూ, మద్రాసూ, నా పంచవటి గృహం, బంధు మిత్రుల మీద అతృప్తి వలన ఇక్కడకి వచ్చేసానా? No . . .

నేను ధ్యానం చేసేదంతా ఆ దేశాన్ని, ఆ భాషని, అక్కడ అవతరించిన మన పూర్వీకులనే. ఇంత ఎడబాటూ దూరమూ ఉండడం వలనే ఆ జీవితంలోని అందమూ అర్ధమూ ఇప్పుడు బాగా కనిపిస్తున్నాయి.

ఈ మఠంలో చాలా అతిథులు ఉన్నారు. నేనూ ఇతనూ ఇక్కడ ఉండడానికి ఒక భాగాన్ని అలాగే మాకు ఇచ్చేసారు.

నేనూ ఇతనూ ఎప్పుడూ కలిసే ఉంటున్నాం. వాకింగ్ వెళ్తాం. నది తీరంలో ఇసుకలో పిల్లల లాగే ఇళ్ళు కట్టుకొని ఆడుకుంటాం. సూర్యోదయంలో ఒక సారి, సాయంకాలం ఇంకొక సారి, స్నానం చేస్తాం. ఇతని దేహానికి సాయంకాలం స్నానం చెయ్యడమంటే అంత మంచిది కాదు కాబట్టి అతను గట్టులో కుర్చొని - నేను స్నానం చేసి వచ్చేవరకు - పొగ తాగుతూ ఉంటారు. ఈ పొగ తాగే అలవాటు మాత్రం ఈ చలి వాతావరణంవలన ఇతని దగ్గర స్థిరంగా ఉండిపోయింది. ఇప్పుడు అతను pipe లో పొగ

తాగుతున్నారు. ఇక్కడ ఉన్న సాధువులతో పాటు 'జై గురు మహారాజ్,' అని ఘోష చేస్తూ వాళ్ళతో గంజా తాగుతారు. ఇతన్ని చూస్తే కూడా ఒక పెద్ద గురు మహారాజ్ లాగే ఉన్నారు. నేను స్నానం చేస్తూనే ఇతన్ని గమనిస్తూ ఉంటాను. అతను అక్కడనుంచి "బోలో మహారాజ్ కీ" అనీ నవ్వుతూ కేకలు పెడతారు.

మఠంలో నా గదిలో కూర్చొని నేను కంబ రామాయణం చదివితే అందరూ వింటారు. మఠంలో ఉన్న మరి కొందరు కూడా వచ్చి నేను చదివేది శ్రద్ధగా వింటారు.

కంబ రామాయణం మళ్ళీ మళ్ళీ చదవ వచ్చు. ఇప్పుడు నేను సుందర కాండం చదివి చూపిస్తున్నాను. కొన్ని రాత్రులు నిద్ర రాకపోతే మేం ఇద్దరం ఒంటరిగా కూర్చొని తెల్లవారే వరకు సుందర కాండం చదువుతాం. అతను గభీమని అరణ్య కాండంలో ఏదో జ్ఞాపకం పెట్టుకొని "అది కొంచం చదివి చూపించు," అని అడుగుతారు.

కమండలం నుంచి గంగా జలం తాగుతూ ఈ రామాయణ కావ్యం చదువుతూంటే ఆ రుచి, ఫలం రెట్టింపుగా మారుతాయి! ఇదేం వొత్తి వర్ణన కాదు! ఇది అందరి అనుభవమే! మేమిద్దరం ఇక్కడకి వచ్చి మా అంతిమ కాలాన్ని గడపాలి అనే ఆశ పూర్తి అయింది.

ఎంత కాలం జీవించినా బ్రతుకుకి ఒక అంతం ఉంది కదా? అది అతనికి ముందు నాకే లభించాలి అని నేను ప్రార్థించడం నాకే విడ్డూరంగా ఉంది . .

** ** **

చాలా సేపు చదువుతూ ఉండిపోయాం. ఇతను నిద్ర పోవడం చూసి లైటును ఆర్పేసి నేను కూడా పడుకున్నాను. కళ్ళు తెరిచి చూడడానికి ముందే బాగా తెల్లవారి పోయింది. ఈ మఠం వెనుక గంగా నది సందడి, దడబడ పిసిపిస్తున్నాయి . . .

"గంగా మాయీ . . గంగా మాయీ . . ." అని ఒకటే ఘోష.

ఇతను రాత్రి కొంచం దగ్గారు . . ఇప్పుడు బాగా నిద్ర పోతున్నారు. పడుకోనీ . . అతన్ని ఇప్పుడు లేపి ఎందుకు గంగా నది తీరానికి ఈడ్చుకొని వెళ్ళాలి?

నేను మాత్రం బయలుదేరాను. గంగా నదిలో స్నానంకి చేతిలో ఒక కమండలం. నేను నన్నే ఋషిపత్నిగా కల్పన చేసుకొని ఈ ప్రాతఃకాలం లో గంగా నది తీరంలో ఒంటరిగా నడుస్తున్నాను. స్నాన ఘట్టంలో ప్రజలు గుంపులు గుంపులుగా నిలబడి ఉన్నారు. సూర్యోదయం ఇంకా అవలేదు.

"తల్లీ . . గంగమ్మ తల్లీ . . " అని నదిలో కాలు పెట్టగానే నా దేహం గజగజలాడుతోంది. కమండలాన్ని మెట్ల మీద పెట్టి నదిలోకి దిగి ఒక సారి మునిగి లేచే సరికి . . అదిగో . . అతను నన్ను వెతుకుతూ స్నాన ఘట్టానికే నడిచి వచ్చేసారు . . .

"ఇదిగో . . నేనే . . స్నానం చేస్తున్నాను . . " అని కేకలు పెట్టి నదిలో నుంచి లేచి అతనికి చెయి చూపాను. అతను కూడా నన్ను చూసి ఆగారు. నిదానంగా pipe వెలిగించారు.

** ** **

ఇదేమిటి? . . ఎవరో నన్ను నీళ్ళలోకి లాగుతున్నారే! నేను నీళ్ళలోకి, నదిలోకి, గంగలోకి వెళ్తున్నాను . . ఎవరిది?

'ఎవరో కాదమ్మా, నేనే! గంగా మాయీ . . నీ తల్లి . . రామ్మా . . రా . . ' అని నన్ను తన కౌగిలిలోకి పిలిచింది.

నేను వెళ్ళిపోయాను.

Gulp .. gulp it . . మింగు , , బాగా మింగు . .

మహోన్నతమైన, దేవామృతమైన ఈ దేహాన్ని, మనసుని, పవిత్రం చేసే గంగమ్మ తల్లి నన్ను కూడా తనతో చేర్చుకుంది. ఇక నాకేం భారం లేదు, కళంకం లేదు, బాధ లేదు, లోపం లేదు, అపవాదం లేదు. సముద్రం ఉంది, సంగమం ఉంది. ఓం శాంతి! ఈ పవిత్రమైన తల్లి గర్భంలో నాకు ఆశ్రయం దొరికింది.

Gulp it మింగమ్మా మింగు! ఇందులో ఎటువంటి అసహ్యం, కటువు, జుగుప్స లేదు . . This is death . . ఇది ఆహ్లాదకరమైన చావు! Gulp it, baby . . Gulp it

నేను ఎక్కడికి వెళ్తున్నాను? ఈ గంగా ఎక్కడికి వెళ్తోంది? నేను ఆమెతోనే ఉన్నాను. మిస్టర్ ప్రభు! మీకు నా కంఠం వినపించలేదా? నేను ఇక్కడే ఉన్నాను . . .

ఆ మెట్ల మీద సూర్య కిరణాలలో మెరుస్తున్న ఆ కమండలంలో గంగా జలం ఉంది. ఆ కమండలాన్ని చేతిలో తీసుకొని నదిని ఇలాగా అలాగా చుస్తూ మీరు ఎవరిని వెదుకుతున్నారు? ఇంకా ఎన్ని రోజులు నాకోసం వెదుకుతారు? నేను ఎక్కడికీ వెళ్ళిపోలేదు. అందువలనే నేను మీ దగ్గర సెలవు తీసుకోలేదు . .

మీ చేతిలోనుంచి కారుతున్న ఆ కమండలంలోని ఉన్న గంగా, మీ కన్నెదుట వైభవంగా ప్రవాహం చేస్తున్న ఈ గంగా, ఒకటే

కదా? ఈ కర్మ భూమిలో పుట్టిన మీరు ప్రకృతిలో ఉన్న ఈ నిజం తెలియక నా కోసం చిన్న బిడ్డలాగా ఏడవడం ఎందుకు?

మిమ్మల్నీ నన్నూ సృష్టించిన ఆ బ్రహ్మ లిపిని నేను ఇంకొక సారి మీకోసం చదువుతాను. నా కంఠం మీకు వినిపించుగాక!

సరయూ నదిలో శ్రీరాముడు . . .
భూదేవి పగిలి మాయమైన సీతాదేవి . .
తెలియకుండా విసిరిన ఒక బాణం వలన . . శ్రీ కృష్ణుని
కథ కూడా అలాగే . . . ఈ అన్నీ కథల లాగే కాలు జారిన
వంకలో ఈ గంగా నదిలో నేనూ కలిసిపోయాను . . .

నా గత కాల, వర్తమాన, భవిష్యత్తులోని కథల ప్రతినిధి ఐన గంగా సంపూర్ణమైపోయింది . . కాని గంగా ఎక్కడకి వెళ్ళిపోయింది!

జీవితమనే సముద్ర కెరటాలలో చిక్కి, మునిగి, పోరాడి, ఎదురీత తరువాత అలసిపోయి చివరకు మౌనంలో శాంతి పొందిన ఒక ఆత్మ కథ ఇది.

(సమాప్తం)

# గంగా తపస్సు


## (జయకాంతన్ నవల)

....గంగ పరమ పవిత్రమైన గంగా నది వంటిది. అందుకనే ఆమె పవిత్ర గంగా ప్రవాహంలో ఒక్క సారి మునిగిపోయి ప్రక్షాళనమైంది...

అవతారికలో - మాలతి చందూర్

తమిళ సాహిత్య రంగంలో గొప్ప మేధావి ఐన జయకాంతన్‌కి 2005లో జ్ఞానపీఠ పురస్కారం లభించింది. కేంద్ర సాహిత్య అకాడెమీలో సభ్యులుగా ఉన్న వీరు ఐదు దశాబ్దాలుగా ఎన్నో పిశిష్టమైన కథలు, నవలలు, వ్యాసాలు, రాసారు. వీరి రచనలు ఎనభై సంపుటాలుగా వెలుబడినవి. ఇతని నవల *సిల నేరంగళిల్ సిల మనిదర్గళ్* కేంద్రీయ సాహిత్య అకాడెమీ బహుమతి నందుకుంది. *ఉన్నైపోల్ ఒరువన్* (1954), *ఒరు నడిగై నాడగం పార్కిరాల్* (1971), *జయ జయ శంకర* (1984) ఇత్యాది నవలలు ప్రఖ్యాతి పొందినవి. ఇతని రచనలు ఇతర బాషలలో తర్జుమా చెయ్యబడి పాఠకుల ప్రశంశలు అందుకున్నాయి

అమెరికాలో ముప్పై సంవత్సరాలుగా నివాసం చేస్తున్న ఆనంద రంగన్ సుందరేశన్ 1994-95 ప్రాంతంలో ఆరంభించి జయకాంతన్ కథలు, నవలలు ఆంగ్ల. తెలుగు బాషలల్లోకి అనువాదం చేస్తున్నారు. ఇదివరకు మూడు సంపుటాలు ప్రచురించారు. తమిళ, ఆంగ్ల భాషలనుంచి వీరు తెలుగులోకి అనువదించిన కథలు మీరు www.kurinjipubs.com లో చదువవచ్చు.



$14.95
ISBN 978-1-61584-139-4
51495>
9 781615 841394